


నందమూరి జయకృష్ణ
సమర్పించు
రామకృష్ణ సినీ స్టూడియోస్
పట్టాభిషేకం
దర్శకత్వం
కె.రాఘవేంద్రరావు బి.ఎ.,
నిర్మాత
నందమూరి హరికృష్ణ
పరుచూరి బ్రదర్స్ · వేటూరి · చక్రవర్తి · కె.యస్.ప్రకాష్ · ఆర్.బి.వేమూరి భాస్కరరాజు · విజయన్ · సలీం
ఆంధ్ర: విజయా పిక్చర్స్ నైజాం: రామకృష్ణ సీడెడ్: శ్రీ వీరబ్రహ్మేంద్ర కంబైన్స్, గుంతకల్. గుంటూరు యార్లగడ్డ రాముడు త్రూ విజయలక్ష్మి ఫిలింస్ ప.గో: ఉషా పిక్చర్స్, ఏలూరు
నెల్లూరు: మహాలక్ష్మి ఫిలింస్ విశాఖపట్టణం & విజయనగరం - శ్రీ లక్ష్మి కంబైన్స్

# సంక్రాంతి సౌందర్యం



ఆనందం, సంతృప్తి, సౌందర్యం, శోభలను వెంటబెట్టుకొని వస్తుంది తెలుగు వారి ఆడబడుచు సంక్రాంతిలక్ష్మి రకరకాల రంగు రంగుల రంగవల్లికలు తీర్చిన బంగారు ముంగిళ్ళలో, చిన్నారి పాపల పూజలనందుకొన్న గొబ్బెమ్మల సొగసులతో, బంతి, చామంతుల దండలతో అలంకరించబడిన పచ్చని గడపలతో ప్రతి ఇల్లూ సంక్రాంతిలక్ష్మికి సుస్వాగతం ఇస్తుంది ధాన్యాలు నిండిన గాదెలతో, చుట్టపక్కాలతో, కొత్త కోడళ్ళతో, కూతుళ్ళు అల్లుళ్ళతో, అల్లరి పాపాయిల నవ్వుల వల్లరులతో ప్రతి ఇల్లూ కళకళలాడుతుంటుంది

సంక్రాంతి పండగ వచ్చే పుష్య మాసకాలంలో ప్రకృతి కొంత రమణీయమైన అందాలు సంతరించుకొని పరవశించి పోతుంటుంది సర్వాంగ సుందరంగా శోభించే సంక్రాంతిని ప్రాచీన కవులు, ఆధునిక కవులు కూడా బహు రమ్యంగా అభివర్ణించారు

గుమ్మడి పూదుమారాన్ని పసుపు వలె మొగమునకు రాచుకుని, పండు మిర్యపు బొట్టును దిద్దుకుని, తెల్లని మంచు చీరను ధరించి, బంతి, చేమంతులను సిగలో తురుముకుని పంటకళ్ళాలు బరా బరులు చెపుతుంటే, తెలి మబ్బు గొడుగు నీడలో, భాగ్యాల కడలిలాగా హేమంత వీధిలో నడచి వస్తోంది సంక్రాంతిలక్ష్మి అంటూ మనోహరంగా వర్ణించారు తుమ్మల సీతా రామమూర్తిగారు 'వరిగపంట' కావ్యంలో

తట్టలో కూర్చుండబెట్టిన వధువులా గుమ్మడి పూవులో కులికె నొకటి గుమ్మడి పూవులో ఒదిగి ఉన్న మంచు బిందువు తట్టలో కూర్చుండబెట్టిన వధువులాగా ఉన్నదంటూ అత్యంత మధురంగా అక్షరబద్ధం చేయబడ్డాయి మంచుబొట్లు

ఉత్తర రామాయణంలో,

కొండలెల్ల మంచు కొండలై కన్పించె
అడవులెల్ల పూచనటుల మించె
దీవులెల్ల తెల్లదీవుల రహిగాంచె
మాపు రేపు మించు మంచు వలన

అంటూ మంచును వర్ణించారు కంకంటి పాపరాజుగారు

పొలమున్ రేల గుడ్డి వెన్నెలలోన
కుప్పలన్ నూర్చు కాపులు గొంతులెత్తి
పదములన్ పాడ దొడగిరి పచ్చ పూల
జనప చేలకు ముత్యాల సరులు గూర్చి
మిరప పండ్లకు కుంకుమ మెరుపు దాల్చి
బంతి పూవుల మొగము లల్లంత విచ్చి

అంటూ పింగళి కాటూరి కవుల తొలకరి కావ్యంలో వర్ణించబడింది మూగ వెన్నెలలో పొగమంచులో రైతులు ఆనందంగా పదాలు పాడుకొంటుంటారు జనప చేల పచ్చని పచ్చదంతోను, మిరప పండ్ల కుంకుమ మెరుపుతోను భూమాతను అలంకరించి అలరింపజేసిన రైతన్నను మనసారా ఆశీర్వదిస్తుంది సంక్రాంతిలక్ష్మి

మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజు భోగి బాలల పండుగ రెండవ రోజు సంక్రాంతి బొమ్మలకొలువులతో మహిళల పండుగ మూడవ రోజు పశువుల పూజలతో రైతుల పండుగ ఈ మూడు రోజులూ అనేక చోట్ల ఎడ్ల పందాలు, కోడి పందాలు జరుగుతుంటాయి

సూర్యభగవానుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించే పుణ్యదినమే సంక్రాంతి పర్వదినం ఆ రోజు స్వర్గ ద్వారాలు తెరవబడతాయని శాస్త్రం చెబుతోంది

సర్వే సర్వత్రా ఆనంద సౌరభాలు వెదజల్లే సంక్రాంతి సర్వులకు అత్యంత ఆహ్లాదకరమైనదే

-పి. ఆదిలక్ష్మి

# గ్యారంటీగా ఫలితాలు లేకపోతే మీరు చెల్లించేదేం లేదు!

# వదిలించుకోండి ఉబ్బిన పొట్టను సులభంగా!




బుల్ వర్కర్ వారి

## టమ్మీ ట్రిమ్మర్


ఏ గొడవ లేకుండా మీ ఇంట్లో 14 రోజుల ఉచిత పరీక్షకోసం నేడే ఈ కూపన్‌ని పోస్ట్ చేయండి.
దీన్ని నమ్మకంగా వాడండి. ప్రపంచమందంతటా 20 లక్షల మందికి పైగా దీనిని వాడి చూసారు. పనితనం చూసి సంతృప్తి చెందారు! ఇప్పుడిది పనిచేస్తుంది మీకోసం కూడా!

సన్నటి నడుముకు మీకే గెలుపు!

ఇది విప్లవాత్మకమైన కొత్త కార్యక్రమం టమ్మీ ట్రిమ్మర్ యొక్క ఫలితం. ఇది రోజుకి కేవలం కొద్ది నిమిషాలే తిరిగి తిరిగి చేయాల్సిన సులభమైన ఐసోటోనిక్ కార్యక్రమం. దీని వలన మీ శరీరంలో ఉబికిన భాగాలు సరి అయి ఈ మధ్య సంవత్సరాలలో ఏనాడూ లేనంత యవ్వనం, ఆరోగ్యం, పొంకము సాధించిన అనుభూతి కలుగుతుంది మీలో. ఒకే ఒక రాత్రిలోనే. ఇది రుజువైన నిజం!

విజయం లేకపోతే మీకు ఖర్చేం లేదు.

మామూలు పద్ధతులకన్న టమ్మీ ట్రిమ్మర్‌తో ఫలితాలు త్వరగా వస్తాయని పరీక్షలలో రుజువు కాబడింది.





టమ్మీ ట్రిమ్మర్ మీ పూర్తి శరీరాకృతిని సరిదిద్దుతుంది పొట్టను చదును చేస్తుంది. తొడల్ని చక్కపరుస్తుంది. మీరు మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. మీ రూపు రేఖల్ని మెరుగుపరచి మీలో మీపై మరింత నమ్మకాన్ని కలిగిస్తుంది. అన్ని వయస్సులలోని స్త్రీ పురుషులకూ అనుకూలమైనది.

మొట్టమొదటి రోజు నుంచే ఫలితాలను చూడగలిగే, అనుభవింప చేసే. కొలిచి కొనగలిగేలా చేసే అత్యంత సులభమైన, అమోఘమైన సరికొత్త కార్యక్రమం టమ్మీ ట్రిమ్మర్.

దీన్ని ఏ ఇబ్బంది లేకుండా ఓ 14 రోజులు వాడి చూడండి 14 రోజులలో, మార్కెట్లో దొరికే వాటితో పోలిస్తే టమ్మీ ట్రిమ్మర్ త్వరితమైన, అత్యంత అమోఘమైన ఫలితాలనిచ్చేదని మీకు నమ్మకం కుదరకపోతే, మీ డబ్బును వాపస్ కోసం (నిర్వహణ, రవాణా ఖర్చులు మినహాయించి) మాకు పంపించండి. మేం మిమ్మల్ని ఏం ప్రశ్నలూ వేయము.

*వివిపి ద్వారా రూ 224/-కు దొరికే చోటు బుల్ వర్కర్ డిపార్ట్‌మెంట్ టిటి/85, మెహతా మహల్, 15 మేథ్యూ రోడ్, బొంబాయి-400 001*




*అన్ని ప్రముఖ స్పోర్ట్స్ దుకాణాలు మరియు డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లోనూ దొరుకుతుంది*

### ఈ కూపన్‌ని నేడే పోస్ట్ చేయండి!

బుల్ వర్కర్ డిపార్ట్‌మెంట్ టిటి/86 — TT 301 RR TEL SW-48

మెహతా మహల్, 15, మేథ్యూ రోడ్ బొంబాయి-400 004

మీ 14 రోజుల ఇంట్లో ఉచిత పరీక్ష పథకం క్రింద నాకు వెంటనే టమ్మీ ట్రిమ్మర్‌ని పంపండి. ఫలితాలతో నాకు సంతృప్తి కలగకపోతే నేను దాన్ని పరీక్ష సమయానికి గల గడువు తీరేలోగా వెంటనే డబ్బు (నిర్వహణ, రవాణా ఖర్చులు మినహాయించి) వాపస్ కొరకు అన్నిటినీనే తిరిగి పంపించి వెయ్యవచ్చు ఏ ప్రశ్నలూ వేయబడవు

**తగిన గడి ☑ లో టిక్ చేయండి.**

- ☐ రిజిస్టర్డ్ పోస్ట్ పార్సెల్ ద్వారా పంపండి నేను బుల్‌వర్కర్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున రూ 224/-కు డ్రాఫ్ట్/ఐపిఓ/ఎమ్ ఓ నం తేదీది పంపిస్తున్నాను
- ☐ వివిపి ద్వారా పంపండి నేను పోస్ట్‌మ్యాన్‌కి రూ 224/- చెల్లిస్తానని వాగ్దానం చేస్తున్నాను.

పేరు ____________________

ఎడ్రసు ____________________

పిన్ ____________ సంతకం ____________

# ... మనతో మాట ...


పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజంట్లు, ప్రకటన కర్తలందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు.

1985 దీపావళి కథల పోటీలో రు 650 బహుమతి పొందిన ఆరు కథలపై మేము నిర్వహించిన బాలట్, వ్యాస రచన పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని వాటిని జయప్రదం చేసిన వారందరికీ మా కృతజ్ఞతలు

బాలట్‌లో మొట్టమొదటి కథగా శ్రీ పులికంటి కృష్ణారెడ్డి రాసిన 'ఖాండవ దహనం' కథని పాఠకులు ఎన్నుకున్నారు రెండవ కథగా శ్రీ ఆదూరి వెంకట సీతారామమూర్తి రచన 'ఓనమాలు', మూడవదిగా శ్రీమతి బి జ్యోతి రాసిన 'సావిత్రి పెళ్ళి ఆగిపోయింది' కథలు ఎన్నిక అయినాయి



శ్రీ పులికంటి కృష్ణారెడ్డి



శ్రీ ఆదూరి వెంకట సీతారామమూర్తి



శ్రీమతి బి జ్యోతి

ఇక మిగిలిన నాలుగు, అయిదు, ఆరు స్థానాలలో వరుసగా శ్రీ పులిచెర్ల సాంబశివరావు రాసిన 'సుమతి', శ్రీ కవనశర్మ రచన 'భిన్న రూపాలు', శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల రాసిన 'దేవమ్మ' కథలు వచ్చాయి

## ఈ ఆరుగురికీ మా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము

పాఠకుల బాలట్‌లో మొదటిదిగా ఎన్నికై మరో రు 700/- అదనపు బహుమతిని అందుకున్న ఖాండవ దహనం కథా రచయిత శ్రీ పులికంటి కృష్ణారెడ్డి కృషితో నాస్తి దుర్భిక్షం అంటూ రాత్రింబవళ్ళు కష్టపడతాడు రైతు పోటీపడి ఏటా పంటపండిస్తాడు రైతు ఏటేటా పలితం ఇనుమడించాలనే ధ్యేయంతోనే ఇనుమిక్కిలుగా చెమటోడ్చుతాడు రైతు తోడుగా ఎరువులు వాడతాడు చీడా పీడా పట్టకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటాడు పంట బరాన వంగినపుడు పరవశిస్తాడు

కడపట కళ్లంలో కంటి నిండుకు ధాన్యం కనిపిస్తే అతడి కడుపు నిండిపోతుంది అతని కన్నుల్లో కాంతి వెల్లివిరుస్తుంది అంతా ఆ ధాన్యమంతా తన పళ్లానికే పరిమితం అవుతుందని కాదు పదిమందికి పంచి పెడుతున్నామన్న తలంపుతో! పది కడుపులు చల్లబడతాయన్న తృప్తితో!!

ఒక రచయిత కూడా అంతే!

రచయిత - అదే తపనగా అదొక్క తపస్సుగా కథలు రాస్తుంటాడు తాను రాసిన ప్రతి కథా ఒక ఉత్తమ కథ కావాలన్న కాంక్షతో నే రాస్తుంటాడు అయితే ఆ కాంక్ష నెరవేరేదెప్పుడు? పోటీపడినప్పుడు! ఆ పోటీలో గుర్తింపు లభించినప్పుడు!!

ఆ గుర్తింపు లభించినప్పుడు రచయిత పొందే తృప్తి కళ్లంలో ధాన్య రాశిని చూసిన రైతు పొందిన తృప్తి! ఆ తృప్తి - తన గుండెల్ని చీల్చుకుని వెడలిన ఆ కథ పదిమందికి కాకపోయినా ఏ ఒక్కరికైనా ప్రయోజనకారి కాగలదన్న తృప్తి!

తృప్తికి మించిన ఆనందం ఏదీలేదు

నాటిన చెట్టు పెరిగి పూచి కాచి పలిస్తున్నదంటే - అది చెట్టు నాటిన వాళ్ల చేతి చలువ

ఒక రచయిత సాహితీ లోకంలో సమున్నత స్థానాన్ని కాకపోయినా నిలదొక్కుకొని నిలబడటమంటే అది పత్రికల ఆదరణ ప్రోత్సాహం!

ఈ ఆదరణ ప్రోత్సాహం నాకు మొట్టమొదట ఆంధ్రపత్రిక నుండే లభించింది

కృతజ్ఞత అన్నది చేత కాని మాట కాదు అని రాసారు

బాలట్‌లో రెండవ కథగా ఎన్నికై మరో రు 600/ అదనపు బహుమతిని అందుకున్న ఓనమాలు కథా రచయిత శ్రీ ఆదూరి వెంకట సీతారామమూర్తి స్వాతంత్ర్య భానోదయానికి కొద్ది నెలల ముందు పొందూరులో జన్మించారు విజయనగరం మున్సిపల్ హైస్కూలు విశాఖపట్నం మిసెస్ ఎ వి ఎన్ కళాశాలలో విద్యాభ్యాసం చేసారు ప్రస్తుతం విశాఖ ఓడరేవులోని అక్కౌంట్స్ విభాగంలో ఉద్యోగం చేస్తున్నారు

జీవితాన్ని ప్రతిబింబించే రచనలు చదవటం మంచి సంగీతం వినడం మనసు విప్పి హాయిగా

మాట్లాడే మిత్రుల మధ్య గడపడం తమకి ఇష్టమైనవిగాపేర్కొన్నారు

వీరు వందకి పైగా కథలు అతి కొద్దిగా కవితలు అయిదు నవలలు రేడియో నాటికలు రాసారు కొన్ని కథలకి బహుతులు వచ్చాయి రాగ వీచికలు' నవల అదుగో పులి కథా సంకలనం పుస్తక రూపంలో వెలువడినాయి తమ మొదటి నవలని సీరియల్‌గా వేసింది, మరొక దానిని పూర్తి నవలగా ఒకే సంచికలో వేసింది, ఓనమాలు కథకి బహుమతిని ఇచ్చి ఆదరించింది ఆంధ్ర సచిత్రవారపత్రికేనని అంటున్నారు

బాలట్‌లో మూడవ కథగా ఎన్నికై అదనపు బహుమతిగా మరో రు 500 – అందుకున్న సావిత్రి




శ్రీ పులిచెర్ల సాంబశివరావు

పెళ్లి ఆగిపోయింది కథా రచయిత్రి శ్రీమతి బి జ్యోతి పుట్టింది మదరాసులోనే అయినా రాజమండ్రి, కాకినాడలలో, చదివి, ఢిల్లీ విశ్వవిద్యాలయం నించి బి ఎస్ సి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనారు వివాహానంతరం ప్రస్తుత నివాసం నాగపూర్ వీరికి ఇద్దరు అమ్మాయిలు సంతానం ముఖ్యమైన హాబీ – తీరిక దొరికినప్పుడల్లా పుస్తకాలు చదవటం ఆంగ్లంలో ఆర్థర్ హెయిలీ అన్నా, మాతృభాషలో కీ శే మాదిరెడ్డి సులోచన అన్నా వీరికి అభిమానం వినే వాళ్లకి ఓపిక ఉండాలే కానీ గంటల తరబడి రాజకీయాల నించి సినిమాల దాకా కబుర్లు చెప్పటం తమకి ఒక (చెడ్డ) అలవాటు అని అంటున్నారు సావిత్రి పెళ్లి ఆగిపోయింది కథ తమ తొలి రచన అని పేర్కొన్నారు

ఇక ప్రత్యేక బహుమతిగా అదనంగా రు 300/– చొప్పున అందుకున్న మూడు కథలలో 'సుమతి' కథ రాసిన శ్రీ పులిచెర్ల సాంబశివరావు వయసు 37 సంవత్సరాలు పుట్టింది పెరిగింది, చదివింది ప్రస్తుతం ఉంటున్నదీ గుంటూరులోనే వీరు అక్కడే జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పని చేస్తున్నారు వీరి హాబీ వ్యంగ్య చిత్రాలు వెయ్యడం మొట్టమొదటి చిత్రం ఆంధ్ర సచిత్ర వారపత్రికలోనే ప్రచురింపబడింది ఆంధ్రపత్రిక (దినపత్రిక) భారతి సాహిత్య మాసపత్రికలో పెక్కు రచనలు ప్రచురితమైనాయి

వీరు రాసిన స్వర్ణయోగి నవల ఈ ఏడాది నించి ఇంటర్‌మిడియట్‌కి నాన్‌డిటైల్డ్ టెక్స్ట్‌గా నిర్ణయింపబడింది



శ్రీ కవన శర్మ

తాము మిక్కిలి కష్టాలలో ఉన్న సమయంలో తమకి కొండంత అండగా ఉన్న మేనమామలు మాదాల కొండయ్య సోదరులకి, తమ రచనలకి మార్గదర్శకుడైన అన్నయ్య పులిచెర్ల సుబ్బారావు గారికి తామెంతో ఋణపడి ఉన్నామని అన్నారు

బాలట్‌లో అయిదవ కథగా ఎన్నికై అదనంగా మరో రు 300/– ప్రత్యేక బహుమతిని అందుకున్న 'భిన్న రూపాలు' రచయిత శ్రీ కవన శర్మ వయసు 46 సంవత్సరాలు పుట్టింది మదరాసులోనే అయినా మొదటి 23 సంవత్సరాలు విశాఖపట్నంలో, తర్వాత బెంగుళూరులో ఉన్నారు వీరు వీరి శ్రీమతి కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనే చదివారు ఇద్దరూ ప్రస్తుతం బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు వీరి అమ్మాయిలు ఇద్దరూ తండ్రి అడుగుజాడలలో ఇంజనీరింగ్ చదువుతున్నారు ఈయన వారి తాత, తండ్రుల అడుగుజాడలలోనే నడిచి ప్రొఫెసర్ అయినారు సివిల్ ఇంజనీరింగ్‌లో ఎమ్ ఇ చదివే విద్యార్థులకి పాఠాలు చెప్పటం పరిశోధనలు చెయడం చెయించటం కొద్ది పెజాక ప్రభుత్వ ప్రైవేటు రంగాలలోని సంస్థలకి తగు సలహా లివ్వటం ఆటలు ఆడటం ఈతలు ఈదటం పిల్లలతో తిరగటం పెళ్లాంతో తగువు లాడటం కథలు వ్రాయటం తమ వ్యాపకాలని ప్రతిరంగంలోనూ తోటి వారితో పోల్చుకుంటే తాము సాధించింది తక్కువే అయినా దేనినీ నిర్లక్ష్యం చేయకుండా అన్నిటిలో తలో వేలూ ఉంచటమే తమకి తృప్తిని కలిగిస్తుందని అంటున్నారు

బాలట్‌లో చివరిదిగా వచ్చి మరో రు 300 –



శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల

ప్రత్యేక బహుమతి నందుకున్న దేవమ్మ కథా రచయిత్రి శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల తమ జీవిత విశేషాలని రాస్తూ చిన్నతనం తణుకులో – పాటలు పాడటమన్నా, కథలు కవిత్వం చదవటమన్నా చాలా యిష్టం విన్న ప్రతి పాటా నేర్చుకుని పాడటం చదివిన ప్రతి కథనీ విమర్శనా దృష్టితో చర్చించటం ఎంతో ఆహ్లాదంగా ఉండేది క్రమంగా ఎక్కువ కవితలు, అప్పుడప్పుడు కథలు రాస్తుండేదాన్ని నా మొదటి స్కెచ్ జగతి' పత్రికలో ప్రచురింపబడింది ఇప్పటికి ఎనభై కథల వరకూ ప్రముఖ వార, మాస పత్రికలకు రాశాను రెండు కథల సంపుటాలు (ప్రేమలేఖ, ప్రయోజనం) ఆరు నవలలు పుస్తకాలుగా వచ్చాయి

సాధారణంగా ఏ రచయితైనా మంచి రచనలే చెయ్యాలనుకుంటా రనుకుంటాను ఒక్కొక్కసారి మంచి రచన చెయ్యగలుగుతాం ఒక్కొక్కసారి

## రాజ కయ్యాలు

—శంకు




# మనలో మాట

కుదరదు మనం రాసిన దాన్ని మమకార రహితంగా పరిక్షించుకోడంలోనే రచయిత ప్రతిబ ఉందనుకుంటాను నేను

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్రి గారి కథలు తరుచూ చదివినవే మళ్లీ మళ్లీ చదువుకోవడం నాకిష్టం ఎందరో గొప్ప గొప్ప కథా రచయితలు తెలుగు సాహిత్యంలో తమ అమూల్య రచనలు మన కోసం చేసి ఉంటారు అవి చదవటమే అదృష్టం అనుకుంటాను సాహిత్య పరంగా మావారు శ్రీ శ్రీకాంతశర్మగారు మంచి సలహా లివ్వడమే కాకుండా మా పిల్లలు కిరణ్మయి, మోహన్‌కృష్ణ సంగిత సాహిత్యాలలో మంచి అబిరుచి అబిలాష చూఫించటం నాకు ఆనందంగా ఉంటుంది

నేను అప్పుడప్పుడు రేడియోలో లలిత సంగితం పాడుతూంటాను వచన కవితలు రాస్తూంటాను అయితే కథా రచన మీద నాకు ప్రత్యేకాభిమానం


ప్రస్తుతం నేను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుంటూరు డిపో మేనేజర్ వారి కార్యాలయంలో ఎకౌంటెంట్‌గా పని చేస్తున్నాను అని పేర్కొన్నారు

దీపావళి కథలపై మేము నిర్వహించిన వ్యాసరచన పోటీలో హైదరాబాదుకి చెందిన శ్రీ టి. బాలగంగాధరరావు రాసిన వ్యాసానికి మొదటి బహుమతి రు 250/-, మానేపల్లి నించి శ్రీ వి విజయభాస్కర రామారావు రాసిన వ్యాసానికి రెండవ బహుమతి రు 150/-, విజయవాడకి చెందిన కుమారి ఎ అనంతలక్ష్మి రాసిన వ్యాసానికి మూడవ బహుమతి రు 100/- లభించాయి ఈ ముగ్గురికి మా అభి నందనలు బహుమతులు అందుకున్న ఈ మూడు వ్యాసాలనీ ఈ సంచికలో వేసాము

ఎప్పటి వలెనే ఈ ఏడాది కూడా సినిమా బాలట్ నిర్వహిస్తున్నాము పాఠకులు ఈ సంచికలో ప్రచురించిన బాలట్ పత్రాన్ని పూర్తి చేసి 1986 ఫిబ్రవరి 8వ తేదిలోగా సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక గాంధీనగరం విజయవాడ-520003 అన్న చిరునామాకి పంపగోరుతున్నాము కవరు పైభాగంలో సినిమా బాలట్' అని రాయవలసిందిగా కోరుతున్నాము పాఠకుల సౌకర్యం కోసం 1985 లో విడుదలైన తెలుగు చిత్రాలు, వాటి దర్శకులు, సంగిత దర్శకుల జాబితాన్ని ఈ సంచికలో వేసాము పాఠకులందరూ సినిమా బాలట్‌లో ఉత్సాహంతో పాల్గొనగలరని ఆశిస్తున్నాము □

## న్యూఢిల్లీ లేఖ

# పంజాబ్ సమస్యపై తుల్లీ – జాకబ్‌ల పుస్తకం



డా. జయదుబాషి

ఎంత ప్రయత్నించినా పంజాబ్‌ని లేదా బింద్రన్‌వాలెని మీ స్మృతి పథం నించి తొలగించడం సాధ్యం కాదు సిక్కులకి ఆ పీడ కలని వదిలించుకోవటం అన్నది మరింత కష్టం బింద్రన్‌వాలె పైకి రావటం దగ్గర్నించి అకాలీలతో కేంద్రం చేసుకున్న ఒప్పందం వరకూ బి బి స కి వార్తలు అందించిన మార్క్ తుల్లీ సతీష్ జాకబ్‌లు ఒక పుస్తకం రాసారు అది వ్యాపార దృష్టితో సమయానుకూలంగా రాసిన డజన్ల కొద్దీ పుస్తకాల కన్నా ఎంతో అద్భుతంగా ఉన్నది బంగారుగుడిలో జరిపిన సైనిక చర్యే శ్రీమతి గాంధి చివరి పోరాటంగా వారు పేర్కొన్నారు అది నిజమే ఆ తర్వాత అయిదు నెలలు తిరగకుండానే ఆమె దారుణంగా హత్య చెయబడ్డారు అయితే ఆ హత్యాకాండ ఆమెతో నే ఆగిపోలేదు అది పంజాబ్‌లో ఇంకా కొనసాగుతూనే ఉన్నది అసలు ఈ సంఘర్షణకి కారణం శ్రీమతి గాంధియే దానిని ఆమె జైల్‌సింగ్‌తో పాటు తమ ఇద్దరు కుమారుల సహాయంతో ప్రారంభించారు అదే అక్కడ దాదాపు అంతర్యుద్ధం అనదగిన పరిస్థితులకి దారి తీసింది

దానిని ఎవరు ప్రారంభించారన్న విషయాన్నంతా తుల్లీ, జాకబ్‌లు సూటిగా వివరించారు:

బింద్రన్‌వాలెని, హిందువులపై ద్వేషంతో పెంపొందిన ఆయన సిక్కు మతతత్వాన్ని తప్పు పట్టటం సబబుగానే కనిపిస్తుంది కానీ మతోన్మాదం శూన్యంలో నించి పుట్టుకు రాదు కదా! షా లేకపోతే ఖొమేని లేడు ఇందిరాగాంధి లేకుండా బింద్రన్‌వాలె ఉండడు అది చాలా కఠోరమైన నిర్ణయం లాగే ఉండవచ్చు ఏది ఏమైనా బింద్రన్‌వాలె మతతత్వానికి కారణమైన రాజకీయ వాతావరణానికి బాధ్యత ఆమెదే ఇందిరాగాంధి కాంగ్రెసు పార్టీయే బింద్రన్‌వాలెని రంగంలో దింపింది ఇందిరాగాంధి ప్రభుత్వమే పంజాబ్‌లో తన విధి నిర్వహణని అస్తవ్యస్తం చెయడానికి ఆయనని అనుమతించింది

అయితే శ్రీమతి గాంధి ఒక్కరే కాదు ఇందులో ఉన్నది ఆమెకి సహాయపడిన వారు బహుశ ప్రోత్సహించిన వారు సంజయ్‌గాంధి జైల్‌సింగ్‌లు

సంజయ్‌గాంధి జైల్‌సింగ్ (బింద్రన్‌వాలెని రంగంలోకి దింపిన వారు) లకి అకాలీలని ఇబ్బంది పెట్టేందుకు ఒక పార్టీ కావలసి వచ్చింది అందుకే 13 ఏప్రల్ 1978 న ఒక కొత్త పార్టీ రూపొందింది అంతకి వారం రోజుల ముందే నిరంకారీ సమావేశంపై దాడి జరిగింది ఆ కొత్త పార్టీని దళ్ ఖల్సా అన్నారు, అంటే పవిత్రుల పార్టీ రంజిత్‌సింగ్‌కి ముందు కాలంలో సిక్కు సైన్యానికి ఉన్న పేరది దాని ప్రారంభ సమావేశం చండిఘర్‌లోని అరోమా హోటల్‌లో జరిగింది ఆ హోటల్‌లో ఉద్యోగి ఒకరు చెప్పిన దాన్ని బట్టి ఆ హోటల్ బిల్లు రు 600 జైల్‌సింగ్ చెల్లించారు ఆ సమావేశంలో ఖలిస్తాన్ స్థాపన చర్చ జరిగింది బంగారుగుడిలో సైనిక చర్యపై తర్వాత ప్రభుత్వం సమర్పించిన శ్వేత పత్రంలో స్వతంత్ర ప్రతిపత్తి గల సిక్కు రాష్ట్రం కావాలన్న కోర్కెని బహిర్గతం చెయ్యడమే దళ్ ఖల్సా స్థాపనలో గల ప్రధానోద్దేశం అన్న విషయాన్ని అంగీకరించడం జరిగింది దళ్ ఖల్సా వార్తలని ప్రముఖంగా మొదటి పేజీల్లో ప్రచురించమని జైల్‌సింగ్ ఎలా ఫోన్‌లు చేసే వారో చండిఘర్‌లోని పత్రికల వారికి గుర్తు ఉన్నది

ఆ సమయంలో రాజీవ్‌గాంధి రంగంలో లేరు 1978 లో శ్రీమతి గాంధి, జైల్‌సింగ్ లిద్దరూ అధికారంలో లేనప్పుడు ఇది జరిగింది అయినా సంజయ్ హడావుడి మాత్రం తగ్గలేదు 1980 తర్వాతే రాజీవ్ రంగ ప్రవేశం చేసారు రెండవ శ్రేణి అధికార వర్గానికి చెందిన అలిగ్జాండర్ వతీ వంటి వారితో ఆయన కూడా చేరి పంజాబ్ సమస్యని మరింత ఉధృతం చేసారు బింద్రన్‌వాలె అనుచరుడైన సంతోక్‌సింగ్ సిక్కు రాజకీయాలలో అత్యంత సహజమైన అంతర్గత కలహాల వల్ల డిల్లీలో కాల్చి చంపబడ్డారు ఆయన స్మారక సభకి రాజీవ్‌గాంధి జైల్‌సింగ్‌లు హాజరైనారు వారి ఫోటోలని కూడా ఆ పుస్తకంలో ప్రచురించారు వాటిలో జైల్‌సింగ్ బింద్రన్‌వాలె పక్కనే కూర్చున్నారు ఇది 1981 లో జైల్‌సింగ్ కేంద్రంలో దేశీయాంగ మంత్రిగా ఉన్నప్పుడు జరిగింది తుల్లీ జాకబ్‌లు రాసిన దాన్ని బట్టి శ్రీమతి గాంధికి బింద్రన్‌వాలెకి సంతోక్‌సింగ్ అప్పుడు తన గురువు గారికి శ్రీమతి గాంధికి మధ్యవర్తిగా పని చేసేవాడు ఆయన

బంగారు గుడిలో సైనిక చర్యకి ముందు ఒకనెలవరకూ శ్రీమతి గాంధి, బింద్రన్‌వాలెతో మంతనాలు కొనసాగిస్తూనే ఉన్నారు సంతోక్‌సింగ్ మరణానంతరం ఆమెకి బింద్రన్‌వాలెకి మధ్య వ్యక్తిగా ఆర్ ఎల్ భాటియా పనిచేశారు ఈయన 1980 సాధారణ ఎన్నికలలో అమృత్‌సర్ నియోజకవర్గంనించి పోటీ చేసినప్పుడు బింద్రన్‌వాలె ఆయనకి గట్టి మద్దతు నిచ్చారు ఆవిధంగా ఆయన బింద్రన్‌వాలెకి దగ్గరైనారు ఆ రోజులలో బింద్రన్‌వాలెకి కుడిభుజం అయిన అమ్రిక్‌సింగ్‌ని తీసుకురావటంకోసం బంగారు గుడికి ఒకకారు పంపబడుతూ ఉండేది

అదలా ఎందుకు జరిగింది? దర్బారా సింగ్‌పై ప్రతీకారాన్ని జైల్‌సింగ్ తీర్చుకున్నారన్న విషయం మనందరికి తెలిసిందే కానీ తుల్లీ ఇచ్చిన వివరణ ఏమిటంటే – శ్రీమతిగాంధి త్వరగా ఏ నిర్ణయం తీసుకోలేరని ముంచుకు వస్తున్నదనుకుంటేనే తప్ప ఆమె తగిన చర్య తీసుకోరు కాబట్టి బింద్రన్‌వాలె విషయంలో ఆమె పరిస్థితులు చెజారి పోయేదాకా ఉపేక్షించారని నాకు తెలిసినంతవరకూ అసలు కారణం ఏమిటంటే ఆమెకి ముందు చూపులేదు తమ వెనుక ఏమి జరుగుతున్నదో ఆమెకి తెలియదు పోలీసు సహా అన్ని వ్యవస్థలని ఆమె పాడుచేశారు స్తోత్ర పాఠాలతో ఆమెని ఆకాశానికి ఎత్తేవారికి తప్ప మరెవరికీ ఆమె ఉపయోగపడలేదు. సంజయ్ మరణం ఆమెని విపరీతంగా భయాందోళనలకి గురిచేసింది అధికారం తమ చేజారిపోకుండా ఉండటానికి ఏమి చెయ్యడానికైనా ఆమె వెనుకాడలేదు ఇక తమ ఆశలన్నీ రాజీవ్‌పైనే పెట్టుకున్నారు అల్పసంఖ్యాకవర్గం వారు తమకి దూరమైపోతున్నారన్న విషయం తెలిసి హిందువులకి రక్షణ కల్పించే వ్యక్తి తాము ఒక్కరేనన్న భావాన్ని కలిగించడం అన్నది ఆమెకి తప్పనిసరి అయింది సైనిక చర్యకి పూర్వం రెండు సంవత్సరాలపాటు పంజాబ్‌లో ఇతరచోట్ల హిందువులని ఊచకోత కోస్తున్నా ఆమె ఏ చర్యా తీసుకోలేదు హిందువులు ఆమె నిజాయితీని ధైర్యాన్ని శంకిస్తున్నారన్న విషయం ఆమెకి తెలిసిన తర్వాతనే ఆమె చర్య తీసుకున్నారు పంజాబ్ విషాదాంతానికి బాధ్యులు ఎవరైనా చివరికి తిరిగి నెహ్రూ కుటుంబమే దానివల్ల ప్రయోజనాన్ని పొందింది

శ్రీమతి గాంధి బయటికి వదలిపెట్టిన పంజాబ్ భూతం ఇంకా తిరిగి సీసాలో బంధింపబడలేదు బొంబాయి వారపత్రిక ఒకదానిలో పడినవార్తని బట్టి ఈక్వెడార్ దాదాపు ఖలిస్తాన్‌ని గుర్తించింది లండన్‌లో ఖలిస్తాన ప్రభుత్వం అని చెప్పుకుంటున్నవారు జారిచేసిన పాస్‌పోర్ట్‌లని ఆదేశం ఆమోదిస్తున్నది లండన్‌నించి ఆ వార్త రాసిన వ్యక్తి చెపుతున్న దానిని బట్టి మొరాకో, మరికొన్ని అరబ్ దేశాలతో సహా దాదాపు పది దేశాలు ఈక్వెడార్‌ని అనుసరించడానికి తగిన సమయంకోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తున్నది శ్రీమతి గాంధి కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన యాస్సర్ అరాఫత్ కూడా, నాలుగేళ్ల-క్రితం బింద్రన్‌వాలె చేసినట్లుగానే. రేపో మాపో అటు పక్కకి మారిపోయినా నేనేమి ఆశ్చర్యపోను ☐




## ముఖచిత్రం

చెంగల్వ చేతిని
చేమంతి బుగ్గన చేర్చిన
సుమ సుకుమారి
ముద్దు మోముపై
చిరునవ్వు విరిసె
పలువరుస మెరిసె
నా మనసెంతో మురిసె
చంద్రహాసుని ప్రియపుత్రిక
సుహాసిని ముఖచిత్ర
ఆంధ్రసచిత్ర వారపత్రిక
మరువలేని రసగుళిక

-మంతెన విజయలక్ష్మి, విజయవాడ

## కథలు

రమణశ్రీ గారి ఫోటో కథ ఈ దేశంలోని అసంఖ్యాక మూర్ఖ జనానికి చెంపదెబ్బలాటిది రచయితకు నా హృదయ పూర్వక అభినందనలు

సిద్ధినేని వెంకటేశ్వరరావు, సంగం జాగర్లమూడి

* * *

నటి కుమారి సత్యకళ (20–26) ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రికలో వెలువడిన ఫోటో' కథ బాగుంది దొంగ స్వాముల మహిమలకు లోనయి అనాలోచితంగా, అనాగరికంగా వారిని పూజించి సేవించే భక్తులకు కనువిప్పు కలిగించగలదు రమణశ్రీ గార్కి అభినందనలు

సింగం దత్తాత్రేయమూర్తి ఇతరులు ఒంగోలు

## సీరియల్స్

27 డిసెంబర్ 85 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం నటి సుహాసిని చాలా ఆకర్షణీయంగా ఉంది నీడలు–నిజాలు సీరియల్ బాగుంది విన్నకోట సుశీలాదేవి గారికి నా అభినందనలు ఇతర కథలు కూడా చాలా బాగున్నాయి కాంచనసౌధం ముగింపు చాలా బాగుంది వారం వారం మంచి కథలు వేస్తున్న ఆంధ్రసచిత్ర వారపత్రికకు నా అభినందనములు

కె పి రామవమ్మ ఇతరులు రాజమండ్రి

* * *

డిశంబర్ 27–2 సంచికపై నటి సుహాసిని ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయముగా ఉంది నీడలు–నిజాలు, ప్రతిభ సీరియల్స్ మాకెంతగానో నచ్చాయి

పాణింగిపల్లి రవి టి వెంకటరెడ్డి అనపర్తి

* * *


అంతరాలు–అంతర్యాలు సీరియల్ చాలా బాగుంది ముగింపు చాలా బాగా చేసేరు రచయితకు నా హృదయపూర్వక అభినందనలు

బీమిడిపాటి కామేశ్వరి బిలాయి

## న్యూఢిల్లీ లేఖ

'దేశభక్తికి బాష అవరోధం కాదు' డా జయదుబాషి గారి న్యూఢిల్లీ లేఖ ఆలోచింపజేసేదిగా ఉంది

పానకాలు, గుంటూరు





# ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)
17-23 జనవరి, 86
శ్రీ క్రోధన నామ సం పుష్య శు సప్తమి
సంపుటము 78 : సంచిక 19
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

| | | |
|---|---|---|
| విడి ప్రతి వెల | రు | 2-50 |
| పోస్టులో 6 నెలల చందా | రు | 71-50 |
| పోస్టులో 12 నెలల చందా | రు | 143-00 |

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ-520 003


## విషయానుక్రమణిక





ఫోర్‌హాన్స్ ఫ్లోరైడ్
ప్రసిద్ధ ఫోర్‌హాన్స్
రక్షణ అందిస్తుంది.

FOR THE GUMS
**Forhan's**
with active FLUORIDE to check tooth decay

**ఫోర్ హాన్స్ ఫ్లోరైడ్ చిగుళ్లను బిగిస్తుంది. పుప్పిపళ్లను ఎదుర్కొంటుంది.**

404 GM 244 TE

కొత్త సీరియల్ ప్రారంభం!



## ఎన్. భారతీదేవి

# ప్రేమసాగరం

**అది రెండంతస్థుల బంగళా. ఆ బంగళా చుట్టూ ఎత్తయిన ప్రహరీ.**

**ఆ ప్రహరీకి నాలుగు గజాల దూరంలో, ఆ బంగళాను, కాపలా కాస్తున్న రక్షక భటుల్లా ఎత్తయిన కొబ్బరిచెట్లు. గేటులో నుంచి, వరండా వరకూ నున్నని తారురోడ్డు.**

ఆ రోడ్డు కిరుపక్కలా అందంగా కత్తిరించి ఉన్న క్రోటన్ మొక్కలూ, విరబూసిన చామంతులూ.

లాన్‌లో రక రకాల గులాబీలు, మందారాలు, నందివర్ధనాలు, మల్లెలు, జాజులూ, రంగు రంగుల పూలచెట్లు విరగబూసి, చూపరులను ఆకర్షిస్తున్నాయి

బంగళాలో ఖరీదయిన కార్పెట్లు, విలువయిన ఫర్నిచర్, గోడలకు తైలవర్ణ చిత్రాలు– అడుగడుగునా అక్కడ లక్ష్మి తాండవిస్తున్నట్టుగా అనిపిస్తుంది

ఆ బంగళాకు యజమాని రఘునాద్ సిటీలో పెద్దపేరున్న బిజినెస్ మ్యాగ్నెట్లు రోజుకు కొన్ని వేలు సంపాదించగలడు కొన్ని వేలు ఖర్చు పెట్ట గలడు

ఇంచుమించు నాలుగు గంటల నుంచి అతను లాన్‌లో పూలచెట్ల మధ్య కూర్చునున్నాడు

దినచర్యలో అలిసిపోయిన సూర్యుడు అస్తమించాడు ఆకాశ వీధుల్లోకి నెలరాజు విహారానికి వచ్చాడు అతని రాకతో పులకరించిన ప్రకృతి కన్య వింతసోయగాలను వెదజల్లుతోంది

రక రకాల పూలపరిమళాలతో నిండిన చల్లటి చిరుగాలి మనస్సుకు హాయి గొల్పుతుంది

వాతావరణం ఎంత నిర్మలంగా, ఆహ్లాదకరంగా ఉందో రఘునాద్ మనస్సు అంతకు రెట్టింపు అలజడిగా ఉంది

అతని గుండెల్లో అగ్ని గోళాలు బ్రద్దలవుతున్నాయి మనస్సులో పెను తుఫాన్ చెలరేగుతోంది అందుకు కారణం

అతని ప్రాణంలో ప్రాణం ఊపిరిలో ఊపిరి అయిన స్వప్న మెంటల్ హాస్పటల్ స్పెషల్ రూమ్‌లో స్పృహలేని స్థితిలో ఉంది

రఘునాద్ నాలుగు రోజుల నుంచి ఊళ్ళో లేడు రాగానే స్వప్న హాస్పటల్‌లో ఉన్న విషయం తెలిసింది

వెంటనే హాస్పటల్ కెళ్ళాడు స్పెషల్ రూములో స్వప్న బెడ్ మీద పడుకునుంది అప్పటికే చెయ్యవలసిన ఎమర్జన్సీ ట్రీట్‌మెంట్ అంతా పూర్తయింది స్వప్న తెలివిలో లేదు సెలైన్ వెడుతోంది స్వప్న భర్త జయరాం వంట మనిషి రాములమ్మ అక్కడే ఉన్నారు

స్వప్న భర్త జయరాంను చూస్తుంటే రఘునాద్‌కు అతన్ని షూట్ చేసి చంపాలన్నంత ఆవేశంగా ఉంది అతనెదురుగా కూర్చోవాలంటేనే అసహ్యంగా ఉంది మనస్సును నిగ్రహించుకుని అతి ప్రయత్నం మీద రెండు గంటలున్నాడు స్వప్న దగ్గర

స్వప్న కింకా తెలివి రాలేదు ఉదయం వరకూ అపస్మృతి అలాగే ఉంటుందని చెప్పింది డాక్టరు అక్కడ స్వప్నను అలా చూస్తూ ఉండలేక బరువెక్కిన హృదయంతో ఇంటి కొచ్చాడు వచ్చిందగ్గర్నుంచి శిలలా అలాగే కూర్చున్నాడు

చాలా రాత్రి గడిచిపోవటం మూలంగా వాతావరణం నిశ్శబ్దంగా ఉంది

రఘునాద్ కళ్ళనుంచి కన్నీళ్ళు దారాపాతంగా కారిపోతున్నాయి

స్వప్నా! నువ్వు ఎప్పుడో చనిపోయావన్న నిజాన్ని నేను భరించలేను. అంతకంటే ముందుగా నేను చచ్చిపోతే ఎంత బావుంటుంది?

చిన్ననాటి నుంచి నీతో పంచుకున్న అనుభూతుల్ని జ్ఞాపకాలనూ అతి పదిలంగా గుండెల్లో దాచుకుని గతం తాలూకు జ్ఞాపకాల్ని నెమరు వేసుకుంటూ మనుగడ సాగిస్తున్నాను. నీ ముఖంలో ప్రతిఫలించే సంతోషమే నా జీవితానికి వెలుగనుకున్నాను. నా జీవితం ఏమయినా నువ్వు సుఖంగా సంతోషంగా ఉంటే చాలనుకున్నాను. స్వప్నా! నిన్నెలా రక్షించుకోను? ఎలా దక్కించుకోను?

కలిమిలో పుట్టి కలిమిలో పెరిగి లక్షాధికారి మాధవరావు గారికి ఒక్కగా నొక్క కూతురిగా రాజభోగాలననుభవిస్తూ అపురూపంగా పెరిగిన స్వప్న ఈ రోజు అన్నీ ఉండి ఏమీ లేనిదానిలా, నిస్సహాయంగా మృత్యువుతో పోరాడుతూ మెంటల్ హాస్పటల్‌లో ఉంది. చెయ్యి తిరిగిన శిల్పి మలిచిన శిల్పంలా తీర్చి దిద్దినట్లుండే అవయవ సౌష్ఠవంతో విశాల నయనాలతో అందానికి ప్రతిరూపంగా ఉండే ఆనాటి స్వప్నరూపానికి చిక్కి శల్యమై మంచానికి అంటుకుపోయినట్లున్న ఈనాటి స్వప్న రూపానికి పోలికే లేదు.

స్వప్నా! నీ జ్ఞాపకాలతో, యుగాలనయినా పంటరిగా గడపగల ననుకున్నాను. నువ్వు లేని జీవితాన్ని ఊహించలేను. ఆ శూన్యాన్ని నేను భరించలేను.

అకుచాటు పూవులా అపురూపంగా పెరిగిన నిన్ను హాస్పటల్ రూములో చూస్తుంటే నిన్నలా చూడటానికేనా నేను బ్రతికున్నదనిపించింది.

నవ్వుతూ తుళ్ళుతూ ప్రపంచంలోని సంతోషమంతా నీ స్వంతమే అన్నట్లుగా ఉంటూ అందరికీ ఆనందాన్ని పంచే నువ్వు అన్నీ కోల్పోయి జీవచ్ఛవంలా హాస్పటల్‌లో ఉండటం చూసిన తర్వాత కూడా నా గుండె బ్రద్దలవ్వలేదేం? నేనింకా బ్రతికున్నానేం? నేను నిన్ను ప్రేమించటం నిజం కాదా?

అసలు దేముడున్నాడా? ఉంటే, నీకింత అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటాడా? ఏ తప్పు చెయ్యకుండా శాపగ్రస్తురాలిలా ఎందుకిలాంటి శిక్షను అనుభవిస్తున్నావు?

దేముళ్ళూ దేవాలయాలూ పాపం పుణ్యం అంతా ట్రాష్.

స్త్రీ పురుషుల మధ్య ఇంతటి బలీయమయిన ప్రేమెందుకు?

అసలు ప్రేమంటే ఏమిటి? ఒక జీవి మరో జీవికోసం తపించటమేనా ప్రేమంటే?

ఆలోచనల తీవ్రతతో, అతని తల బ్రద్దలయిపోతున్నట్లుగా ఉంది. కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు.

అతని గుండెల్లో బాధా కోపం ఆవేశం ఆవేదనా ఒక్కసారిగా పెల్లుబుకుతుంటే ఆ బాధను భరించటం కష్టమయిపోతుంది. ఏదో చెయ్యాలన్న ఆవేశం, ఏమీ చెయ్యలేని నిస్సహాయతా అతని మనస్సును రంపపు కోతకు గురిచేస్తున్నాయి. అతని కళ్ళు వర్షిస్తూనే ఉన్నాయి. అతని మనస్సు గతంలోకి పరుగుతీసింది.

* * * * * * * *

మాధవరావుగారు రామారావు గారు ప్రాణస్నేహితులు. అరమరికలు లేని స్నేహం వాళ్ళది. మాధవరావు గారి ఏకైక సంతానం స్వప్న. రామారావుగారి కొడుకు రఘునాథ్. పిల్లలు పుట్టినప్పటి నుంచి స్నేహితులిద్దరూ వియ్యమందుకోవాలనుకునేవారు.

రెండు కుటుంబాల మధ్య తరుచుగా రాకపోకలుండేవి. స్వప్నంటే చిన్నప్పటి నుంచి రఘునాథ్‌కు అమితమయిన ప్రేమ. అంత చిన్న వయస్సులోనే అతను స్వప్న మీద చూపించే ప్రేమకు స్నేహితులిద్దరూ ఆశ్చర్యపోయేవారు.

నిరంతరం పరిభ్రమించే కాలచక్రంలో పదిసంవత్సరాలు గడిచిపోయాయి. రఘునాథ్ బి. కామ్ పూర్తిచేసి వాళ్ళ నాన్నగారి బిజినెస్ వ్యవహారాలు చూస్తున్నాడు. స్వప్న బి. ఏ. మొదటి సంవత్సరం చదువుతోంది.

సృష్టిలో అణువు అణువునూ పరవశింపజేసేది ప్రేమ. ఆ రెండక్షరాలలోనే సృష్టి రహస్యం ఇమిడి ఉంది. ప్రేమ అనే ప్రవాహంలో పడి కొట్టుకుపోతూ తీరం చేరలేని అభాగ్యులు కొందరయితే, ప్రేమ బంధంతో జీవితాలను ముడి వేసుకుని జీవితపు విలువలను అనుభవిస్తూ ప్రేమ చరిత్ర పుటల్లో చిరంజీవులుగా నిలిచేవారు మరికొందరు.

ప్రేమనేది ఉన్మాదంతో పలికే ప్రేలాపన కాదు. ప్రేమ అనే రెండక్షరాలను ఆ



అక్షరాలకున్న శక్తిని అంచనా వేయలేం

కాలేజి నుంచి బయటకొచ్చింది స్వప్న డ్రైవర్ ఇంకా కారు తీసుకురాలేదు గేటు దగ్గర నిల్చుంది

స్వప్నా! అన్న పిలుపుకు పక్కకు తిరిగి చూసింది

నేనే పిలిచాను కారులో నుండి చూస్తూ అన్నాడు రఘునాథ్ కారుదగ్గరకొచ్చింది స్వప్న

అంకుల్! కారు తీసుకుని పని మీద అర్జంటుగా బెంగుళూరు వెళ్ళారు నిన్ను ఇంటి దగ్గర డ్రాప్ చేసి వెళతాను అంటూ కారు డోర్ తెరిచాడు స్వప్న ఎక్కి కూర్చోగానే–

స్వప్నా! ఇంటి దగ్గర మీ మమ్మీ కూడా లేదు ఒంటరిగా కూర్చుని ఏం చేస్తావు? బీచ్ కెళదామా? అన్నాడు

మమ్మీ! ఎక్కడి కెళ్ళింది?

మా ఇంటి దగ్గరుంది మీ మమ్మీ నాకు ఫోన్ చేసి అంకుల్ బెంగుళూరు వెళ్ళిన విషయం చెప్పి నిన్ను తీసుకు రమ్మంది

మమ్మీ డాడీ లేకుండా ఆ లంకంత బంగళాలో ఒక్క నిముషం కూడా ఒంటరిగా ఉండలేను బీచ్‌కే తీసుకెళ్ళండి అంది రఘునాద్ కారును బీచ్ రోడ్ వైపు తిప్పాడు

అలసిపోయిన దినకరుడు పశ్చిమ కనుమల చాటుకు చేరుకున్నాడు వెలుగునీడల వింత కాంతుల మధ్య రామకృష్ణా బీచ్ కోలాహలంగా ఉంది

రఘునాద్‌కు చెప్పుకోతగిన స్నేహితులంటూ ఎవరూ లేరు పరిచయస్థుల్లో క్లాస్‌మేట్స్‌తప్ప నిరంతరం బిజినెస్ వ్యవహారాల్లో మునిగి తేలుతూ ఉండే అతనికి బీచ్ కొచ్చి సరదాగా గడిపేటంత తీరికుండదు స్వప్నతో ఎక్కువ సమయాన్ని గడపాలన్న కోరికతో వచ్చాడు

ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు చల్లటి గాలికి ఆమె ముంగురులు అలవోకగా నుదుటి మీద పడుతుంటే మబ్బుల చాటు నుంచి తొంగి చూస్తున్న చందమామలా ఆమె ముఖం మరింత ఆకర్షణీయంగా ఉంది పమిట చెరగు తెరచాపలా ఎగురుతూ అప్పుడప్పుడు అతని ముఖాన్ని తాకుతుంటే ఆమెకు ఎంతో దగ్గరయినట్టుగా చిత్రమయిన అనుభూతికి లోనవుతుంది అతని మనస్సు

మౌనంగా కూర్చున్నావేం స్వప్నా? ఆమె కళ్ళలోకి ఆరాధనగా చూస్తూ అన్నాడు

ఏముంది ఏం చెయ్యమంటారు? అంది నవ్వుతూ ఆమె నవ్వుతుంటే, పగడాల అంచుల మధ్య మెరిసే ముత్యాల్లా ఆమె పలువరుస తళుక్కుమంది

స్వప్నతో అతను పెంచుకుంటున్న అనుబంధం విడదీయరానిది అపురూపమయినది ఆమెను చూస్తేనే చాలు అతని అంతరంగంలో సంతోషతరంగాలు ఎగిసిపడతాయి చాలా సంవత్సరాలుగా అతని మనస్సుకు అల్లుకుపోయి ప్రేమ పరిమళాలు అందిస్తున్న ప్రేమమూర్తి ఆమె లేత వయస్సులో అతని మనస్సునిండా హత్తుకుపోయిన రూపం ఆమెది అతని హృదయరాణి ఆమె ఎన్నో జన్మల మధురానుభూతుల్ని అతనిలో కలిగించి చెప్పలేని భావపరంపరలను రేకెత్తించి, అతనిలో ప్రేమకు అంకురార్పణ చేసిన ప్రేమైకమూర్తి ఆమె

అతని ఊహల్లో ఆమె అతని ఆలోచనల్లో ఆమె ఆమె దూరంగా ఉన్నంత సేపు ఎన్నో విషయాలు మాట్లాడాలనుకుంటాడు ఆమె ఎదురుగా ఉంటే తీయని మధురోహలతో మనస్సు నిండిపోయి గుండె గొంతులో అడ్డుపడినట్టుగా ఏమీ మాట్లాడలేడు

ఏమిటి? నన్నేదో ఎప్పుడూ చూడని కొత్త వ్యక్తిని చూస్తున్నట్టు పట్టి పట్టి చూస్తున్నారు? అంది నవ్వుతూ


అదే నాకూ అర్థం కావటం లేదు ఎన్నిసార్లు చూసినా నా కళ్ళకు కొత్తగా అందంగా కనిపిస్తావు

ఎందుకయినా మంచిది ఒకసారి కళ్ళ డాక్టర్ దగ్గరకెళ్ళి కళ్ళు పరీక్ష చేయించుకోండి అంది నవ్వుతూ ఆమె నవ్వు అతనికి మైమరపును కలిగిస్తుంది మల్లెపూలు అమ్మే కుర్రాడు వచ్చాడు వాళ్ళ దగ్గరకు నాలుగు మూరల మల్లెలు కొని డబ్బులిచ్చాడు ఆపూలను తనే స్వయంగా ఆమె జడలో తురమాలనుకున్నాడు కానీ ఆమెకు తేలిక భావం కలుగుతుందేమో అన్న భయంతో ఆ పని చెయ్యలేక, ఆ పూలను ఆమె కందించాడు

తల నిండా పూలు పెట్టుకోవటం అంటే నాకు చిరాకు మీరు ప్రతిసారి పూలు కొంటారు మీ కోసం పెట్టుకోవాల్సి వస్తుంది ఇకముందు నాకొద్దు అంది అతని ముఖం చిన్నబోయింది పూలంటే ఇష్టపడని ఆడవాళ్ళు కూడా ఉంటారా? అనుకున్నాడు అతనికి పూలంటే చాలా ఇష్టం స్వప్నది పొడవాటి జుట్టు ఆమె పొడవాటి జడలో పూలు పెట్టుకుంటే, కావ్య నాయకిలా ఉంటుంది

ఎంతసేపూ మాటల్ని అతను పొడిగించటమే తప్ప ఆమె పొడిగించదు తూచి, తూచి మాట్లాడే స్వప్న స్వభావం చిన్నప్పటి నుంచి అతనికి తెలిసినా ఏదో ఒక సందర్భంలో బాధపడకుండా ఉండలేడు

బాధతో కెవ్వుమని అరిచింది స్వప్న అప్రయత్నంగా, ఆమెకు దగ్గరగా జరిగి ఆమెను గుండెలకు అదుముకున్నాడు అప్పుడు చూసాడు ఆమె లేతపాదాన్ని పీత గట్టిగా కరిచి పట్టుకుంది గుండెను కత్తితో చీల్చినట్టుగా విలవిల్లాడిపోయాడు చేత్తో పీతను లాగి, దూరంగా విసిరేసాడు బంగారు రంగు పాదం మీద రక్తపు చుక్కలు కనిపించాయి జేబులో నుంచి కర్చీఫ్ తీసి






# మొదలెట్టండి యివాళే - 6 వారాల్లో చూడండిక -

## వంటిఛాయను మెరుగుపరిచే క్రీమ్

# క్లియర్•టోన్

## మీ రంగురూపాల్ని కొత్తదనంతో రూపొందిస్తుందిక

**1**వ వారం




కోమలమైన చర్మం కేవలం మూడు రోజుల్లో !

**2**వ వారం




మొటిమల గుర్తులు పోతున్నాయి...
అబ్బ ఎంత హాయి !

**3**వ వారం




చూసావా, మోచేతులు నిగనిగలాడుతున్నాయి అప్పుడే.

**4**వ వారం



'నీ ముఖానికి ఛాయవచ్చి మెరుస్తోంది' అంది ఓ మిత్రురాలు

**5**వ వారం



ఎండలో కెళ్ళినా, వాడదిక చర్మం

**6**వ వారం



ఇప్పుడు నేనున్నా క్లియర్ టోన్ బృందంలో

క్లియర్•టోన్‌లోని అద్వితీయ సూత్రీకరణ. మీ చర్మానికి మరింత మెరుపునిస్తూ మరింత మెరుగైన ఛాయతో రూపొందిస్తుంది. సున్నితంగా. అంతేకాదు క్లియర్•టోన్‌లో గల ఒక ప్రత్యేకమైన పదార్థం, అసహ్యమైన ఆ మచ్చల్ని పోగొడుతుంది దీనిలోగల ప్రభావమైన 'మాయిశ్చరైజర్' మీ ఛాయను యితరులు మెచ్చుకునేటంతగా మెరుపునూ, మృదుత్వాన్నీ యిస్తుంది. ఇదంతా కేవలం 6 వారాల్లో !

చక్కని ఆ ఫలితాలు అలాగే వుండటానికోసం క్లియర్•టోన్‌ని రోజుకు రెండుసార్లు రాసుకుంటూ వుండండి. యింట్లోనూ, ఎండలో బయిటికి వెళ్ళినప్పుడూను

మెరుగైన ఫార్ములా
తిరుగులేని ఫలితం




# క్లియర్•టోన్ మెరుగైన వంటిఛాయలోని రహస్యం - సహజమైన రీతిలో

లండన్ • పారిస్ • న్యూయార్క్

# ప్రేమసాగరం

ఆమె పాదాన్ని తుడిచాడు ఆమె పాదాన్ని తొడ మీద పెట్టుకున్నాడు

బయం నుంచి తేరుకొని స్వప్న అతని గుండెల్లో వదిగిపోయి అలాగే ఉంది అతని చేతులు లాలనగా ఆమె వెన్ను నిమురుతున్నాయి

బయపడ్డావా? అనురాగం ఉట్టిపడే స్వరంతో మృదువుగా అడిగాడు

సిగ్గుపడుతూ, అతని కౌగిలి నుంచి దూరంగా జరిగి కూర్చుంది సిగ్గుతో ఎర్రబారిన ఆమె చెక్కిళ్ళు నీరెండ కాంతిలో మంకెనపూవుల్లా మెరిసాయి

పీతక్కూడా అందమయిన నీ పాదాన్ని చూడగానే ముద్దు పెట్టుకోవాలనిపించింది కాబోలు అన్నాడు నవ్వుతూ

బయంతో హడలిపోయాను

పక్కన నేనుండగానే అతని మాటల్లో చిలిపితనం తొంగిచూస్తుంది

మీరు పక్కనే ఉన్నారుగా? ఇప్పుడు పీత నాకాలు పట్టుకోలేదా?

ముద్దొచ్చి మురిపెంగా ముద్దు పెట్టుకుంది అంతే గాలికి ఆమె పమిట చెరగు తెరచాపలా ఎగురుతూ దాని స్థానాన్ని తప్పింది ఆమె సౌందర్యం నుంచి చూపు మరల్చుకోలేకపోయాడు శంఖం లాంటి మెడ, ఆమె మేని పరిమళం, తాంబూలంతో పండినట్లున్న ఎర్రని పెదవులు అతన్ని కలల కౌగిళ్ళలోకి లాక్కుపోతున్నాయి ఆమె నడిచిన నేలకు పూజ చెయ్యాలనిపిస్తుంది అతనికి

ఇక వెళదామా? అంది చుట్టూ ముసురుకుంటున్న చీకటి తెరలను చూస్తూ

ఏం? మళ్ళీ ఏ పీతో పట్టుకుంటుందని బయంగా ఉందా?

అవేం కాదు చీకటంటే నాకు బయం

ఎవరయినా వింటే నవ్వుతారు చీకటికి బయపడటానికి నువ్వు పసిపాపవా? అన్నాడు నవ్వుతూ

ఎందుకో నాకు చీకటన్నా రక్తమన్నా బయం అందుకే నేను ఎరుపు రంగు బట్టలు కూడా కట్టుకోను

నువ్వు దేనికి బయపడకుండా అనుక్షణం నిన్ను నా కనురెప్పల మధ్య దాచుకుంటాను స్వప్నా అని చెప్పాలనుకున్న అతని మాటలు పెదవులు దాటి బయటికి రాలేదు

ఇక వెళదాం అంటూ లేచింది స్వప్న ఆమెను అనుసరించక తప్పలేదు రమునాద్‌కు

★ ★ ★ ★ ★

రామారావుగారి ఆఫీసు రూములో ఆయన కెదురుగా ఉన్న కుర్చీలో కూర్చునున్నారు మాదవరావుగారు

మాదవా! పాపం! మావాడి అవస్థ చూస్తుంటే నాకే బాదగా ఉంది అన్నారు రామారావుగారు

ఏమిటిరా! నువ్వనేది? రఘుకేమయింది? ఆతృతగా అడిగారు మాదవరావుగారు

'వాడికేం కాలేదు స్వప్నను గురించి ఆలోచిస్తూ వాడు రాత్రుళ్ళ సరిగా నిద్రపోవటం లేదనుకుంటాను ఈ మధ్య చిక్కిపోతున్నాడు అన్నారు రామారావు గారు హాస్యంగా నవ్వుతూ

నీకు వయస్సు పెరిగినా మాటల్లో చమత్కారం ఏమాత్రం తగ్గలేదు నేనింకేమిటో అనుకున్నాను రఘూ అంతగా బాదపడుతుంటే ఇంకా ఆలస్యం చెయ్యటం ఎందుకు? ఇద్దరికీ పెళ్ళి చేస్తే సరిపోతుంది

స్వప్న అబిప్రాయం తెల్సుకున్నావా?

ఇంత చిన్న విషయాలను గూడా అర్థం చేసుకోలేని వాడివి ఇంత పెద్ద

బిజినెస్ ఎలా చేస్తున్నావో నాకర్థం కావటం లేదు వాళ్ళను చిన్నప్పటి నుంచి చూస్తున్నాం ఒకరంటే, ఒకరికి ఎంత ప్రాణమో! రామారావ్ నీ కొడుక్కంటే నా కూతురెంతో అదృష్టవంతురాలు

ఎందుకనో?

ఆడపిల్ల తనను ప్రేమించే మగాడి దగ్గర సుఖపడినంతగా తను ప్రేమించే మగాడి దగ్గర సుఖపడలేదు రముకు స్వప్నంటే అమితమయిన ప్రేమ దాని బవిష్యత్‌ను గురించి నాకెలాంటి బయం లేదు నిశ్చింతగా ఉంది

నాకూ అలాగే ఉంది నీ కూతురు కోసమే, నేను ఒక్క కొడుకును కన్నాను నా కొడుకు కోసమే అన్నట్టుగా నువ్వు ఏకైక సంతానంగా స్వప్నను కన్నావు వాళ్ళిద్దరికి పెళ్ళిచేసి మనం నలుగురం ఇండియా అంతా తిరిగి చూసొద్దాం

హాయిగా పిల్లలు దగ్గర ఉండాలనుకోక ఇండియా అంతా తిరిగి చూడాలనుకుంటున్నావేమిటలా? అన్నారు మాదవరావ్‌గారు నవ్వుతూ

మనం జీవితాన్ని అనుబవించి, చివరి దశలోకి ప్రవేశించాం

మనమెందుకు వాళ్ళ మద్య? నాకెప్పుటినుంచో మనదేశంలోని ముఖ్యమయిన ప్రదేశాన్ని తిరిగి చూడాలనుంది వాళ్ళిద్దరికి పెళ్ళి చేస్తే మనకున్న బాద్యత తీరిపోతుంది

అలాగే వెళదాం

క్లబ్ కెళదామా?

మీ చెల్లాయి రోజూ ఒకటే గొడవ క్లబ్ కెళ్ళొద్దని

నీ ఆరోగ్యం గురించి నీకు శ్రద్ద లేకపోయినా, చెల్లాయికుంది మాదవా! నువ్వు విశ్రాంతిగా ఉండాలని డాక్టర్లు చెప్పారు కదా? హాయిగా రెష్టు తీసుకోమంటే నా మాట వినకుండా ఆ వ్యాపారమంటావు ఈ వ్యాపారమంటావు ఇంకా ఎందుకురా నీకు సంపాదన? కూర్చుని తిన్నా నాలుగుతరాల వరకు తరగనంత నువ్వు సంపాదించావు నువ్వు సంపాదించిన దాని కంటే ఎక్కువగా నేను సంపాదించాను మన పిల్లలు, వాళ్ళకు పుట్టిన వాళ్ళకూ కూడా సరిపోతుంది ఇకనుంచి నువ్వు బిజినెస్ మానేయి ప్రేమతో నిండిన మందలింపుతో అన్నారు రామారావుగారు

నా స్వప్నకు ఏ లోటూ ఉండకూడదు దాని సంతోషం కోసం ఎంతయినా పాటుపడాలనిపిస్తుంది ఎంతో సంపాదించాలనిపిస్తుంది

సంపాదన కూడా ఒక వ్యసనమే సంపాదించిన కొద్దీ, ఇంకా ఇంకా సంపాదించాలనిపిస్తుంది కొంత కాలానికి మనిషి తన ఉనికినే మరిచిపోయి డబ్బు సంపాదించే యంత్రంగా మారిపోతాడు నువ్వూ నేనూ సంపాదించింది చాలు నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో అన్నారు రామారావుగారు చిరునవ్వుతో స్నేహితుడి వైపు చూసారు మాదవరావుగారు

* * * * *

స్వప్న యూఫోమ్ పరుపు మీద నిద్రపట్టక, అటూ ఇటూ కదులుతోంది అది ఏ సి రూము ఆమె ఆలోచనలకు బయపడి, నిద్ర ఆమె చాయలక్కూడా రావటం లేదు బెడ్ రూములో నుంచి బాల్కనీలో కొచ్చి కూర్చుంది

పుష్యమాసం వెన్నెల వెండి తరగలా మెరుస్తోంది స్వప్న మనస్సులో జయరాం మెదిలాడు గుండెల్లో ఏదో తెలియని పులకింత అతను ఊహల్లో మెదిలితేనే, ఆమె చెక్కిళ్ళు కందిపోతాయి

ప్రేమ, పిచ్చిదంటారు గుడ్డిది కూడా ఈ ప్రేమ అనే బావన ఎప్పుడు ఎవరిమీద ఎందుకు కలుగుతుందో, ఎవరికీ తెలియదు అందం, చదువూ, ఐశ్వర్యం అన్ని పుష్కలంగా ఉన్న రమునాద్ ఎక్కడ? అందం, చదువూ తప్ప ప్రత్యేక అర్హతలంటూ ఏవీ లేని జయరాం ఎక్కడ? లక్ష్మిలో పుట్టి లక్ష్మిలో పెరుగుతున్న రఘునాద్‌కూ, పేదరికంలో పుట్టి పెరిగి, పేదరికాన్ని వారసత్వంగా పుచ్చుకున్న జయరాంకూ, నింగికి, నేలకూ ఉన్నంత తారతమ్యం ఉంది మనస్సు ఒక్కోసారి కోతిలాగెంతులేస్తుందేమో నన్ను అమితంగా ప్రేమించే రమునాద్‌ను బర్తగా ఊహించటానిక్కూడా, నామనస్సు వ్యతిరేకిస్తుంది జయరాం ఆలోచనలే ఎనలేని హాయినికలిగిస్తాయి ఇదేం చిత్రమో

రమునాద్‌ను, స్నేహితుడిగా, ఆత్మీయుడిగా ఊహించగలుగుతున్నాను గానీ, కాబోయే బర్తగా బావించలేక పోతున్నాను నా మనస్సు తెల్సుకోలేని రఘునాద్, నా మనస్సుకు దగ్గరగా రావాలని ప్రయత్నిస్తున్నాడు ఒక్కోసారి అతను చూపించే ఆరాదనా, ప్రేమా చూస్తుంటే అతన్ని మోసం చేస్తున్నానన్న బావనతో నా మీద నాకే అసహ్యం వేస్తుంది మనస్సు విప్పి అతనితో చెబుదామా? అన్నంత ఆవేశం కలుగుతుంది కానీ, ఎలా చెప్పటం? ఎంతో ప్రేమగా, నీళ్ళు పోసి పెంచుకున్న చిన్న మొక్క, బాగా ఎదిగి విరగబూసే సమయంలో, ఆ పూలమీద మరొకరి చెయ్యిపడితే తోటమాలి బరించగలడా? తను పెంచుకున్న మొక్క తనకే స్వంతం అనుకుంటాడు

చిన్నప్పటినుంచీ, నాచుట్టూ ఎన్నో ఆశలు పెంచుకున్నాడు ఒక్కసారిగా తను కట్టుకున్న ఊహాసౌదాలు పేక మేడల్లా కూలిపోతే ఆ షాక్ బరించగలడా?

డాడీ, మమ్మీ అంకుల్, ఆంటి రఘునాద్ జయరాం విషయం తెల్సినక్షణం నన్నెంతగా అసహ్యించుకుంటారు? నాప్రేమ ఇంతమంది మనస్సులను గాయ పరుస్తుందా? ఇంత మందిని బాదపెట్టి, జయరాంను పెళ్ళి చేసుకునేకంటే, మనస్సు చంపుకుని రఘునాధ్‌ను పెళ్ళిచేసుకోవటం మంచిదేమో

ప్రేమంటే, ప్రేమించే మనిషిని చూడగానే, మనస్సులో స్పందన కలగాలి జాలి, సానుబూతి, గౌరవం ఇలాంటి బావాలు కాదు ప్రేమంటే గుండెల్లో కదలిక మనస్సులో అలజడి తీయనిపులకింత వీటి కలయిక ప్రేమ జయరాం మాట్లాడుతుంటే, గంబీరంగా పలికే అతని గొంతు మరీ వినాలనిపిస్తుంది బర్తంటే, బార్యను ప్రేమిస్తూనే, కమాండ్ చెయ్యగల హుందాతనం, లాలిస్తూనే తనకు కావల్సిన విదంగా మలచుకొగల నేర్పరి కావాలి అప్పుడే ఆడదానికి, సరైన అలంబన కన్నె పిల్లలు కలలుకనే రూపం రఘునాద్‌ది

అయినా ఆ రూపం నామనస్సును ఉత్తేజపూరితం చెయ్యటం లేదు జయరాంది మంచి పర్సనాల్టీ చామన ఛాయ అయినా అతని కళ్ళు సూదంటురాయిలా, ఇతరులను ఆకర్షిస్తాయి పెదాలు మొరటుగా మీసాలు వత్తుగా గుబురుగా మొగతనం ఉట్టిపడేలా, హుందాగా కనిపిస్తుంది అతని ముఖం రమునాద్ పక్కన నిలబడితే, అతని అందం ముందు జయరాం రూపం, సూర్యుని ముందు దివిటీలా ఉంటుంది

వీలయినంత త్వరలో జయరాం విషయం రఘునాద్‌కు చెప్పాలి ఒక

# సలలిత సంక్రాంతి

హే - నీలాంబర ధారి - మనోహరి!
మలయ పవన సుమ శీతల లహరి
చిరతర మంజుల స్వాప్నిక రవళీ
సలలిత సుమనస ప్రణయ శుభంకరి

హే - నీలాంబర దారి - మనోహరి!
మలయ పవన సుమ శీతల లహరి
సౌమ్య గగన శుభ్రాంచల హాసిని
కౌముది లస న్మంగళ భాసిని!

హే - నీలాంబర దారి - మనోహరి!
మలయ పవన సుమ శీతల లహరి!
స్నేహ సౌమ్య సుస్నిగ్ధ హృదయినీ
మోహన రాగ సుధామయ వాహినీ

హే - నీలాంబర ధారి - మనోహరి
మలయ పవన సుమ శీతల లహరి!

-సోమసుందర్

# ప్రేమసాగరం

నిర్ణయానికి వచ్చినట్టుగా స్వప్న మనస్సు తేలికపడింది

★ ★ ★ ★ ★

స్వప్న స్నేహితులతో కల్సి కాలేజి వదలగానే, షాపింగ్‌కు వెళ్ళి ఇంటికి వస్తుంటే జయరాం కనిపించాడు అతన్ని కల్సుకోవటానికి వీలు కాదనే కాలేజికి కారులో రావటంలేదు సాయంత్రం పూట కూడా కారు తీసుకు రావద్దని డ్రైవర్‌కు చెప్పింది

స్వప్నకు జయరాం పరిచయమయి దాదాపు సంవత్సరం కావస్తుంది జయరాం డిగ్రి పూర్తి చేసి ఒక ప్రయివేటు కంపెనీలో గుమ్మస్తాగా పని చేస్తున్నాడు అతనికి ఒక చెల్లెలు అమ్మ ఉన్నారు వాళ్ళిద్దరూ, జయరాం సంపాదన మిదే ఆదారపడి బ్రతుకుతున్నారు జయరాం చెల్లెలు లక్ష్మి పుట్టగానే వాళ్ళ నాన్నగారు చనిపోయారు బంధువుల సహాయంతోనూ ఉన్న రెండెకరాల పొలం అమ్మి ఎలాగో కొడుక్కు, కు తురుకు చదువు చెప్పించింది అన్నపూర్ణమ్మ గారు లక్ష్మి బి ఏ చదువుతుంది లక్ష్మి స్వప్న క్లాస మేట్స్ లక్ష్మికోసం వాళ్ళింటికెళ్ళినప్పుడు స్వప్నకు జయరాంతో పరిచయం కలిగింది ఆ పరిచయం నెల తిరగకుండానే ప్రేమగా రూపు దిద్దుకుంది స్వప్న జయరాంను ప్రేమిస్తుందన్న విషయం లక్ష్మికి తెలిసినా తెలియనట్టుంటుంది

అన్నపూర్ణమ్మ గార్కి, కొడుకు స్వప్నను ప్రేమించటం ఇష్టం లేదు వీలయినప్పుడల్లా స్వప్నకు దూరంగా ఉండమని కొడుకుతో చెబుతుంది స్వప్న కలవారమ్మాయి ఆమెను ప్రేమించటం అంటే ప్రమాదాలతో ఆడుకోవటమని అన్నపూర్ణమ్మ గారి బయం

స్వప్న జయరాం అప్పుడప్పుడు రోడ్డు మిద కల్సుకోవటం జరుగుతూనే ఉంది అలా కల్సుకున్నప్పుడు పార్కుకో బీచ్‌కో వెళ్ళి ఒకగంట కబుర్లు చెప్పుకుంటూ కూర్చుంటారు

పార్కుకెళదాం అన్నాడు జయరాం తను కాదన్నా అతను వప్పుకోడని తెల్సు స్వప్నకు

ఇద్దరూ కొంత దూరం నడిచి పార్కులో గుబురుగా ఎదిగిన క్రోటన్ చెట్టు పక్క న కూర్చున్నారు

స్వప్నా! నీతో పరిచయం అయ్యాక కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టినట్టుగా ఉంది నాకు. ఎవరితో పరిచయం **పెంచుకోవాలన్నా**, నా స్థితి నాకు గుర్తు కొచ్చేది పెదవులు తప్ప, మనస్సు నవ్వని **మనుష్యులన్నా**, మనిషి కంటే డబ్బుకు విలువ ఇచ్చే వాళ్ళన్నా నాకసహ్యం **అందుకే**, స్నేహితులంటూ ఎవరూ లేకుండా నా చుట్టూ ఒక గిరి గీసుకుని, ఎవర్ని **నాకు** చేరువ కానియ్యకుండా నేనెవ్వరికి దగ్గర కాకుండా వంటరితనం గడిపాను **నీతో** పరిచయం అయింతర్వాత ఇన్ని రోజాల నుంచి ఈ వంటరితనాన్ని ఎలా బరించానా? అనిపిస్తుంది నీతో మాట్లాడటం నీ స్నేహం నాకు అపరూపంగా ఉంది ఎందుకో ప్రతి నిముషం నా మనస్సు నీ సాన్నిద్యాన్ని కోరుతుంది ఎలా వీలవుతుంది? అన్నాడు ఆమెకళ్ళలోకి చూస్తూ

స్త్రీ పురుషుల స్నేహాన్ని మన సమాజం హర్షించదు

తప్పు చెయ్యనంతకాలం, సమాజానికేకాదు దేముడిక్కూడా బయపడాల్సిన పనిలేదు అలాంటి బయాలు నాకులేవు స్వప్నా! మనిషికయినా ప్రేమకయినా ప్రదమ శతృవు పిరికితనం

మీరు మగవాళ్ళు మీరేం చేసినా, ఎలా ప్రవర్తించినా మిమ్మల్ని సమాజం వేలెత్తి చూపదు నేను ఆడదాన్ని హద్దుదాటితే అందరిముందు దోషిగా నిలబడవలసి వస్తుంది

నువ్వు చెప్పింది నిజమే, ఇన్నిరోజాలనుంచి నేనా విషయం ఆలోచించలేకపోయాను జయరాం ముఖంలో రంగులు మారటంచూసి అతన్ని బాదపెట్టానేమో అనుకుంది స్వప్న

స్వప్నా! నామిద నీకు నమ్మకం ఉందా?

అంటే?

స్నేహాన్ని స్వార్ధానికి ఉపయోగించుకునే నీచస్థితికి నేనెప్పుడూ దిగజారను అతని గొంతులో బాద ధ్వనించింది

మీ మీద నాకా నమ్మకం ఉంది లేకపోతే, నీ స్నేహంకోసం ప్రాకులాడేను

అలా అనుకుంటే సమాజానికి బయపడే అవసరం లేదనుకుంటాను

చూడండి! సినిమాల్లో హీరో హీరోయిన్లు డ్యూయట్లుపాడితేచూసి సంతోషించే మనం, నిజ జీవితంలో భార్యాభర్తలు డ్యూయట్లు పాడితే చూడగలమా?

అదివాళ్ల ఇష్టంమిద ఆదారపడి ఉంటుంది ఇష్టమయితే ఇంట్లోకాదు వీదిలో అయినా పాడుకోవచ్చు

మీరు మొండివాళ్ళు మీతో వాదించి నెగ్గటం కష్టం అంది స్వప్న నవ్వుతూ

ఓటమిని అంగికరించినట్టేనా? అతని మాటల్లో చిలిపితనం తొంగి చూసింది

మీముందు గెలుపుకంటే ఓటమే ఆనందంగా ఉంటుంది నాకు మురిపెంగా అంది

నిజంగానా?

ఒట్టు తలమీద చెయ్యిపెట్టుకుని అంది స్వప్న

ముఖంచూడు ఎలా వాడిపోయినట్టుందో కాలేజి అవ్వగానే ఇంటికెళ్లకుండా షాపింగ్‌చేస్తూ షాపులన్నీ తిరిగావు అందుకే బాగా అలసిపోయినట్టున్నావు హోటల్‌కెళ్ళి టిపిన్ చేద్దామా?

తనలో కలిగే ప్రతికదలికనూ బావాలను అర్ధం చేసుకుని తన అలసటను కూడా తనకంటే ముందుగా అతను గుర్తించినందుకు, బావావేశంతో మదురోహలతో ఆమె మనస్సు ఉత్తేజపూరితమయింది

ఇద్దరూ హోటల్లో ప్యామిలీ రూములో కూర్చున్నారు వెయిటర్ రాగానే రెండు మసాలాదోసెలకు ఆర్డరిచ్చాడు జయరాం


ఆరంజి కలర్ కాశ్మీరు సిల్కుచీర జరితో ఎంబ్రాయడరి చేసిన జరిపువ్వుల జాకెట్టు తలలో ఆమెలాగే అలసి, వాడిపోయినట్టున్న మ్యాచింగ్‌రోజ్ మంచులో తడిసి అప్పుడే విచ్చిన గులాబీలా ఉన్న స్వప్ననే చూస్తున్నాయి అతని చూపులు

ఏమిటాచూపు? తెచ్చిపెట్టుకున్న కోపంతో అంది నవ్వుతూ

నువ్వు నవ్వితే చాలా అందంగా ఉంటావు

చాలారోజాలకు గొప్ప విషయం కనిపెట్టారు

వెయిటర్ దోసెలున్న ప్లేట్లును వాళ్ళముందు పెట్టాడు టిపిన్‌తిని టీ



దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి రు 250/- పొందిన వ్యాసం

# సహజమైన పాత్రలు, సన్నివేశాలు, సంభాషణలు

ఏదైనా ఒక కథ చదువు తున్నప్పుడు, పాఠకుడు ఆ కథలో తానూ ఓ పాత్రయి ఆ పాత్రల అనుభూతుల్ని సమంగా అనుభవించి తాదాత్మ్యం చెందగలిగితే అది నిస్సందేహంగా ఉత్తమ కథే పాత్రలు సన్నివేశాలూ సంభాషణలూ ఓ రచయిత సృష్టించినవి కాదనీ అవి సహజంగా మన ముందు జరుగుచున్నవే అని అన్పిస్తే చాలు

ఈసారి ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక నిర్వహించిన దీపావళి కథల పోటీలో ఎన్నికయిన ఆరు కథలూ చదివిన తరువాత నాకు పైన చెప్పినటువంటి అనుభూతి కలిగించిన కథ సావిత్రి పెళ్ళి ఆగిపోయింది కథపేరు పాతదే అయినా కథలోనూ కథనంలోనూ నూతనత్వం వుంది సావిత్రి, అమ్మమ్మ పాత్రలు అత్యంత సహజంగా చిత్రించారు రచయిత(త్రి) వృద్ధకన్య సావిత్రి మోడువారిన జీవితంలో వివాహం అనే చిరు చిగురు మొలకెత్తే శుభ సమయంలో, స్వార్థపరుల ఆలోచనా శిశిరం ఆ చిగుర్ని రాల్చేస్తే ఆ మోడు పడే ఆవేదన హృద్యంగా రచించారు చివర్లో చేతుల్లో మొహం దాచుకుని బోరున విలపించే సావిత్రి పాత్రపట్ల, ప్రతి హృదయం తప్పకుండా ద్రవిస్తుంది ఓ కన్నీటి బొట్టు రాలుస్తుంది

ఉత్తమ ఉపాధ్యాయుడైన ఓ తండ్రి, చురుగ్గా చదివి మంచి మార్కులు తెచ్చుకునే తన కొడుకుని జూనియర్ ఇంటర్ లో కాలేజీలో చేర్చడానికి, 500 రూపాయలు డొనేషన్ కట్టే స్తోమతు లేక పడే ఆవేదనను సహజంగా చిత్రించారు ఓనమాలు కథలో డొనేషన్ కట్టి తీరాలని శివరామయ్యను శాసించిన కాలేజీ ప్రిన్సిపాల్, చివరికి ఆయనతోనే వియ్యమందడానికి రావలసి రావడం కథలో మంచి పట్టు కట్నం అక్కరలేదని విశాల హృదయంతో శివరామయ్య చేసిన సూచనపట్ల, ఆ ప్రిన్సిపాల్ పశ్చాత్తాపపడి కాలేజీలో తన ప్రవర్తనకి చింతించి అది తన వుద్యోగ దర్మమని తెలుసుకుని, చివరికి ఆ వుద్యోగాన్నే త్యజించటం బాగుంది అయితే ఈ చర్య డొనేషన్ పద్ధతి నిర్మూలనకు ఏవిదంగానూ వుపయోగ పడదు ఆ స్థితిలో అంతకంటె ఎవరూ ఏమి చెయలేరేమో! డొనేషన్న పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను పీడించే కాలేజీ నిర్వాహకులు ఓనమాలు కథ చదివి మారిపోతే ఎంత బాగుండును!!!

విద్యాధికుల్లై వుండే, పామరుల కంటె ఇంకా అదో స్థాయిలో ఆలోచించే పెద్ద మనుష్యుల మనస్తత్వాలు వర్ణించిన కథ సుమతి సుమతి చిన్నపిల్ల అయినా కష్టాలలో సైతం చలించని గంబీర స్వబావురాలు విద్యాదికుల్లై వుండీ విద్యా దానం చేసే వుపాధ్యాయ వృత్తిలో వుండీ, సుమతి పట్ల కుమతులు గా ప్రవర్తించిన ఆ పెద్ద మనుషులు కష్టాలలో కంగారు పడటం తప్ప ఏమి చేయలేక చివరికి సుమతి సహాయంతోనే కష్టాలు గట్టెక్కటం వారికే చెంపపెట్టు

బహిర్ సౌందర్యంతో ఇతరుల మెప్పు తాత్కాలికంగా పొంద గలిగినా, ఆత్మ సౌందర్యమే శాశ్వతమైన కీర్తినీ, గౌరవాన్నీ చేకూరుస్తుందని తెల్పియ చెప్పె కథ దేవమ్మ తన రిక్షాలో ఎక్కి బోణీ బేరం చేస్తే ఆ రోజంతా కిరాయి బాగా వస్తుందనే నమ్మకంతో ఓ స్త్రీమూర్తిని దేవత గా బావించి దేవమ్మ గా పేరు పెట్టుకున్న ఓ రిక్షావాడు బర్తతో వచ్చిన అబిప్రాయబేదాల వల్ల దేవమ్మ మరో పురుషునితో లేచి పోతూ తన రిక్షాలోనే ఎక్కడంతో ఆ రిక్షావానికి, తాను దేవతగా బావిస్తున్నది నిజానికి దేవతకాదని తెలుసుకుని ఆ కిరాయి మద్యలోనే మానుకుని ఇంటికి తిరిగి వెళ్ళిపోవడం చక్కగా వుంది

ఖాండవదహనం కథలో ఓ విద్యాదికుడైన నిరుద్యోగి పాట్లు, స్వార్థపరులు చేసిన పనికి ఆ నిరుద్యోగి ఆశలపంట ఎలా బూడిదై పోయింది వర్ణించారు రచయిత(త్రి) అయితే ఈ కథలో పాత్రలు, సన్నివేశాలూ అసహజంగానూ కల్పించినట్లుగానూ వుండి, థీమ్ మంచిదయినా చదివే వారిపై ఎటువంటి ప్రబావం చూపలేక పోయింది

బిన్నరూపాలు కథలో కూడా అంతే ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రుల్నుండి కట్నం పేరుతో మగపెళ్ళివారు దోపిడి చేయడం బందిపోట్ల చర్యతో పోల్చటం బాగుంది ఈ కథలో రచయిత(త్రి) పాత్రల్ని బాగా సాగలాగి తను చెప్పదల్చుకున్న విషయాన్ని ప్రక్కదారి పట్టించినట్లయింది

—తుమ్మా బాలగంగాధరరావు

---

తాగారు

వెయిటర్ బిల్లు తీసుకురాగానే స్వప్న తన హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి పదిరూపాయల నోటుతీసి ప్లేటులో పడేసింది

స్వప్నా! నీతో హోటల్‌కు రావాలంటే, ఇందుకే నాకిష్టం ఉండదు ప్రతిసారి నువ్వే బిల్లు చెల్లిస్తావు నేను పేదవాడినే కాదనను వారానికి ఒకసారి నిన్ను హోటల్‌కు తీసుకెళ్ళలేని స్థితిలో లేను

కళ్ళు విప్పార్చుకుని ప్రశంశాపూర్వకంగా అతనివైపు చూసింది స్వప్న

అలాఅనికాదు ఆ డబ్బు మీ జేబులో ఉంటే, ఇంకే ఖర్చుకయినా ఉపయోగపడుతుందని అంది సంజాయషీగా

నీకంటే, నాకేవీ ముఖ్యంకాదు

స్వప్న కళ్ళు దేదీప్యవంతమయ్యాయి అరమోడ్పు కళ్ళతో అతనివైపు చూసింది

★ ★ ★ ★ ★ ★

ఆ రోజు స్వప్న పుట్టినరోజు, ఇంకా నిద్ర లేవకముందే మాధవరావుగారు స్వప్న బెడ్‌రూమ్‌లోకొచ్చి, ఆమెను నిద్రలేపి విష్‌యు మెనీ హాపీ రిటర్న్సు ఆఫ్‌దిడే అని అబినందనలు చెప్పారు

థాంక్‌యూ డాడీ అంది స్వప్న సంతోషంగా

నీ బర్త్‌డే పార్టీ మనింట్లో ఎరేంజ్ చెయ్యమంటావా? హోటల్ డాల్ఫిన్‌లో ఎరేంజ్‌మెంట్స్ చేయించమంటావా?

నా ఫ్రెండ్స్‌కు మాత్రం, సాయంత్రం పార్టీ ఇస్తాను డాడీ

లేదమ్మా! ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా నీ బర్త్‌డే పార్టీ ఎంతో ఘనంగా జరగాలి నేనున్నంతవరకూ ఈ విషయంలో మార్పురాకూడదు

మీ ఇష్టం డాడీ

కాదమ్మా నువ్వు చెప్పు

హోటల్‌లో అయితేనే బావుంటుందేమో! మీ ఫ్రండ్స్, నా ఫ్రండ్స్, మన ఫ్యామిలీ ఫ్రండ్స్ అందరూ కల్సి వందమందికిపైగా ఉంటారుకదా?

అలాగేనమ్మా మీ మమ్మీకి పదివేలిచ్చాను మమ్మీతో వెళ్ళి నీ బర్త్‌డే చీర నీకు కావలసినవి కొనుక్కోమ్మా

పదివేలుపెట్టి ఏం కొంటాను డాడీ

నీ ఇష్టం ఎలాగయినా ఖర్చుచేసుకో


డాడీ! రాత్రి పగలూ కష్టపడి సంపాదిస్తారు ఇలా వృదాగా నాచేత ఖర్చుచేయిస్తారెందుకు?

'చూడమ్మా!', ఈ సంపాదనా, ఈ ఆస్థి ఇదంతా ఎవరికోసం? నీకోసమేగదమ్మా? నువ్వెంత ఖర్చుపెడితే, నాకంత సంతోషంగా ఉంటుంది తల్లీ

డాడీ! అంది సంతోషంతో గొంతు పూడుకుపోగా అంతకుమించి మాట్లాడలేకపోయింది

స్నానం చెయ్యమ్మా ఆ రూములో నుంచి వెళ్ళిపోయారు మాదవరావుగారు

(ఇంకా ఉంది


స్లాబు కట్టడానికి అయిందాని కంటే బద్దలు కొట్టడానికి ఎక్కువ అడుగుతున్నావేమిటయ్యా?
ఇది నాగార్జున సిమెంట్ తో కట్టినది. బద్దలు కొట్టడం చాలా కష్టం సార్
MAM SATYAMURTY N C


AJAY ADS
శ్రీ కామాక్షి కమర్షియల్స్
శ్రావణ సంధ్య
దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి
నిర్మాత: డి. శివప్రసాదరెడ్డి

## సీరియల్ ప్రారంభం!






* ప్రభుత్వం వారి రిసెర్చి ఎండ్ ఎనాలిసిస్ వింగ్ (ఆర్ ఎ డబ్ల్యు లేదా 'రా') సంస్థ. ఇది ఒక గూఢచారి సంస్థ

# ముద్దమందారం

భారతి

పుష్యమాసం వచ్చింది! సంక్రాంతి సంబరం మొదలయింది! పల్లెపడుచులను తెల్లవారక ముందె మేల్కొల్పింది. తెలుగు ముంగిళ్లు ముగ్గుల లోగిళ్ళుగా మారినాయి. ఆ ముగ్గుల మిద గొబ్బెళ్ళు, గొబ్బెళ్లకు గూర్చిన బంతులు, చేమంతులు పసిమించు కళలు పెంపారగా అందాలు చిందిస్తున్నాయి!

తెలుగునాటి ఒక ముంగి యది! దాని ముందు తెల తెలవారక ముందె నిల్చున్నాను గలగల నవ్వుతూ ఒకరి నొకరు పలుకరించు కొన్నారు అక్కడ చేరిన కన్యలు వాళ్ళు ఐదుగురు. చలిగాలి చురకల్ని లెక్కచేయక, పెంపెక్కిన ఐక్యమత్యముతో ఐదుగురు ఆ ముంగిటిని చీపుళ్లతో శుభ్రపరచారు కళ్లాపి చల్లారు అందరూ కలిసి ఆలోచించారు

రెండు అష్టదళ పద్మ ఆకృతిగల రంగువల్లులను వేయడానికి తీర్మానించు కొన్నారు ముగ్గు పాత్రలు చేపట్టారు శ్రద్ధగా నేలమీద చుక్కలు పెట్టారు చుక్కల ప్రక్కల నుంచి వ్రేళ్ళు ముందుకు సాగిస్తూ ముగ్గుల గితలు గీశారు. అరగంట కాలం మించకముందే, అందాల అష్టదళ పద్మము ఆకారంలో అద్భుతమైన రంగవల్లులు రెండు ముంగిట ముద్దులొలుకుతూ మూర్తీభవించాయి!

అంతసేపు నా ఆ ముంగిట నిల్చునియున్నా, ఆ ఐదుగురిలో ఏ ఒక్కరూ నన్ను గమనించ లేదు వాళ్ల పనిలో వాళ్ళు చెదరని ఏకాగ్రతతో నిమగ్నులై యున్నారు. వాళ్ళు గిసిన పద్మాల ముగ్గులు రెండూ కూడ విసమంత వ్యత్యాసము లేకుండా ఒకే తీరున కన్పిస్తూ కన్నులకు విందు గొల్పుతున్నాయి! మనస్సు నాకట్టుకొంటున్నాయి! తన్మయత్వంతో వాటిని చూస్తున్నాను! "సమంగా, చక్కగా కుదిరాయికదే రెండూ" ఒకమ్మాయి అన్నది

అవునవునన్నారు మిగిలిన వాళ్ళు వాళ్లందరూ కలిసి మరో మారు ముగ్గుల్ని చూచుకొన్నారు సంతృప్తితో లేత నవ్వులు చిందించారు. ఆ నవ్వులు వాళ్ల మనస్సులోని ఆనందాన్ని వ్యక్తీకరించాయి!

"ఇక గొబ్బెళ్ళు చేద్దాం పదండి' అనుకొంటూ వాళ్ళు ఐదుగురు చకచకా యింటి వీధి వాకిలి లోనికి ప్రవేశించారు ముంగలి పెరటిలో గొబ్బెళ్ళు చేస్తున్నారు స్పష్టంగా గుమ్మంలో నుంచి వాళ్ళు కన్పించక పోయినా, వాళ్ల మాటలు విన్పిస్తున్నాయి నాకు

నేను వాళ్ళు వేసిన ముగ్గుల అందాలను పరికించాను నిశితంగా పరిశీలించాను అవి వాళ్లలోని కళాతృష్ణను, కళానైపుణ్యాన్ని, కార్యదీక్షను ఏకాగ్రతను చెప్పక చెప్పుతూ యోగ్యతా పత్రాన్ని అందిస్తున్నాయి!

పెరటిలో నుంచి వీధి వాకిలికి వచ్చారు నలుగు రమ్మాయిలు వాళ్ల చేతుల్లో గొబ్బెళ్ళు ఉంచిన పెద్ద పెద్ద పలకలు ఉన్నాయి ఆ పలకలను రెండు ముగ్గుల మధ్యనున్న భూమి మిద ఉంచారు నలుగు రమ్మాయిలు తలకొక గొబ్బెను చేతిలోకి తీసికొని వాటిని ఒక ముగ్గులో చతురస్రముగా నాలుగు మూలల పెట్టారు ఆ తరువాత మిగిలిన గొబ్బెళ్లను ఆ ముగ్గులో కన్పించే పద్మం అష్టదళాల మిద వరుసగా అందంగా ఉంచారు రెండవ ముగ్గు మిద కూడ అలాగే అందంగా గొబ్బెళ్లనుంచారు

"ఏమే ముద్దమందారం" అని నలుగురూ ఒకేసారి పిలిచారు పిలిచారు అనడం కన్న అందంగా



అరదారు అంటె సబబుగా ఉంటుంది వెను వెంటనే. "ఇంకా నీ గొబ్బెళ్ళు పూర్తి కాలేదా" అని ప్రశ్నించారో లేదో ఆ అమ్మాయి ఒక పలక మీద ఒక పెద్ద గొబ్బెను పెట్టుకొని వచ్చింది అప్పటికి కొంచెం వెలుగు వచ్చింది ఆ వెలుగును పొగ మంచు ఎదిరిస్తోంది ఐనా ఆమె మూర్తి స్పష్టంగానే కన్పించింది ఆ అమ్మాయి మిగిలిన నలుగురి కన్నమా ఒకింత లావు, లావుకు తగిన ఎత్తు ఉంది. ఎర్రగా, ఎంచక్కా ఉంది ఆ అమ్మాయిని చూడగానే–

"మరుడు శృంగార లక్ష్మి చిత్తరువు నెఱయ
వ్రాసి తెమ్మెర లాయువు వ్రోసినట్లు




సుందరాకృతి త్రైలోక్య సుభగయయ్యె
శైల సంజాత యౌవన సంగమమున."

అను పద్యము నా జ్ఞాపకాలలో కదలింది. ఆమె హంస నడకలతో తన చెలికత్తెలను చేరుకొన్నది.

"ఇంతసేపా" ప్రశ్నించింది ఒక పిల్ల.

"ముగ్గు మీద అడుగు వేయకుండా చూచుకొని

నడువు హెచ్చరించింది రెండవ పిల్ల

గొబ్బిళ్ళు తొక్కేవు జాగ్రత్త కొంచెం హెచ్చు స్థాయిలో హెచ్చరించింది మూడవ పిల్ల

నిదానంగా పెట్టు సూచన యిచ్చింది నాలుగవ పిల్ల

నలుగురిలో ఏ ఒక్కరికి జవాబు నివ్వకుండా ఆమె తను తెచ్చిన పెద్దగొబ్బెమ్మను రెండు అరచేతుల మధ్యన పొదవి పట్టుకొని ఒక ముగ్గు మధ్యలో -ఆ నలుగురూ మొదట ఉంచిన నాలుగు గొబ్బెళ్ళ మధ్యన ఉంచింది రెండవ ముగ్గులో ఉంచేందుకు చేసిన మరో పెద్ద గొబ్బెను తీసికొని వచ్చేందుకు ఆమె వీధి గుమ్మంవైపు సాగిరది ఆమెను వెన్నంటాయినా చూపులు

ఘననితంబములు సన్నని కోను నిడువైన
జడయుఁగదలి యాడ చాన నడచె

అంటూ నాకవి హృదయం కూనిరాగం తీసింది ఇంతలో నే ఆమె మరో పెద్ద గొబ్బెను తీసికొని వచ్చి రెండవ ముగ్గునడ్మి మధ్య నుంచింది!

చూడండే మీరు పెట్టిన బంతి చేమంతి మల్లి జాజి గొబ్బెళ్ళకన్న నా ముద్దమందారం గొబ్బెయ ఎంత అందంగా ఉందో' అని తనకు తాను మురుస్తూ అన్నది

ఆమెను చూస్తూ ఆమె తెచ్చిన గొబ్బెళ్ళు రేండింటికి అలంకరించిన ముద్దమందారాలను నేను ప్రత్యేకించి గమనించనే లేదు ఆమె మాటలు విన్నాక గమనించాను నిజమే ఆ పెద్ద గొబ్బె ముద్దమందారం గుత్తిలా ఎంతో ముద్దుగా ఉన్నది అప్పుడే గమనించాను ఆ పెద్ద గొబ్బెకు నాలుగు పక్కలా ఉన్న నాలుగు చిన్న గొబ్బెళ్ళను ఒక దానికి మల్లెలు మరొక దానికి జాజులు ఇంకొక దానికి బంతులు, వేరొక ధానికి చామంతులు అలంకరించి ఉన్నాయి బంతులు చామంతులు అలంకరించడం చూచాను కాని మల్లెలు జాజులు ముద్దమందారాలు గొబ్బెళ్ళకు గుచ్చడం చూడడం నా జీవితంలో అదే మొదటిసారి

మేము కాదన్నామటే గౌతమి! అంది మొదటి పిల్ల

కాదంటే మాత్రం నీవు ఊరుకొంటావటే కృష్ణవేణి!' అంది రెండవ పిల్ల

కాదంటే మా పీకలు నొక్కెయ్యవూ పినాకిని అంది మూడవ పిల్ల

"నీ ముద్దమందారమే బంతి, చేమంతి మల్లె జాజి ఉన్నింటికన్నను బొద్దుగా, ముద్దుగా ఉంది కాని యీరోజు నీ పుట్టిన రోజు కదా అందరినోళ్ళు తీపి చేస్తానన్నావు మరచి పోకు త్రివేణి అంది నాల్గవ పిల్ల.

అందరూ స్నానాలు చేసిరండి. దేవుడికి చక్కెర పొంగలి నివేదన చేసి ఆ నైవేద్య ముతో మి నోళ్ళు తీపి చేస్తాను అంది ఆమె

ఆ తరువాత ఆమె ఆ నలుగురి అదేవీధి గుమ్మంలో నుంచి లోనికి వెళ్ళారు ఆ వీధి గుమ్మం చుట్టూ ఉన్న ప్రహరి గోడ మధ్యన ఏ ఐదారు కుటుంబాలో ఉండి ఉండవచ్చు ననిపించింది.



హరిలో రంగ హరి

చిత్రకారుడు కె మురళీప్రసాద్

# ముద్దమందారం

వాళ్ళంతా ఆ కుటుంబాలకు చెందిన పడుచులు అని ఊహించాను

ఒంటరిగా ఆ ముంగిటి ముందే నిల్చున్న నేను ఇంతకూ ఆమె పేరు ఏమిటా? అనే సందిగ్ధంలో పడ్డాను గౌతమి అని ఒకరు కృష్ణవేణి అని ఇంకొకరు 'పినాకిని అని వేరొకరు 'త్రివేణి అని మరొకరు సంబోధించారు ఈ నాలుగు పేరులలో ఆమె పేరు ఏదయి ఉంటుందో ఎంత ఆలోచించినా నాకు అంతుబట్టలేదు అప్పటికే యించు మించుగా తెల్ల వారింది నేను ఆ ముగ్గుల్ని మరో సారి కళ్ళార చూశాను వాటి మీద అలంకరించిన ముద్దమందారం బంతి చామంతి' మల్లె జాజి గొబ్బెళ్ళను మనసార పరికించాను మనసులో ఆ ఐదుగురు కన్యల ముచ్చట్లు, మురిపాలు తలచు. కొంటూ నా మిత్రుని ఇల్లు చేరుకొన్నాను

నేను మా మేనకోడల్కి పెళ్ళి శుభలేఖను ఆ పల్లెటూరిలో ఉంటున్న నా బాల్య మిత్రుడికి స్వయంగా ఇవ్వడాని కని బయలు దేరాను నేను బయలు దేరిన రైలు తెల తెలవారక ముందు అక్కడకు చేరింది మిత్రుడి ఇల్లు చేరానో లేదో వాడు నన్ను ఎంతో ప్రేమతో కౌగిలించుకొని లోనికి తీసుకు వెళ్ళాడు వాడి భార్య కూడ నారాకకు ఎంతో సంతోషించింది దంత ధావనం స్నానం వగైరా పూర్తి చేసి కొన్న తరువాత చావడిలో కూర్చున్నాను పల్లెటూరిలో ఉంటున్నా మావాడు చావడిని సిట్టింగ్ కమ్ డైనింగ్ రూము వలె చేసి చాల శుభ్రంగా ఉంచాడు

మావాడి భార్య డైనింగు టేబిలు మీద ఇడ్లీలు పూరిలు ప్లేట్లులో పెట్టి రండి అంటూ మాయిద్దరిని పిలిచింది మేము టేబిలు ముందు కూర్చున్నామో లేదో అన్నయ్యా వదినా అంటూ పరుగున లోనికి ప్రవేశించిన ముద్దమందారం పిల్ల నన్ను చూచి చటుక్కున నిల్చిపోయింది

రా త్రివేణి! వీడు మావాడేలే అన్నాడు నా మిత్రుడు

ఆమె తన చేతిలోని స్టీలు గిన్నె టేబిలు మీద ఉంచుతూ ఈ రోజు నాపుట్టిన రోజు అన్నదో లేదో మావాడు అందుకొని-

దేవుడికి చక్కెర పొంగలి నివేదన చేశావు. ఆ నైవేద్యం తెచ్చావు మానోళ్ళు తీపి చేయడానికి అంతేకదూ' అన్నాడు


కూర్చో త్రివేణి నీవు కూడ ఫలహారం చేయి అన్నది మామిత్రుడి భార్య

వద్దు వదినా త్వరగా ఇంటికి వెళ్ళాలి అదిగాక యీ రోజు నేను ఎవరింట్లోనైనా తింటే మా అమ్మకు ఎంత కోపం వస్తుందో నీకు తెలుసుగా వస్తా అని ముందడుగు వేసి మళ్ళీ వెనక్కు తిరిగి నన్నుచూసి వస్తానండి అని నమస్కరించి మరి వెళ్ళింది పల్లె పడుచు అయినా పట్టణ యువతుల్లో 'విద్యా వంతుల్లో కూడ లేని సంస్కారం' ఉంది అని నాలో నేనే ఆమెను అభినందించాను

'రైలు దిగివస్తూ ఒక ముంగిలి ముందు ఐదుగురు అమ్మాయిలు నిలిచి వాకిలి చిమ్మి ముగ్గులు వేసి గొబ్బెళ్ళు పెడుతూంటే చూస్తూ నిలబడ్డాను మరి తెల్లవారకముందే నీ వీది తలుపులు తట్టి నిన్ను చికాకు పరచడం ఇష్టం లేక ఆ ఐదుగురిలో యీ అమ్మాయీ ఉంది ఈ అమ్మాయిని వాళ్ళు తలకొక పేరున పిలిచారు నేను నా వాక్యం పూర్తి చేయక ముందే నామిత్రుడందు కొన్నాడు-

గౌతమి, కృష్ణవేణి పినాకిని త్రివేణి అంటూ ఒకరొకరు పిలిచి చివరికి అందరూ ముక్తకంఠంతో 'ముద్దమందారం అని ఉంటారు అంతేకదూ అని నవ్వాడు ఆ తరువాత-

మిత్రమా అన్ని పేర్లు ఆ అమ్మాయివే! ఆ అమ్మాయికి ముగ్గురు మేనమామలు రాజమండ్రిలో ఉండే పెద్దమామ గౌతమి అని విజయవాడలో ఉండే చిన్నమామ కృష్ణవేణి అని నెల్లూరులో ఉండే బుల్లిమామ 'పినాకిని' అని ఆ


BRIEFS
VESTS
CASUALS
KIDSWEAR
new you PANTIES
అమరిక, సుఖం, ఆకర్షణలలో సాటిలేనిది...
టాన్‌టెక్స్®
Imageads M-1944 Tel.

పిల్లకు పేరు పెట్టమని పుట్టిన వెంటనే వారి చెల్లాయికి అంటే ఆ అమ్మాయి తల్లికి తల కొక ఉచిత సలహా పడేశారు ఐతే వాటిలో ఒక పేరు ఎంచుకొని నామకరణం చేస్తే మిగిలిన ఇద్దరికి తీవ్రమైన కోపం రాగలదని ఇరవై యొకటవ రోజున పేరు పెట్టడమే మానుకొన్నారు పేరు లేకుండానే బుజ్జి బేబి చంటి అంటూ అందరూ పిలిచే పిలుపుల మధ్యనే ఆ అమ్మాయికి ఐదేళ్లు నిండాయి అదృష్టం కొద్ది ఆమె తండ్రి కనకదుర్గ గుడిలో కలసిన ఒక ప్రముఖ జ్యోతిష్కుడితో ఆయన తన కూతురి నామకరణ విశేషగాధ వివరించగా అతడు 'ఇదేమి పెద్ద సమస్యటండి' గౌతమి, కృష్ణవేణి పినాకిణి– మూడు పేర్లు కలిసి వచ్చేలా త్రివేణి అని నామకరణం చేయడం తేని సలహా ఇచ్చాడు

త్రివేణి అని నామకరణం చేసి బడిలో వేసినా ఆ ముగ్గురు మేనమామలు వాళ్ళు సూచించిన పేరులతోనే పిలుస్తుంటారు ఇక ఆ అమ్మాయికి 'ముద్దమందారం' అంటే ఉన్న పిచ్చి యింతా అంతాకాదు ఈ కారణంగా ఊళ్ళో ముత్తైదువలు, ఆమె చెలికత్తెలు ముద్దమందారం అని సంబోధించడం మొదలు పెట్టారు ఇలా ఆ అమ్మాయికి ఐదు పేర్లు ఏర్పడినాయి అని తన ఉపన్యాసం పూర్తి చేశారు ఇంతకూ ఆ ముద్దమందారం మావాడికి దూరపు బంధువే అన్న విషయం అతడి భార్య వివరించింది

## బంతిపువ్వు!

ప్రకృతి ఒళ్లో
ఆకు పచ్చటి పొత్తిళ్ళలో
మళ్లీ
కళ్ళు తెరిచింది బంతిపువ్వు!
తెలుగు వారి
అసలు సిసలు పువ్వు!
జానపదుల సిగలలో
విరబూసె నవ్వు!
చామంతికి స్వంత అక్క
బంతి పువ్వు!
ఇంతుల ఉల్లంలో
పూల జల్లు!
సంక్రాంతికి సంకేతం
బంతి పువ్వు!
జగతికి నీరాజనం
అర్పించే పసిడి నవ్వు!

-కొడిమెల శ్రీరామమూర్తి

## ముద్దమందారం

నేను ఆ రోజు రాత్రికే తప్పనిసరిగా ప్రయాణం కావల్సి ఉంది త్రివేణి కాస్సేపు కూర్చుంటుందేమో తను తెచ్చిన గొబ్బెళ్లకు బంతులు, చేమంతులూ గుచ్చుకుండా ముద్ద మందారాలు ఎందుకు గుచ్చిందో, ఆ పువ్వులంటే ఆమెకు ఎందుకంత ఇష్టమో ప్రశ్నించి తెలుసుకుందామనుకున్నాను కాని, ఆమె వచ్చి వచ్చినట్లే వెళ్లిపోయింది మళ్లీ వస్తే బాగుండు ననుకొన్నాను

నా మిత్రుడు వాడి భార్య ఊళ్లో పంచాయితీ ఆఫీసరు కూతురు కొడుకు పుట్టిన రోజంటూ బయలుదేరారు నన్ను కూడ రమ్మన్నారు

'మీ ఊళ్లో అందరి పుట్టిన రోజులు ఈ రోజునేనా' అంటూ జోక్ చేసి నేను రాను మీరిద్దరూ వెళ్లి త్వరగా వచ్చేయండి అని చావిడిలో కూర్చుని ఆ రోజు దినపత్రిక చూస్తున్నాను పది పదిహేను నిముషాలు గడిచాయి!

అప్పుడే త్రివేణి వచ్చింది నన్ను చూచి సన్నగా నవ్వి నిలబడకుండానే మా వాడి ఇల్లంతా వెదికింది బయట చావిడిలోకి వచ్చి అన్నయ్యా వదినా ఎక్కడికి వెళ్లారు? తియ్యగా ప్రశ్నించింది విషయం చెప్పాను

మరో పది నిమిషాలలో వచ్చేస్తారు కూర్చో అన్నాను కూర్చోడమా వద్దా అని ముందు కొంత సందేహించినా, తరువాత కూర్చుంది ఆమె ఉన్నత సంస్కారాన్ని హృదయంలో అభినందించాను

త్రివేణీ నీకు ముద్దమందారం అంటే అంత పిచ్చి ఎందుకు? ప్రశ్నించాను

పిచ్చా మీకు కూడ లోకువై పోయానన్న మాట

బుంగ మూతి పెట్టింది

త్రివేణీ, ఎచ్చి అంటె అధిక ఇష్టం అని నా భావం అంటూ సంజాయిషీ చెప్పాను

అసలు నాకు ముద్దమందారం అంటె ఇష్టమని మీకు ఎవరు చెప్పారు? మా వదినా లేక అన్నయ్యా? ప్రశ్నించింది

వాళ్ళెవ్వరూ కాదు ఈ ఊళ్ళో దిగగానే యీ యింటికి రాకముందే నేను గ్రహించిన నిజం అది అని జవాబిచ్చాను

ఎలా గ్రహించానని ఆశ్చర్యపడకు త్రివేణీ నేను రైలు దిగి వస్తూ మీ ముంగిట ముందు నిల్చున్నాను నువు నీ మిత్రురాండ్రు వాకిలి చిమ్మడం ముగ్గులు వెయడం, గొబ్బెలు పెట్టడం అంతా సాంతం చూశాను అప్పుడు ఆ నలుగురమ్మాయిలు అన్న మాటలను బట్టి నీవు పెట్టిన పెద్ద పెద్ద ముద్ద మందారం గొబ్బెళ్ళను చూచి పై నిజాన్ని గ్రహించాను అని వివరించాను

అప్పుడు మీరు అక్కడే వున్నారా? నేను గమనించనే లేదు అన్నది ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ!

నీవే కాదు త్రివేణీ, నీ స్నేహితురాళ్ళు కూడా నన్ను గమనించలేదు మీరంతా మీ పనిలో నిమగ్నులై యున్నారు నిజానికి మీ పనుల్లో మీరు చూపిన ఏకాగ్రత చూచి ఎంతో మురిసిపోయాను

వాళ్ళు నాకు చెల్లెళ్లేలెండి! మా పెద్దనాన్న చిన్నాన్న పిల్లలు ఐనా మేము ఐదుగురం స్నేహితుల్లానే ఉంటాము త్రివేణి పలికింది

అలా ఉండడమే మాకిష్టం' అని వ్యాఖ్యానించింది

నిజమే త్రివేణీ బంధుత్వంకన్న స్నేహం చాల విలువైనది స్వచ్ఛమైనది' అన్నాను నేను

నీకు ముద్దమందారం అంటె ఎందుకు అంత ఇష్టమో చెప్పావు కాదు మళ్ళీ ప్రశ్నించాను

చెప్తా వినండి అన్నది త్రివేణి చూడండి సంక్రాంతి ముందు రకరకాల పూలు, రంగు రంగుల పూలు పూస్తుంటాయి ముఖ్యంగా బంతులు చామంతులు, మల్లెలు జాజులు విరగబూస్తాయి మంచినీరు పోసి, ఎరువు వేసి పెంచిన ముద్దమందారం చెట్లు కూడ ఎంతో బొద్దుగా ముద్దుగా ఉండే పూలు పూస్తాయి అందరూ గులాబీ గులాబీ అని మురిసిపోతారు కాని, గులాబి పూల డీప్ స్మెల్ నాకెందుకో నచ్చదు ఆ గులాబి రేకులలా, ముద్దమందారం పువ్వు రేకులు ఒకింత కన్పించినా, ఆ గులాబి రేకులలా మరి రాలిపోయి చికాకు కలిగించవు ముద్దమందారం పెద్ద వాసనలేని పూవు అని కొందరు అనుకొంటారు అది వాళ్ల తెలివి తక్కువతనం ఎందుకంటారా? అని కొంచెం ఆగి

నిజానికి, ముద్దమందారం చాల లైట్ బట్ స్వీట్ స్మెల్ కలిగి ఉంటుంది ఆ సుగంధం అంటె నాకు చాల ఇష్టం ఇక ముద్దమందారంతో చేసిన తలనూనె కురులను విరివిగా పొడవుగా పెంచుతుంది నా జడ చూడండి అని తన జడను ముందుకు తీసి చేతితో ఎత్తి చూపించింది

జడను చూశాను జడ వత్తుగా పొడవుగా నల్లని త్రాచులా నిగనిగలాడుతోంది

ఈ జడను చూశారుగా అని జడను వెనక్కు వేసింది మందార తైలం మందారం అంటె ముద్ద మందారం సుమండీ - ఆ తైలము పుణ్యమా అని అది అలా ఒత్తుగా నిడువుగా సొగసుగా పెరిగింది ముద్దమందారంతో చేసిన తల నూనెకు, మరి యే పువ్వుతో చేసిన తలనూనె కూడ సరితూగలేదండి అంది అని

మీకు కవిత్వమంటె ఇష్టమో కాదో నాకు తెలియదు కాని కవిత్వం అంటె నాకు ముద్దమందారం లా ఎంతో ఇష్టమండి అనే ఆమె

ఇష్టమా? ఎడమ కన్ను ఇష్టమా? ఇలాంటి ప్రశ్నలు వేస్తే మీరేమి జవాబు చెప్తుతారో చెప్పండి' అంటూ నన్నె ఎదురు ప్రశ్న వేసింది

బలే దెబ్బ కొట్టావే అన్నాను


కొట్టింది నేను కాదు సార్! మీరే ముందు నన్ను దెబ్బతీయడానికి చూశారు ప్రతిగా ఎదురు దెబ్బ అంతే సార్! అని నవ్వుతూ అంతలోనే సిరియస్‌గా మాట్లాడటం మొదలుపెట్టింది

చూడండి ముద్ద మందారం గూర్చి వ్రాసిన కవితలు ఎలా ఉన్నయ్యో జాగ్రత్తగా వినండి అంటూ

ముద్దులొలుక జేయు ముద్దమందారంబు

## సంక్రాంతి ముగ్గు

చుక్కలు 23 నుండి 1 వరకు



అలపర్తి ఉషారాణి – నంది వెలుగు

మాటలకు అడ్డు తగులుతూ

నీవు కవిత్వం కూడా వ్రాస్తావా?' అని ప్రశ్నించాను

'ఏదో వ్రాస్తానులెండి అప్పుడప్పుడూ!'కాని అవి మామూలు కవిత్వమేలెండి ఐతే మంచి కవిత్వం అంటె అభిమానిస్తాను ఆరాధిస్తాను

ఒక్క ప్రశ్న త్రివేణీ! నీకు కవిత్వం అంటె ఎక్కువ ఇష్టమా ముద్దమందారం అంటె ఎక్కువ ఇష్టమా నిజం చెప్పు

మీ ప్రశ్న నాకు నచ్చలేదండి నీకు చంద్రుడంటె ఇష్టమా? వెన్నెలంటె ఇష్టమా? నీకు కుడి కన్ను

పూవులందు పెద్ద రివి మెప్పు

'ముద్దుకే ముద్దు గూర్చు

ముద్ద మందార సుమము

ముద్ద మందారాల ముద్దు మాలలు గూర్చి

సంక్రాంతి కిచ్చెద స్వాగతంబు

ఈ విధంగా కొల్లలుగా కవితలు విన్పించింది ఆ కవితలలోని కమ్మదనాన్ని వేయింతలు చేసింది త్రివేణి గొంతులోని తీయదనం

ఆ తరువాత ఆ మాట యీ మాట మాట్లాడుకున్నాము కాని, ఏ విషయం గూర్చి మాట్లాడినా అదేదో సినిమాలో అవు కథలా ఆ

దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో రెండవ బహుమతి – రు 150/– పొందిన వ్యాసం.

# నేటి సమాజానికి దర్పణం

ఆరింటిలోనూ అత్యుత్తమమైన కథని ఎన్నిక చేయటం కష్టమే అనిపించింది అయినా ఒక్కొ కథను రెండేసిసార్లు చదివి నా దృష్టిలో ఆయా కథల స్థానం విలువనుబట్టి సమీక్షించటానికి సాహసిస్తున్నాను

ఆరు ఉత్తమ కథల్లోనూ అత్యుత్తమ మైనది ఖాండవదహనం ఈ కథా నాయకుడు కరుణాకర్ విద్యాధికుడైన పేదవాడు సంపాదించిన సర్టిఫికెట్లు పొట్ట నింపలేవని తెలుసుకుని పాత కాగితాల వ్యాపారాన్ని స్వయం ఉపాధిగా చేసుకుని అందులోనే రాణించాలనే పట్టుదలతో కృషి చేసి రెండుమెట్లు పైకెక్కుతాడు మరో నాలుగు మెట్లు పైకెక్కుదామని అనుకునేంతలోనే అతని కలలు కల్లలవుతాయి అతని ఊహలు కోరికలు, శ్రమ శక్తి అన్నీ స్వార్థపరుల ఖాండవదహనంలో బూడిదైపోతాయి మన దేశంలోని నేటి నిరుద్యోగ రక్కసి నిజస్వరూపాన్ని, స్వార్థపరుల కుటిల నీతిని కళ్ళకు కట్టినట్లు చూపించి, నేటి మన సమాజానికి దర్పణం పట్టింది ఈ కథ

ఆరు కథల్లోనూ రెండవస్థానం ఓనమాలు ది నీడ నివ్వకుండా ఎత్తుగా పెరిగిన అశోక వృక్షాల్లాంటివి నేటి మన విద్యాలయాలు విద్యార్థుల తెలివి తేటలతో నిమిత్తం లేకుండా విద్యను అంగట్లో అమ్మచూపుతున్న రోజులివి ఆచరణకు నోచుకోని ఆశయాలు వుండి, ఉద్యోగ నిర్వహణలో అశక్తుడై ఎవ్వరికీ ఏ సహాయమూ చేయలేని నిస్సహాయుడు ఈ కథలోని కాలేజీ ప్రిన్సిపాల్ తెలివైన తన రెండో కుర్రాడికి కాలేజీలో డొనేషన్ కట్టలేక పోయినా, ప్రిన్సిపాల్‌గారి అమ్మాయిని పైసా కట్నం లేకుండా తన పెద్ద కోడలుగా చేసుకోవటానికి ముందుకొచ్చిన పెద్దమనిషి శివరామయ్య జీవితాలకు డబ్బు అవసరమే– కాని డబ్బే జీవిత సర్వస్వం కాదు అనే తన అభిప్రాయాన్ని ఆచరించి చూపిన మహనీయుడాయన నిజంగా ప్రిన్సిపాలుగారు శివరామయ్య దగ్గర జీవితమనే చదువులో ఓనమాలు నేర్చుకున్నారు జీవితమనే చదువులో ప్రతి ఒక్కరూ తప్పక చదవాల్సిన ఓ మంచి పుస్తకం ఈ కథ

నాకు నచ్చిన మూడవ కథ భిన్నరూపాలు కట్నాల కోసం, కానుకల కోసం ఆడపిల్ల తండ్రిని అగచాట్లకు గురిచేసే పెండ్లి కొడుకు తల్లి, దుద్దుకోసం చెవి తెంచే దొంగ ఇద్దరూ ఒకటే! రూపాలు వేరైనా వారి ఇరువురి ప్రవృత్తి ఒకటే! కట్నాలు కానుకలు అంటూ ఆడపిల్ల తండ్రిని హింసించే వియ్యపురాళ్ళకు ఒక చక్కని గుణపారం భిన్నరూపాలు

ఇహపోతే నాల్గవ స్థానం సుమతి ది నాగరికుల మంటూ బురఖాలు కప్పుకుని అనాగరికతలో అలమటిస్తున్న అభాగ్యులకు చీకటిలో దారి చూపిన చిన్నారి సుమతి అందరికి సుమతి లాంటి వారి సాయం కావాలి– తప్ప సంక్షేమం అక్కరలేదు ఎవరి ఆకలి వారిది ఎవరి దాహం వారిది చివరకు తాతయ్యకు సుమతి, సుమతికి తాతయ్య మిగిలార్కి కథలో ప్రతి మనిషి 'నేను నిజంగా మనిషినేనా? అని తనను తాను ప్రశ్నించుకునేలా చేసింది సుమతి

అయిదవది సావిత్రి పెళ్ళి ఆగిపోయింది జీవితంలో ఏ ఆనందం ఎరుగని సావిత్రి నలుగురు పిల్లలకు తల్లిగా, ప్రభాకరంగారి రెండో భార్యగా ఆ యింటికి వెళ్ళటానికి సంబరపడింది కాని ప్రభాకరం మాస్టారికి ఇరవై ఏళ్ల మరదలు అర్ధాంగిగా రాబోతోందని తెలిసి నీరుకారి పోయింది సావిత్రి నేటి మన సమాజంలో మధ్య తరగతి ఆడపిల్ల పెళ్ళి ఒక తెగని సమస్య వయోబేదం చూడకుండా పిల్లని ఓ అయ్యచేతిలో పెడితే అదే చాలనుకునే రోజులివి అందుకే సావిత్రి పెళ్ళి ఆగిపోయింది ఈ కథ పేరు సావిత్రి పెళ్ళి అని మాత్రం పెట్టివుంటే పెళ్ళి ఆగిపోయిన విషయం పాఠకులు కథ చివరలో మాత్రం తెలుసుకునే వారు ఆగిపోయింది అని ముందే చెప్పటంతో ఎలా ఆగిపోయిందా? అని మాత్రమే ఈ కథ చదువుతారు

చివరి కథ దేవమ్మ ఆమె శకునం వస్తే చాలు కనకం కురుస్తుందనే నమ్మకంతో ఒక శునకాన్ని దేవతగా, దేవమ్మగా ఊహించుకున్నాడు రిక్షా రామదాసు కాని చివరకు రామదాసు ఊహలు తారుమారయ్యాయి కట్టుకున్న మొగుణ్ణి కాదని పరాయి మగాడితో లేచిపోయింది దేవమ్మ రామదాసు ఆమెను దేవతాస్థానం నుంచి పడదోసి దెయ్యంగా భావించాడు శీలంలేని ఆడది అందరి దృష్టిలోనూ విలువలేనిదే! ఈ సత్యాన్ని చెప్పడానికి రచయిత కథ అల్లిన తీరు కమనీయంగావుంది

– వక్కలంక రామారావు

# ముద్ద మందారం

అమ్మాయి 'ముద్దమందారం ప్రసక్తి తెస్తూనే ఉంది

నేను నీ స్నేహితురాళ్ళ పేర్లేమిటని ప్రశ్నించాను

బంతి, చేమంతి, మల్లి, జాజి అని గడగడా చెప్పింది ఇవేమి పేర్లు అనుకోకండి. ఆ నలుగురికీ ఆ నాలుగు రకాల పూలంటే ఇష్టమండి వాణికి 'బంతి' రాణికి 'చామంతి', కమలకు 'మల్లి', విమలకు జాజి, చాల ఇష్టం అందుకే వాణి, రాణి, కమలా విమలా అనకుండా 'బంతి, చేమంతి, మల్లి జాజి' అని చెప్పేశాను! నేను వాళ్ళను అలానే పిలుస్తాను

వాళ్ళందరూ కలిసి నిన్ను 'ముద్దమందారం అని పిలుస్తారు మరి యీ విషయంచెప్పవే అన్నాను

'పోండి' అంది సిగ్గుతో చిరునవ్వు చిందిస్తూ ఆ చిరునవ్వుకు స్పందించిన త్రివేణి బుగ్గల కిరుప్రక్కలా రెండు సొట్టలు ఏర్పడి ఆమె ముఖానికి మరింత అందాన్ని అద్దాయి

ఈ రోజు నీ పుట్టిన రోజు పండుగ కదూ, ఒక మంచి కానుక ఇస్తాను తీసుకొంటావా' ప్రశ్నించాను

'సార్ నాకు కానుకల్లు తీసికొనే అలవాటు లేదు. ఈ నిజం వదినకు, అన్నయ్యకే కాదు నాకు తెలిసిన వాళ్ళందరకూ తెలుసు కానుకలు పుచ్చుకోవడం పట్ల తనకున్న తీవ్ర అయిష్టాన్ని వ్యక్తం చేస్తూ, లేచి నిల్చబడుతూ

ఒక్క నిముషం కూర్చో త్రివేణి అంటూ నేను ప్రక్కనున్న కలం, కాగితం అందుకొన్నాను అందుకొని ఈ కాగితం మీద నాకు తోచింది వ్రాసి ఇదే నా కానుక అంటూ అందించాను

త్రివేణి అందుకొంది చదువుతోంది చదివేటప్పుడు ఆమె వదనంలా పొదవిన ఆనందం నా కన్నుల కదుతూనేఉంది

చాల బాగుంది సార్, కానుకలు తీసికోవడం నాకు ఇష్టం లేకున్నా, యీ కానుకను వద్దనలేనండి అందుకే తీసుకుంటున్నాను దీన్ని నా గుండెల్లో దాచుకుంటాను అని సంతోషంగా సంతృప్తిగా పలికింది.


ప్రేమ దళమ్ములను వికసించి<br>
అనురాగ మాధుర్యము నొలికి<br>
గౌరవ 'ద్యుతులను విరియించి<br>
పెంపొందు 'ముద్ద మందారము<br>
ప్రేమ+అనురాగ+గౌరవములను<br>
వేణిత్రయైక్య రూపంబయి<br>
త్రివేణియై యీ తెలుగు నేల<br>
తెరలును సంక్రాంతి శోభయై!<br>
'ముద్దమందారము' తీరు నను<br>
ముద్దుగూర్చు త్రివేణి! నీదు<br>
'పుట్టు పండువనాడొసంగెడు<br>
గీతోపహారమ్మిదే! గొమ్ము!

అని పాడింది నేనా కాగితం మీద వ్రాసిన గేయాన్ని! అప్పటికే పొద్దు వాలుతోంది నా మిత్రుడు వాడి భార్య రాలేదు

ప్రొద్దుగ్రుంకుతోంది వెళ్ళివస్తానండీ అని అన్న త్రివేణి మీ కానుకకు మెనీ మెనీ థ్యాంక్స్ అని కృతజ్ఞతతో నమస్కరించి వెళ్ళింది

నా మిత్రుడు, అతడి భార్య వచ్చి రావడంతోనే నేను తిరుగుప్రయాణం కట్టాను గొబ్బిళ్ళను గుచ్చిన ముద్దమంధారం పువ్వులను, గొబ్బిళ్ళను చేసిన ముద్ద మందారం పువ్వుబోణిని, బంతిని, చేమంతిని, మల్లిని, జాజిని తలచినప్పుడల్లా వాళ్ళ ముచ్చట్లు దృశ్య కావ్యంలా నా ముందు ధ్వనిస్తాయి! మురిపిస్తాయి! □

# రిఫ్రిజిరేటర్లన్నీ ఒకే పద్ధతిలో తయారుకాలేదు



## జపాన్ సాంకేతిక పరిజ్ఞానం వల్లనే ఆల్విన్‌కు ప్రత్యేకమైన ప్రత్యేకత ఏర్పడింది.

సాటిలేని నిరంతర సేవ మేటిలేని
పనితనం నిశ్చలమైన, నిశ్శబ్దమైన
సమర్థత
అవే కొత్త ఆల్విన్ 2000
ఎస్ ఎల్, సిరీస్ రిఫ్రిజిరేటర్లు
మీ కోసం జపాన్ వారి సాంకేతిక
పరిజ్ఞానం మరియూ గ్యారంటీతో
లభిస్తున్నాయి
హిటాచీవారి లైసెన్సుతో తయారు
చేయబడిన కంప్రెస్సర్ సాఫీగా,
నిశబ్దంగా పనిచేస్తుంది
అత్యుత్తమమైన రోల్‌బాండ్ ఫ్రీజర్
అతి ఎక్కువ చల్లదనాన్ని అతి
తక్కువ వ్యవధిలో ఇస్తుంది.

ఆల్విన్ 10 శాతం తక్కువ
విద్యుచ్ఛక్తి వినియోగిస్తుంది.
170 నుండి 250 వోల్ట్స్ విద్యుచ్ఛక్తికి
తగినట్లు తయారుచేయబడినది కనుక
వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించ
నక్కరలేదు
స్వయంగా నీరు తోడివేసుకొనే పద్ధతి
ఉన్నందువలన డీఫ్రాస్టింగ్ మరింత
సులభం
ఆల్విన్ రిఫ్రిజిరేటర్లు 85 165
300 లీటర్స్ సింగిల్ డోర్
మోడల్స్‌లోను, మరియు 165,
300, 380 లీటర్స్ డబుల్‌డోర్
మోడల్స్‌లోను, లభిస్తున్నాయి
వివిధ రకాల్లో, సైజుల్లో, మీ ఎంపికకోసం
మీకు జీవితాంతం అతి త్వరితమైన
సేవ దేశమంతటావున్న ఆల్విన్
డీలర్లద్వారా లభిస్తుంది
అందుకోసమే


**అన్ని సమయాలకు ఆల్విన్**

IS 1476
ISI

7 సంవత్సరాలు
గ్యారంటి

## ఆల్విన్

2000 ఎస్ ఎల్ రిఫ్రిజిరేటర్లు




హిటాచి వారి నుండి లైసెన్సు పొందినది

HITACHI

ఆల్విన్ ఏరియా సేల్స్ ఆఫీసులు ఈ దిగున స్థలాలలో వున్నాయి.
అహమ్మదాబాద్ బెంగుళూరు, భోపాల్, భువనేశ్వర్, బొంబాయి కలకత్తా చండీఘర్, ఢిల్లీ, ఎర్నాకులం, గౌహతి ఘజియాబాద్, హైదరాబాద్, జైపూర్ కాన్‌పూర్ మద్రాసు, పాట్నా విజయవాడ మరియు విశాఖపట్నం

సీరియల్

# చైతన్య స్వరూపం

కంచుమర్తి వెంకటేశ్వర రావు

(గత సంచిక తరువాయి)

మన్మదరావు ఆపిసు కెళ్ళింతర్వాత సీత, నళిని కాలేజీకి బయలుదేరారు ఇద్దరూ కలిసి వెళ్ళడం రావడం మొదటి నుండి అలవాటు కాలేజీ వరకు వెళ్ళి అక్కడ ఎవరి క్లాసుల్లోకి వాళ్ళు వెళతారు సాయంత్రం ఇంటికి వచ్చేటప్పుడు లైబ్రరిలో కలుసుకుని అరగంట పేపరు చూసి ఇంటికి వస్తారిద్దరూ

ఆ రోజు లాస్టవరు లేకపోవడంతో గంట ముందే లైబ్రరికి వచ్చింది సీత నళిని లేదు నళిని క్లాసుమేట్ బుక్ రిపర్ చేస్తూ సీత రావడం చూసింది

సీతగారూ మాకు ఈ వేళ క్లాసులంతగా లేవు ఫస్ట్ పిరియడ్ అవగానే నళిని బయటకు వచ్చింది అప్పుడు మీరు ప్రాక్టికల్ క్లాసులో ఉన్నారు ' అంది

సీత బయటకు వచ్చింది

రెండు అడుగులు వేసింది

అంతలో ప్రక్కన వచ్చి ఆగింది స్కూటరు

తలెత్తి చూసింది సీత

రాత్రి ఎదురైనతను అదే నవ్వు

ప్రతీసారి మీరే ఎదురవుతున్నారు '

అన్నాడతను చిలిపిగా

తనెదురవుతుందా

అతను వెంట పడుతున్నాడా

అదే అడిగింది సీత కొంచెం కోపంగా

నేను మీ వెంట పడుతున్నానని మీరనుకుంటె పొరపాటు కేవలం నా స్కూటరు చేస్తున్న తప్పుంది ఇదంతా ఏమిటో మిమ్మల్ని చూడగానే, మీ దగ్గరకు రాగానే ఏదో ఒక ట్రబులుతో ఆగిపోతుంది ఇప్పుడు చెప్పండి తప్పు నాదంటారా స్కూటరదంటారా

సీత హృదయంలో ఏదో కలవరం తడబాటు ఎవరైనా చూస్తారేమోననే బయం మరేం మాట్లాడకుండా రెండడుగులు వేసింది

'చూసారా మీరు కోపంతో వెళ్ళిపోతుంటె స్కూటరు స్టార్టవడం లేదు జీవం లేని వస్తువులే ఇంత బాధ పడుతుంటె జీవం ప్రేమ ఉన్న మనిషి ఎంత బాద పడతాడో ఆలోచించండి ప్లీజ్, ఒక్కసారి నవ్వి వెళ్ళండి

జరిగిన కథ —1 . కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్న స్వరూప స్వంత కొడుకుని హత్య చేసింది ఈ నేరం తనే కోర్టులో స్వయంగా ఒప్పుకుంది తప్పు ఒప్పుకుందే గాని వివరాలు చెప్పడానికి నిరాకరించింది తన తరపున వాదించడానికి వచ్చిన లాయరు హరితకు తన జీవిత విశేషాల్ని చెప్పసాగింది ఇద్దరు పిల్లల తల్లి అయిన స్వరూప బర్త బార్గవ దుర్మార్గాలను కళ్ళార చూసి అతనికి విడాకులిచ్చింది అంతేగాక అతనిని జైలుకి కూడా పంపించింది సీత, డాలీలు చెప్పింది హరిత ముందు ఉంచింది స్వరూప సీత, నళిని అక్కచెల్లెళ్ళు తల్లిలేని పిల్లలని తండ్రి మన్మదరావు వీళ్ళను అల్లారు ముద్దుగా చూసుకుంటున్నాడు

అతని మాటలు గమ్మత్తుగా ఉన్నాయి సీతకు

ఎప్పటి నుండో పరిచయమున్నట్లుగా చనువుగా అతనెందుకలా మాట్లాడుతున్నాడు? అతని మాటలకు తనెందుకు అడ్డు చెప్పలేకపోతుంది?

సీత పెదవులపై సన్నటి నవ్వు విరిసింది

థాంక్యూ మేడమ్ అని స్కూటర్ కిక్కుకొట్టి ఓ చిరునవ్వు సీత గుండెల్లోకి విసిరి ముందుకు వెళ్ళిపోయాడు

కొంత సేపటి వరకు అలాగే నిలబడిపోయింది

ఇంటి కెళ్ళిందే గానీ మనసు మనసులో లేదు

ఆకర్షణీయమైన అతని అందమైన రూపం

అతని చిరునవ్వు

అతని చిలిపి మాటలు

సీత గుండెలో సందడి చేస్తున్నాయి

రెండ్రోజుల తర్వాత స్నేహితురాలింటికి వెళ్ళి వస్తున్న సీత దార్లోని పార్కులో పావు గంట కూర్చుని ఇంటికెళ్ళొచ్చునని ఓ మూల కూర్చుంది

హల్లో

వెనక్కు తిరిగి చూసింది

అతను

ఉలిక్కిపడి లేవ బోయింది

కూర్చోండి

అంటూ అతనూ కూర్చున్నాడు కొంచెం దూరంగా

ఈ వేళ చల్లగాలి మరింత ఆహ్లాదకరంగా ఉంది పూలు విరగబూసి పరిమళాలు వెదజల్లుతున్నాయి ఏ కొమ్మన చూసినా జంటగువ్వల గుసగుసలే వినిపిస్తున్నాయి, ప్రకృతిలో ఇంత అందాలు ఈ వేళ ఎందుకొచ్చాయంటారు మీరు పార్కుకి రావడమే యామై కరెక్ట్

అతని మాటలు మత్తుగా ఉన్నాయి

అతనెందుకిలా వెంబడిస్తున్నాడు

అతని చూపులకు, మాటలకు, నవ్వులకు తనకు తెలియకుండానే తన మనసెందుకు పరవశిస్తుంది

మీకిదీ న్యాయంగా ఉందా?

ఉలిక్కిపడింది సీత

మీ కోసం ఎన్ని తంటాలు పడుతున్నానో బగవంతునికే తెలుసు మీ తీయటి మాటలు వినాలని, మల్లెలు కురిసే మీ నవ్వులు చూడాలని ఎంత తహతహలాడి పోతున్నానో ఎలా చెప్పాలి? మొదటిసారి మిమ్మల్ని చూసినప్పుడు నాలో ప్రేమ చిగురింతలు వేసింది అది మొగ్గలు తొడిగి పూలు పూచాయి నేనంటె మీకిష్టం లేకపోతే చెప్పండి ఆ పూలను పెరికి మీకిచ్చేస్తాను మరోసారి మీ దార్లోకి రాను

సీత అతని వైపు సూటిగా చూడలేకపోతుంది

ఎంత ధైర్యంగా, సూటిగా చెబుతున్నాడు

సీతలో కలవరం

అందమైన రూపం

చిలిపి మాటలు

ఎదుటి వారిని ఆకర్షించే చిరునవ్వు

వసంత ప్రాంగణంలో అడుగు పెట్టిన కన్నెలకు మలయ పవనాల్లా కోకిల గానంలా, మన్మదుని బాణంలా ప్రకృతి అంతా అందంగా తమ కోసమే ఉన్నట్లుగా, తమ సౌందర్య కోసమే తపిస్తున్నట్లు తలపిస్తుంటే ఆ మత్తుకు చిత్తయిన సున్నిత హృదయంలో ప్రేమ చిగురించకుండా ఉంటుందా ఆ ఆరాధనలోని అనుభూతిని, ఆనందాన్ని ఆస్వాదించాలనే కోరిక కలగకుండా ఉంటుందా'

సీత సిగ్గుతో తల వంచింది

అతని యెడల ప్రేమ బావం కలిగిందనడానికి సంకేతమది

వాస్తవానికి వచ్చి టైము చూసుకుని లేచింది

నా మీద కోపం లేకపోతే మిమ్మల్ని ఇంటికి డ్రాప్ చేసే అవకాశం ఇవ్వండి

మీరు అంగీకరించకపోతే నా ప్రేమను, నా అభ్యర్థనను మన్నించ లేదనుకుని ఈ స్కూటరు మళ్లీ మీకు కనిపించదు

సూటిగా కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు

ఆలో చనల్లో పడింది సీత కాసేపు

అతను లేచి స్కూటరు స్టార్టు చేసాడు

ప్లీజ్ మళ్లీ అర్థింపు

ఒక నిర్ణయానికి వచ్చిన సీత అతని వెనుక కూర్చుంది ఆ సమయంలో అతని ముఖంలో వేయి దీపాల కాంతులు స్కూటరు స్పీడు పెరిగింది సీత చేతులు అతని నడుమును చుట్టాయి వింతగా కొత్తగా మత్తుగా ఉంది సీతకు

* * * * *

అతను భార్గవ

డబున్న మనిషి

మనసున్న మనిషని కల్మషం ఎరుగని ప్రేమమూర్తని సీతలో అభిప్రాయం ఏర్పడింది

ఫలితం

సినిమాలు

షికార్లు

ఇంట్లో అబద్ధాలు

అక్కా నీలో చాలా మార్పు వచ్చిందే

ఒక రోజు నళిని అలా అనగానే తత్తరపడింది సీత

మార్పూ లేదు చెర్పూలేదు అలా కనిపిస్తున్నానంతే

అంది సీత మరేం చెప్పాలో తోచక

కాలేజీ నుండి రాగానే హడావిడిగా టాయిలెటవుతున్న అక్కను వింతగా చూసింది నళిని

మా ఫ్రెండ్సు సినిమా ప్రోగ్రాం వేసారు నాన్నకు చెప్పు అని చెప్పి వెళ్ళిపోయింది

నళిని అలాగే నిలబడిపోయింది ఎప్పుడు సినిమాకు బయలుదేరినా రమ్మని పిలిచేది ఈ మధ్య కనీసం మాటవరసకైనా ఆ మాట అనకుండా వెళ్ళిపోతున్న అక్క కొత్తగా కనిపిస్తుంది నళినికి ఏమై ఉంటుంది? నళిని ఊహల్లో ఏదో చిన్న అనుమానం అది నిజమై ఉంటుందా! అక్కకు అంత ధైర్యముందా!

ఏడు గంటల సమయంలో మన్మదరావొచ్చాడు

ఏంట్రా నానీ అంత సీరియస్‌గా ఆలో చిస్తున్నావు

ఏం లేదు అక్క ఫ్రెండ్సుతో సినిమా కెళ్ళింది

కాఫీ తండ్రికిచ్చి ప్రక్కన కూర్చుంది

నానీ అక్క పెళ్ళి వెంటనే చేసెయ్యాలి

నళిని ఉలిక్కి పడింది

పెళ్ళి గురించి తండ్రి సీరియస్‌గా అనడం ఇదే మొదటిసారి

పరీక్షలయింతర్వాత అక్క పెళ్ళి జరిగిపోతే ఇంకో మూడు సంవత్సరాల వరకు నీ గురించి బెంగ ఉండదు


నళిని మాట్లాడలేదు

సుబ్బారావని నా స్నేహితుడు ఈ ఊరే మన సీతను చూసాడట తన అబ్బాయి కిచ్చి పెళ్ళి చేస్తే బాగుంటుందని అభిప్రాయం కలిగి ఈ రోజు ఆఫీసు నుండి వస్తుంటె కలిసి చెప్పాడు అబ్బాయి గురించి నాకు బాగా తెలుసు రెండు మూడు సార్లు నేను చూసాను మన సీతకు తగినవాడు మంచి రోజు చూసి పిలుద్దామనుకుంటున్నాను

నళిని చాలా సేపటి వరకు మాట్లాడలేదు

ఏమంటావురా మన్మదరావడిగాడు

నాన్నా ఈ విషయం అక్కకు అప్పుడే చెప్పకు వచ్చే నెలలో పరీక్షలు పరీక్షలయింతర్వాత చెప్పొచ్చు ఆది గాకుండా ఈ సంబంధం గురించి ఇప్పుడు



చెప్పడం అంత మంచిది కాదేమోననిపిస్తుంది

నళిని మాటలు అర్థం కాలేదు మన్మదరావుకు

ఏమిటని రెట్టించి అడగలేదు

నళిని అక్క ప్రవర్తనలోని మార్పుకు తన ఊహకు బేరీజు వేసుకుంటుంది

* * * * *

పరీక్షలయిపోయాయి

ఏం చేస్తావమ్మా

అంతకు ముందు చదువుతున్నప్పుడు ఇదే ప్రశ్న వేస్తే పోస్టుగ్రాడ్యుయేషన్ చేస్తాననేది సీత ఇప్పుడు ఏ సమాధానం వస్తుంది ఈ ప్రశ్న వేయడానికి కారణం ఓ సారి మన్మదరావుకు సీత పరాయి మగవాడితో రోడ్డు మీద కనిపించడమే అతనెవరు? అతనితో ఎందుకు తిరుగుతున్నావని అడగలేదు సీతంటే ప్రాణం అంతకు మించి తన కూతుళ్ళ మీద తనకున్న నమ్మకమే సీతను నిలదీసి అడగలేదు మన్మదరావు ఆలోచన ఒక్కటే సీత పెళ్ళి జరిగిపోవాలి

ఎవరితో అనేది సీతకే వదలాలి

మీ ఇష్టం నాన్నా అంది

సీత బయటకు వెళ్ళింది

మన్మధరావు పేపరు చదువుతూ కూర్చున్నాడు

నళిని పుస్తకం పట్టుకుని తండ్రి ప్రక్కన కూర్చుంది

నానీ అక్క పెళ్ళి తొందరలో చేస్తే మంచిదమ్మా

నళిని ఆలోచిస్తుంది

నళిని చిన్నదయినా సీతకంటె తెలివైంది ప్రతి విషయం మన్మదరావు నళినికి చెప్పేవాడు నళిని ఆలోచించి సమస్యను పరిష్కరించే సూచనలిచ్చేది

నాన్నా మనం కొన్ని రోజులు ఓపిక పట్టాలి

అంటే అక్క మీద నీకు ఏమైనా అనుమానం ఉందా

తనకు తెలిసినా, నళిని ఎంత వరకు గ్రహించిందో తెలుసుకునే ఉద్దేశ్యంతో అడిగాడు

అనుమానం కాదు నాన్నా ఎందుకో మునుపటి అక్కకు ఇప్పటి అక్కకు తేడా కనిపిస్తుందంతే అంతకంటే మరేం లేదు అయితే ఈ విషయాన్ని అక్కను ఇప్పుడు గట్టిగా అడగడం నాకిష్టం లేదు అంది నళిని

ఏమిటో రా నానీ నాకంతా అయోమయంగా ఉంది శరీరం నా స్వాధీనంలో ఉన్నంత వరకు రెండు కళ్ళూ నాకు అన్యాయం చేయవనే నా నమ్మకం నాకు అదే కావాలి

తండ్రి బాధను గుర్తించిన నళిని ఓదార్చింది

ఆ సమయంలో

పార్కులో ఎదురెదురుగా కూర్చున్నారు భార్గవ సీత

గులాబి రంగు చీరలో దీపకాంతలా మెరిసిపోతున్న సీతను కళ్ళార్పకుండా చూస్తున్నాడు

ఏమిటి అంత దీక్షగా చూస్తున్నారు

ఏముంది? మన పరిచయం ప్రేమగా మారి ఎన్ని రోజులయినా ఒక్కసారంటే ఒక్క సారి నిన్ను తాకని, నీ కౌగిలిలో కరగని నా శరీరం పైనాకే ఏవగింపు కలుగుతుంది నిన్ను తాకని ఈ శరీరాన్ని చితిలో పడేయాలనిపిస్తుంది

భార్గవ మాటలకు నవ్వింది సీత

నా సెంటిమెంట్లు నావి పెళ్ళయితేనే ఆడదాని మీద మగవాడికి అధికారముంటుంది మూడు ముళ్ళు ఏడడుగులు మొదటి రాత్రి ఇవి లభించినపుడే మనం ఏకమయ్యేది ఆవేశంతో ఆలోచనారహితంగా శరీరాలు కలుసుకోవడంలో వచ్చే అనర్థాలు మన జీవితానికి సుఖాన్నివ్వలేవు

నిర్మొహమాటంగా చెప్పేసింది సీత

భార్గవ ముఖం చిన్నబోయింది

అతని అసంతృప్తి పసిగట్టి అసలు విషయానికి వచ్చింది

మీరు నిజంగా నన్ను ప్రేమిస్తే ఆ మాట మీ హృదయం లోంచి వస్తే పెళ్ళికి స్వాగత గీతం పలకండి

అంటే మన పెళ్ళి ముఖ్యం అంతేనా

అవును మా నాన్నగారికి నేనూ మా చెల్లెలు రెండు కళ్ళు చిన్నప్పటి నుండి మా నాన్న ఎదుట అబద్ధాలు చెప్పి ఎరుగను మీ ప్రేమలో పడి అబద్ధాలు చెప్పి నాన్నకు ముఖం చూపించలేక పోతున్నాను అది గాకుండా త్వరలో నా పెళ్ళి జరిపించాలనే పట్టుదలతో ఉన్నారు అందుకనే ముందే మనమే చొరవ తీసుకుని మా నాన్నతో మీ పెద్దలతో మాట్లాడాలి

అడగవలసిందంతా ఒక్కసారే అడిగేసింది

భార్గవ ఆలోచనల్లో పడ్డాడు

ఏమిటి ఆలోచిస్తున్నారు

అబ్బే చాలా టైమయింది వెళదాం

సమాధానం చెప్పకుండా లేచాడు భార్గవ

* * * * *

రిజల్ట్సు వచ్చాయి

సీత ఫస్టు క్లాసులో పాసయింది

మన్మదరావు మురిసిపోయాడు

నళిని సంతోషంతో గెంతులేసింది

అక్కకు స్వీట్లు తినిపించింది

సీత ఆనందానికి అవధులు లేవు

ఈ రోజు భార్గవ తనను వాళ్ళ పెద్దవాళ్ళతో పరిచయం చేసి పెళ్ళి ఖాయం చేస్తానని చెప్పాడు

తండ్రి ఆఫీసుకెళ్ళింతర్వాత ఫ్రెండింటికని చెప్పి బయటకు వచ్చింది దార్లో ఎన్నో ఆలోచనలు భార్గవ తల్లిదండ్రులేమంటారు? తనతో పెళ్ళికి

# ప్రజల సంక్రాంతి

కట్న కానుకలని కొత్త కోడలిని విషవాయువులా
కమ్మటం మానిన రోజు అది ఇంతుల సంక్రాంతి
భావి భారత పౌరులకు పనికి మాలిన చదువును
బోధించటం మానిన రోజు అది బాలల సంక్రాంతి
రేయి పవలు శ్రమించి పండించిన ధాన్యాన్ని
రాకాసి వరద ముంచని రోజు అది రైతుల సంక్రాంతి
కండలు కరిగించి బండలు తొలిచేసి భవనాలు కట్టి
కష్టానికి తగిన లక్ష్మిని పొందిన రోజు అది కార్మిక సంక్రాంతి
పార్టీలు ఫిరాయించక తగాదాలు వీడి పదవి కయి
ప్రాకులాడక ప్రజాసేవ చేసిన రోజు అది రాజకీయ సంక్రాంతి

కులమత ద్వేషాలు అవినీతి అక్రమాలు
భోగిమంటల్లా మలమల మాడిపోయి
భేద భావం లేక ప్రతివాని కడుపు నిండిన రోజు అది
క్రొత్త క్రాంతులు నింపే సకల ప్రజల సంక్రాంతి

-ఇసుకపల్లి సుజాత




# జై కిసాన్ పనితనం అద్భుతం
# పొలంలో పండింది బంగారం

కారణం ఏమిటంటే, ఉత్తమ శాస్త్రీయ పద్ధతిలో తయారైన జైకిసాన్ ఎరువులు నీటిలో ఇట్టే కరుగుతాయి, మొక్కలకు వెంటనే అందుతాయి. అంచేత కాస్తంత ఎరువు కూడా వృధాగా పోదు, పూర్తిగా మొక్కలకు అందుతుంది మరి, మీరు కూడా జైకిసాన్ ఎరువులు తెచ్చుకోండి, పొలంలో బంగారం పండించండి!

**జైకిసాన్ యూరియా 46.4% నత్రజని**
స్వచ్ఛమైన తెల్లని గుళికల రూపంలో వుండే జైకిసాన్ యూరియా 46.4% నత్రజనితో సమృద్ధమైనది. ప్రతి నేలకూ, ప్రతి పంటకూ ఉత్తమమైనది.

**జైకిసాన్ సంపూర్ణ 19:19:19**
ముఖ్యంగా ప్రత్తి, వరి, గోధుమ, చెరకు మొదలైన పంటలకూ, పొటాష్ లోపం గల నేలలకూ ఉత్తమమైనది.

**జైకిసాన్ సామ్రాట్ 18:46:0**
వర్షాధార పంటలకు ఇది అతి ఉత్తమమైన ఎరువు. ప్రతి నేలకూ, ప్రతి పంటకూ అనువైనది.

---

సరైన సంతులిత ఎరువులు వాడితే అత్యధిక లాభాలు చేకూరుతాయి. జువారి వారి ఉచిత భూసార పరీక్ష సేవను వినియోగించుకొని ప్రయోజనం పొందండి.

---




## జై కిసాన్ రాజ్యం - ధాన్యలక్ష్మి సామ్రాజ్యం

JAI KISAAN

**జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా**

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పుణె, ఇండోర్, ఆగ్రా, జువారి నగర్

LINTAS ZUA 133 2317 TL

# చైతన్య స్వరూపం

ఒప్పుకుంటారా? ఆనందంతో అంతకుమించిన ఆందోళనతో అడుగులేస్తూ భార్గవ చెప్పిన ఎడ్రసు కెళ్ళింది

ఇల్లు అధునాతనంగా కట్టబడింది

ఇంటి చుట్టూ రకరకాల పూలమొక్కలు

అందమైన ఈ ఇంటిలో తన గడపబోయె బావి జీవితం గురించి నిలబడే కలలు కంటుంది సీత

నెమ్మదిగా గేటు తీసుకుని వెళ్ళింది

వరండాలో వాచ్‌మెన్ ఎదురయ్యాడు

ఎవరు కావాలమ్మా

భార్గవ గారున్నారా

వాచ్‌మెన్ సీతను లోపలకు తీసుకెళ్ళాడు ఇంట్లో ఎవరూ లేరు తన వాళ్ళకు పరిచయం చేస్తానన్నాడు ఎవరూ లేరేమిటి ఆ మాటే అడిగింది

భార్గవగారి పేరెంట్స్ ఉదయం ఊరెళ్లారు భార్గవగారు స్టేషనునుండి ఇంకా రాలేదు వచ్చే టైమయింది లోపల కూర్చోండి

సీత మరేం మాట్లాడకుండా గదిలో కెళ్ళింది

అది భార్గవ గది

గోడల మీద వివిధ భంగిమలలో అమ్మాయిల ఫోటోలు

స్టీరియో టి వి రాక్‌ల నిండా పుస్తకాలు

సీత చొరవగా పుస్తకాలు చూసింది

అన్నీ ఇంగ్లీషు నవలలు

సీత చేతికి ఓ డైరీ తగిలింది

భార్గవ డైరీ

సంస్కారాన్ని ప్రక్కకు నెట్టి వణికే చేతులతో బయటకు తీసింది పేజీలు తిరగేసింది ఒక్కొక్క పేజీ భార్గవ అసలు రూపాన్ని చూపిస్తుంది. అసలు విషయాలు అందులోని ఫోటోలు సీత గుండెల్లో చిచ్చు పెట్టాయి

భార్గవ తను ప్రేమించిన భార్గవ మనిషి కాదు రాక్షసుడు నిలువెల్లా వణికిపోయింది

అమ్మాయిలను వలలో వేసుకుని అనుభవించి వదిలేసే కిరాతకుడు

అందమైన అతని రూపం వెనుక రాక్షసుడున్నాడు

ఈ రాక్షసుడి ప్రేమలో నా తను పడింది

సీతకు తన హృదయంలో దాగిన భార్గవ రూపం అగ్నిగుండంలా అనిపించింది సెగ రేపుతుంది

గబగబ డైరీ చదవడం మొదలు పెట్టింది

సుమలత

భార్గవ చేతిలో నాశనమైన స్త్రీ మొదటి ప్రేమికురాలు

రైలులో పరిచయమైంది అందమైన సుమలత రూపం నన్ను పిచ్చివాడ్ని చేసింది యవ్వనంలోకి అడుగు పెట్టిన రోజుల్లో, అమ్మాయిలను అనుభవించేటప్పుడు కలిగిన ఆనందం పుస్తకాల్లో చదివిన రోజుల్లో తారసపడింది

అమ్మాయిలను ఆకర్షించే రూపం మాటలు నా ఆయుధాలు సుమలతను మాటల్లోకి దింపాను మత్తు జల్లాను పరవశించింది వయసు రేకులు విచ్చుకుంటున్న సుమలత శరీరం గిలిగింతలతో పులకరించింది

నేను దిగవలసిన స్టేషను రావడానికి ఇంకా పావుగంట ఉంది నాతో సుమలతను ఇంటికి రప్పించాలి ఎలా?

ప్లాను వేసాను సక్సెస్ అయితే ఫరవాలేదు

సుమలత ఒప్పుకుంటే సరేసరి

ట్రై చేద్దాం

ప్లాను అమలు పరిచేసాను

కడుపు నొప్పి విపరీతంగా వస్తుందని, నడవలేనని, తనను ఇంటికి దిగబెట్టమని బ్రతిమాలాను ఆడ మనసు కరిగిపోయింది నన్ను మంచివాడినని నమ్మింది ఒక పూటే కదాయని ప్రజాసేవగా నాతో బండి దిగింది టాక్సీలో ఇంటికొచ్చాం అది మా ఇల్లు కాదు మాదసలు ఈ ఊరేకాదు ఇది మా గెస్ట్‌హౌస్

ఇంట్లో ఎవరూ లేరన్నప్పుడు బయపడింది

బయపడుతూనే లోపలకు వచ్చింది

వాచ్‌మెన్ మరింత నాటకీయంగా డాక్టరు దగ్గరకు వెళతానంటూ బయటకు వెళ్ళిపోయాడు

మంచం మీద పడుకుని బాదను అబినయిస్తుంటే ఓదార్చడానికి నా మీదకు ఒరిగిన సుమలతను కౌగిలిలో బందించాను ఆశ్చర్యంతో అంతకు మించిన బయంతో వణికిపోయింది నన్ను నా ఉద్దేశాన్ని, మోసాన్ని గ్రహించిన సుమలత పారిపోవడానికి ప్రయత్నించింది అది సాద్యం కాదు కౌగిలి బిగిసింది సుమలత యవ్వనపు రేకులను ఒక్కొక్కటి చిదిమి చిద్విలాసంగా నవ్వేను

ఏడ్చింది

అన్యాయమంటూ గోల పెట్టింది

తాళి కావాలా అని జేబులో ఉన్న రోల్డ్‌గోల్డ్ మంగళసూత్రాన్ని ఆమె మీదకు విసిరాను పోలీసులకు పట్టిస్తానంటూ వెళ్ళిపోయింది పోలీసులు నా జేబులో ఉన్నారు పాపం సుమలత


కిరణ్మయి రెండవ అమ్మాయి

బ్యాంకులో పని చేసే మగువ బ్యాంకు పని మీద వెళ్ళినప్పుడు చూసాను చేతులు తాకినప్పుడు చిరునవ్వు విసిరాను రెండ్రోజుల కొకసారి ఆమె కోసమే వెళ్ళి వాడిని చూపులతో ఆకర్షించాను పాపం మధ్యతరగతి అమ్మాయి పెళ్ళికానిది పెళ్ళి కోసం తపిస్తున్న వయసు సులభంగా మనసును నా వైపు మళ్ళించింది ఓ సారి రోడ్డు మీద కలుసుకున్నాం తర్వాత తర్వాత హోటల్సు సినిమాలు

నా కోరిక తీర్చుకోడానికి ఓ రోజున ఇంటికి పిలిచాను

చనువుగా ఆమె చేతిని పట్టుకుని నా వైపుకు లాక్కున్నాను అంతవరకూ పురుష స్పర్శ ఎరుగని కిరణ్మయి శరీరం చిన్నగా కంపించింది అయితే వయసు కోరుతున్న కోరిక కిరణ్మయిలో సెగరేపి ప్రతిఘటించాలనే తలంపు కూడా

## ముగ్గుల్లో సీతాకోకచిలుకలు



చుక్కలు 10 నుండి 10 వరకూ.

ఆర్ పద్మావతి – మద్రాసు

కలుగకుండా నా కౌగిలిలో కరిగిపోయింది ఒక్కొక్క వలువ విప్పుతుంటే మరింత ఆవేశంతో నన్నల్లుకుపోయింది నా కంటే రెండు సంవత్సరాల పెద్దదయిన కిరణ్మయి శరీరంలోని మెలికలు నన్ను ఎచ్చివాడ్ని చేసాయి

కిరణ్మయి అనుభవం నాకు ఉత్సాహాన్నిచ్చింది

కోరిక చల్లారింతర్వాత గొడవ పెడుతుందని ఆశించాను అలా జరగలేదు సరికదా నా పొందు కోసమే తపస్సున్నట్లుగా మర్నాడు కూడా వచ్చింది వారం రోజులు నాతో గడిపింతర్వాత మామూలు ఆడదానిలా పెళ్ళి ప్రస్తావన తెచ్చింది అయితే సులభంగా చేతికందిన వస్తువుపై మోజు చాలా తక్కువ పెళ్ళి గిళ్ళి లేదు గొడవ పెడితే రచ్చకెక్కుతావని బెదిరించాను

అంతే కన్నీటితో వెళ్ళిపోయింది

రాణి

విజయ

మాధురి ఇంకా చాలా మంది

భార్గవ చేతిలో నాశనమయ్యారు

కొన్ని పేజీల తర్వాత తన పేరు

డైరీ మూసేసింది సీత

తనను అందుకే రమ్మన్నాడు

ఒక మూర్ఖుడిని ప్రేమించినందుకు తన తెలివి తక్కువను తొందరపాటును నిందించుకుంది అందరిలా తననూ మోసం చెయ్యాలని పథకం వేసాడు

గదిలోంచి బయటకు వచ్చింది

వాచ్‌మెన్ లోపల ఎక్కడో ఉన్నాడు

శబ్దం చేయకుండా నెమ్మదిగా గేటు తీసుకుని రోడ్డు మీదకు వచ్చింది దూరంగా భార్గవ స్కూటరు కనిపించింది అంతే అప్పుడే అటు వచ్చిన ఆటో ఎక్కి వివరాలైనా చెప్పకుండా పోనీయమంది భార్గవ చూడలేదు

అమ్మయ్య అనుకుంది సీత

★ ★ ★ ★ ★

ఇంటికి వచ్చి మంచం మీద వాలిపోయింది గుడ్డిగా ఇన్నాళ్ళూ భార్గవను ప్రేమించినందుకు ఈ రెండు నెలలూ ఇంట్లో చెప్పిన అబద్ధాలకు దుఃఖం ఆగడం లేదు సీతకు ఆ మూర్ఖుడి పేరు మరి తలంచకూడదు అతనితో తిరిగిన రోజులను పీడ కలగా మరచిపోవాలి

తనెంత అదృష్టవంతురాలు ఆ రాక్షసుడికి లొంగిపోకుండా బయటపడగలిగాను అటువంటి వాడిని పోలీసులకు అప్పగించాలి ధైరిలు తీసుకు రాకుండా వచ్చినందుకు తన మతి మరుపును, పొరపాటును నిందించుకుంది

ఎమైతేనేం తన బయటపడ్డాను

పరీక్ష పాసయిన ఆనందం హరించుకుపోయింది

అలాగే నిద్ర పట్టేసింది

అక్కా అక్కా

నళిని పిలుపుతో ఉలిక్కిపడి కళ్ళు తెరచింది

మిట్ట మధ్యాహ్నం నిద్ర సిగ్గుపడింది

భోజనం చేయకుండా పడుకున్న అక్కను లేపింది ఎర్రబడిన కళ్ళు చాలా సేపు ఏడ్చిందనడానికి సాక్ష్యాలు ఏ విషయమూ నళిని అడగలేదు

అక్కా, నాన్న ఆఫీసు నుండి వచ్చి ఇద్దరినీ బజారుకు తీసుకెళతానన్నారు భోజనం చేసి తయారవ్వు

సీత లేచి ముఖం కడుక్కుని భోజనం అయిందనిపించి పనిలో నళినికి సహాయం చేసింది

సాయంత్రం మన్మథరావొచ్చి ఇద్దరినీ బజారుకు తీసుకెళ్ళాడు ప్రతి సంవత్సరం పరీక్ష పాసయినప్పుడల్లా బట్టలు కొంటాడు అందుకే ఎందుకని అడగకుండా తనకు నచ్చిన చీరలు సెలక్టు చేసుకుంది

ఆ రాత్రి భోజనాల దగ్గర మన్మథరావే అసలు విషయం చెప్పాడు

సీతా రేపు నిన్ను చూడ్డానికి పెళ్ళి వారొస్తున్నారమ్మా

సీత చేతిలోని ముద్ద నోట్లోకి వెళ్ళకుండా ఆగిపోయింది



'ముంగిట సంక్రాంతి'

చిత్రకారుడు వెల్లటూరి పూర్ణానందశర్మ

సుబ్బారావని నా స్నేహితుడు నిన్ను రెండు మూడు సార్లు చూసాడు వాళ్ళబ్బాయి కిచ్చి పెళ్ళి చేస్తే బాగుంటుందని వాళ్ళే అడిగారు మంచి కుటుంబం మన మంటే మొదటి నుండీ అభిమానం అబ్బాయి కూడా మంచివాడు అదిగాక విశాఖపట్నంలో లాయరు ఇందులో బలవంతం ఏమీ లేదు రేపు వాళ్ళు వచ్చింతర్వాత నీకిష్టమైతేనే సంబంధం ఖాయం చేస్తాను

సీత సమాధానం చెప్పలేదు

నళిని అక్క వైపు చూసింది

భోజనాలయింతర్వాత గదిలోకి వచ్చింది సీత.

వెనుకనే మన్మదరావొచ్చాడు

సీతా ఈ మధ్య నీవు చాలా డల్‌గా ఉంటున్నావమ్మా ఈ సంబంధం నీకు చెప్పకుండా తీసుకొచ్చినందుకు కోపం వచ్చిందా అదే కారణమయితే చెప్పు తల్లీ రేపు వాళ్ళు రాగానే మా కిష్టం లేదని చెప్పేస్తాను మిమ్మల్నీ చూసుకుంటూ బ్రతుకుతున్నాను మీకిష్టం లేని పని ఏదీ చేయను ఒక వేళ నువ్వే ఏదైనా చెప్పాలనుకుంటే భయపడకుండా చెప్పమ్మా

తండ్రి లాలనకు దుఃఖం మరింత ఎక్కువయింది

తండ్రిని కౌగిలించుకుని ఏడ్చేసింది సీత

మన్మదరావు కళ్ళు చెమ్మగిల్లాయి

నీ ఇష్టం నాన్నా నువ్వే సంబంధం తీసుకొచ్చినా నాకేం అభ్యంతరం లేదు మా శ్రేయస్సును కోరే మీకు మేము ఎక్కడ సుఖంగా ఉంటామో తెలుసు నీ నమ్మకాన్ని వమ్ము చేయం నీ ఇష్టం వచ్చినట్టు చేయు నాన్నా

వెక్కి వెక్కి ఏడ్చింది సీత

మన్మదరావు పొంగిపోయాడు

నళిని ముఖం సంతోషంతో వెలిగింది

(ఇంకా ఉంది)

దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో మూడవ బహుమతి రు 100/- పొందిన వ్యాసం

# సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల చిత్రీకరణ

ఈ ఆరు కథల్లో ప్రస్తుత సమాజాన్ని పీడిస్తున్న పెద్ద, చిన్న సమస్యల చిత్రీకరణ జరిగింది ఒకటి రెండు సమస్యలు కొన్ని కథల్లో పునరావృతమైనా కథాగమనాన్ని శైలిని దృష్టిలో ఉంచుకుని కథను ఎన్నుకోవటం జరిగింది

అన్నింటికన్నా అత్యుత్తమ మైనది ఓనమాలు కథ కన్న తండ్రిగా కుమారుని భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలనే సదుద్దేశ్యంతో కాలేజి సీటు కోసం శాయశక్తులా ప్రయత్నం చేసే వ్యక్తిగా ఎదుటివారిని నొక్కటాన్కి అవకాశం వచ్చినా (పెద్ద కుమారుని పెళ్లి విషయంలో' కట్న కానుకల వద్ద) వ్యాపార సరళిలో గాని కక్షసాదింపు దృష్టితో గాని చూడక తన విశాల హృదయాన్ని, ఉదాత్త వైఖరిని చాటుకున్న మంచి పాత్రగా శివరామయ్య కథకు నిండుదనాన్ని తెస్తే నేటి సమాజంలో మనం చూచే చాలా మందికి ప్రతికగా ఆశయాలను ఆదర్శాలను ఆచరణలో పెట్ట గలిగే సాహసం లేకపోయినా అదే విషయాన్ని ప్రప్రథమంగా శివరామయ్య వద్ద నేర్చుకునిజరిగినదానికి పశ్చాత్తాప సూచకంగా రాజీనామా చేయటమే కాక జీవితమనే చదువులో ఓనమాలు నేర్చుకున్నాను అని చెప్పే ప్రిన్సిపాల్ పాత్ర కథ విలువ నింకా పెంచింది కనుక ఈ కథకు ప్రథమస్థానం

ఇప్పటి యువతియువకులు ప్రేమ వివాహాలు ఇష్టపడుతూ ఉన్నా పెళ్ళిలో పెట్టుపోతలు వేడుకల వంటి విషయాలను పెద్దలకే వదిలి వేస్తున్నారు ఆడపిల్ల తండ్రి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోక అందినంత రాబట్టుకొనే దృష్టితో వారిని వేడించే సుభద్ర బెదిరించి డబ్బు నగలు రాబట్ట దుద్దుల్లో ఒకదాని శీల రాకపోతే చెవిక గాయం చేసైనా లాక్కుపోయిన దొంగ ఇద్దరూ విడితుల భిన్న రూపాలనే విషయాన్ని చమత్కారంగా నేర్పుగా చెప్పారు రచయిత ఇందులో నరసింహం మధ్యతరగతి తండ్రుల ప్రతినిధిగా పాఠకుల సానుభూతి చూరగొంటాడు అందుకే భిన్న రూపాలు కు రెండవ బహుమతి

నేటి యువతరాన్ని పట్టి పీడుస్తున్న నిరుద్యోగ సమస్య ఖాండవ దహనం కు కథావస్తువు అంధకారమయమైన జీవిత బాటను స్వశక్తి వెలుగుతో నింపుకుని నిర్భయంగా ముందుకు సాగే కరుణాకరం మార్గంలో అవరోధాలై స్వార్థంతో అతని సర్వనాశనాన్కి కారకులై చిద్విలాసం చేసే పరశురాం, అర్జునరావు వంటి వ్యక్తులు ఈ సమాజంలో కోకొల్లలు అలాటివారిని ఎదుర్కొ లేని కనసం వారి ఊహలను కూడ అంచనా వెయ్యలేని కరుణాకర్ వంటి సాదుజంతువు లెందరో 'జరుగుతున్న అన్యాయాలకు అద్దం పడుతూ కథగా కాక కరుణాకర్ వ్యధగా మనస్సులో నిలిచిపోయె ఈ కథకు తృతీయ బహుమతి

మధ్య తరగతి ఆడపిల్ల పెళ్ళి సమస్య ఆమె మనోవ్యధ సావిత్రి పెళ్ళి ఆగిపోయింది లో కన్పిస్తే, సంకుచిత మనస్తత్వాలతో చదువుతో సంస్కారం అబ్బక ఎదురైన సమస్యకు పరిష్కారం యోచించక ఎదుటివారిని దూషించే స్వార్థపరులు వయసుకు మించిన అవగాహన జ్ఞాపకశక్తితో అందరికి మార్గదర్శి అయిన సుమతి మనకు సుమతి కథలో కన్పిస్తారు నిత్యం ఎదుటపడే కొందరి గురించి మనం మహోన్నతులుగా ఊహిస్తే వారు దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ మనకెంతో బాధ కల్గిస్తారు దేవతగా ఊహించుకున్న దేవమ్మ దాసుకు దెయ్యంలా అన్పించటం అంటే ఇదే కనుక పై రెండు కథలతో పాటు దేవమ్మ కు కూడ ప్రత్యేక బహుమతి పొందే అర్హత ఉంది

— ఎ అనంతలక్ష్మి

# భోగిమంట

భోగిమంట వేసుకుందాం రండి!
రాగద్వేషాల ముసుగులిక తీసి పారెయ్యండి!
స్వచ్ఛ భావ పావక జ్వాలల ముందు
స్వేచ్ఛగా వచ్చి కూర్చోండి!

చలి! - అది కనబడని పెద్ద పులి!
వెన్నంటుతుంది - వేటాడుతుంది!
నిలువెల్లా వణికిస్తుంది - హృదయాన్ని కబళిస్తుంది!
సంకుచితుల్నీ, సంక్షుభితుల్నీ చేస్తుంది!

చలి పలు రూపాలలో వస్తుంది!
రకరకాల ముసుగులు వేయిస్తుంది!
వ్యక్తిత్వాన్ని హరించేస్తుంది!
చీకటిలో - అజ్ఞానపు వాకిటిలో
పొంచి ఉంటుంది చలి!


సంస్కారహీనుల్నీ, సంప్రదాయ భీరువుల్నీ
వెంటాడుతుంది చలి!
పెసిమిస్టుల్నీ, ఫానిస్టుల్నీ, దురాశావిష్టుల్నీ
చేసి వేధిస్తుంది చలి!
అదే స్వార్థమనే పెద్ద పులి!
మిత్రులారా! కంగారు పడకండి!
సూర్యోదయ మౌతుంది!
వెలుగును చూసి పారిపోతుంది చీకటి!
చీకటి వెనకనే జారుకుంటుంది చలి!

అంతవరకూ ఇటు రండి!
రాగద్వేషాల ముసుగులిక తీసి పారెయ్యండి!
ఈ భోగిమంటలో తలకొక సఖ్య సమిధ వెయ్యండి!
స్వచ్ఛ భావ పావక జ్వాలల ముందు
స్వేచ్ఛగా చలి కాచుకోండి!
వెచ్చని ఊహలతో భవిష్యత్తుని ఆహ్వానించండి!

- వేదాంతం శరచ్చంద్రబాబు



# ఉత్సాహంతో
# ఎంత పనయినా
# చేసే మిమ్మల్ని
# నిరుత్సాహ పర్చాలా
# ఈ పాడు జలుబు?



జలుబు మహా చిరాకు కలిగిస్తుంది
మీ ఉత్సాహాన్ని చప్పగా చల్లార్చి వేస్తుంది.
ముక్కు కారడం. తలనొప్పి.
జ్వరం వచ్చినట్లు వుండడం. ఒళ్లు నొప్పులు ఇవన్నీ చాలవన్నట్లు మధ్య మధ్యలో తుమ్ముల పరంపర
అన్నిటికంటే చిరాకు కల్గించేదేమిటంటే మీతోపాటు మీ పనికీ ఇబ్బందే
కాని, ఈ బాధల నుండి తప్పించుకోడానికి మార్గం వుంది ఒకటి. అదే కోల్డరిన్‌లో పూర్తి నమ్మకం.
జలుబు బాధలను తొలగించడానికి ప్రత్యేక ఫార్ములా కల్గినది కోల్డరిన్. ఇది మూడు విధాలుగా పని చేస్తుంది
కారే ముక్కును శుభ్రం చేస్తుంది
తలనొప్పిని తగ్గిస్తుంది. జలుబుతోపాటు వచ్చే జ్వరాన్ని తగ్గించడానికి సహాయం చేస్తుంది
ఈ మారు జలుబు మీపై దెబ్బ తీసినపుడు కోల్డరిన్‌తో మీరూ దానిపై ఎదురుదెబ్బ తీయండి
మీలాంటి ఉత్సాహవంతులు వెధవ జలుబుతో నీరసపడిపోకూడదు మరి




## కోల్డరిన్

జలుబు-నివారక టాబ్లెట్

ప్యాకెట్‌పైన సూచించినట్లు వాడండి.


CLARION/B/13/154 TEL

## వ్యక్తిగతం

బొంబాయిలో జరిగిన కాంగ్రెసు శత వార్షికోత్సవాలకు శత వృద్ధుడైన శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ తమ అనారోగ్యాన్ని కూడా లెక్క చెయ్యకుండా హాజరైనారు



స్వాతంత్ర్యానికి పూర్వం అవిభక్త భారత దేశం సరిహద్దులలోని ఆవేశపరులైన ప్రజలని ఎంతో నేర్పుగా శాంతి యుతమైన పద్ధతులలో పోరాడే కార్యకర్తలుగా తర్చి దిద్ది సరిహద్దు గాంధిగా పేరు పొందారు ఈయన అందరూ అనుకుంటున్నట్లుగా తమ తండ్రి వయసు 97 సంవత్సరాలు కాదని అయనకి వంద సంవత్సరాలు పైనే ఉన్నాయని ఆయన కుమారుడు శ్రీ వలిఖాన్ అన్నారు ఈ శతాధిక వృద్ధుడు కాంగ్రెసు శత వార్షికోత్సవాలకి హాజరు కావటం ఒక ప్రత్యేకత అనే చెప్పాలి.. . ☐



శ్రీ ప్రఫుల్ల కుమార్ మహంత (32) ముఖ్య మంత్రి పదవిని అలంకరించిన తొలి విద్యార్థి ఈయన తండ్రి అస్సామ్ రాష్ట్రంలోని ఒక పల్లెటూరిలో ఉపాధ్యాయుడు ప్రశాంత చిత్తంతో కూడిన ఈయన ఆలోచనలు, మృదు భాషణ విద్యార్థుల, ప్రజల అభిమానానికి దోహదం చేసాయి 1973లో అఖిల అస్సాం విద్యార్థి యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఈయన 1985 వరకూ ఆ పదవిలోనే ఉండి అస్సామ్‌లో విదేశీయుల సమస్యపై ఆందోళనకి నాయకత్వం వహించారు 1985 ఆగస్టు 15న అస్సాం ఒప్పందం కుదిరిన తర్వాత అస్సామ్ గణపరిషత్ అనే ప్రాంతీయపార్టీని స్థాపించి దాని అధ్యక్షుడిగా పార్టీ విజయానికి కృషి చేసారు. తాము పోటీ చేసిన రెండు నియోజక వర్గాలనించి ఎన్నికైనారు అస్సాం శాసన సభలో 64 స్థానాలని అ.గ.ప. గెలుచుకుంది. ఈయన బహు భాషా కోవిదుడు అస్సామి, హిందీ, బెంగాలీ, ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలని ధారాళంగా మాట్లాడగలరు .... ☐

# వారఫలం

## 17-1-1986 శుక్రవారం మొదలు 23-1-1986 గురువారం వరకు

★ **మేషం :** చాల మార్పులు గ్రహగతిలో వచ్చాయి అందుచేత వ్యాపారం వికసిస్తుంది. వ్యవహారం అనుకూలం పోయిన వస్తువులకు మారు వస్తువులు సేకరించు కొంటారు సభాగౌరవం కొందరకు చేకూరుతుంది స్త్రీలకు · అధికార మందు అభివృద్ధి

★ **వృషభం :** నూతనాంశాలు గ్రహిస్తారు వస్తు సేకరణకు ప్రయాణం సాగించ గలుగుతారు. ప్రతిభకు చక్కని అవకాశాలుంటాయి పుణ్య కార్యాచరణమునకు అవకాశం గల వారం స్త్రీలకు : అదికారమందు వృద్ధి, బంధువర్గం యింటికి రానున్నారు. గ్రహించండి

★ **మిధునం :** ఒకానొక వ్యవహారం అనుకూలం. కళాసాహిత రంగాలలో మీకు అనుకూలం కొందరకు సభా, పత్రికా గౌరవం చేకూరుటకు అవకాశం నూతన మిత్రులు చేరుతారు కొందరకు అప్రయత్నంగా ఆదాయమున్నది. గ్రహించండి స్త్రీలకు కుటుంబ విషయాలు భారంగా ఉంటాయి

★ **కర్కాటకం :** అధికారమందు అభివృద్ధి పది మంది గౌరవించటం, సాహిత రంగాన కొందరకు ప్రసిద్ధి ఏర్పడుతుంది సుఖశాంతులకు అవకాశం గల వారం. చాల మందికి స్థితియందు మెరుగు కనిపిస్తుంది స్త్రీలకు : వస్తు సేకరణకు, ఉద్యోగమందు అభివృద్ధికి, కొందరకు నిశ్చయంగా ప్రమోషన్' రాగలదు

★ **సింహం :** ఈ వారమంతా బంధు మిత్రుల రాక, శుభ ప్రస్తావన లుండగలవు. తలవని తలంపుగా తగాదాలు రాగలవేమో! జాగ్రత్త! చుట్టుపట్ల వారితో జాగ్రత్తగా సంచరించుట శ్రేయం వారఫలం శుభాశుభ మిశ్రమం. స్త్రీలకు. అన్ని విధాలా అత్యుత్తమమైన వారం ధనలబ్ధికి ఎలాంటి లోటు లేదని గ్రహించాలి

★ **కన్య :** మీ సంతానం కొరకు చేసే యత్నాలు ఫలిస్తాయి శుభ కార్యాలోచనలు కూడా సత్ఫలదాయకాలే. ఇటీవల చేసిన వ్యాపారాభివృద్ధి యత్నాలు, ఈ వారమందు సానుకూలం కాగలవు. సాహితీ రంగాన కొందరకు సదవకాశాలు లభ్యం కాగలవు. స్త్రీలకు : ఉత్తముల స్నేహం లభ్యం కాగలదు. 'మీకు గల వ్యవహార జ్ఞానం ఒకానొక విషయాన సత్ఫలదాయకమే' అని గ్రహింప గలుగుతారు.

★ **తుల :** ఎన్నో అడ్డంకులు వస్తున్నాయి మీరు రాజకియాలకు సంబంధించిన వారైతే, మరెన్నో యిబ్బందులున్నాయి ధనలోపం, అధిక వ్యయం, ఆడంబర ఖర్చులున్నాయి. స్త్రీలకు · అనవసరంగా తగాదాలు, ఉద్రేక భాషణాలు

★ **వృశ్చికం :** మీతో తగాదాపడాలని కొందరియత్నం మీ రహస్యాలు బట్ట బయలు చేద్దామని కొందరి ప్రయత్నాలు, ఎలాగైనా మీ వ్యాపారం చెడాలని మీకు అడ్డం రావాలని కొందరి యత్నం స్త్రీలకు అనుకొనని యిబ్బందులు, ఉద్యోగ రిత్యా యిబ్బందులు

★ **ధనుస్సు :** ఏమనుకొంటే ఏం ప్రయోజనం? త్వరపడి ఏదో పని చేసారు, అది కుటుంబ సంబందం మరి కుటుంబ సభ్యులు బాధపడరు? కోప పడరు? అప్పులు వసూలు చేసికోలేక పోవటం మీ అసమర్ధత కాదా? స్త్రీలకు వస్తు సేకరణ యందు, శుభ వ్యవహారాలను గూర్చి బాగా హడావుడిగా ఉంటారు

★ **మకరం :** మాట' మంచికి పనికి వచ్చేవారు, ఎందుకో, ఉన్నట్లుంట దూర మవుతారు మిమ్ముల బాగా యిరుకున పెట్టాలని వారి అభిమతం మరిజాగ్రత్తగా సంచరించాలిగా? వారిని వీరిని అడిగి సలహా ప్రకారం సంచరించాలి స్త్రీలకు దూర బంధువులు యింటకి రానున్నారు, గ్రహించాలి.

★ **కుంభం :** వ్యాపార రీత్యా ఉత్తమ ఫలదాయకదినం. ఒకానొక వ్యవహారం మీకే అనుకూలం అనే వార్త వింటారు కంట్రాక్టు' పనులు చేజారిపోకుండా చూచుకోండి. నాలుగు రాళ్ళు చేతి కందుతాయి నిజాయితీగా వర్తించాలిగా! స్త్రీలకు ఆరోగ్యాభి వృద్ధి, సుఖశాంతులకు అవకాశం

★ **మీనం :** మీకు మొదట తట్టిన ఆలోచన ప్రకారమే మెలగండి, వ్యాపార వ్యవహారాలందు ప్రవర్తించండి. అభివృద్ధి కార్యక్రమం చేపట్టండి. 'కోర్టు' వ్యవహారమున్నది, జాగ్రత్త! స్త్రీలకు : ఆదాయం, అందుకు తగిన వ్యయం, అన్ని విధాలా లాభదాయకవారమే, కృషి లోపం చేయకండి

—విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి

# పరిపూర్ణ వ్యక్తిత్వాన్నిచ్చే బట్టలు



SYSTEM

ఏజేంట్లు:

అరుణా టెక్స్‌టైల్ ఏజెన్సీ గ్రంథి బిల్డింగ్, చీరాల ● సికిందరాబాదు: సోని టెక్స్‌టైల్ ఏజెన్సీ 4-1-20/1, ఓల్డ్ బోయిగూడా, ఫోన్ 822612.

డీలర్లు: రామచంద్రా టెక్స్‌టైల్స్, సీతప్ప లేన్, రాజమండ్రి ● చందనా బ్రదర్స్, దాస్‌పల్ల సెంటర్, విశాఖపట్టణం.

MANSI/SY/15/85

# 1985లో విడుదలైన తెలుగు చిత్రాలు

| చిత్రం | దర్శకుడు | సంగీత దర్శకుడు |
|---|---|---|
| అగ్నిపర్వతం | కె రాఘవేంద్రరావు | చక్రవర్తి |
| చట్టంతో పోరాటం | కె బాపయ్య | చక్రవర్తి |
| సువర్ణ సుందరి | బరం మస్తాన్‌రావు | రమేష్‌నాయుడు |
| పుత్తడి బొమ్మ | జంధ్యాల | చక్రవర్తి |
| దేశంలో దొంగలు పడ్డారు | టి కృష్ణ | చక్రవర్తి |
| ఆత్మబలం | తాతినేని ప్రసాద్ | చక్రవర్తి |
| శ్రీకట్న లీలలు | పరుచూరి సోదరులు | చక్రవర్తి |
| న్యాయం మీరే చెప్పాలి | జి రామ్మోహనరావు | చక్రవర్తి |
| బాబాయ్-అబ్బాయ్ | జంధ్యాల | చక్రవర్తి |
| అపనిందలు ఆడవాళ్ళకేనా? | వేజెళ్ళ సత్యనారాయణ | చక్రవర్తి |
| ఆలయదీపం | శ్రీధర్ | సత్యం |
| మూడిళ్ళ ముచ్చట | కోడ రామకృష్ణ | జె వి రాఘవులు |
| మహా సంగ్రామం | ఎ కోదండరామిరెడ్డి | చక్రవర్తి |
| కొంగుముడి | విజయ బాపినీడు | ఎస్ ఎ బాలసుబ్రహ్మణ్యం |
| లంచావతారం | దాసరి నారాయణరావు | కె వి మహాదేవన్ |
| ఓటుకు విలువివ్వండి | వేజెళ్ళ సత్యనారాయణ | జె వి రాఘవులు |
| మరో మొనగాడు | జి ఎ శేఖర్ | చక్రవర్తి |
| దొంగ | ఎ కోదండరామిరెడ్డి | చక్రవర్తి |
| మాయా మోహిని | కొమ్మినేని | చక్రవర్తి |
| మయూరి | సంగీతం శ్రీనివాసరావు | ఎస్ ఎ బాలసుబ్రహ్మణ్యం |
| బంది | కోడి రామకృష్ణ | చక్రవర్తి |
| రేచుక్క | రవీంద్రబాబు | జె వి రాఘవులు |
| శ్రీవారి శోభనం | జంధ్యాల | రమేష్ నాయుడు |
| ఆడపిల్లలే నయం | వేజెళ్ళ సత్యనారాయణ | చక్రవర్తి |
| నేరస్థుడు | కె ఎస్ ఆర్ దాస్. | చక్రవర్తి |
| మున్సబుగారి అల్లుడు | ఎన్ విజయబాబు | బి గోపాలం |
| టెర్రర్ | ఎ మోహన్‌గాంధి | నరసింహన్ |
| ఇంటికో రుద్రమ్మ | ఎస్ ఎ. చంద్రశేఖర్ | జె వి రాఘవులు |
| భార్యాభర్తల బంధం | వి బి రాజేంద్రప్రసాద్ | చక్రవర్తి |
| మాంగల్య బలం | బోయిన సుబ్బారావు | చక్రవర్తి |
| పస్తాద్ | ఎన్ రామచంద్రరావు | సత్యం |
| మాంగల్యబంధం | కట్టా సుబ్బారావు | ఇళయరాజా |
| బ్రహ్మముడి | దాసరి నారాయణరావు | చంద్రశేఖర్ |
| మాపల్లెలో గోపాలుడు | కోడి రామకృష్ణ | కె వి మహాదేవన్ |
| జాకీ | బాపు | ఎస్ ఎ బాలసుబ్రహ్మణ్యం |
| చిరంజీవి | స వి రాజేంద్రన్ | చక్రవర్తి |
| అందరికంటె మొనగాడు | టి కృష్ణ | కె వి మహాదేవన్ |
| పలే తమ్ముడు | పరుచూరి సోదరులు | చక్రవర్తి |
| రగిలే గుండెలు | ఎ చంద్రశేఖరరెడ్డి | చక్రవర్తి |
| ఓ తండ్రి తీర్పు | రాజాచంద్ర | చక్రవర్తి |
| తిరుగుబాటు | దాసరి నారాయణరావు | జె వి రాఘవులు |
| ముచ్చటగా ముగ్గురు | రేలంగి నరసింహారావు | చక్రవర్తి |
| పచండి ముందుకు | స ఉమా మహేశ్వరరావు | జె. వి రాఘవులు |
| దేవాలయం | టి కృష్ణ | చక్రవర్తి |
| మాయలాడి | ఎ చంద్రశేఖరరెడ్డి | రాజ్-కోటి |
| అనురాగబంధం | అనిల్‌కుమార్ | రాజన్-నాగేంద్ర |
| అన్వేషణ | వంశీ | ఇళయరాజా |
| విషకన్య | రవితేజ | విజయా కృష్ణమూర్తి |
| ఊరిక సొగ్గాడు | బి వి ప్రసాద్ | చక్రవర్తి |
| అగ్గిరాజు | బి బాస్కరరావు | సత్యం |
| పల్నాటి సింహం | ఎ కోదండరామిరెడ్డి | చక్రవర్తి |
| అమెరికా అల్లుడు | కె వాసు | చక్రవర్తి |
| మహారాజు | విజయ బాపినీడు | చక్రవర్తి |
| సాగర్ (3-డి) | చక్రవర్తి | క్రాంతికుమార్ |
| కొత్త పెళ్లికూతురు | కె ఎస్ రామిరెడ్డి | కె. వి మహాదేవన్ |
| జ్వాల | ఎనిశెట్టి రవి రాజా | ఇళయ రాజా |
| వర్షా దొంగ | మణివణ్ణన్ | ఇళయరాజా |
| బుల్లెట్ | బాపు | కె వి మహాదేవన్ |
| మొగుడూ పెళ్లాలు | జంధ్యాల | రమేష్‌నాయుడు |
| ముద్దుల చెల్లెలు | ఇమంది రామారావు | కె వి మహాదేవన్ |
| వజ్రాయుధం | కె రాఘవేంద్రరావు | చక్రవర్తి |
| దాంపత్యం | ఎ కోదండరామిరెడ్డి | చక్రవర్తి |

## 1985 సినిమా బాలట్ పత్రం

1. ఉత్తమ చిత్రం ..............................
2. ఉత్తమ నటుడు ..............................
3. ఉత్తమ నటి ..............................
4. ఉత్తమ దర్శకుడు ..............................
5. ఉత్తమ సంగీత దర్శకుడు ..............................
6. ఉత్తమ సహాయ నటుడు ..............................
7. ఉత్తమ సహాయ నటి ..............................
8. ఉత్తమ హాస్య నటుడు ..............................
9. ఉత్తమ హాస్య నటి ..............................

**ముగింపు తేది : 8-2-1986**

పంపినవారి పేరు

చిరునామా : .

| | | |
|---|---|---|
| శిక్ష | రేలంగి నరసింహారావు | కె వి మహాదేవన్ |
| సజీవ మూర్తులు | డి మోహన్‌జీ | పార్థసారథి |
| పులి | రాజభరత్ | చక్రవర్తి |
| మాయదారి మరిది | బి లీలావరప్రసాద్ | చక్రవర్తి |
| సంచలనం | కంచర్ల పూర్ణచంద్రరావు | చక్రవర్తి |
| కుటుంబ బంధం | ఎం జయదేవ్ | సత్యం |
| కళారంజని | ఎ శేఖర్ | పెండ్యాల |
| ముగ్గురు మిత్రులు | రాజాచంద్ర | చక్రవర్తి |
| ప్రచండ భైరవి | బి వి శ్రీనివాస్ | కె వి మహాదేవన్ |
| మంత్రదండం | కొమ్మినేని | చక్రవర్తి |
| ముద్దుల మనవరాలు | జంధ్యాల | ఎస్ ఎ బాలసుబ్రహ్మణ్యం |
| ఖూని | మణివణ్ణన్ | ఇళయరాజా |
| కంచుకవచం | రాజశేఖరరెడ్డి | కృష్ణ-చక్ర |
| రక్తసింధూరం | ఎ కోదండరామిరెడ్డి | చక్రవర్తి |
| ఆగ్రహం | ఎం రోసిరాజు | సత్యం |
| యముడు | ఎన్ రామచంద్రరావు | జె వి రాఘవులు |
| పున్నమిరాత్రి | ఎ చంద్రశేఖరరెడ్డి | రాజ్-కోటి |
| ప్రేమించు పెళ్లాడు | వంశీ | ఇళయరాజా |
| పచ్చని కాపురం | తాతినేని రామారావు | చక్రవర్తి |
| దొంగల్లో దొర | విజయ బాపినీడు | ఎస్ ఎ బాలసుబ్రహ్మణ్యం |
| ఇల్లాలే దేవత | తాతినేని ప్రసాద్ | చక్రవర్తి |
| ఇల్లాలూ వర్ధిల్లు | రాజాచంద్ర | చక్రవర్తి |
| రణరంగం | గిరిబాబు | చక్రవర్తి |
| అడవిదొంగ | కె రాఘవేంద్రరావు | చక్రవర్తి |
| పెళ్ళి మీకు అక్షింతలు నాకు | దాసరి నారాయణరావు | రమేష్ నాయుడు |
| వందేమాతరం | టి కృష్ణ | చక్రవర్తి |
| ఇల్లాలికో పరీక్ష | తాతినేని ప్రసాద్ | రాజ్-కోటి |
| డేంజర్ లైట్ | ఎ భాస్కరరావు | ఎ సముద్రాల |
| ప్రతిఘటన | టి కృష్ణ | చక్రవర్తి |
| కత్తుల కొండయ్య | ఎన్ బి చక్రవర్తి | చక్రవర్తి |
| సూర్యచంద్ర | విజయనిర్మల | రమేష్‌నాయుడు |
| శ్రీవారు | బి భాస్కరరావు | కె వి మహాదేవన్ |
| జై బేతాళ (3-డి) | బి విఠలాచార్య శ్రీనివాస్ | చక్రవర్తి |
| గర్జన | అనిల్‌కుమార్ | సత్యం |
| విజేత | ఎ కోదండరామిరెడ్డి | చక్రవర్తి |
| కల్యాణ తిలకం | బి భాస్కరరావు | జె వి రాఘవులు |
| అసాధ్యుడు | ఎం ఎస్ కోటారెడ్డి | శంకర్- గణేశ్ |
| ఏడడుగులబంధం | దాసరి నారాయణరావు | శంకర్ గణేశ్ |
| శ్రీమతిగారు | రాజాచంద్ర | చక్రవర్తి |
| మహా మనిషి | ఎం బాలయ్య | జె వి రాఘవులు |
| ముసుగు దొంగ | బోయిన సుబ్బారావు | సత్యం |
| బెబ్బులి వేట | ఎం రోస రాజు | సత్యం |
| బంగారు చిలక | అనిల్‌కుమార్ | కృష్ణ-చక్ర |
| పారిపోయిన ఖైదీలు | జనార్ధన్ | కృష్ణ-చక్ర |
| పట్టాభిషేకం | కె రాఘవేంద్రరావు | చక్రవర్తి |
| షిర్డీసాయిబాబా మహాత్మ్యం | కె వాసు | ఇళయరాజా |

(సేకరణ : జి.వి.జి.)

"మోహినీ శపథం"తో



# అన్నమయ్య నృత్యాంజలి



అన్నమయ్య

నృత్యం అర్థం కానిది. నృత్యం అంతుతెలీనిది. నృత్యం అగమ్యమైనది. అందుకే అది ఎంతట్లో ఒక గొప్ప వింత!

నృత్యం విజ్ఞానఖని. నృత్యం పరిశోధనల గని. నృత్యం అన్వేషణలకు ఆమని. అందుకే అది ఒక విశ్వవిద్యాలయం!

నృత్యం మానవాళికే పరమ గురువు!

ఈ పరమ గురువు నుండి మానవుడు పాఠాలు నేర్చుకొంటున్నాడు. వందలు కాదు. వేలు కాదు. కొన్ని కోట్ల సంవత్సరాల నుండి పాఠాలు నేర్చుకొంటున్నాడు. నేర్చుకొనిందానికంటే నేర్చుకోవలసింది ఎంతో ఉందని ప్రతిక్షణమూ పరితపిస్తూనే ఉన్నాడు. ప్రయత్నిస్తూనే ఉన్నాడు. జీవితకాలం సరిపోవడం లేదని వాపోతున్నాడు.

నిగూఢమైన ఈ నృత్యాన్ని గురించి తెలుసుకోవడానికి కృషి జరిగింది. జరుగుతూనే ఉంది. నిరంతరమూ జరుగుతుంది!

ఈ మహా నృత్యంలో నాట్యం కూడా ఒక శాస్త్రమే!

నృత్యం నుండి జ్యోతిషాన్ని ఒక శాస్త్రంగా రూపొందించారు. రసాయనాన్ని ఒక శాస్త్రంగా రూపొందించినారు. జీవజాలాన్ని ఒక శాస్త్రంగా పేర్కొన్నారు. సాహిత్యాన్ని ఒక శాస్త్రంగా నిరూపించినారు. అట్లాగే నాట్యాన్ని కూడా ఒక శాస్త్రంగా తీర్చిదిద్దినారు.

నిలయుడు గళంలో లయ ఉంది. వీచే గాలిలో లయ ఉంది. హంస నడకలో లయ ఉంది. లేడి పరుగులో లయ ఉంది. పింఛం విప్పిన నెమలి కదలికలో లయ ఉంది. నాగరాజు పడగ ఊపులో లయ ఉంది. అసలు చరాచర ప్రపంచగమనమే లయబద్ధంగా ఉంది.

నృత్యం అనుగ్రహించిన ఈ లయను గ్రహించి, క్రోడీకరించి, ఒక శాస్త్రంగా రూపొందించిన మహాకళాకారుడు భరత మహాముని! నాటి నుండి ఎందరో మహానుభావులు కాలానుగుణంగా ఎన్నో



వసుమతి



సంధ్య



కుమారి వనిత



జ్యోతిర్మయి

# …పదాలకు
# …షేకం!

ప్రయోగాలు చేస్తున్నారు. అన్నిరంగాల వలె నాట్యరంగం కూడా ఎంతో అభివృద్ధిని సాధించింది. ఎన్నో కొత్త కొత్త ప్రక్రియలతో పరిపుష్టమవుతూ ఉంది!


దీనికి నిదర్శనమే మాస్టర్ రమణ ప్రయోగం! అన్నమయ్య నృత్య విభాగ ఆవిర్భావం!!

ఆయుదువందల యేండ్లకు ముందు ఎప్పుడో అన్నమాచార్యుడు ఆలాపించిన గీతాలే అన్నమయ్య పదాలు!

ఈ పదకవితా పితామహుడు పదాలు రాసిన సంగతి సాహితీ లోకానికి ఎరుకే! కాని ఆ పదాలు ఎప్పుడున్నాయో తెలియదు. ఎక్కడున్నాయో కూడా తెలియకుండా ఎంతో కాలం గడిచిపోయింది.

ప్రముఖ కవి పండితులు, విమర్శకాగ్రేసరులు వేటూరి ప్రభాకరశాస్త్రి, సాధు సుబ్రహ్మణ్యం, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ ప్రభృతుల పరిశోధన ఫలితంగా శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో రాగి రేకుల భాండాగారం బయట పడింది. అన్నమయ్య పదసాహిత్యం వెలుగు చూసింది. తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో అన్నమయ్య పదకవితలు అందమైన పుస్తక రూపంలోకి తేవడంతో కవి పండితులు తృప్తి పడినారు!

కాని ఆ తృప్తి అక్కడికి ఆగలేదు. ఆ పదాలకు స్వరకల్పన చేసి జీవం పోయాలన్న సంకల్పం దేవస్థానాధికారులకు కలిగింది. అన్నమాచార్య ప్రాజెక్టు రూపొందింది. ఆ ప్రాజెక్టు కళాకారులు ఊరూవాడల అన్నమయ్య పదాల్ని పాడి వినిపిస్తున్నారు. అన్నమయ్య కీర్తి అంతర్జాతీయంగా ప్రాకింది. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అక్కడికి తృప్తి కలిగింది! ప్రముఖ కవి పండితులు అన్నమయ్య పదాల్ని



ఉజ్వల

పుస్తక రూపానికి తెచ్చి, ప్రచారం చేసినా దేవస్థానం అధికారులు, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రాజెక్టు క్యాసెట్లు విడుదల చేసి [illegible]



శ్రీలత



మాస్టర్ రమణ



జయలక్ష్మి

దులుపుకొంటున్నా కళా తపస్వి మాస్టర్ రమణ మాత్రం అంతటితో తృప్తి పడలేదు!

అయితే ఏం చేసినారు మాస్టర్ రమణ అంటే – అన్నమయ్య పదాలను దృశ్యరూపకంగా చేస్తున్నాడు!

నిజంగా సాహసమే! ఎందుకంటే – భావానికి అక్షరరూపాన్ని కల్పించడం కేవలం వ్యక్తిగతమైన పని. మేధాగతమైన పని. కానీ భావాన్ని దృశ్యం చేయడానికి సామూహిక కృషి, ఆర్థిక వసతి అత్యవసరం. ఈ రోజుల్లో ఈ రెండూ సమకూర్చుకోవడమంటే మాటలు కాదు. అయినా మాస్టర్ రమణ పూనుకొన్నారు.

అయితే ఎవ్వరీ మాస్టర్ రమణ?

మాస్టర్ రమణ ప్రముఖ రచయిత శ్రీ శార్వరి కుమారుడు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో యం. యస్. సి. పాసై డాక్టరేట్ కొసం పరిశోధన చేస్తున్న విద్యార్థి. వెంపటి చినసత్యం గారి ప్రతిభతో స్ఫూర్తి పొందిన శిష్యుడు! కూచిపూడి కళారీతుల్లో నిష్ణాతుడు!!

రసాయన శాస్త్రానికి రసమయ నాట్యకళకు ఆమడల దూరమైనా మాస్టర్ రమణ జోడుగుర్రాల స్వారీ మహా నేర్పుగా చేస్తున్నాడు తిరుపతిలో! సాహసమే!!

"తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు ద్వారా అన్నమయ్య పదాలకు చేయవలసినంత ప్రచారం చేస్తున్నది కదా? మళ్లీ మీరదే పనికి పూనుకోవడంలో ఉద్దేశ్యం?" అని అడిగితే రమణ నవ్వుతూ "భావానికి అభినయం జోడించాలన్నది నా ధ్యేయం. అంటే – శ్రవ్యానికి దృశ్యాన్ని జత చేరిస్తే ఏమవుతుంది?" అని ఎదురు ప్రశ్న వేసినాడు.

అవును. శ్రవ్యానికి దృశ్యం తోడైతే ఏమవుతుంది? జనరంజక మవుతుంది. ఏ కళ పరమావధి అయినా జనరంజకమే కదా? అనుకొని "అయితే అన్నమాచార్య ప్రాజెక్టులో మీరూ ఒక భాగమై పోవచ్చు కదా?" అని ప్రశ్నిస్తే – "మీరామట అడగవలసింది నన్ను కాదు. దేవస్థానం అధికారుల్ని!" అన్నాడు ఆవేశంగా!

ఆ ఆవేశంలో దేవస్థానం ఏమాత్రం సహకరించడం లేదన్న ఆవేదన స్పష్టంగా కనిపించింది.

"తిరుమల తిరుపతి దేవస్థానం ఒక మహాసంస్థ. ఆ సంస్థాధిపతి వేంకటేశ్వరుడు కోటీశ్వరుడు. ఆయన కడగంటి చూపులో కలలు పండించుకొంటూ ఉంది. అన్నమాచార్య ప్రాజెక్టు! మరి మీరా? ఊరుకాని ఊరు. వెనుకా ముందు ఎవ్వరూ లేరు. అంత భారీ ప్రాజెక్టు తలపెట్టలేని ఈ పనికి మీరెట్లా పూనుకొన్నారు?" అని అడిగితే–

'ఏ విటా పిచ్చి ప్రశ్న అన్నట్లుగా చూస్తూ... అందమైన గడ్డాన్ని అలవోకగా 'సర్దుకొంటూ' త్యాగయ్య ఎందుకు పాడినాడు? అన్నమయ్య ఎందుకు రాసినాడు?' అని ఎదురు ప్రశ్న వేసినాడు.

"ఆ వాగ్గేయకారులు భగవంతునికి అంకితమైపోయిన మహానుభావులు. అక్కడ ఆర్థిక సమస్య లేదు. కానీ ఈనాడు అట్లా కాదు కదా? కాసు లేకుండా కాస్తంత పని కూడా జరగదు. ఆర్థిక వసతుల్లేక ఎందరో ప్రతిభా సంపన్నులైన ఎందరో కళాకారులు అడవి పువ్వులై పోతున్నారు. ఈ స్థితిలో మీ ప్రయత్నం ఏటికి ఎదురీత కాదా?" అని ప్రశ్నిస్తే–

"మీరన్నది నిజమే! కాదన గల ధైర్యం నాకు లేదు. కానీ ఉడతాభక్తిగా సేవ చేయాలన్నది ధ్యేయం. నా దగ్గర నలభై మంది విద్యార్థినీ విద్యార్థులు నృత్యం నేర్చుకొంటున్నారు. ఒక్కొక్కర్ని నెలకు యాభై రూపాయలివ్వమన్నాను. నిర్బంధం లేదు. అందులో కొంత నా ఖర్చులకు ఉంచుకొంటూ కొంత మిగుల్చుకొంటాను. రెండు మూడు నెలలు పోగు చేసిన డబ్బుతో ప్రదర్శనలిస్తుంటాను!" అన్నాడు చాలా తృప్తిగా.

"చేతి చమురు వదిలించుకోవడం కీర్తి కండూతి అనవచ్చునా?!" అంటే– "మీరెలా అనుకొన్నా బాధలేదు. కానీ ఒక్క విషయం ఆలోచించండి.

జ్యోతి





శరచ్చంద్రిక

నాలాగా ఎందరో నాట్యాచార్యులు నాట్యం నేర్పుతున్నారు. నేర్చిన విద్య నాలుగు గోడలకే పరిమితం అవుతున్నది కానీ పదిమందికి ఆనందానివ్వలేకపోతూంది. ఆ కొరత తీర్చాలన్నదే నా తపన!" అన్నాడు ఎటో చూస్తూ.

"ఇట్లా ఎన్నాళ్ళు చేయగలుగుతారు?" అంటే–

లోకం గొడ్డు పోలేదు, గుడ్డిది కాదు. నా కృషిని గుర్తిస్తుంది. ఏ నాటికో ఒక నాటికి కళాహృదయులు ముందుకు రాకుండా పోరు. ఈ ఆత్మస్థైర్యంతోనే ముందుకు పోతున్నాను!" అన్నాడు ఎంతో విశ్వాసంతో!

వయస్సా? పాతికేండ్లకు అటో యిటోగా ఉంటుంది. వర్చస్సా? పదహారు వన్నెల బంగారును పరిహసిస్తున్నట్లుంటుంది. శరీరమా? నాట్యం కోసరమే అన్నట్లు ఎటు వంచితే అటు వొంగే వెదురు చువ్వలా ఉంటుంది. చూపులా? కార్యదీక్షను ప్రస్ఫుటిస్తుంటాయి. మాటలా? లలిత లలితంగా భావగర్భితంగా ఉంటాయి. మనస్సా? ఉక్కును వెక్కిరించేటట్లుంటుంది.

అందుకే కార్యక్రమం ఆరు గంటల కంటే ఆరు నూరైనా ఆరు గంటలకే ప్రారంభిస్తారు.

అన్నమాచార్య పదాలకు నృత్యాన్ని సమకూర్చాలన్న తలంపు తిరుమల తిరుపతి దేవస్థానాధికారులకు కలగకపోవడం దురదృష్టకరం. ఆ తలంపు కలిగిన వాళ్ళకైనా తగిన చేయూత నివ్వకపోవడం మాస్టర్ రమణ లాంటి కళాకారుల దౌర్భాగ్యం!

శ్రీవారు తనను గురించి పాడించుకోవడానికి అన్నమయ్యను తిరుపతికి పిలిపించు కొన్నాడట! మాస్టర్ రమణ పిలుపు లేకనే తిరుపతికి వచ్చినాడు. అన్నమయ్య పదాలతో ప్రభావితులైనాడు. శ్రీ లక్ష్మీనారాయణుడు అనుగ్రహిస్తే మాస్టర్ రమణ సత్సంకల్పం నెరవేరుతుంది. ఏ లోకంలో ఉన్నాడో అన్నమయ్య నిజంగా ఆనందిస్తాడు. అదే జరగాలని ఆశిద్దాం!

**–పులికంటి కృష్ణారెడ్డి**

# రైతులకు సంక్రాంతి శుభాకాంక్షలు
# శుభ సౌభాగ్యాలకు చిహ్నం

## స్వస్తిక్ బ్రాండు యూరియా
## రామ గుండం యూరియా !

నేల తల్లి వరాల కల్పవల్లి నేలలో సారం సకల జీవనాధారం నేల సారవంతం అయితే దిగుబడి లాబసాటిగా వుంటుంది
పంట పండినప్పుడెల్లా నేలలో సారం, పోషక పదార్థాలు తగ్గిపోతాయి అందుచేత మనం తీసుకున్న
దానికి బదులుగా నేలకు పోషణ అందించాలి అలా అందివ్వడానికి ఉత్తమ మార్గం —

స్వస్తిక్ బ్రాండ్ యూరియా
రామ గుండం యూరియా-ను వేయడమే !

రామ గుండం యూరియా తెలుగు రైతన్నకు వరప్రసాదం
అది నాణ్యమైనది, సులువుగా లభించేదిను దీనితో భూమిని
సారవంతం చేసి రైతన్న హెచ్చు దిగుబడులు సాదిస్తున్నాడు
లక్షలాది రైతు సోదరులు ఆంధ్ర దేశమంతటా అబిమానంతో
ఆచరిస్తున్న స్వచ్ఛమయిన యూరియ" రామ గుండం
యూరియా 46 శాతం నత్రజని గల రామ గుండం యూరియా
నాణ్యత తగ్గని ఎరువు

రబీ పంటకు అనువుగా దొరికేందుకు, రాష్ట్రమంతటా 60
గోదాములనుండి 4500- విక్రయ కేంద్రాల ద్వారా తాజా
సరుకు అందచేయుటకు ఏర్పాట్లు చేయడమైనది

రైతు సోదరులందరు హెచ్చుగా రామ గుండం యూరియాను
వాడి రబీ పంటలో కూడా అదిక దిగుబడులు పొంద వలసినది

నేల తల్లి వరాల కల్పవల్లి మీ దిగుబడి అదికం అయ్యేలా
నేలకు తోడ్పడండి


స్వస్తిక్ బ్రాండ్
రామ గుండం యూరియా
వాడండి




## ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్
## ఆఫ్ ఇండియా లి.

అమ్మకపు విభాగము 6-2-30/C, లకిడి కా పూల్, హైదరాబాదు-500 004

Sobhagya/ECI/85




KRISHNA PRIYA/css/86-D 12

# ప్రశ్నావళి



-కె.రామలక్ష్మి

## పి ఎన్ పి కారవార్

★ ఖుష్వంత్‌సింగ్‌పైమీ అభిప్రాయం?

● ముసలాయన చాలా పడుచు సరదాలవాడు యించక బూతాడక నవ్వు పుట్టదన్నది అక్షరాలా నమ్మినవాడు

## కె ఎల్ హిందుపూర్

★ మీరు స్త్రీ జాతిని ఏమో ఉద్ధరించాలని ప్రయత్నిస్తారే మొదట పత్రికలో మీ చిత్రాన్ని ఉద్ధరించుకోకూడదూ ప్రశ్నావళి శీర్షికలో!

● అంటే మీ బొమ్మ వేయించుకోకూడదా అనా? అర్థం? దానికేముంది – వేయించుకోవచ్చు – కాని దానికి స్త్రీ జనోద్ధరణ ప్రయత్నానికి సంబంధం ఏమిటి లతా! (లత పేరున్నందుకేనా కాస్త తెలివిగా వుండద్దా ప్రశ్న?)

★ మీకు హఠాత్తుగా దేవుడు ప్రత్యక్షమై వరం కోర్కోమంటే– ఎం చేస్తారు?

● తక్షణం ఎంతో చదు కనుక – ఎప్పుడు పడితే అప్పుడు అడిగే అవకాశం ముందు యిమ్మంటా

★ మీకెంత వయసండి?

● యీ డిసెంబర్ 31తో 54 వస్తాయి ఏం? వయస్సుకి రాతకి సంబంధం వుందా?!

## జి ఎస్ ఆర్ పెనుకొండ

★ మీరు మగవారిపై విరుచుకుపడ్డానికి సిద్ధంగా వుంటారు ఒక పత్రికలో వచ్చిన కథ ఏది అభ్యుదయం చదవండి మీ! తగ్గ సమాధానం లభిస్తుంది దానితో మీ మూర్ఖత్వం నశిస్తుందనుకుంటా

● అలాగా? మంత్రాలకి చింతకాయలు రాలవని తెలియదా? కథ చదివి నాలాంటి మూర్ఖులు – మారిపోతారంటారా సుగుణాకరరెడ్డి?

## కె ఎస్ ఆర్ సగంచెర్వు

★ సముద్రంలో రోజుకి ఎన్ని కెరటాలు వస్తాయి?

● కెరటాలాగాక స్నానం చేద్దామని ఆగే రకం నేను – లెక్క పెట్టలేక పోయానయ్యా! చాలా అర్జెంటుగా తెలుసుకోవాలంటే –గట్టున కూర్చుని లెక్క పెట్టడం ప్రారంభించు –మరి!

## శ్రీనివాస్ ఏలూరు

★ సినిమా తారలు సినిమాలలో పతివ్రతలుగా నిష్ఠా గరిష్ఠంగా నటిస్తారు కాని దాని వరకే పరిమితం చేస్తారు నిజ జీవితంలో ఆచరణలో పెట్టలేక పోతున్నారు దీనికి కారణం దబ్బేనా?

● మీరు రాగ్ మాగ్స్ చదివి చదివి– యిలా ఆలోచిస్తున్నారా? సృష్టించిన పాత్రలని వాళ్ళు నటిస్తున్నారు గాని నిజ జీవితంలో పాత్రలుగా ఎందుకుండాలి?!

## వి ఎస్ భిలాయి

★ మీ ప్రశ్నావళి నేను ఆసక్తిగా చదువుతాను నేటి సాహిత్యం యువతరానికి మార్గదర్శకం కావాలి కదా మరికొందరు రాస్తున్న రచనలు చూస్తుంటే వీటి నేనా యువత నేర్చుకోవాలి?

● నేటి యువత తెలివి మీరిన యువత పాశ్చాత్యుల స్వేచ్ఛాస్వాతంత్రాలు ఆశిస్తుంది భారతీయుల – తల్లిదండ్రుల రెక్కల కింద రక్షణా కోరుకుంటుంది వారు ఉత్తేజం పొందే విషయాలు రాస్తున్నాం అంటున్నారు కాబోలు అనుకుంటున్నాం –మాలాంటి వాళ్ళం – జరగనిదేం రాయడం లేదు జరగనిదేం తీయడం లేదు– అంటున్నారు – అంతమాత్రాన జరిగినవన్నీ –సాహిత్య యోగ్యతకి అర్హమవుతాయా? అన్నది ఆలోచించడం లేదంతే

## పి ఆర్ కె కోటబొమ్మాళి

★ పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు రాయడమే మీ పనా? లేక వేరేమైనా పని చేస్తారా?

● నేను చేసే ముఖ్యమైన పనులలో యిది ఒకటి ఇంకేమైన పని అంటే – 9–5 ఉద్యోగం అనా? చేయను – రచనే నా పని

## జె బి శ్రీకాకుళం


★ సౌభాగ్యవతి రామలక్ష్మి గారికి– మీ ప్రశ్నావళి అది నుంచి చదువు తున్నాను మీరు నవంబరు 17 పత్రికలో ఈ రోజుల్లో సినిమా పుస్తకాలలో సెక్సు ఎంత విపరీతంగా వుందో దాన్ని ఆపడం మన చేతుల్లో లేదనితెలియ పరిచారు చాల రోజులై యిదే ప్రశ్న నన్ను వేదించింది ఈ మధ్య కొన్ని పత్రికలలో కొన్ని నవలలలో బ్లూఫిల్ము మించి వ్రాస్తున్నారు చదవాలంటే వయసు మళ్ళినవాళ్ళు కూడా ఎలా అవుతున్నారో మీరు ఊహించకలరు మహిళాసమాజాలు– మొదలైనవి ఎవరికి రాస్తే కేరు తీసుకుంటారు మీరు పత్రికాముఖంగా చెప్పండి

● ఎమని చెప్పను? ఇదేమైనా లైటా స్విచ్ ఆఫ్ చేయండి అని చెప్పడానికి ఫ్లెష్ మార్కెట్ లాగా తయారయింది– సర్వం బాదపడడం యింకా ఒళ్ళు మండితే తిట్టుకోవడం – అంతకు మించి ఎం చెయ్యలేమని తెలిసి పోయింది అయినా మన సాంస్కృతిక శాఖకు సంస్కార వంతులూ సాహితీ ఉపాసులూ అయిన నరసింహరావుగారు వచ్చారు కనుక– యీ కుళ్ళు కడిగే ప్రయత్నం చేస్తారేమో– అడగాలి– ఒకళ్ళూ ఇద్దరూ కాదు– వేలూ లక్షలూ లేఖలు రాసి మన అవమానాన్ని మన అసమ్మతిని – తెలియచేయాలి మనం తల [illegible]ంచుకునేలా చేస్తున్న యీ ఘోరాలకి దారి ఎమిటి? అని వారినే అడగాలి యింకెవరూ వినిపించుకునే వాళ్ళు కనబడడం లేదు

## డి ఎమ్ ఎమ్ చంద్రాపూరు

★ మీరు మీ ఫోటో ప్రశ్నావళిలో ఎందుకు వెయించుకోరో మొన్న మీ ముఖార విందాన్ని చూసిన తరువాత తెలిసింది

● అమ్మయ్య! ఒక్కరేనా నా బాధ అర్థం చేసుకున్నందుకు ఎంత సంతోషంగా వుందో? □



సీరియల్

# మనసుకు సంకెళ్ళు

ప్రమీలా జనార్ధన్



(గత సంచిక తరువాయి)

"సుదా అడుగులో అడుగువేస్తూ బయంగా ఏదో నేరం చూడబోతున్న దానిలా వస్తున్న సుదను ముందుగా చూసింది రవే

భార్యకు స్నేహితులను పరిచయం చేస్తూ వెలుపలికి చూసిన అతడికి అంత దూరంలో వుండగానే సుధ కనిపించింది

సుధ పెదవులు బిగపట్టి ఏడుపు నాపుకుంటూ అతడ్నే చూస్తూ వస్తోంది

పట్టుపంచ ధరించి నుదుట తింకం బుగ్గన కాటుక చుక్కతో మోహనంగా కనిపిస్తున్నాడు రవి

అతడ్ని అలా తన ప్రక్కన వూహించుకొని ఎన్నెన్ని కలలు గన్నది? ఆమె దృష్టి అతడి ప్రక్క నున్న ప్రతిమ మీద పడింది

ఆమె తన వైపే చూడడం చూసి ఆమెవంక చూడడమే తప్పయినట్లు చటుక్కున చూపులు మరల్చుకొని రవికి దగ్గరగా వచ్చి రవి అంటూ అతడి భుజాలు పట్టుకుంది

రవి మామూలుగా వుండాలని ప్రయత్నిస్తున్నా సాధ్యం కావడం లేదు గుండెలో బాధ ఏ సమయంలో పెల్లుబుకుతుందో నని బయంగా వుంది

సుధ తనను అసహ్యించుకొని వెళ్ళిపోతే బాగుండును అనిపిస్తోంది

ఆమె కండ్లలో అనురాగం గొంతులో ఆత్మీయత తన నెంత బాధిసున్నాయో ఆమెకు తెలియదు ఆమె చేతులు విడిపించుకోవాలన్న ఆలోచనే రాలేదతడికి

రవి మీరు ఇలా చేస్తారనుకోలేదు దుఃఖం పొంగుకొచ్చి గొంతును పూడ్చెయ్యడంతో క్షణం ఆగి మళ్ళీ ఏదో మాట్లాడబోతుండగా సుదా . మోహనరావు వచ్చాడు

> జరిగిన కథ –2 పరందామయ్యగారి కూతురు ప్రతిమ కొడుకు శ్రీనివాసరావు మధ్యతరగతికి చెందిన పరందామయ్యగారు ప్రతిమ పెళ్ళికి తన శిష్యుడైన రవిని డబ్బు అప్పు అడగాలనుకుంటారు ఈ విషయం ముందే తెలుసుకున్న ప్రతిమ రవి దగ్గరికి వెళ్ళి తన తండ్రి వచ్చి డబ్బడిగితే ఇవ్వవద్దని రవికి చెపుతుంది అప్పు అడగ వచ్చిన పరంధామయ్యగారితో తనే ప్రతిమను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నట్లుగా చెపుతాడు రవి సుధకు దూరం అవాలంటే తను వెంటనే వేరొకరిని పెండ్లి చేసుకోవాలని నిశ్చయించుకుంటాడు రవి ప్రతిమ రవిల పెళ్ళి నిశ్చయమైంది ఈ విషయం తెలిసి సుద తండ్రి మోహనరావు తల్లి సుభద్రమ్మ సుదకి విషయం ఎలా చెప్పాలా అని మథన పడతారు ఊరి నుంచి వచ్చిన సుద రవికి ఆ రోజె పెళ్ళైందని తెలిసి కొయ్యబారిపోయింది అతనిని కలుసుకోడానికి ఆమె పెళ్ళి జరిగిన గీతా మందిరానికి వెళుతుంది

సుద వచ్చిన విషయం అతడికప్పుడే తెలిసింది

స్నేహితులతో మాట్లాడుతూ వంటశాల ముందున్న సుబద్రమ్మ మోహనరావుకు సుద రావడం తెలియదు

ఇంటికి వెడుతూ రవికి చెప్పాలని వస్తోంటే ఓ మిత్రుడు ఎదురుగా వస్తూ చెప్పాడు మీ అమ్మాయి వచ్చిందని

సుద వచ్చిందా? మోహనరావు సుబద్రమ్మ ఆశ్చర్యంగా చూసుకున్నారు

సుద ఇక్కడికెలా వచ్చింది? తనలో తనే అనుకుంటున్నట్లుగా అన్నాడు మోహనరావు

ముందు అమ్మాయిని చూద్దాం పదండి అంటూ సుబద్రమ్మ అక్కడి నుండి కదిలింది

సుదను రవికి దగ్గరగా చూసే సరికి వాళ్ళకు తలతిరిగి నట్లయింది

సుద ఏం గొడవ చేస్తుందో తమలో బయాన్ని బయల్పడ కుండా జాగ్రత్త పడుతూ కూతురి దగ్గరికి వచ్చారిద్దరు

ఎప్పుడొచ్చావమ్మా? అంటూ మోహనరావు రవి బుజాల మీద నుండి ఆమె చేతులు తియ్యబోతుంటే సుద మరింత గ్రుచ్చి పట్టింది

రవి ఆమె వంక చూస్తున్నాడు కాని ఏం మాట్లాడడం లేదు అతడి మోములో విచారం తాండవిస్తోంది

రవీ బాదపడుతున్నారా? సుద అతడి వైపు చూసింది

నాకు తెలుసు రవి మీరు బాద పడుతున్నారు ఇక్కడుంటే మనకు మిగిలేదదే. రండి ఎవరికీ కనిపించని తీరాలకు వెళ్ళి పోదాము సుద అతడి బుజాల మీద నుండి చేతులు తీసేసి చెయ్యి పట్టుకో బోతుంటే సుబద్రమ్మ అడ్డుపడింది

ఇంటికి వెళ్దాం రామ్మా

నేను రాను మీరు వెళ్ళండి అంటూ తల్లి చెయ్యి విడిపించుకుంటూ ప్రక్కకు చూసిన సుదకు ప్రతిమ కనిపించింది

రవి ప్రక్కన అతడి అందంతో పోటీ పడుతున్నట్లుగా వుంది ప్రతిమ

ఆమె తనకు రవికి మధ్య అఘాతంలా అడ్డు సుద ఎక్కడ లేని బలం తెచ్చుకొని తల్లి చెయ్యి విడిపించుకొని రవి దగ్గరికి వెళ్ళ బోయింది కాని చుట్టూ వున్న వారు గట్టిగా పట్టుకొని బైటికి నడిపిస్తున్నారు

రవీ పెద్దగా అరుస్తూ అందర్ని విడిపించుకొని అతడి ధగ్గరికి రావాలని ప్రయత్నిస్తోంది సుధ

ఆమె పిలుపు గుండెను కుదిపేస్తుంటే నిలవలేక సుధా అంటూ ముందుకు వెళ్ళబోయిన రవి వెనకెవరో లాగినట్లై ఆగి పోయాడు

తనపై పంచ కొంగు ప్రతిమ కొంగుతో ముడిపడివుంది

తను కోరి వేసుకున్న బంధం ఇది అప్రయత్నంగానే ముందుకు వేసిన అడుగు వెనక్కు తీసుకున్నాడు

పై పంచ తీసెను తను సుధ దగ్గరికి వెళ్ళొచ్చు కాని ప్రతిమ వైపు చూశాడు ఈమెను కాదు సుధ జీవితం లోకి వెళ్ళగూడదా' తను మనసు రాయి చేసుకోవాలి బాధతో తప్పుడు సుధ దగ్గరికి వెళితే వెనక్కు రాలేడు

సుధ వెళ్ళినవైపే చూస్తున్న ప్రతిమ రవి ముందుకు వెళ్ళడం కాని వెనక్కు రావడం కాని గమనించలేదు

ఆమె ఎందుకలా మాట్లాడుతోంది' అటే చూస్తూ అడిగింది

మానసిక బలహీనత ఆమెనలా చేస్తోంది అని అక్కడి నుండి వెళ్ళిపోతుండగా రవి అంటూ వచ్చాడు మోహనరావు



# మనసుకు సంకెళ్ళు

సారి రవి సుధ ఈ రోజు వస్తుందని తెలిసుంటే ఇలా అయ్యేది కాదు ఆమెను హాస్పిటల్‌కు తీసుకెళుతున్నాను ఈ మాట చెప్పేందుకే వచ్చాను ఆమె గురించి మీరేం ఆలోచించకండి అని వచ్చినంత వేగంగానే వెళ్ళిపోయాడతడు

మోహనరావు గారి అమ్మాయికి మళ్ళీ మతి తప్పినట్లుంది అక్కడున్న కొందరు మాట్లాడుతుంటే వినలేక పోతున్నాడు రవి

సుధకు మతి చలించడమా నో నో ఆమెకు మతి చలించలేదు మనసు దెబ్బతిన్నది అరిచి చెప్పాలని పించింది కాని ఏమీ చెయ్యలేక పోయాడు

సుధ దీనంగా ఎలిచిన ఎలుపు ఇంకా పిలుస్తున్నట్లుగానే వుందతడికి

ఆ ఎలుపుకు శిలలు గూడా కరిగాయేమో! తను ఆమె కెంత బాధ కలిగించాడు!

* * * *

సుధ వస్తుందని తెలిస్తే తను పెండ్లికి వచ్చేది కాదు ఇంత అనర్థం జరిగేది కాదు , కన్సల్టింగ్ రూమ్‌లో నుండి వినిపిస్తున్న సుధ కేకలు వింటూ కుమిలి పోతోంది సుభద్రమ్మ

మోహనరావు ఆత్రంగా గది వైపు చూస్తున్నాడు

డాక్టరు ఏమంటారో ఈ సారి సుధకు బాగౌతుందా

పది నిమిషాల తర్వాత సుధ కేకలు ఆగిపోయాయి

డాక్టరు బైటకి వచ్చాడు

డోన్ట్ వర్రీ ఆమె కోలుకుంటుంది కాని మీరో పని చెయ్యాల్సి వస్తుందేమో!

ఏమిటి డాక్టర్? ఏం చెయ్యాలి? ఏ పనైనా చేస్తానన్నట్లు అన్నాడు మోహనరావు

ఇప్పుడిచ్చిన మత్తు వదిలాక ఆమె గొడవ చెయ్యకుండా వుంటే పరవాలేదు కాని ఆమె రవి అంటూ అలాగే ఏడిస్తే అతడ్ని ఎలిపించాలి ఆమె అతడి ధ్యాసలో వుంది కాబట్టి అతడు వస్తే ట్రీట్‌మెంట్ చెయ్యడం సులభవౌతుంది

ఆ మాట వినగానే మోహనరావు ముఖం పాలిపోయింది

రవి పెండ్లయింది రోజే అతడ్ని రమ్మనడం బాగుండదు అశక్తుడిలా చూశాడు

ఒక మనిషి బ్రతుకు కన్నా అతడు తన ఆనందమే ముఖ్యమనుకుంటాడనుకోను నేను

కాని

మీరేం ఆలోచించకండి సుధ ప్రవర్తనలో మార్పు లేనట్లయితే రవిని పిలిపించండి ఆమె బ్రతుకు నిలబెట్టడం కోసం అతడ్ని కొన్ని గంటలు ఆనందాన్ని వదులుకోమనడం తప్పుకాదు కోరరాని కోరికకాదు



సుధను స్ట్రెచర్ మీద తీసుకొచ్చి గదిలో మంచం మీద పడుకో బెట్టారు

సుధ ఎప్పుడు లేస్తుందో! ఎలా వుంటుందో! సుభద్రమ్మ మోహనరావు ఆమె వైపే చూస్తూ కూర్చున్నారు వాళ్ళతో వచ్చిన స్నేహితులు డాక్టరు సుధకు ఇంజక్షన్ ఇచ్చి బైటికి వచ్చి మోహనరావుతో మాట్లాడుతున్నప్పుడు వరండాలో వుండడం వల్ల వాళ్ళకు డాక్టరు చెప్పిన విషయం తెలియదు

వాళ్ళకు చెప్తే రవి కిప్పుడే ఆ వార్త చేరవేస్తారు అందరితో తన కూతురి గురించి మరొక చర్చ సాగగూడదు అనుకొని మోహనరావు వాళ్ళకేం చెప్పలేదు

కొద్ది సేపు చూసి వాళ్ళు వెళ్ళిపోయారు

సుధ స్పృహ వచ్చాక రవిని అడిగితే ఏం చెయ్యాలి? మోహనరావు తీవ్రంగా ఆలోచిస్తున్నాడు అతడికి రవిని పిలవడం బొత్తిగా ఇష్టం లేదు

రవికి పెండ్లైపోయింది అతడితో సుధ సన్నిహితత్వాన్ని పెరగ నివ్వ గూడదు రవిని పిలవకుండా ఏం చెయ్యాలో తోచడం లేదు

మామూలు స్థితికి వచ్చాక తనే అతడికి దూరం అవుతుంది దాని గురించి ఆలోచించ నవసరం లేదు అంది సుభద్రమ్మ ఆమె ప్రస్తుతం వున్న కూతురిస్థితి గురించి తప్ప ఏం ఆలోచించడం లేదు

అలా దూరం అవ్వ గలదే అయితే ఇప్పుడిస్థితి వచ్చేదికాదు అనబోయి భార్య మరింత బాధపడుతుందని ఆగి పోయాడు మోహనరావు

సుధ ఈ షాక్ నుండి కోలుకోక పోయినా పరవాలేదు మరో షాక్ తిన గూడదు అనుకున్నాడు కాని ఆ సాయంత్రం చీకటి పడుతుండగా సుధ స్పృహవచ్చి రవి అంటూ దీనంగా పిలిచే ఎలుపు ఏడుపు వినలేక పోతున్నాడు

మీకెందుకింత ఆలోచన? అతడికి పరిస్థితి చెప్పండి రానంటే చూద్దాము డాక్టరు తన ప్రయత్నం తను చేస్తూ అన్నాడు

సుభద్రమ్మ బాధపడుతుంటే ఆమె ముందు ఇలా వుండ గూడదు అంటూ నర్స్ ఆమెను బైటికి పంపించింది

ఆమెతో పాటే మోహనరావు కూడా వచ్చాడు

రవిని రమ్మనేందుకు మీకు మొహమాటం అయితే నేను వెళ్ళి పిలుచుకొస్తాను డాక్టర్ని గూడా దగ్గరికి రానివ్వకుండా తోసేస్తూ ఏడుస్తున్న సుధను కిటికీలో నుండి చూసి విసురుగా భర్త దగ్గరికి వచ్చింది సుభద్రమ్మ

మొహమాటం కాదు సుభద్రా సుధ గురించే ఆలోచిస్తున్నాను రవిని రమ్మని లాభ మేమిటి? పెంచుకున్న మమతలు మళ్ళీ త్రుంచుకోవాలని తెలిస్తే సుధ తట్టుకోగలదా?

ఈ సమయంలో మీకీ ఆలోచనేమిటి? అది గుండె ఆగి చచ్చిపోతే

సుభద్రా విన లేని వాడిలా అన్నాడు

లేదు సుభద్రా అలా జరగనివ్వను ప్రయత్నలోపం వల్ల అంత ఘోరం జరగ గూడదు సుధ కేకలు భార్య మాటలు నిజం అవుతాయేమో నన్న భయం కలిగించడంతో రవిని పిలుచుకొచ్చేందుకు వెళ్ళాడు

* * * * * *

చీకటి పడగానే భోజనాలు ముగిరించి రవి ప్రతిమలను ఇంటికి తీసుకెళ్ళాలని తొందర పడుతున్నారు హేమలత మరి కొందరు బంధువులు

రవి వాళ్ళను చూస్తూనే వున్నాడు

వాళ్ళ తొందర ఎందుకో తనకు తెలుసు కాని తను తని రోజా మధురానుభూతులలో తెలిపోగలడా? సుధ పిలుపు నతడు మరిచి పోలేక పోతున్నాడు ఆ పిలుపు అతడి హృదయాన్ని ఆమె చెంతకె లాగేసినట్లుంది ఏదో లోకంలో ఉన్నట్లుగా ఉన్నాడు రవి

తన మీద మమత పెంచుకున్న ఆమెకు తన కారణంగానే పూర్వపు స్థితి రావడం వేదనగా అనుకున్నాడు

# ఎల్లప్పుడూ ఆంప్రొనే!




**ఆంప్రొ గ్లూకోజ్ బిస్కట్లు**

**ఆంప్రో తో మీకు నాణ్యత ఖాయం.**

Sista's/AIL/232/85 Tel a

మమతను చంపుకో లేక మతినే పోగొట్టుకొని ఆమె హాస్పటల్ పాలైతే తను ఆనంద లోకంలో విహరించడమా లేదు తను సంతోషతరంగాలను ఆహ్వానించలేదు అక్కడి నుండి వెళ్ళబోతుంటె ప్రక్క గదిలో ప్రతిమ కనిపించింది

తెల్లటి చీరలో పాలరాతి బొమ్మలా మెరిసిపోతోంది ప్రతిమ

ఆమె మోములో ఎంత కాంతి

ఆ కాంతి సుందర స్వప్నాలు వాస్తవానికి రాబోతున్నాయన్న తరుణంలో వచ్చేది

రవి కాళ్ళు ముందుకు పడలేదు

ఏమిటిస్థితి? ప్రతిమను నిరాశ పరచలేదు సుద బాదను చూడలేదు కుర్చీలో తల వెనక్కి వాల్చి కండ్లు మూసుకొని కూర్చున్నాడు

మనసుతో ముడి పడ్డ బందం సుధది

మూడు ముళ్ళతో పడ్డ బందం ప్రతిమది ఈ బందాన్ని తనే ఆహ్వానించాడు దీన్ని కాదన లేదు ప్రతిమ తన బార్య ఆమెను ఆదరించడం తన దర్మం ఆలోచనతో వున్న అతడు రవి అంటూ మోహనరావు స్వరం వినిపించగానే వులిక్కిపడి చూశాడు

మోహనరావు అతడి దగ్గరికి వచ్చాడు

ఏమిటిలా వచ్చారు' సుద కెలా వుంది? రవి కుర్చీలో నుండి లేచి ఆందోళనగా అడిగాడు

మిస్టర్ రవి అతడి చెయ్యి పట్టుకొని గోడపక్కకు తీసుకెళ్ళాడు మోహనరావు

మిమ్మల్ని సమయంలో హాస్పిటల్‌కు రమ్మనడం బావ్యం కాదు కాని మీరు రానిదే సుదకు ట్రీట్‌మెంట్ చెయ్యడం కష్టం అంటున్నారు డాక్టరు మీరు నాతో హాస్పటల్‌కు రావాలి రవి

దీనికి మీరు బాధపడుతున్నారా? డాక్టరు చెప్పగానే నాకు కబురు పంపించి వుంటే వచ్చేవాడ్ని సుద అలా వుందంటే నేను సంతోషంగా వుండగలనను కున్నారా? వచ్చేస్తాను వుండండి అంటూ తనకని ప్రత్యేకించిన గదిలోకి వెళ్ళి దుస్తులు మార్చుకొని వస్తూ ప్రతిమవున్న గదిలోకి వెళ్ళాడు

సుద కెలావుందట? అతడు లోపలికి రాగానే అడిగింది ప్రతిమ

మోహనరావు రావడం రవిని ప్రక్కకు తీసు కెళ్ళడం చూసిందామె రవి దుస్తులు మార్చుకొని బైటికి వెళుతున్నాడంటె సుద కేదో అయిందనుకుంది

అమె పరిస్థితి బాగో లేదనే ఆమె తండ్రి వచ్చాడు డాక్టరు నన్ను రమ్మన్నారట హాస్పటల్‌కు వెళుతున్నాను, వీలైతే తొందరగా వస్తాను అని చెప్పి బైటికి వచ్చాడు

ప్రతమ వెనుకే వున్న హేమలత రవి వెళ్ళగానే ఏమిటి ఆ పెద్దమనిషి ఇప్పుడు వచ్చి అతడ్ని రమ్మన్నాడు కోపంగా అంది

అవతల కూతురి స్థితి బయం కలిగిస్తుంటె ఏం చేస్తారు వదినా అంది ప్రతిమ

* * * * *

మోహనరావు వెళ్ళిన కొద్ది సేపటికే సుద నిద్రలోకి జారుకుంది

డాక్టరు తన ప్రయత్నం పలిస్తుందో లేదోనని రవి వస్తే బాగుంటుందను కున్నాడు కాని ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే సుధకు మత్తు వచ్చేసింది అయితే ఆమె దగ్గరికి వచ్చి ఇంజక్షన్ చెయ్యడమే చాలా కష్టమయింది

డాక్టర్ సుదకు బాగౌతుందంటారా? డాక్టరు అక్కడి నుండి వెళుతుండగా అడిగింది సుబద్రమ్మ

ష్యూర్ కాకపోతే కొంత టైం పడుతుంది మీరేం బయపడకండి ఈ రాత్రంతా ఆమె లేవక పోవచ్చు అన్నాడు

సుద కెలావుందో బయపడుతూ వచ్చిన మోహనరావు రవి సుభద్రమ్మ చెప్పింది విని కాస్త కుదుటపడ్డారు

డాక్టరు అలా చెప్పారంటె మనం దిగులు పడక్కర్లేదు అన్నాడు మోహనరావు

రవి సుద వైపు చూశాడు

నిద్రపోతున్నా ఆమె మోములో బాద అలసట కనిపిస్తున్నాయి

ఆమె నింతగా బాదిస్తున్న తనకు ఏ శిక్ష అయితే సరిపోతుంది?

రవీ మిమ్మల్ని పిలుచుకు రమ్మని డాక్టరు మరి మరి చెప్పడంవల్ల మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను సుధ ఇలా వుందంటే నేను మీ దగ్గరికి వచ్చేవాడ్ని కాదు బాదగా అన్నాడు మోహన్‌రావు

రవి అతడి వైపు చూడలేక పోయాడు

'సుద ఇలా అయ్యేందుకు కారణం తనేనని తెలిసీ ఎంత శాంతంగా మాట్లాడుతున్నాడు సుద మంచందగ్గరి నుండి తలుపు దగ్గరికి వచ్చాడు

సుబద్రమ్మ మోహనరావులను చూస్తుంటె తను చాలా తప్పు చేశాడనిపిస్తోంది

సుధతో పరిచయం పెంచుకోకుండా వుంటె ఇలా జరిగేదికాదు కాని ఆమెను చూస్తూ వూరుకోలేకపోయాడు చొరవ తీసుకున్నాడు మనసు తలుపులు తెరుచుకున్నాయి అతడు సుదకోసం బాదపడుతున్నాడని అతడ్ని చూస్తే తెలుస్తోంది

సుద నింత అబిమానించేవాడు ఆమె నెందుకు కాదనుకున్నాడు? సుబద్రమ్మకు మోహనరావుకు గూడా ఆశ్చర్యంగా వుంది కాని అతడ్ని ఆ మాట అడగలేకపోయారు

రవి మోహనరావు అతడి దగ్గరికి వచ్చాడు

సుద ఇప్పుడే లేవదని చెప్పారుగా మీరు ఇంటికి వెళుదురుగాని రండి అంటూ అతడి చెయ్యి పట్టుకున్నాడు

పరవాలేదు కాసేపు చూసి వెళతాను రవి అక్కడినుండి వరండాలోకి వచ్చి బెంచిమీద కూర్చున్నాడు

మోహనరావు అతడితోనే వచ్చి అతడి ప్రక్కనే కూర్చున్నాడు కాని అతడు చూడనట్లే వున్నాడు

సుద ఎలా అయింది నిర్జీవిలా మంచంమీద పడుకున్న సుద రూపం కండ్ల ముందు కదిలింది

సుదను తను అలా చూడలేదు బరువుగా కండ్లు మూసుకున్నాడు

సుదను చూసిన మొదటి రోజు తనకు బాగా గుర్తు

ఆమెను మొదటిసారి చూసింది రవీంద్రబారతిలో

* * * * *

బారత నాట్య మండలి స్థాపకురాలు రాధాదేవి విదేశాలలో నృత్యకళ గురించి తెలుసు కొనేందుకు విదేశాలకు వెళ్ళి తిరిగి వచ్చింది ఆ సంవత్సాన్ని పురస్కరించుకొని ఆమె దగ్గర నాట్యం నేర్చుకున్న విద్యార్థులు కొందరు రవీంద్ర బారతిలో అబినందన సబ ఏర్పాటు చేసి నృత్య ప్రదర్శన గూడా ఇస్తున్నారు

ఈ కార్యక్రమాల నిర్వహణలో అదిక శ్రమ తీసుకుంది సుద ఆమెకు రాదాదేవి మీదవున్న అబిమానమే ఈ అభినందనసభకు ప్రోత్సాహం కలిగించింది

రాదాదేవి నృత్యకళకే అంకిత మైన మనిషి వివాహం తన నాకళకు దూరం చేస్తుందన్న వుద్దేశ్యంతో అవివాహిత గానే వుండి పోయింది


ఆమె విదేశాలకు వెళ్ళి వాళ్ళ నృత్యాల గురించి తెలుసుకోడమే కాకుండా మన నాట్యాల మీద వాళ్ళ అబిప్రాయాలు అడిగింది

సాంప్రదాయ సిద్ధమైన మన నృత్యాలను వాళ్ళు అభిమానిస్తారు మనం కొంగ్రొత్త పోకడలంటూ వురుకులు పరుగులు తీస్తున్న నేటి నృత్యాలు కొన్ని మన సంస్కృతికే మచ్చ తెచ్చేవిగా వుంటున్నాయన్నారు ఆ మచ్చ పడకముందే మనం మేల్కొవాలి దేశ విదేశాలలో మన నాట్య కళ విశిష్టతను చాటాలి యువతరం ఈ బాద్యత తీసుకున్నట్లయితే ప్రపంచంలోనే మన నాట్యకళకు ఆదరణ లబిస్తుంది సబలో ప్రసంగిస్తూ అన్న రాదాదేవి మాటలు

# తాబేలే కారుగా మారిపోయింది కుందేలుపై పందెం గెల్చినది ఇదే!

అవును!

కుచేలుడు కుబేరుడై పోయినట్టు
తాబేలే కారై పరుగెత్తింది
దాని బుజ్జి బుర్రలో మెరిసిన పథకం
ఏమిటో తెలుసా?



రెండొందల రూపాయల్ని లక్షగా మార్చే మాజిక్ గురించి వింటారా? ఇందులో మాయా మర్మం లేదు పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్‌లో మీరు దాచుకునే డబ్బు 200 రూ లకు పైబడిందనుకోండి ఏడాదికి రెండు సార్లు (జనవరి, జూలైనెలల్లో) తీసే డ్రాలో అదృష్టం వరిస్తే అక్షరాలా ఒక లక్ష మీదే లేదంటారూ! 50 వేలు రావచ్చు కాదంటారూ 20 వేలు రావచ్చు ఇంకా 5 వేలు, 5 వందలు, ఆఖరికి 50 రూపాయల వరకు రెండు సార్లు డ్రా తీస్తే ఒక్కమారయినా తగలకుండా వుంటుందా? లేకపోయినా మీకు నష్టమేముంది మీ డబ్బు భద్రం ప్లస్ వడ్డీ ప్లస్ బోలెడు సౌకర్యాలు ఈ మాటలు ఎవరో చెప్పేవి కావు పో ఆ సే బ్యాంకులో చేరిన 4 కోట్ల మంది చెబుతున్నారు వింటారా? కాదంటారా?

కమీషనర్ స్మాల్ సేవింగ్స్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్

వివరాలకు – దగ్గరలోని పోస్టాఫీసులు లేక స్మాల్ సేవింగ్స్ ఏజంట్లు కలెక్టరేట్‌లోని స్పెషల్ తహసిల్దారులను సంప్రదించండి

జాతీయ పొదుపు సంస్థ

## కొంత కొంత దాచుకుంటే ఎందుకింక చింత

SRUJANA/SS/859

# మనసుకు సంకెళ్ళు

గ్రీన్‌రూమ్‌లో వున్న సుధ చెవిని సోకి ఆశను రేపాయి. ఆ తర్వాత మాటలేం వినిపించుకోడం లేదు.

సుధ అప్పటికే పేరు పొందిన నాట్యకారిణి.

కాని ఇంకా ఎన్నో మెళకువలు తెలుసుకొని స్వంతంగా ప్రయోగాలు చెయ్యాలన్న వుద్దేశ్యంతో రాధాదేవి దగ్గరికి విద్యార్థిగానే వస్తోంది.

తను కాలక్షేపం కోసం నాట్యం నేర్చుకోలేదు. తనకిష్టమైన కళ నాట్యం. తను అందులో ప్రావీణ్యురాలై పేరు ప్రఖ్యాతులు ఆర్జించుకోవాలనుకున్నది. ఎన్నెన్నో ఆలోచన్లు.

తను ఇకనుండి ప్రదర్శన లెక్కువగా ఇస్తూ నెమ్మదిగా విదేశాలకు వెళ్ళే ప్రయత్నం చెయ్యాలి. ఆలోచిస్తూనే స్టేజి మీదికి వచ్చింది.

శకుంతలగా నృత్యనాటికలో పాల్గొనబోతున్న ఆమెకు ముందు జీవితం గురించిన ఆలోచన్లు ఇచ్చిన ఆనందం ఆమె కండ్లలో ప్రతిఫలిస్తూ ఆమె అందానికి మరింత వన్నె తెచ్చింది.

ఆమె అందం అభినయం చూసి రెప్పలార్పడమే మరిచిపోయాడు రవి.

సుధ ప్రదర్శన లిస్తుందని విన్నాడు కాని ఆమె ఇంత గొప్పగా నాట్యం చెయ్యగలదని అనుకోలేదతడు.

ప్రదర్శన పూర్తవ్వగానే మోహనరావు సుభద్రమ్మలతో పాటు గ్రీన్ రూమ్‌లోకి వెళ్ళాడు ఆమెను అభినందించేందుకు.

మీ నాట్యం చూసే అవకాశం ఈ రోజు లభించింది. చాలా బాగా చేశారు అన్నాడు ఆమెను చూడగానే.

థ్యాంక్యూ. అని అతడెవరన్నట్లు తల్లిదండ్రుల వైపు చూసింది సుధ.

రవికుమార్ గారని చెప్పానే. ఇతడే అన్నాడు మోహనరావు.

నమస్తే. చేతులు జోడించింది సుధ.

నమస్తే. ప్రతి నమస్కారం చేసి పనుంది వెళ్ళొస్తానండి అని సుభద్రమ్మకు మోహనరావుకు చెప్పి బైటికి వచ్చేశాడు రవి.

* * * * *

రవికి మోహనరావుతో పరిచయమయింది కొద్ది నెలల క్రిందటే.

రవి స్నేహితుడు నరేష్ పెండ్లికి వెళ్ళినప్పుడు అక్కడ నరేష్ ద్వారా పరిచయమయ్యాడు మోహనరావు.

అంతవరకు అతడ్ని క్లబ్బులో తెలిసిన వాళ్ళింట ఫంక్షన్స్‌లో చూస్తున్నా మాట్లాడింది లేదు.

ఈయన అనుభవం గలవాడు. నీకేదైనా వ్యాపారవిషయాలలో సలహా కావలిస్తే తీసుకోవచ్చు. అతడి ముందే చెప్పాడు నరేష్.

నేను అతడికి చెప్పేదేముంది? కొద్దిరోజుల్లోనే పేరు పొందిన వ్యాపారవేత్తలలో ఒకడైపోయాడతడు. అన్నాడు మోహనరావు.

రవి చిన్నగా నవ్వాడు.

మీ గురించి గూడా అందరలాగే అనుకుంటున్నారు.

అయితే మనం పరిచయం కాకముందే ఒకరి గురించి ఒకరం తెలుసుకున్నామన్న మాట. అంటూ నవ్వుతూ మాట్లాడాడు మోహనరావు.

అప్పుడప్పుడు కలుస్తూ స్నేహం పెంచుకోవాలని అతడ్ని తన ఇంటికి రమ్మని ఆహ్వానించాడు.

రవి అతడి ఇంటికి వెళ్ళి వస్తూ అతడ్ని అతడి భార్యను గూడా రమ్మని చెప్పాడు.

రవి ఇంటికి వచ్చినప్పుడు సుధ ఇంట్లో లేదు. డాన్సు ప్రాక్టీసుకు వెళ్ళింది.

సుభద్రమ్మ మోహనరావు అతడింటికి వెళుతున్నప్పుడు పిలిచారు. కాని నాకు రావాలని లేదమ్మా. అంటూ ఇంట్లోనే వుండిపోయింది.

ఆ తర్వాత కూడా అంతే.

రవి సుధను చూడడం తటస్థించలేదు.

సుధ పరీక్షలకి చదువుకొనేందుకు స్నేహితురాలింటికి వెళ్ళడం వల్ల రవి రెండు సార్లు ఇంటికి వచ్చినా కనిపించలేదు.

ఆమె ప్రదర్శన వుందని ఓ సారి మోహనరావు ఆహ్వానం పంపించాడు కాని పని వుండి వెళ్ళలేకపోయాడు రవి.

ఈ రోజు ప్రదర్శనకు గూడా వచ్చేవాడు కాదు.

సారీ. ఈ సారి మీ అమ్మాయి ప్రోగ్రామ్‌కు రాలేకపోతున్నాను. సాయంత్రం వర్కర్స్‌తో మాట్లాడతానని చెప్పాను. ఇన్విటేషన్ అందగానే మోహనరావుకు ఫోన్ చేసి చెప్పాడు.

వాళ్ళతో రేపైనా మాట్లాడొచ్చు. ఈ రోజు ఎందరో ప్రముఖులు వస్తున్నారు. వాళ్ళందర్ని కలుసుకోవచ్చు. తప్పకుండా రండి అన్నాడు మోహనరావు.

ఇక అభ్యంతరం చెప్పలేకపోయాడు రవి.

తనెన్నో నాట్య ప్రదర్శనలు చూశాడు. కాని అవేవీ తననంత ఆకట్టుకోలేదు. బహుశా వాళ్ళు తనకు పూర్తిగా అపరిచితులవ్వడం వల్ల తను ఏదిగా స్నేహితులతో వెళ్ళడం తప్ప ఆసక్తిగా చూడనందువల్లనో వాళ్ళ గురించి ఆలోచన రాలేదు. సుధ ప్రదర్శనలో కొన్ని దృశ్యాలు మదిలో మెదులుతుండగా అనుకున్నాడు. అప్పటి నుండి సుధ ప్రదర్శన వుందంటే తప్పకుండా వెళుతున్నాడు.

ఆమె అభినయంలో అతడికేదో ప్రత్యేకత కనిపిస్తుంది.

మీ అభినయం చూస్తుంటే నాకు నాట్యం మీద మోజు కలుగుతోంది. రెండవ సారి ప్రదర్శనకు వెళ్ళినప్పుడు అన్నాడామెతో.

ఈ మాటే దేశ విదేశాలలో ఎందరో అనాలి. దానికే నా ప్రయత్నమంతా. అంది సుధ.

సుధ విదేశాలకు వెళ్ళాలనుకుంటున్న విషయం ఆ రోజే చెప్పాడు మోహనరావు.


సుధ ఫైనలియర్ బి ఏ చదువుతోంది.

డిగ్రీ చేతికొచ్చాక ఆ ప్రయత్నం చెయ్యొచ్చు నంటున్నాను. అన్నాడు మోహనరావు.

## సంక్రాంతి సంబరము

రమణీయ రత్నాల రంగవల్లికలతో
   రమణీ లలామ గొబ్బెమలు గూర్ప
గొబ్బిళ్ళ పాటతో కొక్కొరో కోయని
   కోడి పుంజులగమి గొంతు కలుప
గొంతెత్తి హరిదాసు గోవింద! హరి! యంచు
   నాబాల వృద్ధుల నలర జేయ
నలరు పూలను దాల్చి యాదిలక్ష్మిని బోలి
   కాంతలు కాంతుల కనుల నిలువ
వాడ వాడలు కదలేని వేడుకలను
నవ్య చైతన్య లహరిలో నాట్యమాడ
అంబరము దాకు సంక్రాంతి సంబరమ్ము
మీకు నానందదాయియై మెలగు గాత!

-సూర్యదేవర రవికుమార్




పురుషుడంటే మగవాడని సామాన్యమైన అర్థం కాని మన ప్రాచీనుల దృష్టిలో -బార్యా పుత్రులతో కూడి వున్నప్పుడే పురుషుడికి పూర్ణమైన పురుషత్వం సిద్ధిస్తుంది పురుషుడి కంటె స్త్రీ తక్కువేమీ కాదు ఇద్దరూ సమానమే బార్యాబర్తలు పరస్పరం అబిన్నంగా ప్రవర్తించాలనేదే వారి 'అబిప్రాయం ఈ విషయం మనుస్మృతిలో

ఏతావానేవ పురుషో
యజ్జాయా చాత్మా ప్రజేతిహ
విప్రాః ప్రాహూ స్తథా చైతత్
యో బర్తా సా స్మృతాంగనా

అనే శ్లోకంలో స్పష్టంగా చెప్పబడి ఉన్నది

ఈ విషయాన్ని గుర్తెరుగని యిప్పటి వారిలో చాలా మంది మన పూర్వులు మహిళలను చాలా హీనంగా చూసేరు ఆమెను వంట యింటిలోనే బందించి బయట స్వేచ్ఛగా తిరిగే అవకాశం గాని శక్తి సామర్థ్యాలు ఉన్నా దనం సంపాదించే అవకాశం గాని లేకుండా చేశారు అని అనుకుంటున్నారు అప్పుడున్నూ మహిళలకు తమ వ్యక్తిత్వాన్నీ, సౌకుమార్యాన్నీ కాపాడుకొంటూ, పురుషులతో పాటు గౌరవం పొందే హక్కు ఉండేది పోతే సంసారం దిద్దుకుంటూ అతిథులనూ బందువర్గాన్నీ ఆదరించే బాద్యత ఉండడం వల్ల గృహం విడిచి బయటికి వచ్చే అవకాశం లేకపోయింది గృహిణీ గృహముచ్యతే (గృహిణి అంటె గృహమే) అనే నానుడి దాన్ని బట్టే వచ్చింది సంపాదించి తెచ్చే బాద్యత పురుషుడిది దాన్ని సరిగా ఉపయోగించి, అతిథులకూ ఆప్తులకూ కూడా పెట్టి గౌరవం తెచ్చుకోవడం గృహిణికి విహితకృత్యం అప్పట్లో స్వార్థం కంటె అతిథి పూజకే ప్రాదాన్యం ఉండేది

ఈ కాలంలో అతిథి సత్కారానికి చోటు లేకుండా పోయింది పిల్లలను స్కూళ్లకు పంపి, భార్యాబర్తలిద్దరూ ఉద్యోగాలకు ఇల్లు విడిచి వెళ్లేటప్పుడు ఇల్లు మూతపడి ఉంటుంది వెతుక్కుంటూ పై ఊళ్ల నుంచి వచ్చిన బందువులు తలుపుల తాళాలు చూచి వచ్చిన దారినే పోవలసి వస్తుంది ఇక అతిథుల సంగతిని ప్రస్తావించనక్కరే లేదు ఇప్పటి స్త్రీ పురుష సమానత్వ పలితాలీ రీతిని కానవస్తున్నవి అప్పటి పురుషుని పురుషత్వం అతని అర్ధాంగి పైనే ఆదారపడి ఉండేది

—బులుసు వేంకట రమణయ్య

---

మంచి నిర్ణయం అది, అన్నాడు రవి

సుబద్రమ్మ మోహనరావుల ఎకైక సంతానం సుద

ఆమెకు చిన్నప్పటి నుండి నాట్యమంటె అబిమానం అది చూసి తల్లిదండ్రులు ఆమెను బాగా ప్రోత్సహించారు విదేశాలకు వెళతానన్నా సంతోషంగా ఒప్పుకున్నారు

సుద తను అనుకున్నది సాదించి తీరుతుంది కూతురి మీద బోలెడు నమ్మకం మోహనరావుకు

సుద పరీక్షలు వ్రాసినప్పటి నుండి విదేశాలకు వెళ్ళే ప్రయత్నం చెయ్యసాగింది

రాదాదేవి సలహాతో ట్రూప్‌ను తయారు చేసింది

ఆ ట్రూప్‌తో తరుచుగా ప్రదర్శన లిస్తోంది

విదేశాలలో ఏ ఏ నృత్యాలు చేస్తే బాగుంటుందో చెప్తోంది రాదాదేవి

ముందుగా అమెరికా వెళ్ళ దలిచిందామె

ఇక మూడ్నెల్లలో ప్రయాణం

తన విద్యార్థి బృందం విదేశాలలో ప్రదర్శన లివ్వబోతోంది రాదాదేవి ఆనందం వర్ణనాతీతం

ఇది తను వూహించని విషయం సుద విదేశాలకు వెళ్ళాలనుకుంటున్నానంటె మాట వరసకు అన్నదనుకుంది కాని పట్టుదలగా వుందనుకోలేదు

సుదా ఈ విదేశ యాత్ర పూర్తి కాగానే నీవు నాట్యాలయం పెట్టాలి అంది

(ఇంకా ఉంది)

# కవిరాజు త్రిపురనేని రామస్వామి

'వీర గంధం తెచ్చినానిదె వీరులెవరో రారహో' అంటూ అనన్య సామాన్యమైన మేధా సంపత్తితో సునిశిత విమర్శనాదృష్టితో కలాన్ని కత్తిగా నడిపి ప్రచండ వేగోద్ధతితో హేతువాద దృష్టితో భావగర్భితమైన కవితా కేదారావేర్పరచిన రసవత్కవి కృషీవలుడు త్రిపురనేని రామస్వామి

ఆంధ్ర సాహిత్య చరిత్రలో సాంఘికోద్యమంలో ఆయన స్థానం విశేషమైయింది సాంఘిక సాహిత్య సాంస్కృతిక పరమైన సాంప్రదాయాలపై హేతు వాద వజ్ర యుధంతో సహేతుకమైన సమరం సాగించి గత సమాజ అంధ విశ్వాసాలపై పురాణాల అవాస్తవికతలపై చురకలు వేసి అహేతుకత్వాన్ని నిర్భయంగా నిర్దాక్షిణ్యంగా తోసి వేసి సమ సమాజ నిర్మాణంతో ప్రముఖ పాత్ర వహించాడు నేటి అభ్యుదయ కవులకు ఉపయుక్తమైన వేదిక ఆనాడే నిర్మించి జాతిని జాగృత మొనరించే వైతాళిక గతమాలపించిన కవిరాజు రామస్వామి

స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై 1930 ఉప్పు సత్యాగ్రహ సమరంలో వీరగంధం గేయంతో జాతిని ఉర్రూతలూగించిన రామస్వామి 'రెండు కోట్లకు మించి యుండిన తెల్గు వారనక్కటా ఛిల్పి ఛిచిరి నాల్గు దెసలకు జిమ్మి ఛిచిరి నేటికిన్' అంటూ ముక్క చెక్కలై చెదరి పోయిన తెలుగు వారి దుస్థితి చూచి ఆవేదన చెందాడు 'లెమ్ము లెమ్మిక నడుము గట్టుము తెల్గు వారల నెల్లనొక్క రాష్ట్రము నందు గూర్పగ గట్టి యత్నము జేయుమా' అంటూ ఆంధ్రరాష్ట్ర ఆవశ్యకతను బోధించాడు మాతృ రాష్ట్రం పట్ల తనకున్న అపారమైన అవ్యాజమైన అనురాగాన్ని అతి స్పష్టంగా వ్యక్తం చేశాడు జాతీయ విశాలాంధ్రోద్యమ నిర్మాణంలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి పరితపించిన జాతి బిడ్డ ఆయన

చిన్ననాటనే దేశభక్తి పూరితమైన తీవ్ర భావావేశ భరితమైన రాణా ప్రతాప్ నాటకాన్ని రచించి బ్రిటిష్ ప్రభుత్వంపై ధ్వజమెత్తడం మద్రాసు ప్రభుత్వం దాన్ని నిషేధించడం కురుక్షేత్రం అనే మరొక నాటకం ద్వారా పాండవులకు రాజ్యాధికారం లేదన్న సిద్ధాంతాన్ని రేపి అలజడి రేకెత్తించడం- చిరుప్రాయంలోనే విమర్శనా భావనకు పునాదు వేసుకొన్నాడనడానికి నిదర్శనం

సంఘ దురాచారాల మీద దండయాత్ర శంఖారావం పూరించి సాహిత్య ప్రక్రియ ద్వారా సామాజిక చైతన్యానికి వైతాళిక గీత మాలపించిన రామస్వామి 1887 జనవరి 15వ తారీఖున కృష్ణా జిల్లా అంగలూరులో జన్మించాడు బందరులో ఉన్నత పాఠశాల కళాశాల విద్య నభ్యసించాడు



డబ్లిన్ విశ్వ విద్యాలయంలో బార్-ఎట్-లా పట్టా పొందాడు చెళ్ళ పిళ్ళ వెంకట శాస్త్రి గారి వద్ద సంస్కృతాధ్యయనం చేసి కవితా విన్యాసానికి ఉపక్రమించి నూనూగు మీసాల నూత్న యౌవన కాలంతు లీను చిన్నారి పొన్నారి చిరుత కూకటిలోనే పండిత ప్రకాండుల రసజ్ఞ లోకాన్ని ఉర్రూతలూగించి ప్రతిభా సంపత్తితో మిన్నగా పేరొందాడు మూఢాంధ మాయిష్టమైన పాత వ్యవస్థను తన రచనాభిఘాతాలతో బదాబదలు చేసి తిరుగుబాటు బావుటా ఎత్తిన ధీరోదాత్తుడు ఆయన

1925 నుండి తెనాలి మున్సిపల్ ఛైర్మన్‌గా పని చేసి పట్టణాభివృద్ధికి మురుగు నీటి సమస్య పరిష్కారానికి ఆయన చేసిన కృషి ఆదర్శ ప్రాయమైయింది జాతరలు కొలువులు యజ్ఞ యాగాలు మొదలైన వాటిని కూడా నిరోధించడానికి కృషి చేశాడు ఆ సమయంలోనే రైతు అనే పత్రిక స్థాపించి కర్షకులలో చైతన్యం కల్గించడానికి కృషి చేశాడు తరువాత ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్ సభ్యులుగా ఎన్నికై విశ్వ విద్యాలయాభివృద్ధికి కృషి చేశాడు

రామస్వామిలో అంతర్లీనమై ఉన్న మౌలిక స్వభావమే సునిశిత విమర్శనా దృష్టి - అదే ఆయన హేతువాద తత్వానికి మూలం అంధ విశ్వాసాల మూఢ దురాచారాల మధ్య ఉన్నప్పుడు ఆయన అచంచల సంకల్పానికి శరవేగాన్ని శక్తిని ఆవహింప చేసింది నిరంతర హేతు వాద తత్వాన్వేషణకు ఉత్తేజం కలిగించింది సహేతుక సమాధానంలో ఉద్దీపింప చేసింది

హేతువాద దృష్టితో అపూర్వ పరిశీలనలో నిరంతర పరిశోధనతో వ్యంగ్య రచనా ధోరణిలో మౌలిక చింతనతో నాలుగాశ్వాసాల సూత పురాణం రచించాడు(1928–33) కర్మదోష మంటని నిర్జీవ జగత్తుపై పెత్తనం చెలాయించే దేవుణ్ణి సంసార చక్రం తిప్పే సజీవ జగత్తుపై పాలన సాగించే కర్మ సిద్ధాంతంపై విమర్శ 'ఒకడు చేయునంట పై పెత్తనంబు! కర్మ యొకడు సంసార చక్రంబు త్రిప్పునంట! ద్వంద ప్రభుత్వ మింత మరలేదే! ఎంత కాలంబు సాగునోయిట్టి బట్టు!' ధ్వజమెత్తి దేవుణ్ణి కర్మనూ హేళన చేసి పాత గోపుర ద్వార కవాట పంక్తులను బదాబదలు చేసి వాకొక బాకుగా విసిరిన హేతు వాది రామస్వామి సూత పురాణాన్ని పోలినది మరొకటి లేదని వాల్మీకి వ్యాసులకు గల స్థానం రామస్వామికి కలదని కాశీనాదుని నాగేశ్వరరావు ఆయన్ని అభినందించాడు

హింసాపూరితాలైన యజ్ఞయాగాలను మునిపల్లెలో ఆపివేసిన నాటివేనుడు- తెనాలి మున్సిపల్ ఛైర్మన్‌గా యాగాన్ని ఎదిరించిన నేటి రామస్వామి- చర్యలకు ఆగ్రహోపేతులైన ఛాందసులు వేనుని దారుణ హత్య గావించారు రామస్వామి పై దూషణ తిరస్కారాల ఖూని యత్నం చేశారు ఈ వృత్తాంత సారాంశాన్ని ఖూని నాటకంలో హృద్యంగా చిత్రించడం ఆయన అంత తేజస్సు అంతస్సును వెల్లడిస్తుంది

మానవుడు మృగ దశలో నున్నప్పుడే కొంతగానో యెంతగానో వెలసిన దేవుడు మానవ విజ్ఞానము పరిణామము పొందుచున్న కొలది భగవంతుడేరు కొండల రూపమును వదలి మృగ్యమై మృగము నుండి మనుష్యుడై మనుష్యదశ నుండి యదృశ్య రూపుడై నిరాకారుడై నిరంజనుడై నిర్వికల్పుడయ్యెను ఇక దరువాతి దశయేమి? శూన్యత్వము అనగా నాస్తికత్వము ఇదియె మూఢ మానవ ప్రతిపాదితుడైన భగవంతునకు నేడు వాటిల్లుచున్నదశ అని ఖూని తొలి పలుకులలో భక్త కోటి పై విసుర్లు విసిరాడు దీనితో ఆయనలోని హేతు వాద దృక్పథం పరాకాష్ట నందుకుంది విశ్వనాధ వారి వేను రాజు అనే ఆస్తికత్వ నాటకానికి పోటీగా ఖూని నాటకం రచించాడు

తలలు గొరిగించి కావి బట్టలుగట్టి యొడల రుద్రాక్ష మాలికలిడిన యంత ముక్తి వచ్చునో అంటూ భక్తజన పరివారాల్ని యెద్దేవ చేస్తూ గుడికి దరచు పోయి గొణుగు చుండెడి వాడు పెద్ద పాప మేదో చేసి యుండు అని నదురు బెదురు

లేకుండా యెలుగెత్తి చాటిన నాస్తిక వాద పద్యాలతో వేమన కవితా రీతిలో కుప్పుస్వామి శతకం మతం పేరిట మానవులు సాగిస్తున్న క్రూర కృత్యాల్ని అత్యాచారాల్ని దేముడే నిరసించడం మానవుణ్ని నిందించడం ప్రదాన వృత్తంగా గల దూర్త మానవ శతకం (పూర్తిగా లభ్యం కాలేదు) లాంటి చెకుముకి రవ్వలు సృష్టించిన చెకుముకి రాయి ఆయన

ప్రకృతి వాదిగా అవతరించిన కవిరాజు నిహిలిస్టుగా ఐకొనొక్లాస్టుగా మార్పు చెంది నాస్తికుడుగా పరిణమితి నొందాడు మానవతా దీప్త ఉన్నత శిఖరాల కెగసిన హృదయ పరిణతలో కుసుమించిన బగవద్గీత కావ్యంతో ఆయన మానవ విలువల ప్రతిపాదికుడుగా ఆవిర్భవించాడు ఇది రామస్వామి బావ పరిణామ క్రమానికి దిక్సూచి చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విబాగశః అన్న గీతాకారుని సందేశాన్ని బ్రాహ్మణో ఽ స్వముఖ మాసీత్ బాహూ రాజన్య కృతః ఊరూత దద్వయా ద్వైశ్యః పద్భ్యాం శూద్రో అజాయత అన్న ఋగ్వేద సూక్తికిని వినూత్న బగవద్గీత ద్వారా సమాది చేశాడు మతమను మాట మోసము సుమా! ఇదే మూలము దర్మ పీడకున్ అని నూత్న బగవద్గీత కథా నాయకుడైన బ్రహ్మనాయుడు చేత కుల భేదములు మంట గలిపించి చక్కని హేతుబద్ధమైన మానవతా ప్రతీకలైన సమసమాజ నిర్మాణ బావాలకు పునాది వేసిన చరితార్థుడు రామస్వామి

సంస్కరణోద్యమంలో భాగంగా వివాహ వ్యవస్థలో ఎవరికి అర్థంగాని మంత్రతంత్రాలకు కాలం చెల్లించి వధూవరులు పరస్పరం వారి మనోగత భావాలతో ప్రమాణం చేసుకొనే నూత్న పద్ధతులు ప్రవేశ పెట్టిన వినూత్న పురోహితుడు సంఘంలో సాంఘిక దురాచారాల్ని హత మార్చాలనే తపనతో ఉద్యమాలు నిర్వహించారు వేదికల ద్వారా గర్జించారు సహ పంక్తి బోజనాలు నిర్వహించాడు నిర్మొహమాటంగా చెప్పాడు సున్నితంగా మాట్లాడాడు నిర్భయంగా వాదించాడు వ్యంగంగా పలికాడు అవమానాలు ఓర్చాడు కష్టనష్టాలు దిగమింగాడు కానీ అన్యాయాల్ని భరించలేక పోయాడు సంఘ దురాచారాల్ని సహించలేకపోయాడు వాటిపై సంస్కార సమరం ప్రకటించాడు ఆ ఆశయ గమనంలో ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన్నాడు ఆ పోరాటంలో విష జ్వరానికి బలి ఐ 1943 జనవరి 16వ తారీఖున ఆంధ్ర హేతువాద గగన సీమలో వేగుచుక్కగా వెలుగొందాడు

హేతువాదిగా విజ్ఞాన నిదిగా ద్రష్టగా కీర్తి ప్రతిష్టల్ని ప్రసరించిన కవిరాజు రామస్వామి 99 వ జయంతిలో 43 వ వర్ధంతితో సునిశిత విమర్శనా బావనగా మన ముందున్న కరదీపి చరిత్ర పుటల్లో చిరస్మరణీయుడు ఆదర్శప్రాయుడు మహనీయుడు

(జనవరి 15న కవిరాజు 99 వ జయంతి 16న 43 వ వర్ధంతి సందర్భంగా)

ముత్యాల

## కరువు సంక్రాంతి!

ధాన్యరాశుల పంట ధరణిపాలై రైతు
కళ తప్పి ముఖముతో కాన రాగ
పంట పొలము తిండి పాడి పశులు గూడ
పశుగ్రాసములు లేక బాధపడగ
రంగవల్లులు జాడ ప్రాంగణమ్ముల లేక
ప్రతి గృహం పల్లెలో పలుకరింప
గొబ్బి పూజలు చేయ గుమ్మలు వెనుకాడ
వీది వాకిళ్ళన్ని వెలితినొంద
గంగిరెద్దుల ఆలన గాన రాక
మేలు కొలుపుల పాటలు మేలుగాక
బొగిమంటలు వెలవెల పోవుచుండ
కదలి వచ్చెను కరువు సంక్రాంతి నేడు

-తమ్మిశెట్టి రామారావు

# "పాపం! పాపారావ్"

బెహారా వెంకటసుబ్బారావు

పొడుం డబ్బాతీసి టేబిలుమీద వుంచాడు ఎటూ క్లార్క్ మిస్టర్ ఎన్ శాస్త్రి పొడుం ఎట్టు ఎట్టబోతూంటే ఆఫీసు సూపరెంటుగారి మాటలు షాక్ కొట్టాయి నరాల పట్టు సడలింది పొడుం డబ్బా క్రిందపడి దొర్లుకొంటూపోయి ఎదిన్నర గజాల దూరంలోవున్న టైపిస్టు హంస పాదాలను తాకి ఆగింది ఆఫీసు కొస్తూ దారిలో అయిదు గ్రాముల శ్రీ అంబాళ్ ఆఫసర్స్ నశ్యాన్ని లోడ్ చేయించాడు అంతా నేలపాలైంది

ఎన్ శాస్త్రి పూర్తి పేరు అయ్యగారి చిదంబర శాస్త్రి కాని అంతా ఎన్ శాస్త్రి అని పిలుస్తారు శాస్త్రి స్వక్వేసు ఆటలో అఖండుడు! అజేయుడు!! అప్రతిహతుడు!!! జూదమార్తాండ జూద గంభీర జూద కంఠీరవాది బిరుదాంకితుడు! ఒక ఎన్ని ఎడం చేత్తో విసిరేసి మరుచటి ఆటలో నేనలుగురి దగ్గరా ఎన్‌లను లాక్కోగల సామర్థ్యం వుంది జాక్‌పాట్ ఆటలో సహా ఒక రౌండంతా ఎన్లు యిచ్చినా ఏమాత్రమూ చలించని శాస్త్రి సూపరెంటుగారి మాటలు విని డీలా పడిపోయాడు అందుకు



ప్రభలమైన కారణం వుంది. పండుగ నాలుగు రోజులూ పసందుగా ఫ్రండ్సుతో నిర్విరామంగా పేకాడుకోడానికి ప్లేన్ తయారైంధి. శలవులు రెండు రోజులూకాక మరో ఆరు పూటలు శలవు అత్యవసరమని శలవు అప్లికేషన్‌లో అభ్యర్ధించాడు (కారణం వేరేగా రాసాడనుకోండి!) ఇప్పుడు శలవు కుదరడంలే ఎలా?

ఎలక్షన్‌కి నామినేషన్ దాఖలు చేసుకొన్నాక పార్టీ అధిష్టాన వర్గం యిచ్చిన 'పార్టీ టికెట్‌ని విత్‌డ్రా చేసుకొంటె ఆ అభ్యర్ధి పరిస్థితి ఎలా వుంటుంది? నామినేషన్ ఉపసంహరించుకొనని అతను ఎదురు తిరిగినా తిరగొచ్చు! ఎంత క్లిష్ట పరిస్థితినైనా ఎదిరించి శలవు సంపాదించుకొవాలని నిశ్చయించు కొన్నాడు శాస్త్రి అప్లికేషన్‌లో అతను చూపిన ఆవసరం అలాంటిది' తిరుగలేనిది చివాల్నలేచాడు

ఫైలులో కాగితానికి అల్పితో ప్లాగ్ అమర్చబోతూంటె సూపర్నెంటుగారన్న మాటలు పిడుగు చేసిన శబ్దంలా ఎల్బి డబ్లియూ స్వామి చెవుల్లో ద్వనించాయ్ ఆ కంగారులో అల్పి ఎడంచేతి బొటనవ్రేలికి గుచ్చుకొంది రక్తం ఫౌంటెన్‌లా చిమ్ము కొచ్చింది అయినా పట్టించుకొలేదు స్వామి అతనికి అర్జంటుగా ఐయిదు రోజులు శలవు కావాలి. ఎల్.బి.డబ్లియూ. స్వామి పూర్తి పేరు ఆలం బుల్లి స్వామి. స్వామికి క్రికెట్ పిచ్చి మహా ఎక్కువ. రేడియోలో క్రికెట్ కామెంటరి వింటూ గెడ్డం గీసుకొంటూ చెవి కొసుకొన్నాడు. ఆనాటి నుంచి అతణ్ని అంతా ఎల్. బి. డబ్లియూ. స్వామి అనే పిలుస్తారు. భారత్– వెస్టిండీస్ మధ్య టెస్ట్ మాచ్ సరిగ్గా పండుగ రోజుల్లో పడింది. భోగినాడు ప్రారంభం అవుతుంది మద్రాసులో. తన పెద్ద భావగారికి రెణ్నెల్లక్రితమే మద్రాసు బదిలీ అయింది. కూడుకి గూడుకి యిబ్బంది లేదు. అలాంటి అవకాశం దొరకడం కష్టం సెంచరి కొట్టాలని కలలు కంటూ పెవిలియాన్నుంచి బయలుదేరి మొట్టమొదటి బంతికే అవుటయి పోయిన ఆటగానిలా మొహం పెట్టాడు ఎల్ బి డబ్లియూ స్వామి అయినా అతనిలో ఆశ చావలేదు శలవు దరఖాస్తు చాలా పకడ్బందిగా వుంది శలవు మంజూరు కావడం ఖాయం అనుకొన్నా అవస్థపడక తప్పలేదు గబగబా సూపర్నెంటుగారి దగ్గర కెళ్ళాడు

గాడ్రెజ్ అల్మైరాపై అర నుంచి ఫైలు తీసు్తన్నాడు పాపారావ్ ఆ సమయంలో సూపర్నెంటు గారి మాటలు వినపడ్డాయి చేతులు పట్టు వదిలేయడంతో ఫైల్స్ జారి క్రిందబడ్డాయి ఆ అల్మైరాలో ఏ మూలనో వుంది రూళ్లకర్ర కిందకురికి పాపారావ్ మిదున్న పగను తీర్చుకుంది అతని కాలి బొటన వ్రేలుని అల్లం ముక్కని చితక్కొట్టినట్టు కొట్టింది మరో సమయంలో అయితే హాహాకారాలు చేస్తూ పెంటుల్ని బద్దలా వంగిపోయి బొటన వ్రేలుసి నోట్లో పెట్టుకుని చప్పరించేవాడే' ఆ సమయంలో ఆ దెబ్బని ఏ మాత్రమూ లక్ష్యపెట్టలేదు పాపారావ్' హాఫ్ స్టెప్ అండ్ జంప్ చేస తూరిగలా మరుక్షణంలో సూపర్నెంటుగారి ముందు వాలాడు

ఆ ఆపీసులో అతి పిన్న వయస్కుడు పాపారావ్ పాతిక సంవత్సరాలు నిండలేదు మూడు నెలల క్రితమే వివాహం అయింది వచ్చే సంక్రాంతే తొలి పండుగ అతని అర్ధాంగిని పది రోజుల క్రితమే బావమరిది వచ్చి తీసుకెళ్లాడు పుట్టింటికి పండక్కి అత్తారింటికి వెళ్లాలని ఉవ్విళ్ళూరుతున్నాడు శలవు దినాలూ ఆర్ హెచ్‌లూ ఆదివారం మరియూ సి ఎల్స్ కలిఎ పది రోజులకి దరఖాస్తు పెట్టుకొన్నాడు పండుగకి రెండు రోజులే టైముంధి శలవు యివ్వనంటె ఎలా?

ఎన్నికల్లో నిలఒడ్డానికి కుతూహలపడుతూ పార్టీ టికెట్‌ని ప్రసాదించమని ప్రాధేయపడుతూ ప్రార్ధిస్తూ పార్టీ అద్యక్షుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తూన్న అభ్యర్ధుల్లా శలవు కొసం దరఖాస్తు పెట్టుకున్న ఆ నలుగురభ్యర్ధులూ సూపర్నెంటు గారిని చుట్టుముట్టారు సూపర్నెంటుగారు ఆ నలుగుర్ని పరిక్షగా చూసారు ఆ చూపుల్లో సానుభూతి ఉంది జాలి కన్పిస్తోంది నిస్సహాయత వ్యక్తమవుతోంది

మొన్ననే పెళ్లయిందార్' పండక్కి అత్తవారింటికి వెళ్లాలి! మొట్టమొదటి పండుగ!

మొట్టమొదటిగా సిగ్గువిడిచి వాపోయాడు పాపారావ్. అతనికి కన్నీటి పర్యంతం అయింది.

"మా మామ్మకి ఏకైక మనవడ్ని సార్! చాలా సీరియస్‌గా వుందని టెలిగ్రాం వచ్చింది. నన్ను చూసాకగాని ఆమె ప్రాణం పోదు సార్! ఒక వేళ పోతే ఆమె ప్రేతాత్మ మన చుట్టూ - అయ్ మీన్ నా కొసం మన ఆఫీసు చుట్టూ తిరుగుతుంది సార్! ఒక ప్రేతాత్మ మన ఆఫీసు చుట్టూ అలా తిరుగుతూండడం మన కార్యాలయానికే మంచిది కాదాసార్! నేను అర్జంటుగా వెళ్లాలి సార్! ఎల్లుండి గోదావరికి బెర్తు కూడా రిజర్వు చేయించుకొన్నా సార్'

బావురుమన్నాడు ఎల్ బి డబ్లియూ స్వామి తొంభై ఎనిమిది పరుగులు చేస రనవుట్ అయిన రవి శాస్త్రిలా మొహం పెట్టాడు


పండక్కోసం శలవు పెట్టలేదాసార్' బెంగుళూర్ నుంచి పెదనాన్నగారూ అహమ్మదాబాద్ నుంచి అన్నయ్యా మా వూరు వస్తున్నారు సార్' లక్షలు విలుచేసె ఆస్తి పంచుకోవాలి' వెళ్లకపోతే నాకన్యాయం జరిగొచ్చు సార్ అర్జంటుగా వెళ్లాలి'

లైప్ కార్డు వేయమని మిద చేతి వాణ్ని బ్రతిమాలినట్టు ప్రాదేయపడ్డాడు జూద కేసరి ఎ న శాస్త్రి

అందరూ బొరుమంటూంటె యింకా మౌనంగా వుండడం సభ్యత కాదని పెదవి విప్పారు సూపర్నెంటుగారు

మన ఆపిసులో గుమాస్తాలెంతమంది? నలుగురు వైపూ చూస్తూ అడిగారు

నీ ఎండాకూడంతమంది' నువ్వేం



# "పాపం! పాపారావ్"

సూపర్సెంటువి? నీ ఆఫీసు స్ట్రెంగ్త్ తెలీదూ'" జాక్‌పాట్ ఆట సగం వరకూ ఆడి. జొకరెవట్రా? అని అడిగాడట ఆట పంచినవాడు' అలా వుంది వీడి ప్రశ్న' - స్వగతంలో తిట్టుకొన్నాడు జూనియర్ మార్తాండుడు ఎ. ఎ. శాస్త్రి

"ఇదేం ప్రశ్న? చవట ప్రశ్న!"

పాకిస్తాన్‌లో ఆడుతున్నప్పుడు ఔట్ కాకపోయినా" ఎల్ బి. డబ్లియ్యూ డిక్లేరు చేసిన అంపైర్‌పై అమితమైన ఆగ్రహం వచ్చింది కపిల్‌దేవ్‌కి అంతకు రెట్టింపు కోపం వచ్చింది ఎల్ బి. డబ్లియూ స్వామికి అయినా నిగ్రహించుకొని మౌనం వహించాడు కపిల్‌దేవ్‌లా.

పాపారావ్‌కి కూడా నిజానికి పట్టలేనంత కోపమూ చెప్పరానంత చీకాకూ వచ్చినా అణుచుకొన్నాడు వినయవిధేయతలు వలకపోస్తూ సమాధానం యిచ్చాడు.

'ఇద్దరు యూడీలూ, నలుగురు ఎల్డీలూ స్టెనో, మొత్తం ఆరునొక్కమంది సార్!"

'పండుగ వెళ్లిన మరునాడే మన ఆఫీసు ఇన్‌స్పెక్షన్ ఉంది. ఇప్పుడే డైరెక్టరేట్ నుంచి ట్రంకాల్ వచ్చింది. ఇద్దరికి మాత్రమే శలవు మంజూరు చేయమన్నారు ఆఫీసరుగారు ఎవరికి అవసరమో మీలో మీరే తేల్చుకోండి!'

హాలంతా నిశ్శబ్దంగా వుంది

'పాపారావ్‌గారూ!" హంస ధ్వని విన్పించింది చివాల్న వెనక్కి తిరిగాడు పాపారావ్ టైప్‌మిషన్ ముందు కూర్చున్న టైపిస్టు హంస లాలనగా దగ్గరకు రమ్మనట్లు సైగ చేసింది

"ఏ పుట్టలో ఏ పాముందో! అలాగే ఏపొట్టలో ఎలాంటి ప్లానుందో! ఆమె ఏదో ఉపాయిం చెప్పేలా కన్పించింది పాపారావుకి గబగబా నాలుగడుగులు వేసి ఆమెను సమీపించాడు దగ్గరగా నిలబడ్డాడు

కూర్చోండి' అంది హంస అతి చనువుగా పక్కనే వున్న కుర్చీ చూపిస్తూ మనసు కుదురులేని పాపారావ్ కూర్చోలేక పోయాడు ఆమెను ఆశగా చూచాడు.

"మీ పెళ్లయి ఎంతకాలమైంది?" అడిగింది

"ఇప్పుడీ క్షణానికి తొంభై ఎనిమిది రోజుల ఎనిమిది గంటల పదిహేను నిమిషాలైంది!" విసుక్కోకుండా చెప్పాడు అతని సమాధానానికి నవ్వులు రువ్వుతూ ప్రశ్నించింది హంస

"అవునూ! పార్టీ యిచ్చారా?"

శలవు దొరక్క విల విల్లాడుతున్న పాపారావుకి అవన్నీ చవట ప్రశ్నల్లా తోచాయ్ అయినా సహనాన్ని కోల్పోలేదు ·

"అదేమిటండి అలా అడుగుతున్నారు? పార్టీకి ఎనభై ఆరురూపాయల అరవై పైసలయింది! చాలా బావుందని ఆఫీసరుగారు మెచ్చుకొన్నారు కూడా!"

విస్తుపోతూ బావురుమన్నాడు

"కొత్త పెళ్లి కొడుకైన మిమ్మల్ని కాదని మిగతా వారికి శలవులెలా యిస్తారను కొన్నారండీ" మొట్టమొదట మీకే శలవు గ్రాంట్ చేయమన్నారు మన బాస్! అప్పుడు నేనక్కడే వున్నా! డోన్ట్ వర్రీ! బీ హేపీ!" రహస్యం బయటపెట్టింది హంస.

పాపారావ్ మనసు తేలికపడటంతో అతని బరువు అమాంతంగా ఆరు కేజీలు తగ్గిపోయింది తత్ఫలితంగా విహంగంలా వినువీధిలోకి ఎగిరిపోయాడు

★ ★ ★ ★ ★

చేతిలోని ఎయిర్ బేగ్‌ని క్రింద పెట్టి వీధి తలుపుకి తాళంవేసి మరోసారి లాగి చూసాడు పాపారావ్.

"అత్తవారింటికి అమలాపురం వెళ్తున్నావా బాబూ?" పీల గొంతుకతో ప్రశ్నించింది పక్క వాటాలో వుంటున్న శకుంతల తీతువు పిట్ట అరుపులా విన్పించింది పాపారావ్‌కి అపశకునంలా తోచింది

అత్తవారింటికి అమలాపురమో మండపేట ముండింటికో నీకెందుకె తీతువు పిట్టా! స్వగతంలో విసుక్కొంటూ తిట్టుకొంటూ,

అవునండి!' సౌమ్యంగా జవాబిస్తూ ఎయిర్ బేగ్‌ని భుజానికి తగిలించుకున్నాడు

"వచ్చేటప్పుడు శిరీషని తీసుకురా! ఏవీ తోచక చస్తున్నా!' అంది

'ఏవీ తోచక కాదు! ఎక్కడా అప్పు పుట్టక చస్తోంది శకుని ముండ! - స్వగతంలో పాపారావ్.

అలాగేనండి!" జవాబు

'అమ్మా అన్నం పొంగుతోంది! రాత్రిలా పేస్టయిపోతే నాన్న తిడతాడు! లోపల నుంచి కేకలేసింది శకుంతల కూతురు

"ఇప్పుడే పెట్టేను! మరేం తొందరలేదు! గుమ్మంలోంచి కదల్లేదా కాకర పక్షి

పేస్టంటే గుర్తొచ్చింది పాపారావుకి టూత్ పేస్టూ బ్రష్షూ బేగ్‌లో పెట్టుకోవడం మర్చిపోయాడు తలుపు తాళం తీస్తుంటే అడిగింది శకుంతల

"ఏం బాబూ? ఏమైనా మర్చిపోయావా?'

'నీకెందుకూ? ఇంట్లోకి తగలడు!' విసుక్కొంటూ జవాబు చెప్పకుండా లోనికి పోయాడు పాపారావ్

దుశ్శకున దోష నివారణార్థం కాళ్లూ చేతులూ కడుగుకొన్నాడు చెక్క పోతే నమిలి మింగి మంచినీరు తాగాడు ఒక్క నిమిషం కుర్చీలో కూర్చున్నాడు పేస్టూ బ్రష్షూ బేగ్‌లో పెట్టుకొని లేచాడు ఆ అక్కుపక్షి శకుంతల యింకా వీధి గుమ్మంలో నిలబడి వుంది తలుపుకి తాళం వేసి ఆమె వైపు చూడకుండా చక చకా నడిచాడు.


★ ★ ★ ★ ★


అత్తవారింటి గుమ్మం ఎక్కాడు వీధి తలుపుకి తాటికాయంత తాళం కప్ప వేసి వుంది నీరు కారిపోయారు భుజానికి వున్న ఎయిర్ బేగ్‌ని విసురుగా కింద పడేసాడు ఆ శబ్దం విని కాబోలు! పక్క వాటాలో నున్న పంకజనయన బయటకొచ్చింది రెండు నెలల క్రితం అతను అత్తవారింటికి వెళ్లినప్పుడు ఆ వాటా కాళీగా వుండేది ఆవిడెవరో తెలీదు ఆమెను విచారించాలనుకొన్నాడు విచార వదనుడైన పాపారావ్ ఆమె అడక్కుండానే చెప్పింది

రాజమండ్రిలో వున్న ఆయన తల్లి చని పోయిందట! నిన్న సాయంత్రం టెలిగ్రాం వచ్చింది వెంటనే అందరూ రాజమండ్రి వెళ్లారు!

చావు కబురు చల్లగా చెప్పి యింట్లోకి జారుకుంది జలజాక్షి

మామగారి తల్లి రాజమండ్రిలో చిన్న కొడుకు దగ్గర వుంటోంది! ఆమె చనిపోయిందన్న మాట! అనుకొన్నాడు అశాంతి అలుముకొంది నిస్త్రాణం ఆవరించడంతో నిలువునా కూలిపోయాడు ఇప్పుడేం చేయాలి? ఆలోచనలో పడ్డాడు తన వూరు వెనక్కి వెళ్లిపోవడమా? రాజమండ్రి వెళ్లి పరామర్శించడమా? తొలి పండుగ అలా అయినందుకు మనసు ఖేదపడింది. బేగ్‌ని భుజానికి తగిలించుకుని వీధి గుమ్మం దిగాడు వీధి చివరకి వెళ్లి నిలబడ్డాడు. ఎటు వెళ్లాలో




ECtv
సాటిలేని మేటి బ్లాక్ & వైట్
స్వామ్యము లేని అసామాన్య కలర్.
Electronics Corporation of India Limited
Hyderabad-500 762

## "పాపం! పాపారావ్"

నిర్ణయించుకోలేదు.

"పండుగ రోజులు! దరమ పెబువులు! రూపాయి దరమం సెయ్యండి బాబూ!" ముష్టివాని కేక విన్పించింది. కోపంగా చికాగ్గా పక్కకి తిరిగి చూసాడు. ముగ్గురు బిచ్చగాళ్ళు పాఠశాల ప్రహరి గోడకి అనుకొని వరుసగా కూర్చున్నారు. ముందు గుడ్డలు పరచి వున్నాయి. ఆ గుడ్డల మీద చిల్లర నాణేలు పడివున్నాయి.

"రూపాయి ధర్మం కావాలా రాస్కెల్!" ప్రకాశంగానే అనేసాడు కోపంగా.

"అల్లుడుగారా! ఎప్పుడొచ్చారు బాబూ? పండక్కేనా?"

ఆ బిచ్చగాళ్ళలో బాగా వయసు మళ్ళినవాడు ఆప్యాయంగా పలకరించాడు. మర్యాద కోసం చేతిలోని బీడిని దూరంగా విసిరేసాడు. అతని పలకరింపు పాపారావ్ శరీరానికి మాలగుండాకు రాసినట్టైంది.

"ఇడియెట్! నేను నీకు అల్లుణ్ణా? జాగ్రత్తగా మాట్లాడు!" గర్జించాడు. బిచ్చగాడు భయపడలేదు నెమ్మదిగా సౌమ్యంగా అన్నాడు.

"బాబూ! పదిహేను సంవత్సరాలుగా యిక్కడే కూకొని అడుక్కొంటున్నా! ఈ ఈదే కాదు! ఈ ఈదిలో మడుసులంతా మా వారే! ఆరి కట్ట సుకాల్ని పంచుకొంటాం! అరికెలాంటి ఆపదా రాకుండా సూసుకొంటాం! అని ఆగాడు. తర్వాత రెండో వాడు చప్పడం మొదలుపెట్టాడు

"నిన్నగాక మొన్న ఓ బాబు మీలాగే సూటూ బూటూ ఏసుకొని స్కూటర్ మీద మిట్ట మద్దేన్నం వొంటి గంటప్పుడు, అదిగో! ఆ కనిపించే లాయరు గారింటి ముందాగాడు. ఇంట్లో దూరి పావు గంట పోయాక చేతిలో సంచితో తిరిగొచ్చాడు. ఆడి నడకా సూపులూ సూసాక మా కనుమానం ఏసింది అమాంతంగా మేం ముగ్గురవూ ఎళ్ళి పట్టుకొన్నాం. ఆ సంచి బంగారం వత్తువులూ, టేపు రికార్డులూ అవీ యివీ అంతా పాతిక వేలు ఖరీదు సేసే సరుకుంది."

సగర్వంగా ముగించాడు.

"ఈ ఈదిలోకి ఏ కొత్త మడిసొచ్చినా మాకు తెల్సిపోద్ది బాబూ! ఆణ్ణో కంట కనిపెడుతూ వుంటాం!" అన్నాడు మూడో వాడు.

"అయితే ఏమంటారు? నేను మీకు తెల్సా?" కసురుకొంటూ అసహనంగా అడిగాడు పాపారావ్.

"తమరు తెలీపోడవేంటి బాబూ! బెంకు కేసిరు కేశవరావుగారల్లుడుగారు కదూ! శిరిషమ్మగోర్ని తమరికే కదా యిచ్చారు!" అన్నాడు ముసిలాడు ఆప్యాయంగా.

"అవును!" అన్నాడు కాస్త తగ్గుతూ. వాడికేమైనా తెలిస్తే చెబుతాడన్న ఆశతో అన్నాడు

"వారి తల్లిగారు పోతే అంతా రాజమండ్రి వెళ్ళారుటగా! ఆ విషయం తెలీక నేనిక్కడకి వచ్చా!"

కిసుక్కున నవ్వాడు ముసలి బిచ్చగాడు ఆశ్చర్యపోయాడు పాపారావ్.

"మామయ్యగారి యిల్లు కాళీ చేసి అగ్రహారంలో మరో మంచింట్లోకెళ్ళారు మూడు వారాలైంది ఆరెళ్ళిన మూడు రోజులకి పక్క వాటాలో అయిస్కూలు పంతులమ్మగోరు దిగార్రు పంతులమ్మగోరు దిగిన వారం రోజులకి మీ మావగోరుండే వాటాలో కాలేజీ లెచ్చరరుగార్రు దిగారు. ఆ లెచ్చరరుగారి తల్లి రాయిమండ్రిలో పోయారంట! అంతా రాయిమండ్రి ఎల్లారు ఆ లెచ్చరరుగారి తాలూకా అనుకొని ఆ పంతులమ్మ మీకలా సెప్పేరు

మిష్టరి విడగొట్టాడు బిచ్చగాడు. చాలా విలువైన సమాచారం అది! ఆ సమయంలో ఆ బిచ్చగాడు ఆప్తబంధువునిలా తోచాడు పాపారావు హృదయం తేలికపడింది వాళ్ళని అనాలోచితంగా అకారణంగా తిట్టినందుకు విచారించాడు. మామగారి కొత్త యింటి అడ్రసు తెలియాలి

"ఎక్కడికి మారారన్నావ్? అగ్రహారమా? ఎవరింట్లో తెల్సా?" ఆతృతగా అడిగాడు.

తన వంతు రాగానే బిగుసుకుపోయాడా బిచ్చగాడు

"ఆ యివరాలన్నీ సెబుతాగానీ బాబూ!తవరు కొత్తల్లుగోరు! తవరి పేరుసెప్పుకొని పండుగ

పూటా పసందు సేసుకుంటాం! ఓ అయిదు రూపాయిలిప్పించండి!

మారు మాటాడకుండా నిర్లక్ష్యంగా అయిదు రూపాల నోటు గుడ్డ మిదకి విసిరాడు పాపారావ్

అగ్రహారం రెండో ఈది! మూడో లాంతరు స్థంబాని కెదురుగా వున్న సందులో నాలుగో యిల్లు! అయిదు సోల్ల అచ్యుతంగారిల్లు! అడ్రసు చెప్పాడు

వాడు చెప్పిన అంకెలు సరిగా విన్పించుకోలేదు పాపారావు ఎందుకైనా మంచిదని రిపీట్ చేసాడు

ఎవిటి? అగ్రహారం మూడో వీధిలో రెండో లైటు స్తంబాని కెదురుగా వున్న సందులో అయిదో యిల్లా?

ఎటి బాబూ! నన్ను తికమక పెట్టేసారు! మొదట సెప్పినప్పుడు సరిగా యినిపించుకోబోతే ఎలా? ఏరా! మల్లిగా ఎటి సెప్పాను? అంటూ

పక్కనే వున్న సహ బిచ్చగాణ్ణడిగాడు ముసలి బిచ్చగాడు

నాకో అయిదు రూపాయలడిమను! తకిమని సెప్పేస్తా! ఆలీసం అయితే నేను గూడా మర్సిపోతా! అసలె నా పేరు మతిమరుపు మల్లిగాడు!

తాడెక్కి కూర్చున్నాడు మల్లిగాడు

మల్లిగాడి మిద బలె కోపం వచ్చింది పాపారావుకి ఆలస్యం అయితే వాడు కూడా మర్చిపోతాడేమోనన్న బయంకూడా వేసింది చేసేది లేక మరో అయిదు రూపాయల నోటు తీసి వాడి మిదికి విసిరాడు నోటుని కళ్ళ కద్దుకుని చెప్పాడు మల్లిగాడు

జాగర్తగా ఝనండి! అగ్రహారం రెండో ఈది! మూడో లాంతరు స్థంబాని కెదురుగా వున్న సందులో నాలుగో యిల్లు! అయిదు సోల్ల అచ్యుతం బాబు గారిల్లు! రెండు మూడు నాలుగూ అయిదూ వరుసంకెలు గేపకం వుంచుకోండి బాబూ! సుళువు చెప్పాడు

* * * * *


అత్తవారింటి ముందు పాపారావు రిక్షా ఆగింది ఎదురుగా అయిదు సంవత్సరాల ఆఖరి మరదలు చిట్టి కనిపించింది రిక్షా దగ్గరకొచ్చింది రివిగా రిక్షా ధిగి మూడు రూపాయలు రిక్షా వాని కందించబోయాడు పాపారావు. వాడు తీసుకోలేదు అసమ్మతిగా చూసాడు

మూడే కదా అడిగావ్! విసుక్కోతూ విసుకొన్నాడు

తవరు అగ్రహారం ఎళ్లాలన్నారు ఇది కొత్తగ్రహారం! మరో రెండు రూపాయిలిప్పించండి! పండుగ రోజులు! దబాయించాడు కొత్తవాడు గదా అని వాడితో తగువు పెట్టుకోవటం ఇష్టం లేక మరో రెండు రూపాయలు రిక్షా సీటు మిదకి విసిరేసాడు కోపంగా

బావగారూ! అమ్మా అక్కా నాన్నగారూ తిరుపతికెళ్లారు! - పిడుగులాంటి వార్త చెప్పింది చిట్టి మరదలు పాపారావు హృదయం ముక్కెక్కలైకజీల బరువెక్కింది నవనాడులూ కృంగిపోయాయ్ అతి కష్టం మిద కూడదీసుకున్నాడు మరదలు ముందు

# ఇ·వేమన·పద్యాలు




రతిలేక ముదియు నంగన
రతికలిగిన ముదియు నశ్వరత్నము మిగులన్
సతతము భ్రాంతిని జేసిన
రతి చేమరి ముదియు నరుడు రయమున వేమ

[illegible] ఆమెను అనుసరించాడు తనకు వచ్చిన తిట్లన్ని అయిపోయేవరకూ పక్కింటి శకునపక్షి శకుంతలని తిట్టిపోసాడు గుమ్మంలో అడుగుపెట్టగానే సాదరంగా ఆహ్వానించాడు పెద్ద బావమరిది శంకరం ఏ కుశల ప్రశ్నలూ వెయకుండా ఎదురుగా నిలబడి చీకాగ్గా అడిగాడు పాపారావ్

ఎల్లుండే పండుగ కదా! ఇప్పుడర్జంటుగా తిరుపతెందుకు వెళ్లాల్సి వచ్చింది?

తిరుపతి అంటే పుణ్యక్షేత్రం తిరుపతి కాదు బావగారూ! తిరుపతి సినిమా మార్నింగ్ షోకి వెళ్లారు! మరో అరగంటలో వచ్చేస్తారు! రండి కూర్చోండి! నవ్వుతూ చెప్పాడు శంకరం

పాపారావు మనసు మరోసారి తేలికపడింది అయినా అల్లుడు కదా! బెట్టు వదల్లేదు కోపాన్ని వదల్లేదు

ఇల్లు మార్చినట్టు వుత్తరమైనా రాసారు కాదేం? నానా అవస్థలు పడ్డాను!

ఈ యింట్లోకి మారిన మర్నాడే నేనే స్వయంగా మి ఆపసు ఎడ్రస్సుకి లెటరు రాసా బావగారూ! ఇదిగో ఈ చిట్టే పోస్టులో వేసింది! ఎవే చిట్టీ! ఉత్తరం లెటరుబాక్సులో వేసావా? పక్కనే వున్న చెల్లెలు చిట్టిని ఉడిగాడు శంకరం

వెంటనే వేసానన్నయ్యా! అదిగో! ఆ లెటరు బాక్సులో నే వేసా! అంటూ చెయి చాపి ఎదురుగా లాయరుగారి గేటుకి వున్న చెక్క లెటరు బాక్సు చూపించింది ఆ లెటరు బాక్సుని చూసి ఆ యిద్దరూ ఆశ్చర్యపోయారు తర్వాత నవ్వుకున్నారు

చంపావ్‌పో! వాళ్లకి వచ్చే వుత్తరాల్ని పోస్టుమెన్ ఆ లెటరు బాక్సులో వేస్తాడు! సారి బావగారూ! ఆ లాయరుగారు కుటుంబ సమేతంగా ఉత్తర దేశ యాత్రలకి వెళ్లారు రెండు మూడు రోజుల్లో తిరిగి వస్తారు!

జరిగిందానికి క్షమాపణలు చెప్పుకున్నాడు శంకరం తెల్లబోయింది చిట్టి! హాయిగా గాలి పీల్చుకొంటూ కుర్చీలో కూలబడ్డాడు పాపారావ్ □

# హైదరాబాదు నోట్‌బుక్

## సంస్కృతం హరికధ -

డిసెంబర్ 3వ వారంలో నల్లకుంట శంకరమఠంలో జరిగిన సంస్కృతం హరికథ శ్రోతలను విశేషంగా ఆకర్షించింది హరికథకురాలు శ్రీమతి దావిపర్తి ఉమామహేశ్వరి ఈమె తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ హరికథా పాఠశాలలో శిక్షణ పొందారు ఈమె ధారాళంగా సంస్కృతంలో కుమార సంభవం హరికథ చెప్పారు కాళిదాసు కుమార సంభవంలోని శ్లోకాలనుఉదాహరిస్తూ సరళ సుందరంగా సంస్కృతగీతాలు ఆలపిస్తూ నృత్యం చేస్తూ పండితుల ప్రశంసలు కూడా పొందారు సర్వారాయ హరికథా పాఠశాలను శ్రీ బలుసు బుచ్చిసర్వారాయడు గారు స్థాపించారు ఈ పాఠశాలలో హరికథా పితామహులు ఆదిభట్ల నారాయణదాసు సంప్రదాయానుసారం హరికథ సంగీతం సంస్కృతాంధ్ర సాహిత్యాలలో బాలికలకు శిక్షణ ఇస్తున్నారు హరికథ అవధానం మూలం ఏదైనా- ప్రస్తుతం : మన సొమ్మయాయి" సంస్కృతావధానాలను సంస్కృత హరికథలను దేశమంతటా ప్రచారం చేస్తే మరొకమారు తెలుగు వారి ప్రతిభ ప్రకాశిస్తుంది

## రత్నపాపకు అవార్డు .-

ప్రస్తుతం అమెరికాలో భారతీయ నాట్య శిక్షణ పాఠశాల నిర్వహిస్తున్న రత్నపాపకు 1985 వేదాంత జగన్నాధశర్మ అవార్డును డిసెంబర్ 14వ తేదిన త్యాగరాయ గానసభలో మహారాష్ట్ర గవర్నర్ శ్రీ కోనప్రభాకరరావు అందజేశారు ఈ అవార్డు ప్రదానోత్సవాన్ని వంశీ ఆర్ట్ థియేటర్ సుబ్బరామరెడ్డి కళాక్షేత్రం త్యాగరాజ గానసభ సమిష్టిగా ఏర్పాటు చేశాయి సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు శ్రీ ప్రభాకరరావు అవార్డు అందజేస్తూ రత్నపాప అమెరికాలో కూచిపూడి నృత్యాన్ని ప్రచారం చేస్తున్నందుకు ప్రశంసించారు ఈ సందర్భంగా రత్నపాప కూచిపూడి నృత్యం ప్రదర్శించారు ప్రారంభంలో శ్రీ వంశీ రామరాజు స్వాగతం చెప్పారు

## ఇండియన్ ఫిలసాఫికల్ కాంగ్రెస్ వజ్రోత్సవం .-

భారత జాతి పాశ్చాత్యదేశాల భౌతికాభ్యుదయంతోను భౌతిక సంపత్తితోను పోటి పడుతున్న ఈ తరుణంలో తన ప్రత్యేకతను భారత ప్రజలు ఆధ్యాత్మిక శక్తిని పరిరక్షించుకొనగలదా? - అని భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి డిసెంబర్ 19వ తేదిన హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఇండియన్ ఫిలసాఫికల్ కాంగ్రెస్ వజ్రోత్సవాన్ని ప్రారంభిస్తూ భారత మేధావులను ప్రశ్నించారు మనదేశం శరవేగంతో ప్రగతి పథం వైపు వెళ్ళుతున్న ఈ తరుణంలో మనం పూర్తిగా భౌతికవాదపు పాశ్చాత్య పద్ధతిని అనుసరించాలా వైజ్ఞానిక సాంకేతికాభివృద్ధిని మానవతా దృష్టితో మేళవించి భౌతిక వాదానికి మానవతా వాదానికి మధ్య అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నించాలా అన్నవి ప్రధాన ప్రశ్నలని ఆయన అన్నారు పాశ్చాత్య దేశాలలో పారిశ్రామిక విప్లవం ఉత్పత్తికి అవసరానికి కలిగిన తారతమ్యం వల్ల ఏర్పడిన అసంతృప్తి ఫలితమని దీనికి విరుద్ధంగా భారతీయ తత్వశాస్త్రం ఆశే దు ఖాలన్నిటికి మూలం అనే గీతాప్రవచనంతో విశిష్ట సందేశాన్ని ఇస్తున్నదని ఆర్థికాభివృద్ధి అంతరంగాభివృద్ధికి దీటు కాదని భారతీయ తత్వవేత్త లందరూ ఘోషించారని ఈ కారణంగానే వలస పరిపాలనకు ముందు ప్రపంచమంతా భారతదేశాన్ని ఆర్థికంగా కొల్లగొట్టడానికి ప్రయత్నించాయని దాని వల్ల భారతదేశం వెనుకబడి నిలువ నీరులాగ ఎదుగు బొదుగూ లేక నిలిచి పోయిందని ఆయన అన్నారు కనుక మనం ఆధునిక సాంకేతిక వైజ్ఞానికాభి వృద్ధిని ఆధ్యాత్మికాభి వృద్ధితో మేళవింప జేయగలమా అన్నదే నేటి ప్రశ్న అని ఆయన అన్నారు ఆధునికాభివృద్ధికి జరిగే ప్రయత్నంలో మన వారసత్వాన్ని ఆత్మబలాన్ని మేళవింపజేయాలని ఆయన కోరారు మన వ్యక్తిత్వాన్ని పోగొట్టుకోరాదంటే ప్యాంటుకు మారు ధోవతి పైజామా కుర్తా తొడుగుకొనడం కాదని జపాన్ వారిలాగ మనం మన వ్యక్తిత్వాన్ని పరిరక్షించుకుంటూ పాశ్చాత్య దేశాలతో పోటి పడాలి - అని ఆయన అన్నారు ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు వజ్రోత్సవ సంచికను ఆవిష్కరిస్తూ భారతీయతత్వ భావన వేదకాలం నుంచి బుద్ధుడు ఆదిశంకరుడు అరవిందుడు మున్నగు వారి వరకు నిరంతరంగా కొనసాగడాన్ని వివరిస్తూ దయ కన్నా గొప్ప మతమూ మానవత్వం కన్నా గొప్ప వేదాంతమూ లేదన్నారు గవర్నర్ కుముద్‌బేన్‌జోషి వేదాంత గ్రంథ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు సమావేశానికి అధ్యక్షత వహించిన ఆచార్య కె సచ్చిదానందమూర్తి ప్రసంగిస్తూ భారతీయ వేదాంతంలోని అభ్యుదయ అవ్యతిరేకాంశాలను స్వీకరించి తక్కిన వాటిని నిరాకరించాలని అన్నారు ప్రారంభంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బి ఎస్ రామకృష్ణ ప్రధానికి ముఖ్యమంత్రికి ఇతరులకు స్వాగతం చెప్పారు

# సం[క్రాంతి చలి

తలయంటు సవరింప తల్లి పిల్వగ జూచి
అందకుండగ బాలుడవల కురికె -
పండుగు దినమైన బారెడు [ప్రొద్దెక్కు
వరకు కోమటి కొట్టు తెరవడయ్యె -
అత్తగారదలించు నను భయమ్మును మ~ల
పడకింట మసలెను పడుచుపిల్ల -
పాలేరు మేతకై పలుపులూడ్చిన గాని
పసులు కొట్టంబును బాయమయ్యె -
, పాలు పిదుకగ గృహమేది బద్దకించె -
అద్దిరా! చుట్టకుతి వృద్ధు డణచుకొనియె -
కౌతుకము పెంచు మకర సం[క్రమణ వేళ
కడిది చలి లీలలను చెప్పగా తరంబె!

-శనగన నరసింహస్వామి



గొబ్బిళ్లో గొబ్బిళ్లు
చిత్రకారిణి ' కుమారి [ద్రోణాదుల చిత్రరేఖ

చివరన వ్యవస్థాపక సంపుం కార్యదర్శి డాక్టర్ సురేశ్చంద్ర వందన సమర్పణ చేశారు ఈ కాంగ్రెస్‌లో 300 మందికి పైగా ప్రతినిదులు పాల్గొన్నారు కాంగ్రెస్ డిసెంబర్ 23 వరకు ఐదు రోజుల పాటు జరిగింది

## వేటూరివారి పీఠికలు ఆవిష్కరణ –

వేటూరి [ప్రబాకరశాస్త్రి స్మారక సంస్థ [ప్రచురించిన కామదేనువు కథ తంజావూరి ఆంధ్ర నాయకుల చరిత్ర వేటూరి వారి పీఠికలు శృంగార శ్రీనాదము అనే [గంథాలను కేంద్రమంత్రి శ్రీ పి వి నరసింహారావు డిసెంబర్ 16వ తేది ఉదయం రాజ్‌బవన్‌లో ఆవిష్కరించారు శ్రీయుతులు

# హైదరాబాద్ నోట్‌బుక్

మండలి వెంకటకృష్ణారావు డాక్టర్ పి తిరుమలరావు విదానసభ మాజీ స్పీకర్ శ్రీ ఎ ఈశ్వరరెడ్డి, డాక్టర్ వేటూరి సుందరమూర్తి (శ్రీ

[ప్రబాకరశాస్త్రిగారి జ్యేష్ఠ పుత్రుడు) శ్రీ వేటూరివారి శిష్యులు యోగివర్యులు శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు మున్నగు వారు ఈ

ఆవిష్కరణోత్సవంలో పాల్గొన్నారు ఈ [గంథాలన్నీ కీర్తిశేషులు శ్రీ వేటూరి [ప్రబాకరశాస్త్రి గారు రచించినవి సంస్థ నిర్వాహకులు ఆచార్య డాక్టర్ వేటూరి ఆనందమూర్తి [ప్రారంబంలో స్వాగతం చెబుతూ సంస్థ ఉద్దేశాలను వివరించారు

## ఉప[శ్రుతి –

తాతా తాతా ప్లాట్‌ఫారం మీద నడవండని పోలీసులు మైకులో గట్టిగా చెబుతూంటారే విన్నావా? – అనడిగాడు మనమడు ఉదయన విన్నాను – అన్నాను నడవడానికి ప్లాట్‌పారంలు ఎవీ? ఎక్కడ చూచినా గుడ్డలంగళ్లు పళ్ల దుకాణాలు – కొన్నిచోట్ల ఉచ్చులు దొడ్డి ఎలా నడవడం? – అనడిగాడు ఉదయన బాబూ! పోలీసులను మునిసిపాలిటీ వాళ్లను అడగవలసిన ప్రశ్న మీ తాత గారినడిగితే ఎలా? – అన్నారు మా సంబాషణ వింటున్న ఒకరు

–తిరుమల రామచంద్ర

రేడి. సీరియల్

# త్రివేణి

ఇచ్ఛాపురపు రామచంద్రం

(గత సంచిక తరువాయి)

## 9

వాలు కుర్చీలో కూర్చుని ఆకాశం వేపు చూస్తూ ఆలోచనలో పడ్డాడు పాపారావు ఉండి ఉండి జీవితం అతన్నిలాగ భయపెడుతూనే ఉంటుంది భవిష్యత్తు చీకటి సముద్రంలా కానవొస్తుంది అతను పిరికితనంతో - వొణికి పోతుంటాడు వొంటరిగా చాలా అనర్థాలకి భయాలకి కారణం ఆర్థిక దారిద్ర్యమే ఇప్పుడతని మనోనేత్రం ముందు తన భయంకర కొరడా ఝుళిపిస్తున్నది ఆర్థిక పరిస్థితే

పిల్లలెదుగుతున్నారు

ఇద్దరాడ పిల్లలూ మగపిల్లాడూ

ముగ్గురూ ఎదుగుతున్నారు

దరలు పెరుగుతున్నాయి

జనాబా పెరుగుతూంది

సమస్యలు పెరుగుతున్నాయి ఆడపిల్లల కట్నాలు పెరుగుతున్నాయి. పెరగనిదల్లా - తన జీతమే ఆవిడ నడుము చుట్టుకొలత కూడా బాగా పెరిగింది తన జీతం ఉద్యోగం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది వస్తువుల ధరలు నిత్యావసర వస్తువుల ధరలు - కుందేలు వేగంతో పరుగెడు తూంటే- ఆదాయం తాబేలు కంటె మెల్లగా ముందుగా సాగుతూంది ఈ గుమాస్తా బతుకు పడవలోకి మెల్ల మెల్లగా అప్పుల నీళ్ళొచ్చేస్తూ - బతుకు పడవ బరువెక్కి పోతూంది. కొంపదీసి - యిది మునిగిపోదు కద? ఎలా కాపాడుకోవాలి బతుకు పడవకి చిల్లులు పడి నీరు లోపలికొచ్చేసి మునిగి పోకుండా? తల్లి .. తను భార్య యిద్దరాడ పిల్లలు ఓ మగ పిల్లాడు బతుకు పడవ ఓవర్ లోడ్ ఐపోయిందా? ఒంటరి చేత్తో తను తెడ్డు వేయలేక పోతున్నాడా?

సినిమాకెళ్లొద్దూ నాన్నా? అంటూ వొచ్చాడు పుత్రరత్నం రామారావు ఒక్కసారి పాపారావు కళ్ళలోకి చీకటి ఆలోచనలలోకి మెరుపువొచ్చింది రామారావు - నేనూ నీ భారం మొయ్యొద్దా నాన్నా? అని అడిగినట్టే వినిపించింది పాపారావుకి ఉత్సాహం వొచ్చింది దానితో - సినిమాకి డబ్బులూ ఉపన్యాసంలాటి ఉపదేశమూ యిచ్చేశాడు ఉద్రేకంగా

మనం అదృష్టవంతులం కాము ఆస్తి-పాస్తులూ పలుకుబడులూ లేవు స్వయంకృషి మీదే సాదించుకోవాలి దీనికి తోడు మనది అగ్రకులం చదువు దగ్గర నుంచి ఉద్యోగం ప్రమోషను ఎక్కడేనా మన నెత్తి మీద మొట్టికాయలే పాత రోజులలో లాగ మేదస్సుకి పెద్ద పీట లేదు రిజర్వ్‌డ్ కులానికే కనుక మనం ఏం చెయ్యాలంటే -మామూలు ఫస్ట్‌క్లాసులు కాక - రాంక్‌లో అంటె ప్రదమడుగానో ద్వితీయుడిగానో రాగలగాలి అప్పుడే మనకేదయినా ముక్తి మోక్షమూ

నేనలాగే వొస్తున్నానుగా

ఔను అందుకే నాక్కానందంగా ఉంది నువ్వింకా బాగా చదవాలి ఇంకా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలి పిట్ కౌస్ చాలదు మనకి బెస్ట్ కావాలి కష్టపడి చదువు మంచి మార్కులు తెచ్చుకో ఉద్యోగం మంచి ఉద్యోగం వొచ్చిందో నువ్వు సుఖపడతావు మమ్మల్ని సుఖపెడతావు

అలాగే అని - సినిమాకి వెళ్లిపోయాడు రామారావు పాపారావు కొడుకు గురించి ఆలోచిస్తూ ఉండిపోయాడు వాడు తన ఆశాకిరణం తెలివయినవాడు వీడే తననీ కుటుంబాన్నీ ఉద్ధరించాలి తనలాగా గుమాస్తా కాకుండా ఏ గెజిటెడాఫీసరో కావాలి పవరు డబ్బు పుష్కళంగా లబించే మంచి జాబ్ దొరకాలి ఇంటి పరిస్థితులేమి బాగుండలేవు ధరలు పెరిగిపోతూ జీతాలు పెరక్క పోవడంవల్ల - యిల్లు నానాటికి తీసికట్టు నాగంబొట్టు అన్నట్టుంది వీడు తొందరగా చదువు పూర్తి చేసి మంచి ఉద్యోగంలో చేరితే తప్ప తమ కష్టాలు గట్టెక్కవు ఆ మంచి రోజు ఎప్పుడు వొస్తుందో లెక్కలు వేసుకో-సాగాడు

వెంకటేశ్వరరావూ లెక్కలు వేసు-కుంటున్నాడు కొడుకెప్పుడు సంపాదిస్తాడా అని కాక తను యింకా అతని కోసం అతని భవిష్యత్తు కోసం అతని సుఖాల కోసం ఏమేమి సిద్ధం చేసి ఉంచాలా సిద్దం చేయగలడా అని

డబ్బు! పుష్కళంగా ఉంది అవసరం లేనంత ఉంది కాలు మీద వేసుకుని కూర్చుని తిన్నా మూడు నాలుగు తరాలకు సరిపోతుంది - యిప్పటికి ఉన్నదే కూర్చుని తింటే కొండలు కరిగిపోతాయేమో కాని (నవ్వొచ్చిందతనికి కొండలూ బండలూ ఎవరు తింటారు?) తన ఆస్తి మాత్రం కరగదు వడ్డీల రూపంలో డివిడెండ్ల రూపంలో అది అలా పిల్లల్ని పెడుతూనే ఉంటుంది పెరుగుతూనే ఉంటుంది. ఆస్తి గురించి ఆలోచించనక్కరలేదు మనిషికి యింకేం కావాలి డబ్బు కాక? తన నిఖిల్ సుఖపడేందుకు - డబ్బు కాక యింకేం సంపాదించాలి తను?

ఆఁ అదికారం డబ్బుతో అధికారాన్ని సంపాదించలేమని కాదు అధికారం - డబ్బుకి దాసోహమే కాని . మనిషికి అధికారం కూడా గొప్పతనమే అలంకారమే అది ఉండాలి అధికారం ఎక్కడుంది?ఉద్యోగంలో నా? ఉద్యోగంలో ఉండే అధికారాలు స్వల్పమే నిజమయిన అధికారం - రాజకీయ నాయకులలో ఉంది ఔను ఐ ఏ యస్ ఆఫీసరయినా మంత్రిగారికి జో హుకుమ్ ప్రధానమంత్రిని మించిన అధికారెవరు? అందుచేత

**జరిగిన కథ–4** లేబర్ కాలనీలోని సింహాచలం భార్యకి ఖరీదైన మెటర్నటీ నర్సింగ్ హోమ్‌లో వెంకటేశ్వరరావు శ్రీమతికి, చిన్న అద్దె ఇంట్లోని పాపారావు భార్యకీ పుత్రులే జన్మించేరు వాళ్ల ముగ్గురి పేర్లు నిఖిల్ రామారావ్ ఎంకటేసు నిఖిల్ రెసిడెన్షియల్ స్కూల్లో రామారావు మామూలు బడిలో చేరారు ఎంకటేసు బ్రతుకు బడిలో పాఠాలు అభ్యసిస్తున్నాడు రెండున్నరేళ్ళు గడిచిపోయాయి నిఖిల్, రామారావు తమ తమ స్కూళ్ళలో చదువుకుంటున్నారు ఎంకటేసు కంపెనీలో పనికి చేరాడు నిఖిల్‌కి క్రీడలంటే ఆసక్తి ఎక్కువ. రామారావు మంచి మార్కులతో క్లాసులో ప్రథముడిగా ఉంటున్నాడు. కంపెనీలో పో రప్రమాదానికి గురైన శంకరం శరీరం చూసి భయపడిన ఎంకటేసుకి జ్వరం వచ్చింది

అదికారం రాజకియ నాయకులలో నే ఉంది కనుక తను రాజకియ నాయకుడు కావాలి మినిస్టరో కనీసం ఎమ్మెల్యేనో తను కొంచెం డబ్బు వెదజల్లి రంగంలోకి దిగాలే కాని ఎమ్మెల్యే అవడానికేం కష్టం? ఇప్పటికీ తనకి రాజకియ నాయకులతో తక్కువ పరిచయాలూ స్నేహాలూ లేవు తను రాజకీయాల లోకి దిగాలి మంత్రిగారబ్బాయనో ఎమ్మెల్యే గారబ్బాయనో అంటే నిఖిల్‌కెంత గొప్ప! తన నిఖిల్ కోసం తను కనీసం ఎమ్మెల్యే అయినా కావాలి తను తలుచుకోవాలి కాని ఎమ్మెల్యే కావడం ఎంత సేపు?

నవ్వుకున్నాడు వెంకటేశ్వరరావు

★ ★ ★ ★ ★

సింహాచలమూ నవ్వుకున్నాడు నాటు సారా తాగుతూ ఎంకటేసుని మెల్లగా బుట్టలో వేశాడు మరి వాడికి కూలి పెరిగిందట అగ్గిపెట్టెలు తయారి న్నుంచి అగ్గి పుల్లలకి మందు పూసె పనిలోకి బదిలీ చేశారట అందుకని - రోజుకి నాలుగు నుంచి నాలుగున్నర యిస్తారుట రోజూ

చూశావా! ఎని గురించి అదన్నావు యిదన్నావు పన్లోకి పోననేవాడివి కష్టపడి పన్చెయ్యరా వృద్ధిలోకొస్తావంటె నా మాటలు చేదనిపించాయి నీ కప్పుడు కష్టానికి పలం కనిపించిందా? రోజు కర్ద రూపాయ పెరిగిందంటె సామాన్యమేమిటి? నాకె మిగలదు రిక్షా అద్దె పోను అంత ఇంకా బాగా కష్టపడి పన్చేశావో యింకా పెంచుతారు నీ కూలి కంపెనివోళ్ళు అప్పుడు మారాజులా మరి యిదిగా బతకొచ్చు

వాడు నిజమే అనుకొన్నాడు అలాగే అయ్యా!

పెద్దోళ్ల మాట సద్దెన్నం మూట తండ్రి మాటంటె దేముడి మాటె

మరయ్యా నసుగుతున్నాడు వాడు

ఏటి? దిమాగా అడిగాడు గుంటడికో జవాబు చెప్పలేమా అని



మరేటి లేదు నువ్వు కష్టపడి పన్జెయ్యవటగా? అదేలె - పన్జెయ్యడ(వంటె రిచ్చా బండి తొక్కడం

ఎవరు సెప్పేర్నికు? గతుక్కుమన్నాడు సింహాచలం

ఎవరో ఏటి రోజూ అమ్మ నిన్ను తిడతానే ఉంటదిగా తిన్నగా సంపాదించవనీ సంపాదించినదంతా తాగేస్తావనీ

మి యమ్మ ఆడది ఆడోళ్ళలాగే మాట్లాడుతారు నడ్మిరగదన్నె వాడు లేకపోతే ఆడదానికి తృప్తుండదు మగాడెంత రెక్కలు ముక్కలు చేసుకున్నా ఎంత సంపాదించి పోస్తున్నా ఒరే యెంకటేసూ నేనిప్పుడు చెప్పినా నువ్వు నమ్మవ్ నమ్మలేవు రేపు నీ మెడకో గుదిబండ అదేలే ఆడది తగులుకున్నాక నా మాటలు నీకే అరద(వౌతాయి

పో అయ్యా సిగ్గుపడిపోయాడు గుంటడు పెళ్ళాసు అనగానే

ఓసోసి ఈ సిగ్గంతా యిప్పుడే మర్నాలుగేళ్ళు పోనీ లోక(వంతా ఆడదానిలాగే అనిపిస్తుంది ప్రపంచకమంతా ఆడదాని పైట కొంగే అనిపిస్తాది నవ్వాడు సింహాచలం ఎంకటేసు యిక అక్కడుండలేక తుర్రుమని పారిపోయాడు బతుకుజీవుడా అనుకొని ఊపిరి పీల్చుకున్నాడు సింహాచలం గుంటిదవకి అన్నీ తెలిసిపోతున్నయి ఇంకిడితో తను జాగ్రత్తగా ఉండాల లేకపోతే సిక్కొచ్చిపడేలా ఉంది ఏటి తను పడవలసిన జాగర్త? తాక్కుండా ఉండడమా? తన తరంకాదు పగలంతా బండేసి - సాయంతరమయ్యేసరికి వొళ్ళు పులిసి పోతుంది ఆ తాగుడు లేకుండా యింటికొచ్చి తొంగుంటె మరి పొద్దుట లేవక్కర్లేదు ఎక్కడి కీళ్ళక్కడ పట్టేస్తాయి గుంటిదవ వాడికేం తెలుసు? పిల్ల కాకికేటి తెలుస్తది ఉండేలు దెబ్బ? రిచ్చా లాగడ(వంటె తమాసకాలు కాదు నీడపట్టున కూకొని పుల్లలు పెట్టిల్లో పెట్టడ(వూ పుల్లలకి మందు రాయడ(వూ కాదు రిచ్చా లాగడ(వంటె మజాకాలు కాదు మనసుని చంపుకోవాల మనిషిని సవారి ఎక్కించుకుని మనిషి లాగడమంటె - ఎంత నామోషి! మనసున్న మనిషెలా చెయ్యగలడంత నీచప్పని? రిచ్చా లాగటమంటె వొళ్ళు గుల్ల చేసుకోవాల ఒక్క మనిషి యిద్దరేసి మనుషుల్ని సామానుల్నీ పరుగెత్తించి తీసుకెళ్లాలంటె కండలు కరిగిపోకేమౌతాయి! వొళ్ళు గుల్లవకేటవుద్ది? వొంట్లో బిగుంటె పట్నేదు తరవాత తాగకపోతే బండి నీడవలేడు ఇదంతా ఏటి తెలుస్తది కుర్రెదవకి? ఆడు సుకం మరిగి పోయాడు ఫ్యాక్టరి దరమమా అని కష్టమంటె ఏటో ఎలాగుంటదో తెలియట్లేదు తను సంపాదించుకున్నదీ తన కష్టమే తాను తాగుతున్నాడు కానీ ఆడి సంపాదన ముట్టుకోడం లేదుగా?

ఇదంతా పన్లో పనిగా ఆడికి చెప్పేస్తే బాగుండిపోను కాని అదెదో సందర్భం వొచ్చినట్టే వొచ్చి జారిపోయింది పోన్లే కుర్రెదవ ఆడికివన్నీ ఎందుకు నూరిపొయ్యడం? ఏదో ఆడి మానానాడు సుకంగానే సంపాదించుకుంటున్నాడు పూర్వజలమలో పెట్టి పుట్టాడేమో పది కాలాలకి ఆడలాగే అయిగానే సంపాదించుకోవాల

# తెలవార ఈ కాంతి

తెలి మంచు వసనాల
తెరల సందుల లోన
రాణి వాసము మించు
రమణి యనగ

తెలి ముగ్గు ముంగిళ్ళ
చిత్ర వేదిక పైని
లలి పాద మంజరుల
రాణి యనగ

మంచు చినుకుల తడిసి
సొగసు కిల్లడలోన
బంతి చేమంతి దాల్చిన
ముగ్ధ యనగ

పైరు పచ్చగ నవ్వ
నాగేటి చాలులో
పంట సిరి గంపతో
ప్రౌఢ యనగ

పరువాల పలివాటు
చిరుగాలి కదలికల
చిగురు చిత్తులతో
కదిలి ననగ

పరువంపు దరువులే మొర వైచి కొనినట్లు
సవితాంశు మాలికల సరిగమలు పలికించి
తెలుగు వాకిట నిల్చి తలుపులే తట్టినది
తెలవార ఈ కాంతి శబల సంక్రాంతి

-సాంధ్యశ్రీ

గాలి యాస్తుంటె వొంటికి సుకం కొడుకు సంపాదించుకుంటుంటెనే తండ్రికి సుకం పది కాలాలకి యిలాగే సాగిపోవాలి దేముడా! నన్నూ నా కొడుకునీ సల్లగా సూడు నా సారాని చికుల్ని చల్లగా చూడు నేనేటి మేడలడగలేదు ముడులూ మాన్యాలూ అడగలేదు మేడలూ పొలాలూ అడగలేదు సాయంతరమయ్యేసరికి సారా చుక్కడుగుతున్నాను అంతేకదా ఈపాటి సెయ్యకపోతే నువ్వు దేవుడి వుండేటి నాబం? ఆం నా మొరిన్నావు గద సాలు నవ్వుకున్నాడు సింహాచలం కాని అతనికి తెలీదు రోజు లారి ఎక్కేటప్పుడు ఎంకటేసు దేముడికి దణ్ణపెట్టుకుంటున్నాడు ఏ ప్రమాదమూ జరగకుండా చూడమనీ కంపెనీ నుంచి ప్రాణాలతో బయటపడెయ్యమనీ ప్రార్థిస్తున్నాడు వాడు చిన్నవాడు బతుకు బరువుతో బితుకు బితుకుమంటూ రోజులు లెక్కెట్టుకుంటూ దిన దినగండంగా బతుకుతున్నాడు!

## 10

కాలం గడుస్తోంది

ఎలక్షన్లు వొస్తున్నాయి పోతున్నాయి

కొత్త పార్టీలు పుడుతున్నాయి మాడి పోతున్నాయి

రాజకీయ నాయకులు పార్టీలు మారుతున్నారు పదవుల కోసం

ప్రతి ఎన్నికలకీ రాజకీయ నాయకులు -సామాన్య ప్రజకి తియ్యని మాటలతోనూ అందమయిన స్లోగన్లతోనూ అబ[illegible]లతోనూ కమ్మని కలలతోనూ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ మాటల మూటలతోనూ నోట్ల కట్టలతోనూ సారా పీపాలతోనూ పొట్టేలు మాంసంతోనో- ఓట్లు నొల్లుకుని గద్దె ఎక్కి పదవుల నందుకుంటూనే ఉన్నారు

గొప్పవాళ్లింకా గొప్పవాళ్లవుతున్నారు దనికులు మరి ధనవంతులౌతున్నారు సామాన్యులు దిగజారుతున్నారు కింధకి నెట్టివేయబడుతున్నారు పేదవాళ్ళు మరింత బీదవాళ్లవుతున్నారు జనాబా నిరుద్యోగం పెరుగుతున్నాయి ప్రగతి - టెలివిజన్లలోనూ పేపరు ప్రకటనలలోనూ రేడియోలలోనే తప్ప ప్రజలలోకి మాత్రం రావడంలేదు సమసమాజం - ఉపన్యాసాలలోనే తప్ప - అందని చందమామగానే మిగిలింది నిజాని కది మునపటికంటే ఎత్తుకిపోయిందేమో

బాష పేరిట మతం పేరిట కులం పేరిట - మనుషులు ఒకరినొకరు పొడుచుకు చంపుకోడం - పరిపాటయిపోయింది దేశంలో తరచుగా అశాంతి అలజడి వొస్తున్న మార్పులు - మధ్యతరగతికి ప్రాణ సంకటంగానూ ధనవంతులకి అనుకూలంగానూ మాత్రమే వొస్తున్నాయి నిజంగా దీనజనోద్ధరణ గగనమై పోయింది

ఆ దీపావళికి ఫ్యాక్టరివాళ్ళిచ్చిన మతాబా సామగ్రిని పెద్ద పెట్టిలో పెట్టుకుని వొచ్చాడు ఎంకటేసు మతాబులు కాకరపువ్వొత్తులు విష్ణుచక్రాలు టపాసులు, అగ్గిపెట్టెలు అటంబాంబులు టెలిఫోన్లు ఎన్నెన్నో ఎన్నెన్ని రకాలో

సింహాచలం విసుక్కున్నాడు ఎందుకి చెత్త? ఇంతకంటె డబ్బులిచ్చేస్తే బాగుండేది ఎవరు తగలెడతారివన్నీ రాత్రి కూర్చుని? చుట్టూ

కేవలం అసలైన
**జిందాతిలిస్మాత్**
మాత్రమే తన
అల్యూమినియం
మూతపైగల
సీలుపై ఈగుర్తు
కలిగివుంటుంది.

# నకిలీ మందులు మీకు ప్రాణాపాయం కలిగించవచ్చు




నకిలీ జిందాతిలిస్మాత్
తయారుచేస్తున్న
వారిగురించి మాకు
ఆచూకీ తెలిపే
వినియోగదారులకు
డీలర్లకు మంచి
బహుమతి
ఇవ్వబడుతుంది.

కార్ఖానా
జిందాతిలిస్మాత్
అంబర్‌పేట్,
హైదరాబాద్-500013

గుడిసెలు పెట్టించేటయినా గొప్ప ప్రమాదం అని పైకని యిటుక బయలు తబ్బులిచ్చేస్తే ఏ కోడి కూరో చేపల పులుసో పొంతుకు తినేవాళ్ళం కదా అనుకున్నాడు మనసులో

టపాకాయల సరదా మించిపోయింది వెంకటేసు వయసు ఒక్కసారి వాటి వేపు చూశాడు తండ్రి మాటలు విన్నాడు చెల్లినీ తమ్ముళ్ళని పిలిచి కొన్ని అగ్గిపెట్టెలూ కాకరపువ్వొత్తులూ అందించాడు మిగిలినవన్నీ చుట్టుప్రక్కల గుడిసెల్లోని పిల్లలని పిలిచి పంచేశాడు వాళ్ళు పరమానందభరితులై కేకలు వేసుకుంటూ వాటిని పట్టుకుని పరుగెత్తి పోతూంటె వెర్రివాడిలా నవ్వుకున్నాడు వాళ్ళ మీద జాలిపడుతూ

రాత్రి తొమ్మిది దాటుతుంటె రామారావు జాలిపడుతున్నాడు తండ్రి మీద

పాపారావు తెగ విసుక్కుంటున్నాడు వెధవ గోల చెవులు బద్దలౌతున్నాయి అర్థం పర్థం లేది ఎంతక్కా డబ్బుని కాల్చుకోడమూ పేల్చుకోడమూ బుద్ధి లేకపోతే సరి అసలు దీపావళంటె దీపాల సమూహమని అర్థం చేతనయితే యిల్లంతా దీపాలు పెట్టుకోవాలి లేకపోతే చేతకాదని నోరు మూసుకొని పడుండాలి అంతేకాని యీ గోలేమిటి ఎవరికి ఏమీ తోచకుండా దీపావళి వొస్తుందంటె చాలు నెల ముందు నుంచి మొదలు నెల దాటే వరకూ టపాకాయలే

## త్రివేణి

అసలు సంగతేమిటంటె చుట్టుప్రక్కల యిళ్ళ నిండా దీపావళి సందడి బ్రహ్మాండంగా సాగుతూంటె అతనిల్లు వొక్కటి మాత్రం ఏ సందడి లేకుండా వెలా వెలా పోతూంది నిజానికి పాపారావుకి దీపావళంటె పిల్లలకంటె కూడాసరదా ఈ యేడు మాత్రం చేతిలో డబ్బు లేకపోయింది సమయానికి పైగా ధరలు విపరీతంగా పెరిగిపోయి వంద రూపాయలు పట్టుకుని బాణాసంచా బజారుకెడితే సంచీడు సామానుకూడా రావడం లేదు అంచేత ఏవీ కొనలేకపోయాడు అదొక బాధయితే చుట్టుపక్కల వాళ్ళు మనంగా అట్టహాసంగా జరిపేసుకుంటున్నారు దొంగ బాధ కంటె లింగ బాధెక్కువని . యిరుగు పొరుగులతో పోల్చి చూసుకోడంతో - మరి మంటగా ఉందా మధ్యతరగతి మానవుడికి

అదే సమయంలో

పులిమీద పుట్రలాగ ఆకాశంలో తెల్లని మెరుపు మిరుమిట్లు గొల్పేలా ఇళ్ళల్లోంచి అందరూ బయటకు వొచ్చి చూడసాగారు

ఒక మెరుపు తరువాత మరో మెరుపు రంగు రంగుల మెరుపులు ఒకదాని వెంట ఒకటి అంతా ఆకాశం వైపే చూస్తూ ఆశ్చర్యపోతున్నారు

విమానం లాటిది రాకెట్ ఆకాశంలో కి మెల్లగా తేలిపోతోంది దానిలోంచి రంగు రంగుల మెరుపులు వొస్తున్నయ్ పది నిమిషాల పైగా ఆ రంగు మెరుపులు అనంతరం

ఒక్కసారందరూ అదిరిపడ్డారు పిడుగుల కంటె దారుణమైన శబ్దం ఆకాశం పగిలినట్లు కొండలు పేలినట్లు ఒక్క శబ్దమూ కాదు ఒక్కసారి కాదు శబ్ద పరంపర

చిన్న పిల్లలు రాగాలంకించుకున్నారు ధ్వనులకి భయపడి వృద్ధులూ గుండె దడలవాళ్ళూ బలహీనులూ వేళ్ళతో చెవులు మూసుకున్నారు కళ్ళు గట్టిగా మూసుకుని భూకంపం వొచ్చేస్తుందేమో అన్న భయం కలుగుతోంది కొందరికి అంత గట్టిగా ఉన్నాయి ఆకాశంలో పేలుళ్ళు రంగుల మెరుపులు ఫేలుళ్ళు ఉక్కిరిబిక్కిరి చేస్తూ గుండెలదర గొడుతూ పావు గంటకి మెరుపులూ ఉరుముల్లాటి శబ్దాలూ పిడుగుల్లాంటి పేలుళ్ళూ ఆగాయి జనం తెరిపిన పడ్డారు

విత్తంకొద్దీ వైభవం చిత్తంకొద్దీ చిన్నెలూ అని ఊరికె అనలేదు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావుగారు మంచి ప్రజాసేవే చేశారు అన్నాడు పాపారావు

ప్రజా సేవేమిటి? అమాయకంగా అడిగాడు రామారావు

తన దీపావళి ఆనందాన్ని తనొక్కడే కా

# 'త్రివేణి' సీరియల్ రచయిత పేరు కనుక్కున్న పాఠకులు

## రచనలో వేగం, సామాజిక స్పృహ

ఈ రచన రచయిత శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రముగారు అని నా అభిప్రాయము కారణము ఏమనగా ఆయన రచనలో ఒకవిధమైన



శైలి, మంచి ప్రబోధము చేసేవిగా ఉంచటమే. ఇంకా ఈయన రచనలో మంచి వేగము కలిగి యుండటమే ముఖ్యకారణము. ఈయన నా అభిమాన రచయిత అందుచే ఈయన ఏ శైలిలో వ్రాసినా నేను గుర్తుపట్టగలను. నా యొక్క అభిప్రాయము రామచంద్రముగారే ఈ రచయిత అని. ఈయనవి ఇదివరకటి 'మృత్యోర్మ అమృతంగమయ' వచ్చిరాని వయస్సు' ఇలాంటివి ఈయన రచనలతో మచ్చుతునకలు. ప్రస్తుతము ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక వారిచే "పలుకే బంగారమయే సీరియలే గాకుండా నా అభిమాన పత్రికలో ఈయనగారి సీరియలే 3వ 'త్రివేణి' అని నా అభిప్రాయము

— వేదులి శ్యామలాదేవి, శ్రీకాకుళం

## తనదైన ధోరణి – ఆదర్శం

ప్రతి రచయిత తనదంటూ ఓ ప్రత్యేక శైలి ఆయనదంటూ ఓ వాదన ప్రతి రచనలోనూ ప్రతిబింబింప చేయటం అనేది ఆయా రచయితల ప్రత్యేకత అలాగే త్రివేణి సీరియల్ రచయిత తనదైన బాణీ అనగా నాటకీయత చూపించడం స్పీడుగా సీను నడిపించటం సీరియల్ రెండవవారం స్పష్టమవుతోంది ఇంచుమించుగా ప్రతి రచనలోనూ ఫిలసాఫికల్ టచ్‌ని కనబరచడం తనదైన ఓ ధోరణిగా ఎంచుకుని పాఠకులకు పిల్లినంత వరకూ జీవితం సంఘ జీవనం, జననం, మరణం వంటి వేదాంత తాత్విక విషయాల పట్ల చక్కని అవగాహన కలిగించేలా సున్నితమైన భాషలో వ్రాయటానికి ప్రయత్నించే వ్యక్తి త్రివేణి రచయిత తనదైన ధోరణిలోనే రచన చేయడం ఓ ఆదర్శంగా ఎంచుకున్న ఈ రచయిత శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రం గారని సాభిమానంగా తెలియజేస్తున్నాను

–రాంపల్లి వెంకటసత్యనాగశాయి, విజయవాడ

## శైలి, కథాగమనం

త్రివేణి సీరియల్ రచయిత ఇచ్ఛాపురపు రామచంద్రంగారు రచనను చదివి రచయిత పేరును గుర్తించటం చాల కష్టం

శైలి భావాలను వెలిబుచ్చే విధానం కథాగమనంను బట్టి రచయిత పేరును



గుర్తించటం చాల తేలిక. గతంలో రచయిత వ్రాసిన నవలలు, కథలు చదివిన వారు, అతని రచనల మీద పూర్తి అవగాహన వున్న వారు– రచయిత పేరును గుర్తించవచ్చు. కాలక్షేపానికి నవలలు చదివే వారు, ఎన్ని నవలలు చదివినా శైలిని గుర్తించలేరు. శైలి, శిల్పం గురించి ఆలోచించే వారు, రచయిత భావాలను ఎలా వెలిబుచ్చారు – అని గమనించేవారు, కొద్దిమంది వుంటారు. అలాంటి వాళ్ళు రచయిత వ్రాసిన నాలుగు వాక్యలను చదవి కూడా రచయితను గుర్తించగలరు. అలాంటి వాళ్ళు అరుదుగా వుంటారు.

–ఎస్. కె. కరిముల్లా, మచిలీపట్నం

---

ప్రజలందరికి పంచాడుగా

అన్నట్టు వాళ్ల నిఖిల్ కూడా నా యీడు వాడె నాలాగె ఇంటర్ ఫస్టియర్ ఎం పి సి గ్రూపె

ఓహో! ఐతే ఏమిటన్నట్లు చూశాడు పాపారావు

ఏమి లేదన్నట్లు మౌనంగా ఉండిపోయాడు రామారావు

భోజనానికి పిలుపు రాగా - యిద్దరూలో పలికి వెళ్లారు

## 11

ఐ లవ్ యు నిఖిల్ - అందా పదహారేళ్లమ్మాయి

నిఖిల్ ఒక్క క్షణం సిగ్గుపడిపోయాడు అంతలోనే తేరుకొని - ఆమెను చూశాడు చాలా అందంగా ఉందామె దొరల అమ్మాయిలా గోధుమ రంగులో ఉందామె శరీరం బాబ్డ్ హెయిర్ నీలి కళ్ళు స్కర్ట్, బ్లౌస్ వేసుకుంది ఆమె కాళ్ళు మోకాళ్ల దిగువ నుంచి నగ్నంగా నున్నగా దంతంలా మెరుస్తున్నాయి లిప్‌స్టిక్ వేసుకున్న ఆమె పెదవులు ఆకర్షణీయంగా ఊరిస్తున్నాయి సన్నంగా కాని, ఆరోగ్యంగా చురుగ్గా ఉందామె

సాయంత్రం

ఎండ బంగారు రంగులో ఉంది

ఆ గార్డెన్‌లో అతనూ ఆమె తప్ప ఎవరూ లేరు

ఒక్కసారతను - చుట్టూ చూశాడు ఎవరూ లేరు ఏకాంతం

ఐ లైక్ యు లతీ! అన్నాడు ఆమె చేయందుకుని

థాంక్యూ నవ్విందామె స్నిగ్ధంగా ఆమె మందహాసం అతని మీద మత్తు జల్లింది అంతే అతనామెను దగ్గరగా తీసుకున్నాడు గట్టిగా కౌగలించుకుని - ఆమె పెదవుల మీద ముద్దు పెట్టేసుకున్నాడు తమకంతో ఆమె కూడా అతని మెడ చుట్టూ చేతులు వేసి అల్లుకుపోయింది

వెచ్చ రాని యవ్వనంతో -

వెచ్చిన అవకాశం

అక్కడ - కాలం స్తంభించింది కొన్ని నిముషాలు

అంతలో - వాళ్ళు తేరుకున్నారు తన తొందరపాటుని గ్రహించినట్లు నిఖిల్ - సారి చెప్పాడామెకు

నో రిగ్రెట్స్ అయినా ఏం జరిగిందని? తేలిగ్గా అందామె

థాంక్యూ నవ్వాడతను రిలీఫ్‌గా

రేపు - ఎక్కడికి వెళ్దాం పస్ట్ షో వెయ్ షల్ ఎంజాయ్

ఏం?

ఓకె

నేను పర్మిషన్ తీసుకొస్తాను రేపు మరచిపోకు ఏం?

రైట్ అన్నాడతను ఆమె చెయి నొక్కి వొదులుతూ

గుడీవినింగ్

స్వీట్ నైట్

ఇద్దరూ విడిపోయారు

లలిత వెళ్లిపోయాకే కాని జ్ఞాపకం రాలేదు నిఖిల్‌కి అన్నట్టు రేపు తను మేరికి అపాయింట్ మెంటిచ్చాడు ఆమె బర్త్‌డే అట పార్టీకి రమ్మంది యీవెనింగ్ తను అలాగే అన్నాడు నిన్న అలాగ ఆమె తనని అడ్వాన్స్‌గా రిజర్వు చేసుకుంది ఇప్పుడెలాగ? మిస్సయితే - లలి బాధపడుతుందేమో?

నిఖిల్ తనని తాను తిట్టుకున్నాడు తనకి మతిమరపేమిటి? కొంచెం జాగ్రత్తగా ఉండొద్దూ? తను మాత్రం ఏం చెయగలడు అమ్మాయిలు ఒకరూ యిద్దరూ కాదు ఎక్కువమంది ఫ్రండ్స్ దీనితో కంగారుగా ఉంది అపాయింట్‌మెంట్లు అడ్జస్టు చెయిలేకపోతున్నాడు

మేరి మాధురి వినీత సుహాసిని లత

వీళ్లంతా తనని ప్రేమిస్తున్నవారే ఎవరిని కాదనేందుకు వీలులేదు నిజంగా - తను - వీళ్లలో ఎవరిని ప్రేమిస్తున్నాడు?

చాలాసేపు చాలా తీవ్రంగా ఆలోచించాడు ఆత్మ పరిశీలన గావించుకున్నాడు అప్పటికి నిగ్గు తేలింది నిజమయిన నిజం

అతను - ఎవరిని ప్రేమించడంలేదు వీళ్లందరితోనూ అందమైన స్నేహం సరదాగా కాలక్షేపం చెయ్యడానికి సాయంత్రాలు సుందరంగా గడపడానికి ఒంటరిగా ఉండకుండా కంపెనీని ఎంజాయ్ చేసేందుకు మాత్రమే యీ ప్రేమలు తను - వెంకటేశ్వరరావ్ గారబ్బాయి ఎమ్మెల్యే గారబ్బాయి! లవ్ యీజ్ గేమ్ దట్సాల్ ఆట ఐపోయాక ప్లే గ్రౌండుని మరిచిపోయినట్లే లవ్‌ని మరచిపోవాలి ఆట ఆడుతున్నంత సేపూ సరదా ఆట- రొటీన్‌లో ఒక భాగం అంతే తప్ప అదే జీవితమూ కాదు శాశ్వతమూ కాదు ఇందులో తన తప్పు ఏమిలేదు మంచి స్పోర్ట్స్‌మాన్ అనో, చార్మింగ్ పర్సనాలిటీ అనో ఎందుకో ఏకందుకు అమ్మాయిలే తన వెంట పడుతున్నారు స్నేహం చేసుకుంటున్నారు తనేం చెయ్యగలడు?

(ఇంకా ఉంది)

# కర్మసన్యాసయోగం



అరిపిరాల సువర్ణ

"శ్రీ రామ రామేతి రమే రామే మనొరమే సహస్ర నామతుల్యం శ్రీరామ నామ వరాననే అంటూ పూజా గృహంలో నుంచి పొద్దున్నే భగవంతుని స్తుతిస్తూ పాడే శివరాముడి కంఠంలోని గాన మాధుర్యంలోని తియ్యదనం ఆ గృహమంతా వ్యాపిస్తోంది

వంటింట్లో కాత్యాయినమ్మ నేతిలో జీడిపప్పు బంగారు వన్నెలో వేయించి అంతకు ముందే చేసి పొయ్యి మిద నుంచి దించి పెట్టిన చక్రపొంగలిలో వేసి కలుపుతూ వాడి పూజ అయిపోవచ్చిందల్లే వుందే అనుకుంటూ నైవేద్యం గిన్నెను పూజా గృహంలోకి తీసికెడుతోంది హాలుతో కూర్చుని పేపరు చూస్తున్న నటరాజశాస్త్రి భార్య నైవేద్యాన్ని తీసికెళ్లడం చూసి పేపరు నాలుగుగా మడిచి టేబులు మిద పడేసి సోఫాలో నుంచి లేచి భార్య వెనకాలే పూజా మందిరంలోకి వెడుతున్నాడు

మేడ మిది వరండాలో వ్యాయామం చేస్తూన్న పణి చెయ్యడం ఆపి ఒంటికి పట్టిన చెమటలను తుండు గుడ్డతో తుడుచుకుంటూ కిందికి దిగి వచ్చి బాత్ రూమ్‌లోకి వెళ్లాడు స్నానం చేసేందుకు పణి స్నానం చేసి దొవతి కట్టుకుని అతను పూజా మందిరంలోకి వచ్చేసరికి శివరాముడు దేముడికి కర్పూర హారతి ఇచ్చి కర చరణ కృతంవా, కర్మ వాక్కాయ జంవా, మాన సంహాపరాదం అంటూ పాడే కొడుకు కంఠంతో కాత్యాయనమ్మ తన గొంతు కలుపుతుంది

అది ఆ ఇంట పొద్దున్నె జరిగే కార్యక్రమం

కాత్యాయనమ్మ తన కంట నీరు బయటకు రానీయకుండా నైవేద్యం పెట్టిన చక్రపొంగలి గిన్నెను తిసుకొచ్చి డైనింగ్ హాలులోని డైనింగ్ టేబులు మిద పెట్టింది భార్య కంట తడి చూసిన నటరాజ శాస్త్రి ఆమెను ఓదార్చుతున్నట్టుగా ఆమె భుజం మిద చెయ్యి వేసారు ఆమె ప్లేటులో వేసిచ్చిన ప్రసాదాన్ని తిసుకుని హాలులోకి వచ్చి సోఫాలో కూర్చుని నైవేద్యాన్ని కళ్ళ కద్దుకుని తింటున్నారు

అద్దం ముందర నిల్చుని తల దువ్వుకుంటున్న పణి దువ్వుకోడం అయిపోగానే తను తల్లి దగ్గర నుంచి ప్రసాదం తెచ్చుకుని హాలులోకి వచ్చి తండ్రి పక్కనే కూర్చుంటూ నాన్నా చంద్రమోహాన్ అంకుల్ బెంగుళూరు నుంచి రేపు పొద్దున కర్నాటకా ఎక్స్‌ప్రెస్‌కి వస్తున్నారు కదూ? అంటూ అడిగాడు

ఆ ఆ అవును నువ్వే సికిందరాబాద్ స్టేషన్‌కి వెళ్లి వాళ్లని రిసివ్ చేసుకు ఇంటికి తిసుకురావాలి అప్పుడే హాలులోకి వస్తున్న శివరాముడు ఆ మాటలు విని అమ్మా రేపు నన్ను ఇంకా తొందరగా లేపమ్మా! తొందరగా పూజ చేస్తాను అన్నాడు తల్లితో అట్లాగే రా నాయనా! నేను తొందరగా నైవేద్యం వండుతాను అంది కాత్యాయినమ్మ

శివరాముడు ఎంత ఆనందోత్సాహాలతోను

బక్తి(శద్ధలతోను దేముడికి పూజ చేస్తున్నాడో అంతకు రెట్టింపు దుఃఖాన్ని అనుబవిస్తున్నారు అతని తల్లిదం(డులు

వాళ్ల పంశంలో తరం విడిచి తరంలో పుట్టిన వాళ్లలో ఒకరు చిన్నతనంలోనే సన్యసించడం కొన్ని తరాల నుంచి వంశపారంపర్యంగా పస్తోంది నటరాజ శాస్త్రి కాత్యాయిని దంపతులకు తొలి చూలు, మలి చూలు మగపిల్లలు పుట్టగానే వాళ్లలో ఒకరు సన్యాసుల్లో కలుస్తారని నిర్ధారించుకున్నారు

రెండేళ్ల కిందట హరాత్తుగా స్నేహితులింటికి వెళ్లి తిరిగొచ్చిన శివరాముడు తల్లితో అమ్మా మనింట్లో దేముడి పూజ చెయ్యడం లేదెందుకని? అంటూ అడిగిన (పశ్నకి కాత్యాయినమ్మ నిర్ఘాంత పోయింది

ఆ ఏమిటి పూజా? నేను చేస్తూనే వున్నానుగా రోజూ' బర్త వంక దిగులుగా చూసింది కాత్యాయిని ఆయన కొడుకు మాటలకు ఆశ్చర్యపోయారు

నేను శ్యామ్ వూరికి వెళ్లానుగా అమ్మా! వాళ్లింట్లో వాళ్ల అమ్మా నాన్నలు రోజూ రెండు గంటలసేపు ఎంతో బక్తి(శద్ధలతో పూజ చేస్తున్నది చూసి నేను పరవశించిపోయానమ్మా' వాళ్ల పూజాగృహంలో కాలు పెడితేనే బక్తి బావంతో ఒళ్లంతా పులకరించిపోయిందమ్మా నాకు రోజు పసుపుకుంకాలతో అష్టోత్తరం, సహ(సనామాలతో పూజ చేస్తారమ్మా' దగ దగలాడే ఆ పూజా విగ్రహాలు, దేముని పటాలు మంచి గందం, వూదువత్తుల పరిమళాలు అబ్బ' ఎంత బక్తి(శద్ధలతో పూజలు చేస్తున్నారు రోజూ నాన్నా, మిరెందుకు చెయ్యరు నాన్నా పూజ ?

నాకవన్నీ చెయ్యడం తెలియదురా' అయినా అంతంతసేపు పూజలు చేస్తూ కూర్చునేందుకు నాకు టైమెక్కడుందిరా బాబూ' కొడుక్కి సమాధానం చెప్పారు నటరాజ శాస్త్రి

ఇంకపైన నేను చేస్తాను నాన్నా పూజలు రోజూ ఇవిగో పూజా విదానము, అష్టోత్తరాలు, సహ(స నామాలు, మం(తపుష్పం పుస్తకాలన్నీ శ్యామ్ వాళ్ల నాన్న చేత కొనిపించుకుని తెచ్చాను మన తోటలో మందార, నందివర్ధనం బొగడ వంటి దేముడికి పూజ చేసే పూలచెట్లన్నీ వున్నయ్యి తెల్లవారు ఝామునే రోజూ లేచి పూలు కోసి నేను పూజ చేస్తాను అమ్మా నువ్వు రోజూ ఏదైనా నైవేద్యం వండమ్మా

మనసులోని బాద అణుచుకుంటూ అట్లాగేరా శివా ' అంది ఆ తల్లి ఎమ్ ఎస్ సి పాసై కాలేజిలో లెక్చరర్ పనిచేస్తున్న ఇరవై నాలుగేళ్ల కొడుకు మాట్లాడవలసిన మాటలేనా ఇవి అనుకుంది కాత్యాయనమ్మ రెండో కొడుకు పణి ఆ సంవత్సరమే పోస్టు(గాడ్యుయేటు పట్టం తీసుకుని బాంకు ఉద్యోగానికి పరీక్ష (వాసాడు శివరాముడు సన్నగా, పొట్టిగా, వుండి అతి మెల్లిగా మాట్లాడతాడు ఫణి అందుకు పూర్తి విరుద్ధంగా రాజరికంతో వుట్టిపడుతూంటాడు

శివరాముడు తెల్లవారు ఝామునే లేచి స్నానం చేసి సుచిగా తోటలోకి వెళ్లి పూలు కోస్తుండగానే కాత్యాయనమ్మ లేచి పూజాగృహం పరిశుభ్రం చేసి, పూజకి అన్నీ సిద్ధం చేసి స్నానం చేయడానికి వెడుతుంది శివరాముడు పూలతో అందులో (పవేశించి టేప్ రికార్డర్‌లో పూజా కాసెట్లు, స్తోత్ర కాసెట్లు పెట్టి తను పుస్తకం పెట్టుకుని టేప్ రికార్డర్‌తో పాటు పుస్తకంలో చూస్తూ చదువుతూ పూజ చేస్తాడు రెండు మూడు నెలలు అట్లా చెయ్యగానే అవన్నీ శివరాముడికి కంఠతా వచ్చేసినయ్యి ఇప్పుడు టేప్ రికార్డరు, పుస్తకాలు లేకుండానే పూజ చేస్తున్నాడు శివరాముడు

స్నానం చేసి కాత్యాయనమ్మ నైవేద్యం వండి కొడుకు పూజ పూర్తి చేసేంతలోగా తీసుకొచ్చి పెడుతుంది కర్పూర హారతి ఇచ్చే సమయానికి నటరాజ శాస్త్రి, పణికూడ పూజా మందిరానికి చేరుకుంటారు విధిని తప్పించడం ఎవరి తరం కాదని తెలుసుకున్న ఆ తల్లిదం(డులు కొడుకు మార్గానికి అడ్డు రాకుండా తామే కొడుకు మార్గంలో నడిచేందుకు అలవాటు పడిపోయారు

రెండు సంవత్సరాల నుంచి రోజూ (పొద్దున్నే శివరాముడి కంఠస్వరంలో నుంచి వెలువడే భక్తి శ్లోకాలు వినేందుకు ఆ ఇంటిలోని కుటుంబ సభ్యులే కాక, తోటమాలితో సహా మిగిలిన పని వాళ్లందరు చెవులు దోర పెట్టుకు ఎదురు చూసేందుకు అలవాటు ఫడిపోయారు


ఫణి బాంకు పరీక్షలో ఉత్తీర్ణుడై ఇంటర్వ్యూలో నెగ్గి బాంకులో ఆపీసరు ఉద్యోగం సంపాదించుకున్నాడు

పెళ్ళి వయస్సులో వుండి మంచి హోదా కలిగిన పదవులలో వున్న కొడుకులు తల్లిదం(డులను ఆడపిల్లల తం(డులు వదిలిపెడతారా? వాళ్ళు కోరినంత కట్నం ఇచ్చి తమ పిల్లల్ని ఇస్తామంటూ ఆడపిల్లల వాళ్ళు నటరాజ శాస్త్రి దంపతుల చుట్టూ తిరగడం మొదలుపెట్టారు వాళ్ళకి తమ పరిస్థితిని ఎట్లావివరించి చెప్పాలో ఆ దంపతులకు అర్థం కాలేదు అట్లాంటి పరిస్థితిలోనే వాళ్ల బాల్య స్నేహితుడైన చం(దమోహన్ తన కూతురు రమతో బెంగుళూరు నుంచి వస్తున్నట్లుగా టెలి(గాము ఇచ్చాడు

చం(దమోహన్ గొప్ప స్పేస్ సైంటిస్ట్ బెంగుళూరు 'ఇ(స్రో'లో సైంటిస్టుగా పనిచేస్తున్నాడు విజయవాడ దగ్గర ఆయనకి కొన్ని భూములున్నయ్యి

కాత్యాయినీ చం(ద తన కూతుర్ని మనింట్లో వుంచి విజయవాడ వెళ్లి రావాలనుకుంటున్నాడు. పది రోజుల కిందట రాసిన ఉత్తరంలోని సంగతి బార్య చెవిన వేశాడు నటరాజ శాస్త్రి

ఆ వార్త ఆమెకి చాల సంతోషాన్ని కలుగచేసింది



"గంగిరెద్దు మేళం" చి(తకారుడు దేవు దీక్షితులు

ఆహా' అట్లాగా' మంచిదే' తల్లి లేని పిల్ల ఇప్పుడు రమకి ఇరవై ఏళ్ళుండ వచ్చు ననుకుంటాను ఇంతకి ఆయన విజయవాడ ఎందుకెడుతున్నట్లు?

'నాలుగు సంవత్సరాల నుంచి కౌలుదార్లు పంట డబ్బు పంపడంలేదు ఎవరో మధ్యవర్తి ఆ పొలానికి మంచి ధర పలుకుతోందని (వాసాడుట పీడు వెళ్లి వాటిని అమ్మేసి వస్తాడట

ఆరు సంవత్సరాల కిందట రమ తల్లి పోయినప్పుడు చూడడమే మళ్లీ చూడనేలేదు అప్పుడు రమకి పద్నాలుగో పదిహేనో ఏళ్ళు వుంటయ్యి పాపం అంత చిన్న వయస్సులో తల్లి పోవటమే కాక ఇంటి బాద్యతంతా ఆ పిల్ల మిదే పడింది చాల చక్కగా కుందనం బొమ్మలా వుండేది

ఇప్పుడెట్లా వుందో ఏమిటో' ఆమెలోని మాతృ హృదయం బాదతో తల్లడిల్లింది

మర్నాడు పొద్దున శివరాముడు ఇంకా పూజ

చేస్తూండగానే వాకిట్లో టాక్సి వచ్చి ఆగింది టాక్సిలో నుంచి దిగిన వాళ్ళని శివరాముడు మదుర కంఠస్వరం సాంబ్రాణి కడ్డీల పరిమళాలు ఆహ్వానించినయ్యి

రారా చంద్రా! రామ్మా రమా నటరాజ శాస్త్రి వాళ్ళిద్దరిని ఆహ్వానిస్తూ స్నేహితుడి భుజం మీద చెయ్యి వేస అప్యాయంగా లో పలికి తీసుకొచ్చారు

బాటిల్ గ్రీన్ విమల్ చీర కట్టుకుని ఒక చేత్తో చిన్న సూట్‌కేసు పట్టుకుని, భుజానికి వానిటి బాగ్ తగిలించుకుని లోపలికొస్తున్న రమను చూస్తూ ఆదరంగా రా అమ్మా రా! ప్రయాణం సుఖంగా జరిగిందా? అంటూ ఆహ్వానిస్తూ ఆప్యాయంగా కుశల ప్రశ్నలు వేసింది కాత్యాయినమ్మ

యత్ర యత్ర రఘునాద కీర్తనం తత్ర తత్ర బాష్పవారి పరిపూర్ణ లోచనం ' పూజ మహా జోరుగా చేస్తున్నారె ఎవరో కాని! అన్న చంద్రమోహన్‌తో ఎవరో ఏమిటి? మా పెద్దవాడే! అంటూ గర్వంగా చెప్పాడు నటరాజ శాస్త్రి

ఏమిటేమిటి ? మీ వాడే ఆ పాడేది! ఆహా ఏం భక్తిరసం పొంగి పొర్లుతోంది! ఆశ్చర్యపోతున్న స్నేహితునితో పద, హారతి తీసుకుందాం అనగానే సోఫాలో కూర్చుని బూట్లు విప్పుకుని నటరాజశాస్త్రిని అనుసరించాడు చంద్రమోహన్

టాక్సిలోని సామాను లోపల పెట్టించి ఫణి బాత్‌రూమ్ లోపలి కెళ్ళి కాళ్ళు చేతులు కడుక్కొచ్చాడు

నువ్వు రామ్మా, హారతి తీసుకుందువుగాని కాత్యాయిని రమ లేత తమలపాకుల వంటి చేతి వేలు పట్టుకుంది అంటీ నేనింకా స్నానం చెయ్యలేదే! 'పరవాలేదు కాళ్ళు చేతులు కడుక్కున్నావుగా'పద' అంటూ రమని పూజా గృహంలోకి తీసికెళ్ళింది కాత్యాయిని

సిగ్గుపడుతూనే చిరునవ్వుతో శివరాముడు హారతి అందరికి చూపించి, ఏ ఆచ్ఛాదన లేని వీపుని, గుండెలను, నడుంకి కట్టుకున్న తుండు విప్పి కప్పుకున్నాడు రమ అక్కడ పూజ చేసిన పుష్పాలమీద నుంచి వచ్చే పరిమళాలను దీపారాదన వెలుగులను వెలిగే కళ్ళతో చూస్తూ తండ్రివంక

# సంక్రాంతి

సంక్రాంతి వచ్చింది-నవక్రాంతి తెచ్చింది  
సంబరము చేదాము మనమందరము-నేడు  
పేదల బాధలెల్ల తీరిపోవాలి  
రైతుల గాదెలన్ని నిండి వుండాలి  
కార్మిక చక్రాలు ఎల్లప్పుడు తిరగాలి  
రత్నాల రాసులే మన గనులు యివ్వాలి  సం

రాతి గుండెలు కరుణ పువ్వులను పూయాలి  
కమనీయ కవితలే కవులు వ్రాయాలి  
సంగీత రవళులే గానాలు పాడాలి  
ప్రకృతే పులకించి ఆమని కావాలి  సం

సద్భావనలు కలిగి  
సుఖశాంతులు పొంది  
మనమెంతో హాయిగా  
మనుగడను గడపాలి

సంక్రాంతి వచ్చింది సంబరము చేదాము  
నవక్రాంతి తెచ్చింది మనకందరకు-నేడు

-సత్యశ్రీ

## కర్మసన్యాసయోగం

మెరిసే కళ్ళతో చూసింది కూతురి కళ్ళలోని మెరుపుకి ఆనందపడుతూ చంద్రమోహన్ స్నేహితుడితో కలిసి హాల్లోకి వచ్చి సోఫాలలో కూర్చున్నారు

స్నేహితు లిద్దరు మనసు విప్పి చిన్ననాటి విషయాలన్ని మాట్లాడుకుంటూనే వున్నారు, కాత్యాయినమ్మ టిఫిన్ చల్లారి పోతుందని చెప్పేటంత వరకు!

రమ స్నానం చేసి పోచంపల్లి పట్టుచీర కట్టుకుని డైనింగ్ టేబులు దగ్గరకు వచ్చి తండ్రి పక్కనున్న కుర్చీలో కూర్చుంది

చాలు చాలమ్మా! పెసరట్లంటే మహా ఇష్టమే నాకు. అయినా నా జీర్ణకోసం ఇష్ట పడ్డం లేదే! కొసరి కొసరి వేస్తున్న కాత్యాయినమ్మతో అన్న చంద్రమోహన్ అమ్మా, నేను రేపు పొద్దున కృష్ణాకి విజయవాడ వెడుతున్నాను రేపేనా? నాలుగైదు రోజు లుండి వెళ్ళండన్నయ్యా! కాదులే అమ్మా!నేను ఎంత తొందరగా వెడితే అంత మంచిది ఆ!ఇంతకి చెప్పడం మరిచేపోయాను రమని ఇక్కడే వుంచి వెడతాను. మీకేం ఇబ్బంది లేదుగా!

అయ్యో! ఎంత మాటన్నారు రమ మా ఇంట్లో వుండడం మా భాగ్యం కదూ! మీ అమ్మాయిని గురించి మీరేమి దిగులు పెట్టుకోకండి మీరు నిశ్చింతగా వెళ్ళి మీ పని పూర్తి చేసుకురండి

పురేయ్ చంద్రా! మీ చెల్లెలుకి కూతుళ్ళు లేరనే కొరత రమ వల్ల తీరుతుందిరా! అన్న నటరాజశాస్త్రి మాటలకు ఆయన కొడుకు లిద్దరు, కాత్యాయిని కూడా ఒప్పుకున్నట్లుగా చిరునవ్వు నవ్వారు

చాలమ్మా చాలు ఇంక వెయ్యకమ్మా! అదిగో చూడమ్మా రమ నావంక ఎట్లా చూస్తోందో! నోటికి రుచిగా వుంది కదా అని కాస్త ఎక్కువ తినడానికి వీల్లేదమ్మా! రమకి తల్లి పోయినాటికి పన్నెండేళ్ళు అప్పటి నుంచి అమ్మా నాన్నై పెంచిన రమ ఇప్పుడు నాకు అమ్మా నాన్న అయిందమ్మా! డాక్టరు దీనికి బాగా బోధ చేసాడు అది పెట్టినంతే తినాలి గంట గంటకి రకరకాల బిళ్ళలు, గొట్టాలు వేసుకుంటూండాలి ఒక్కసారి వేసుకోవడం మరిచిపోయాననుకో! ఆ రోజు ఇంట్లో సత్యాగ్రహమే! కూతురు మీద నేరాలు చెప్తున్నట్లుగా వున్న ఆయన మాటలలో కూతురికి తన మీదెంత ప్రేమో అన్నట్లుగా వున్నయ్యి

'అందుకనేనా నన్ను మీతో తీసికెళ్ళ కుండా నన్నిక్కడ వదిలేసి మీరు మాత్రం వెడతానంటున్నారు అదేం వీలుకాదు నేను మీతో పాటు వచ్చే తీరుతాను " కూతురు మాటలలో తండ్రి మీద ప్రేమ పొంగి ప్రవహిస్తోంది

'వద్దు వద్దమ్మా! నేను నీకు ప్రామిస్ చేసానుగా! నువ్వు చెప్పిన రకాలే తింటూ వేళ తప్పకుండా

మందులు వేసుకుంటానని! నా శరీరాన్ని ఇంకా కొన్నాళ్ళ వరకు కాపాడు కోవలసిన బాధ్యత నాకుందమ్మా! నీకు పెళ్లి చేసేటంత వరకు ఈ ఒంటికి ఏం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాను తల్లీ నువ్వేం దిగులుపెట్టుకోకు

రమకి కాత్యాయిని ఇల్లు తోట అంతా తిప్పి చూపించింది

రమ తండ్రికి కావాల్సిన బట్టలు మందులు సూట్ కేసులో సర్దింది

"కాత్యాయినీ చంద్రాకి మన మీద ఎంత నమ్మకమో చూసావా? వయస్సులో వున్న ఇద్దరు కొడుకులున్నారనే సంకోచం, భయం ఏమాత్రం లేకుండా వయస్సులో వున్న ఆడపిల్లను ఎంత ధైర్యంగా వదిలి వెళ్ళాడో చూడు అన్న భర్త మాటలకు తేలిగ్గా నవ్వేస్తూ మన అబ్బాయిలు ఎంత బుద్ధిమంతులైంది ఆయనకి బాగా తెలుసును అయినా మనం కాస్త జాగ్రత్తగా కనిపెడుతూండాలి ఆయన మన మీద పెద్ద బాధ్యతే పెట్టారు ."

ఆ అమ్మాయి చాల నిదానమంతురాలు, వినయ విధేయతలు కలది బెంగుళూరు లాంటి నగరంలో వుంటూ చదువుకున్నప్పటికి ఏ విరగబాటు లేదు ఏవేవో రకాల డ్రస్సులు వేసుకుని ఒళ్ళు కనిపించేట్లు తిరగకుండా ఎప్పుడు నిండైన చీరలో నే కనిపిస్తోంది

"ఆ ఆ అవును రమ మనింటికే కోడలుగా వస్తే బాగుండుననుందండి మీరేమంటారు . ?

"నాకుండి మాత్రం ఏం ప్రయోజనం చేసుకునే అమ్మాయికి ఇచ్చే తండ్రికి వుండాలిగా" కాత్యాయిని లేచి రాత్రి వంట చెయ్యడానికి వెళ్ళడంతో భార్యా భర్తల సంభాషణ అంతటితో ఆగిపోయింది

మొదట్లో ఒకటి రెండు రోజులు రమ కాస్త సంకోచంగా వున్నప్పటికి నాలుగో నాటి నుంచి బెరుకు పోయి వాళ్ళతో కలిసి పోయింది రమ చొరవగా వంటింట్లోకి వెళ్ళి కాత్యాయినమ్మకి వంటలో సాయం చేస్తున్నది రిటైరు అయిన నటరాజశాస్త్రితో పగలంతా ఛస్ ఆడుతుంది తెల్లవారు ఝామునే లేచి శివరాముడితో పాటు తోటలో పూలు కొయ్యడానికి వెడుతుంది. కోసిన పూలను మాలగా కట్టి పెడుతుంది దేముడికి పెయ్యడానికి పూజాగృహం పరిశుభ్రం చేసే పని కాత్యాయినికి తప్పించింది ఫణితో వ్యాయామము, వ్యాయామ పుస్తకాల గురించి చర్చించుతుంది, శివరాముడితో పాటూ శ్లోకాలు చదువుతుంది పూజచేసేటప్పుడు


"అంటే ఇవ్వాళ టిఫిన్‌కి బిసిబేళాభాత్ చేస్తా నంటుంది ఇంకోరోజు వాంగిభాత్ చేస్తా" నంటూ కన్నడిగుల వంటలన్నీ చేస్తూంటె మిగిలిన నలుగురు "సెభాష్! చాల రుచిగా వున్నయ్యి" అని మెచ్చుకుంటూ తింటున్నారు

"అంటీ మినపరొట్టి చెయ్యడం ఎట్లా, మినప సున్నుండలు ఎట్లా చేస్తారు, పెసరట్టు ఎట్లా చేస్తా'రంటూ ఆంధ్రుల వంటలన్నీ తను నేర్చుకుంది

ఒక రోజు హాల్లో అందరు కూర్చునుండగా రమ పాటలు ఎంత బాగా పాడుతుందో తెలుసునా? అన్న కాత్యాయినమ్మ రమ చేత పురందర దాసు కీర్తనలు, కొన్ని కన్నడ సినిమా పాటలు పాడించింది

'అరె రమ ఇంత బాగా పాడుతుందనే తెలీదే నాకు! సంగీతం నేర్చుకునుంటె ఎమ్ ఎల్ వసంతకుమారి, ఎమ్ ఎస్ సుబ్బులక్ష్మి, రాధా జయలక్ష్మిలను మించి పోయేది " అని మెచ్చుకున్నారు నటరాజశాస్త్రి

ప్రతి రోజూ సాయంత్రాలు ఒకనాడు బిర్లా మందిర్‌కని, ఇంకో రోజు గండిపేట, మంచి సినిమాలుకి వెడుతూండేవారు రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమాలకి వెడుతూండేవారు నల్లకుంటలోని శంకరమఠంలో జరిగే వేదాంతోపన్యాసాలకు నటరాజశాస్త్రి దంపతులు




రమ తీసి కెడుతూండేవారు సాలార్‌జంగ్ మూజియమ్, నెహ్రూ జూ పార్కుకి తీసికెళ్లి చూపించు కొచ్చారు అక్కడి విశేషాలన్నీ రమ ఎంతో ఉత్సాహంతో పరిశీలించేది రమ తండ్రి చంద్రమోహన్ దగ్గర నుంచి తరచు ఉత్తరాలు వస్తూనే వున్నయ్యి ప్రతి ఉత్తరంలో పని అయిపోవచ్చింది నాలుగు రోజులలో బయలుదేరి వస్తున్నా'నని, అదిగో, ఇదిగోనని మూడు నెలలు గడిచి పోయినయ్యి.

ఎన్నాళ్ళకి తండ్రి రాకపోయేసరికి రమ కంగారుగా ఒక రోజు నాన్న ఎన్నాళ్ళయినా రారేమిటి?అక్కడ సరిగ్గా అన్నం తింటున్నారో, లేదో? మందులు సరిగ్గా వేసుకుంటున్నారో, లేదో? నని దిగులు పడుతున్నప్పుడే చంద్రమోహన్ మర్నాడు గోల్కొండలో వస్తున్నట్లుగా ఉత్తరం వచ్చింది

'ఏమిటి రమా! మొహం హండ్రెడ్ వాట్స్ బల్బుకి మల్లే వెలిగి పోతున్నది ఆ ఉత్తరం నాన్నగారి దగ్గరనుంచేనా? ఎప్పుడు వస్తున్నారేమిటి?

రేపు గోల్కొండకి వస్తున్నారు ఆంటీ అని సమాధానం చెప్పింది రమ కాత్యాయినమ్మకి

మర్నాడు మధ్యాన్నం గోల్కొండ దిగిన చంద్రమోహన్ ఇంటికి రాగానే, అమ్మా రమా గుడ్ న్యూస్! నటరాజా చాల ఆనందకరమైన సంగతిరా! ఈ నెల పదిహేనో తేదిన 'టొరొంటో' లో జరిగే సైన్సు సదస్సులో నన్ను పాల్గొనమంటూ అంతర్జాతీయ సంస్థ దగ్గర నుంచి, వెళ్ళమంటూ మా ఆఫీసు వాళ్ళు రాసి ఇక్కడ నుంచే వెళ్ళమంటూ టిక్కెట్టు, కొంత డబ్బు పంపించారురా ఈ ఆహ్వానం నాకు చాల గర్వకారణంరా!

'హార్టీ కంగ్రాచ్యులేషన్స్‌రా! అంటూ స్నేహితుడిని ఆనందంతో ఆలింగనం చేసుకున్నాడు నటరాజశాస్త్రి

'రమని కూడా నాతో తీసి కెడదామను కుంటున్నానురా! దాన్ని ఇంతవరకు ఏ విదేశాలకు తీసి కెళ్ళ లేదు పెళ్లి అయి అత్తారింటికి వెడితే నాతో ఎక్కడికి తీసుకు పోలేనుగా! ఆఖరిసారిగా దాన్ని నాతో తీసి కెడుదామను కుంటున్నాను

అది మంచిదే ఒకసారి నీతో తీసికెళ్లి దేశాలన్నీ చూపించుకురా పెళ్లి చేసేంతలోగా! అన్న నటరాజశాస్త్రిని చూస్తూ, ఎంతైనా నువ్వు మగపిల్లల తండ్రివి నేను ఆడపిల్ల తండ్రిని. మరి నేనే అడగాలిగా! మా రమ మీకందరికి నచ్చిందా? ఏం అమ్మా, మా రమ ఈ ఇంటి కోడలుగా వచ్చే అదృష్టం వుందా?

'అయ్యో! అట్లా అనకండి అన్నయ్యగారూ!'రమని ఈ ఇంటి కోడలుగా చేసుకునే భాగ్యం మాకుందా? మెరిసే కళ్ళతో కాత్యాయినమ్మ సమాధానం చెప్పింది

అవును చంద్రం, కాత్యాయిని అన్నట్టుగానే రమని కోడలుగా చేసుకునే అదృష్టం వుండాలి కాసేపు మాట్లాడకుండా వూరుకుని, "మరి



సం(క్రాంతి బొమ్మల కొలువు (ఫొటో : బోనేపల్లి మురళి)

# కర్మ సన్యాస యోగం

మా ఇద్ద రబ్బాయిలలో ఎవరిని నువ్వు అల్లుడిగా చేసుకోదల్చుకున్నావు అని భార్య వైపు చూసా రాయన భర్త చూపులను అర్థం చేసుకున్నట్లుగా ఆమె తల ఆడించింది

అది రమ ఇష్టం మరి నీ ఇద్దరు కొడుకులు రమనే చేసుకోవాలంటె రమ ధర్మ సంకట స్థితిలో ఇరుక్కుంటుంది అందుకనే మేము టొరొంటొ కొన్నాళ్ళు తిరిగి వచ్చినాక తిరుపతి వెళ్ళి అక్కడ దేముడి దగ్గర పువ్వువేసి అడుగుదామనుకుంటు-న్నానురా! ఈ పద్ధతి మి ఇద్దరికి సమ్మతమేగా!

'నిరభ్యంతరంగా!" భార్యాభర్త లిద్దరు ఒకే సారి అన్నారు

ఆ రాత్రి కాత్యాయినమ్మ భర్తతో స్వామిని అడిగి నిశ్చయించే కంటె శివరాముడు అసలు పెళ్ళి చేసుకుంటాడో లేదో అడిగి తెలుసుకుని వాడు చేసుకోనంటె ఫణికి రమకి పెళ్ళి నిశ్చయం చేస్తె మంచిదికదా! అక్కడ రమ శివరాముడి కంటూ చెప్పి చేసుకోనన్నా, దేముడి ఇచ్చు అంటూ చేసుకున్న తరువాత సన్యాసుల్లో కలిస్తే! మన వంశ పారంపర్యం గురించి తెలిసి కూడా రమని శివరాముడి కిచ్చి పెళ్ళి చేస్తె ఆ పాపం మనకంటుకుంటుంది ఆ పిల్ల ఉసురు మనకి తగులుతుంది

కాత్యాయినీ, నువ్వు అనవసరంగా ఏవేవో ఊహించుకుని మనస్సు పాడు చేసుకోకు సర్వం తెలిసిన ఆ పరమాత్మకి శివరాముడు సన్యాసి అవుతాడని తెలీదా? తెలిసిన ఆ బగవంతుడు ఫణినే రమ పెళ్ళి చేసుకోవాలని ఆదేశిస్తాడు

తండ్రి కూతుళ్ళు హైద్రాబాదులో ప్లేన్ ఎక్కి బొంబాయి ఢిల్లీల మిదుగా భారత దేశాన్ని దాటి విదేశంలో అడుగు పెట్టి మాన్ట్రియల్ మిదుగా 'టొరొంటొ' చేరుకుని అక్కడ జరిగిన సదుస్సులో పాల్గొని అక్కడి చుట్టు పక్కల చూడ వలసిన ప్రదేశాలన్నీ చూసి మళ్ళీ 'మాన్ట్రియల్' వచ్చి జూన్ ఇరవై మూడో తేది పొద్దుటి టొరొంటొలో బయలుదేరే 'కనిష్క' లో భారత దేశానికి తిరిగి వస్తున్నారు

జూన్ ఇరవై మూడో తేది రాత్రి ఏడు గంటలకు నటరాజ శాస్త్రి దంపతులు హాలులో కూర్చుని టి వి చూస్తున్నారు

'ఇదొక ముఖ్య ప్రకటన ఈ రోజు పొద్దున 'టొరొంటొ' విమానాశ్రయంలో బయలుదేరిన ఎయిర్ ఇండియా జెంబొ జెట్ సెవెన్ ఫోర్ సెవెన్' కనిష్క' మాన్ట్రియల్లో ఆగి మళ్ళీ బయలు దేరి నలభై అయిదు నిముషాలకి లండన్ విమానాశ్రయానికి చేరుతుందనగాను , అట్లాంటిక్ మహాసముద్రం మిద ముప్పై ఒక్క అడుగుల పైన ప్రయాణం చేస్తున్న 'కనిష్క' జంబొ జెట్ అక్కడి కాలమాన ప్రకారం ఎనిమిది గంటల పదమూడు నిముషాలకు , బారతీయ కాలమాన ప్రకారం పన్నెండు గంటల నలభై మూడు నిముషాలకు బాంబు పేలుడుకి గురై ఐర్లాండు రేవు పట్టణం 'కార్క్ ' కు సమిపాన అట్లాంటిక్ సముద్రంలో పడి అందులో ప్రయాణం చేస్తున్న విమాన సిబ్బందితో సహా మూడు వందల ఇరవై తొమ్మిది మంది మరణించి వుండవచ్చునని తెలియ చెయ్యడానికి విచారిస్తున్నాము ఆరోజు పొద్దునే రమ తండ్రితో సహా ఆ విమానంలో బయలు దేరి ఢిల్లీ నుంచి హైద్రాబాదు వస్తున్నట్లుగా టెలిగ్రాం అందుకున్న నటరాజ శాస్త్రి దంపతులు ఆ వార్త విని ఇద్దరు శిలలు మాదిరిగా అయిపోయారు

కొంచెం సేపటికి తెప్పరిల్లుకున్న కాత్యాయి నమ్మ బర్తని పట్టుకు వూపుతూ ఏమండీ రమ మి స్నేహితుడు ఈ విమానంలో నేనా వస్తున్నట్లు టెలిగ్రాం ఇచ్చింది ?' అంటూ అడిగింది

బార్య ప్రశ్నకి తెప్పరిల్లుకున్న శాస్త్రి 'ఆ ఆ ఏమిటన్నావు? ' అంటూ అడిగితే కాత్యాయినమ్మ తిరిగి అదే ప్రశ్న అడిగింది

'ఆ ఏమో ! ఏది ఆ టెలిగ్రాం పట్టుకురా! మళ్ళీ చూస్తాను అన్న బర్త చేతిలో టెబుల్ మిదున్న టెలిగ్రాం కాగితం ఇచ్చింది అది విప్పి చదివి ఆ వాళ్ళు ఇదే విమానంలో నే ఎక్కారు కాత్యాయినీ " అంటూ గుప్పెట్లో మొహం దాచుకున్నారు

రమ, చంద్రమోహన్ల పాస్పోర్టులలో ఇచ్చిన విలాసం ప్రకాం వారి శవాలను గుర్తుపట్టడానికి రమ్మంటూ నటరాజ శాస్త్రికి ఢిల్లీ 'ఎయిర్-ఇండియా' ఆపీసు నుంచి టెలిగ్రాం వచ్చింది, ఆ టెలిగ్రాం చూసుకున్న ఆ దంపతుల దుఃఖానికి ఆనకట్ట ఎవరు కట్టలేక పోయారు

కాత్యాయినీ, శివరాముడికి పరిక్షలు, ఇప్పుడు వాడికి సెలవు దొరకదు ఫణిని పది రోజులు సెలవు పెట్టమని మెమిద్దరము వెళ్ళి వస్తాము అని చెప్పి శాస్త్రి చిన్న కొడుకుని తీసుకుని ఢిల్లీ చేరుకుని, అక్కడ విమానాశ్రయం అదికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో 'కార్క్' రేవు పట్టణం చేరుకున్నారు

రమ చంద్రమోహన్ల శవాలను గుర్తు పట్టి అక్కడే వాళ్ళిద్దరిని దహనం చేసి, తండ్రి కొడుకు లిద్దరు పుట్టెడు దుఃఖాన్ని మోసుకుంటూ ఇంటికి తిరిగి వచ్చారు

హా! ఆ పాడు దేముడికి కళ్ళు కుట్టినయ్యి ఎంతో ఆనందంగా వున్న కుటుంబంలోకి వచ్చి మరింత సంబరం ఇచ్చే కోడలవుతుందను కుంటె ఇట్లా ఆ భగమంతుడు అన్యాయం చేసేసాడు అన్యాయంగా తన పొట్టన పెట్టుకుంది మృత్యువు ! సణుక్కుంటూ కళ్ళు తుడుచుకుంటూ పని చేస్తోంది పనిమనిషి

శివరాముడు ఏదో ఒప్పుకి పూజ చేస్తున్నాడే కాని ఇది వరకు మల్లె గొంతెత్తి పాడుతూ దేముడిని స్తుతించడం మానేసాడు కాత్యాయినమ్మ రోజూ నైవేద్యం వండుతోంది పూజాగృహంలోకి తీసుకొచ్చి పెట్టి బగవంతుని ముందర సాష్టాంగ పడి నప్పుడు తల్లి కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నదని ఎగసి పడే ఆ వీపుని చూసి అర్థం చేసుకునే వాడు శివరాముడు కర్పూర హారతి తీసుకనేందుకు ఫణి, నటరాజ శాస్త్రి వస్తున్నారు హారతి వెలుగులో వా కళ్ళకొలకులలోని నీళ్ళు స్పష్టంగా చూడకలుగుతున్నాడు

ఫణి, శివరాముడు పది గంటలకు అన్నాలు తిని ఎవరి వృత్తి మిద వాళ్ళు వెళ్ళిపోయారు

కాత్యాయినమ్మ దిపారాదనలో నూనె పొయ్యడానికి పూజా గృహంలోకి వెళ్లింది వంగి నూనె పోస్తున్న ఆమె కంటికి సెమ్మెకింద నాలుగుగా మడిచి పెట్టిన ఒక కాగితం కనిపించింది అయ్యో ఇదేమిటి శివుడు ఏదో వ్రాసి పెట్టినట్టున్నాడే అనుకుంటూ వణికే చేతులతో దిపారాధన సెమ్మెకిందనుంచి ఆ వుత్తరం తీసి విప్పి చదువుతోంది

'ప్రియమైన అమ్మా నాన్నలకు, శివరాముడు వ్రాసిందే, ఏం రాసాడో' అన్న దిగులుతో గుండెలు చిక్కబట్టుకుని అక్కడున్న ఎటుమిద చతికిల పడి చూపులను అక్షరాల మిదికి ప్రసరింప చేసింది

'అమ్మా, నోరు తెరిచి చెప్పలేని విషయాలు ఎన్నో పేపరు మిద కలం పెట్టడం ద్వారా తెలియ చేయవచ్చును

అమ్మా రమ మనింటికి ఇందుకొచ్చిందా అని బాదపడుతున్నావు రమ మనల్ని బాదపెట్టడానికి రాలేదమ్మా రమ ఎందుకొచ్చింది నేను చెప్తానమ్మా వేదాంతి నైన నన్ను ఈ ప్రాపంచికం లోకి పడెయ్యడానికె రమ మనింటికి వచ్చిందమ్మా తల్లివైన నిన్ను ఏ పరస్త్రీ వంక నైనా కన్నెత్తి చూడని నేను మూడు నెలల నుంచి రమ సహచర్యంలో పురుషుని జివితానికి 'ఒక తోడు అవసరమని, నాతో పాటు పొద్దునె లెచి పూలు కోసి, నేను చెసె పుజలో పాల్గొని రమ నాకు తెలియ చెప్పింది రమ అందం బుద్ధీ చాతుర్యం నన్ను అమితంగా ఆకర్షించినయ్యి ఆమెనె పెళ్లి చేసు కోవాలని నిర్ణయించు కున్నాను కాని రమ నాకా అవకాశం ఇవ్వకుండా తన దొపన తను వెళ్లిపోయింది ఇప్పుడు పూజ చెస్తున్నాను కాని నా మనస్సులో భక్తి భావం లెదు నాకో స్త్రీ తోడు కావాలనిపిస్తోంది స్త్రీ సహకారం లెనిదె పురుషుడు ఎమిచెయ్యలెడని నాకు బాగా అర్థం అయింది నాకు ఈడు జోడు సరిపొయిన అమ్మాయిని చూసి పెళ్లి చెయ్యవలసిన బాధ్యత తల్లిదండ్రులైన మిదె' ఆ ఉత్తరం చదివిన కాత్యాయిని ఆనందం వర్ణనాతీతం

ఆ ఉత్తరం చెత పట్టుకుని బయటికి వచ్చిన కాత్యాయినమ్మ భర్తని వెతుక్కుంటూ ఏమండోయ్, ఏమండోయ్, ఈ ఉత్తరం చూడండి

పూజలు పునస్కారాలు అంటూ మొదలుపెట్టి సన్యాసుల్లో కలిసి పోతాడనుకున్న మన శివుడు పెళ్లి చెసుకుంటాడుటండి మన్ని పిల్లని చూడమంటున్నాడండి

చెతిలో ఉత్తరంతో మెట్లు దిగివస్తున్న నటరాజ శాస్త్రి బార్య మాటలకు ఆశ్చర్యపోతూ భార్య దగ్గరగా వచ్చి ఏమిటి శివరాముడూ ఉత్తరం వ్రాసాడా' ఇదిగో ఫణి రాసాడు ' అంటూ తన చెతిలోని ఉత్తరం బార్య చెతిలో పెడుతుంటె, ఏమిటి ఫణి రాసాడా' అని ఆశ్చర్యపోతూ తన చెతిలో ఉత్తరం ఆయన చెతిలో పెట్టింది

మళ్లి గుండె గట్టిగా కొట్టుకుంటుండగా వణికే చెతులతో ఫణి ఉత్తరం చదువుతోంది

ప్రియమైన అమ్మా నాన్నల పాదపద్మములకు నమస్కారములు,

ఈ ఉత్తరం మి చెతికి అందెసరికి నేను చాల దూరం వెళ్లిపోయి ఉంటాను ఇట్లా నేను చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోతున్నందుకు మికు చాల బాద కలిగించిన వాడినవుతానని నాకు తెలుసును అందుకు నన్ను క్షమించండి

•

అమ్మా రమ మనింటికి ఎందుకొచ్చిందని రోజూ ఎన్నోసార్లు అనుకుంటూ బాధపడుతున్నావుగా' నాలో జ్ఞాన దిపం వెలిగించేందుకె వచ్చిందమ్మా! మూడు నెలలు మనింట్లో వుండి మనందరిని తన ప్రెమ పాశంతో బంధించింది 'నేను ఆమె వైపు ఆకర్షితుడైనాను ప్రతిఇల్లు సుఖసంతోషాలతో వుండాలంటె బార్య ఉండాలి రమనే పెళ్లి చెసుకోవాలని కూడా నిర్ణయించుకున్నాను రమతో మాట్లాడుతూంటె నాకు కలిగె ఆనందం అంతా ఇంతా కాదు ఆమె వాక్ చాతుర్యం అందం రెండు నన్ను బాగా ఆకర్షించినయ్యి

కాని కాని అతి బయంకరంగా ఉబ్బిపోయిన ఆ అందమైన శరిరం చూసినప్పుడె జీవితం మిద అసహ్యం, విరక్తి కలిగినయ్యి నాలో! ఉబ్బిపోయిన ఆ శరిరం అగ్నికి ఆహుతి అవుతూంటె ఈ ఆకర్షణలు, ప్రెమల్లు, పాశాలు అన్ని క్షణబంగురాలని తెలిసినప్పుడె అనుకున్నాను ఇంత క్షణబంగురమైన జీవితం' మిద ఆశలు పెంచుకోవద్దని నాకు తెలియచెసేందుకె రమ మనింటికి వచ్చిందని

ఆ క్షణంలో నె నాలోని అజ్ఞానం నశించిపోయినప్పటికి నేని నిశ్చయానికి రావడానికి ఇన్నాళ్లు పట్టింది నాకి జీవితం మిద ఏ ఆశాలెదు సంసారం లంపటంలో చిక్కుకొబొయె నన్ను ఆ లంపటంలో చిక్కుకోకుండా తప్పించడానికె రమ వచ్చిందమ్మా!

నిన్ననె నా రాజీనామా కాగితం ఆపిసులో ఇచ్చెసాను నన్ను వెతికె ప్రయత్నాలు ఏమి చెయ్యొద్దు నేను జ్ఞానవంతుడైయెందుకు నన్ను ఆశీర్వదించవలసిందిగా వెడుకొంటున్నాను

ఫణి

ఆనాడు బుద్ధుడు జరామృత్యువులను చూసి జీవితం 'మిది విరక్తితో బార్యా బిడ్డలను, తల్లిదండ్రులను రాజ్యాన్ని అన్ని సౌఖ్యాలను తృణప్రాయంగా త్యజించి అర్ధరాత్రి ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోతే శుద్ధోదనా దంపతులు ఎట్లా విలపించారో అంతకు రెట్టింపు దుఃఖానికి గురైనారు నటరాజ శాస్త్రి దంపతులు

ఇద్దరు కొడుల ఇద్దరి ఉత్తరాలు ఇద్దరు చెరో చెతిలో పట్టుకొని, సన్యసిస్తాడనుకున్న కొడుకు గృహస్థుగా మారడానికి నిర్ణయించుకున్నందుకు ఒక కంట ఆనందబాష్పాలు, పెళ్లి చెసుకుని పిల్లా పాపలతో కలకలాడుతాడనుకున్న కొడుకు సన్యాసుల్లో కలిసిపోయినందుకు రెండో కంట దుఃఖాశ్రువులు కారుస్తూ నిలబడిపోయారు □

## మొదటి షెడ్యూల్ పూర్తయిన

## "అనసూయమ్మగారి అల్లుడు"

ధనమదంగల అత్తగా శారద, ఆత్మాభిమానం గల మధ్యతరగతికి చెందిన అల్లుడుగా బాలకృష్ణ తల్లి అహంకారాన్ని పుణికి పుచ్చుకున్న కూతురుగా భానుప్రియ నటిస్తున్నారు నవంబర్ 24 మన ముఖ్యమంత్రి ఎన్ టి రామారావుగారు పూజ సల్పడంతో ప్రారంభమైన మొదటి షెడ్యూల్ నవంబర్ 30 వరకు జరిగింది సెంటిమెంట్‌తో పాటు కామెడీ మిళితమైన చక్కని స్క్రిప్ట్‌ను పరుచూరి బ్రదర్స్ తయారు చేశారు బాలకృష్ణ కారుషెడ్ ఓనర్ అండ్ మెకానిక్‌గా ఒక వెరైటీ పాత్రను ఎక్సెలెంట్‌గా పోషిస్తున్నారు డిసెంబర్ 20 నుంచి జనవరి 20 వరకు జరిగే తదుపరి షెడ్యూల్‌తో షూటింగంతా పూర్తయిపోతుంది రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి చిత్రానికి పని చేయడం అమితానందంగా ఉంది, అన్నారు ఎ కోదండరామిరెడ్డి ఈయన దర్శకత్వంలో హరికృష్ణ నిర్మిస్తున్న పై చిత్రంలో జగ్గయ్య, రావుగోపాలరావు, నూతన్‌ప్రసాద్. సుదాకర్ చిట్టిబాబు రమాప్రబీ అన్నపూర్ణ

# సినిమా

నవనటులు కిశోర్, మురళీకృష్ణ, రమణారెడ్డి తతిమ్మా పాత్రలు పోషిస్తున్నారు చక్రవర్తి సంగీతం, నందమూరి మోహనకృష్ణ చాయ, శ్రీనివాసరాజు శిల్పం, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు, సలీం నృత్యాలు, చలసాని రామారావు సహ దర్శకత్వం, వెమూరి రవి కూర్పు, విష్ణు ప్రొడక్షన్స్‌తో నందమూరి జయకృష్ణ సమర్పకులు

## షూటింగ్ పూర్తయిన

## "కొంటె కాపురం"

ఇదో క తమాషాకథ 30 రోజుల్లోగా ఎలాగైనా విడిపోవాలని శోభనం రోజున వధూవరులు అనుకుంటారు విడిపోవడానికి వాళ్ళు పడేపాట్లు వినోదాత్మకంగా ఉంటాయి డిసెంబర్ 10కి షూటింగ్ పూర్తి చేశాం,' అన్నారు నిర్మాత మిద్దె చంద్రకుమార్ ఈయన నిర్మించిన పి ఎ ఎస్ ఫిలిమ్స్ కొంటె కాపురం చిత్రంలో చంద్రమోహన్, అశ్వని ఒక జంట, గొల్లపూడి, రమాప్రభలు మరో జంట రేలంగి నరసింహారావు దర్శకుడు

## కోడి రామకృష్ణ దర్శకత్వంలో

## అర్జున్ నటించే

## జె. కె. ఎల్. కంబైన్స్ చిత్రం

నాయికగా కొత్త తారను పరిచయం చేయాలనుకుంటున్నాం జనవరి 1న షూటింగ్ ముహూర్తం ఏప్రిల్, మే నెలల్లో షూటింగ్ పూర్తయిపోతుంది, అన్నారు కోడిరామకృష్ణ ఈయన దర్శకత్వంలో మా పల్లెలో గోపాలుడు' అనంతరం అర్జున్ నటించే జె కె ఎల్ కంబైన్స్ తొలి చిత్రానికి కె వి మహదేవన్ సంగీత దర్శకుడు కోనై మణి లక్ష్మీ నరసింహారావు నిర్మాతలు సెంటిమెంటల్ రొమాంటిక్ యాక్షన్ పేకెడ్ చిత్రమిది

# మా పల్లెలో సంక్రాంతి

-సుహాసిని


నేను ఔట్‌డోర్ షూటింగ్‌కు బయట వూళ్ళకు రెండు రోజుల పాటు వెళ్లాలంటే ఏర్‌పోర్ట్ దాకా నన్ను సాగనంపడానికి మా డాడీ వస్తారు ఒక వారం రోజులపాటు ఔట్‌డోర్ షూటింగ్ అయితే డాడీతో పాటు మమ్మి కూడా వస్తుంది సాగనంపడానికి పది రోజులయ్యే పక్షంలో మమ్మి డాడీతో పాటు మా సిస్టర్ సుబాషిణి వస్తుంది 15 రోజులయ్యేటట్లయితే మమ్మి, డాడీ సుబాషిణితో పాటు ఇంకో సిస్టర్ డాక్టర్ నందిని కూడా వీడ్కోలివ్వడానికి వస్తుంది ఒక నెల రోజుల పాటు ఔట్‌డోర్ షూటింగ్ అయితే వీళ్లందరితో పాటు మా బాబాయ్ కమల్, ఎన్ని వాణీ కూడా వస్తారు ఏర్‌పోర్ట్‌కి

ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే, నేను కొంతకాలం క్రితం ఓ తమిళ చిత్రం షూటింగ్‌లో పాల్గొనడానికి మదురైకి బయలుదేరబోతూంటే వీళ్లందరూ వచ్చారు విమానాశ్రయం వరకు -ఎందుకంటే, నెల రోజులపాటు ఔట్‌డోర్ షూటింగ్ గనుక

మదురై పరిసరాలలో షూటింగ్ జరుగుతున్నప్పుడు వచ్చింది సంక్రాంతి పండుగ తమిళనాడులో సంక్రాంతికి పొంగల్ పండుగ అని అంటారు కదా! మదురైకి దగ్గరగా రామేశ్వరం వెళ్లే దారిలో ఉంది మా స్వగ్రామం పరమగుడి అక్కడి మా తాతగారు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న గాంధేయవాది పేరుమోసిన ప్లీడరూనూ ఆయన వచ్చి నన్ను పండక్కి ఆ ఊరికి తీసుకెళ్లారు

చుట్టూ పచ్చని పొలాలు, కొబ్బరి తోటలతో ఎంతో అందంగా ఉంటుంది ఆ పల్లెటూరు అంతకు ముందు ఏ పదేళ్ల క్రితమో నేనోసారి ఆ ఊరికి వెళ్లాను అప్పటికి ఇప్పటికి అట్టే మార్పులేదు

నేనొచ్చానని తెలిసి నన్ను చూడ్డానికి చాలామంది వచ్చారు మా ఇంటికి అందరూ నా వంక గుడ పాగింది చూడు నారె గాని ఎవరూ నోరు



[illegible] యువతులు మాత్రం మెల్లగా నవ్వారు వాళ్లను నేను పోల్చుకోగలిగాను నేనిదివరకోసారి ఇక్కడి కొచ్చినప్పుడు మనమంతా ఆడుకునే వాళ్లం కదా? అంటూ నేనే పలకరించాను

అవునవును నా పేరు రుక్మిణి మీరు రుక్కూ అని నన్ను పిలిచేవారు గుర్తుందా? అంది ఓ అమ్మాయి

మీరు మాతో మాట్లాడ్తారో లేదో అనుకున్నాం, అంది ఇంకో అమ్మాయి

ఎందుకు మాట్లాడను? అన్నాను

మీరిప్పుడు పెద్ద సినిమా నటి కదా? మీ సినిమాలు చాలా చూశాం అంది రుక్మిణి

సినిమా స్టార్ అయితే మాత్రం - నేనూ మీలాంటి యువతినే కదా? అన్నాను

మీరిదివరకు ఈ ఊరొచ్చినప్పుడు నా దగ్గర ముగ్గులు వేయడం నేర్చుకున్నారు జ్ఞాపకముందా?

ఓ

ఐతే, సంక్రాంతి ముగ్గు పెట్టడం వచ్చా?

చూస్తారా? అంటూ ఆ ఇంటి ముంగిట ముగ్గులు పెట్టాను

మీకు పొంగలి చేయడం వచ్చా? ఇంకో అమ్మాయి అడిగింది

ఈ పూట నేనే వండుతాను మధ్యాహ్నం మా ఇంటికి రండి! అన్నాను

నిజంగానే?

ఊ నిజంగానే

ఆ రోజు మధ్యాహ్నం వాళ్లంతా నేను స్వయంగా వండిన పొంగలి తిని ఎంతో ఆనందంగా గొబ్బిళ్ళు పాడారు నేను కూడా వాళ్ళతో కలిసిపోయాను

ఆ సాయంత్రం ఆ ఊరు వదలేటప్పుడు వాళ్ళందరూ ఈ ఏడు పొంగలి పండుగను ఎంతో సంబరంగా జరుపుకున్నాం మీతో కలిసి ఈ విషయం మాకు కలకాలం గుర్తుంటుంది, అన్నారు


నేను మాత్రం మరిచిపోగలనా?


[జి ఏ జి]

"కొంటె కాపురం"లో గొల్లపూడి, రమాప్రభ



సుమన్, పవిత్ర, "ఉక్కు సంకెళ్ళు"లో





'శ్రీ షిర్డీసాయిబాబా మహాత్మ్యం" లో విజయచందర్.



## "జగన్మాత" లో నారద వార్తలు

కైలాసంలో శివుడు (ఎం. బాలయ్య), పార్వతి (కె. ఆర్. విజయ) ఆసీనులై ఉండగా "నారాయణ!" అంటూ నారదుడు (ఎ. వి. నాగరాజు) ప్రవేశించాడు. "పురాణ దంపతులకు నమోనమః!"

"నారదా! ఏమిటి లోక వార్తలు?" అడిగింది పార్వతి.

"అంతా నూతనమే, తల్లీ! భూలోకవాసుల జీవనంలో అన్నీ మార్పులే! పూజలు, పునస్కారాలు, భక్తి–అంతా నటనగా మారిపోయింది. అందుకు దేవతలు కూడా తాళం వేస్తున్నారు. లీలా మానుష విగ్రహ కారుడు శ్రీమన్నారాయణ మూర్తి ఏడుకొండల వెంకన్న నామధేయంతో వెలసిన సంగతి మీకు తెలిసిందేగా? కులమత రహిత సమాజ జీవన సంస్థాపనార్థమని శ్రీనివాసుడు ఇటు బీబీనాంచారమ్మనూ, అటు అలమేలు మంగాంబనూ పెళ్ళాడి, ప్రేమ అనే మరో వైపరీత్యానికి నాంది ప్రస్తావన చేశాడు. మానవజాతి అసలే కోతి. ఇదే సందని వర్ణాంతర, మతాంతర వివాహాల గోలతో భూలోకం హోరెత్తి పోతోంది." అని ఏకరువు పెట్టాడు నారదుడు.

పార్వతి మందహాసంతో అంది: "నారదా, అదొక సాంఘిక పరివర్తన. దానిని సాంకర్యమనడానికి వీలు లేదు. చిద్రూపమైన ప్రేమను, సంకుచితమైన కులమతాలనే అడ్డుగోడలు కట్టి నిరోధించి, విరోధించడం అజ్ఞానం. కనుకనే రమా వినోది భూలోకంలో కులమతాంత వివాహాలకు పునాదులు వేశాడు. హర్షించదగినదే!"

నారదుడు తెల్లబోయాడు."నారాయణ.... నీవూ ఆ శ్రీనివాసునే సమర్థిస్తున్నావా.తల్లీ! అయ్యలు ముగ్గురు.... అమ్మలు ముగ్గురు.... అందరిదీ ఒకే అచ్చు! నారాయణ!" అంటూ అక్కడ్నుంచి కదిలాడు.

ధనకోటేశ్వరరావు దర్శకత్వంలో ఎం. గంగులు, కొమ్మన అప్పారావు పండిత పామరులను అలరించేలా నిర్మిస్తున్న విజయ మారుతి ప్రొడక్షన్స్ "జగన్మాత" చిత్రానికి ఈ మధ్య రాజమండ్రిలో ఔట్‌డోర్ షూటింగ్ జరిగింది. అతి త్వరలో విడుదలయ్యే ఈ చిత్రానికి జి. కె. వెంకటేశ్ సంగీత దర్శకుడు. ఆర్. నాగేశ్వరరావు ఛాయాగ్రాహకుడు.

సంభాషణలను స్వర్గీయ సముద్రాల జూనియర్, విద్వాన్ కణ్వశ్రీ రాశారు. □

---

ముద్దులుకాదు తల్లీ, నీకు ముగ్గులు వచ్చునా అని అడుగుతున్నాను!



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna
Phones :- Business : 61247, 61248, Editorial : 75667